సత్యమేవ జయతే
సాక్షి
WWW.SAKSHI.COM
ఆదివారం 1-3-2026
సంపుటి: 18 సంచిక: 339
పేజీలు: 16+32 పేజీల ఆదివారం అనుబంధం
వెల: ₹ 8.00
SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | BANGALORE | CHENNAI | DELHI | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL


'ఆర్థిక అసమానతలు తొలగకపోతే రాజకీయ స్వాతంత్య్రానికి అర్థం లేదు'

సెమీఫైనల్ లక్ష్యంగా..
టి20 ప్రపంచ కప్‌లో తప్పని సరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో మాజీ చాంపియన్, హిట్టర్లకు మారుపేరైన వెస్టిండీస్‌తో టీమిండియా నేడు తలపడ నుంది. ఈ మ్యాచ్‌లో గెలిచిన జట్టు సెమీస్‌కు చేరుతుంది. 14లో



కొడవ కల్యాణం
నటీనటులు విజయ్‌దేవరకొండ, రష్మిక తెలుగు, కొడవ సంప్రదాయ పద్ధతిలో వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. కొడవ తెగకు సంబంధించిన వేడుక ఎలా జరిగి ఉంటుందనే చర్చలు మొదలయ్యాయి. ఈ నేపథ్యంలో ఆ విశేషాలతో ప్రత్యేక కథనం. 13లో

ముస్లిం లీగ్-మావో కాంగ్రెస్
ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నేడు ముస్లిం లీగ్-మావోయిస్టు కాంగ్రెస్‌గా మారిందని ప్రధాని మోదీ ధ్వజమెత్తారు.
వివరాలు 6లో ▸

జమ్మూకశ్మీర్‌కు రంజీ ట్రోఫీ
జమ్మూకశ్మీర్ జట్టు చరిత్ర సృష్టించింది. దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో తొలిసారి విజేతగా నిలిచింది.
వివరాలు 14లో ▸

గెలిచినా.. పాక్ ఇంటికే
శ్రీలంకపై 5 పరుగుల తేడాతో పాకిస్తాన్ విజయం సాధించింది. అయినా పాక్ టోర్నీ నుంచి నిష్క్రమించింది.
వివరాలు 14లో ▸

కాకినాడ జిల్లా వేట్లపాలెంలో బాణసంచా గోడౌన్ నుంచి ఎగిసిపడుతున్న మంటలు
తమ ఆప్తుల కోసం రోదిస్తున్న యువకులు

భారీ విస్ఫోటనం
మాటలకందని విషాదం
కాకినాడ జిల్లా వేట్లపాలెం వద్ద భగ్గుమన్న బాణసంచా గోడౌన్

2లో
- క్షణాల్లో పక్కనున్న మూడు షెడ్లకూ అంటుకున్న మంటలు
- ఆ సమయంలో మందు గుండు తయారీలో 30–40 మంది కూలీలు
- చెవులు చిల్లులు పడేలా ఏకధాటిగా రెండు గంటలపాటు పేలుళ్లు
- 20–30 అడుగుల ఎత్తున ఎగిరిపడ్డ తలలు.. కాళ్లు.. చేతులు.. మొండేలు
- పేలుళ్లు, మంటలు కొనసాగడంతో ఎవరినీ కాపాడలేని దుస్థితి
- నుజ్జునుజ్జు అయిన శరీర భాగాలను సేకరించేందుకు అష్టకష్టాలు
- కాకినాడ జీజీహెచ్‌కు 11 మంది క్షతగాత్రులు.. ఆరుగురి పరిస్థితి విషమం

20 మంది సజీవ దహనం
11 మందికి తీవ్ర గాయాలు

ఘటనాస్థలిలో మృతదేహాలు

మిట్ట మధ్యాహ్నం.. 1.30 గంటలు.. అందరూ భోంచేసి కాసేపు సేదతీరిన సమయం.. ఒక్కసారిగా ఢాం.. ఢాం.. అంటూ భారీ శబ్దంతో ఏకధాటిగా పేలుళ్లు.. నిమిషం కాదు.. రెండు నిమిషాలు కాదు.. ఏకంగా రెండు గంటలపాటు చెవులు చిల్లులు పడేంత శబ్దంతో పేలుళ్లు.. 20-30 అడుగుల ఎత్తున ఎగిరి పడిన తలలు.. కాళ్లు.. చేతులు.. మొండేలు.. మొత్తం భీతావహ పరిస్థితి.. ఏం జరిగిందో అర్థమయ్యేలోపే 20 మంది మాంసపు ముద్దలుగా మారారు.

గుర్తుపట్టలేనంతగా మృతదేహాలు ఛిద్రమయ్యాయి.. ఎవరి తల ఎక్కడుందో.. ఎవరి మొండెం ఎక్కడ ఎగిరి పడిందో తెలియని దుస్థితి. ఘటన ప్రాంతం నుంచి చుట్టుపక్కల మూడు నాలుగు ఊళ్లలో పేలుడు శబ్దాలు హోరెత్తడంతో పెద్ద సంఖ్యలో జనం పరుగులు తీస్తూ వచ్చారు..

యుద్ధ భూమిని తలపిస్తున్న ఆ ప్రాంతాన్ని చూసి వణికిపోయారు.. చేతులు పోగొట్టుకుని కొందరు.. కాళ్లకు దెబ్బలు తగిలి మరికొందరు.. కాపాడండని ఆర్తనాదాలు వింటూ కూడా ఏమీ చేయలేక పోయిన నిస్సహాయ పరిస్థితి.. అయ్యో దేవుడా.. ఏమిటీ ఘోరం.. అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.

ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖుల దిగ్భ్రాంతి

నా మనసును కలిచివేసింది
బాధిత కుటుంబాలను ఆదుకోవాలి
మాజీ సీఎం వైఎస్ జగన్

మృతుల కుటుంబాలకు రూ.20 లక్షలు: సీఎం

2,3లో

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు
12 గుడ్ల రిటైల్ ధర ₹72
ఫారం దగ్గర లైవ్ బర్డ్ 150 కిలో
రిటైల్ లైవ్ బర్డ్ 177 కిలో
డ్రెస్డ్ స్కిన్‌తో 257 కిలో
స్కిన్ లెస్ 292 కిలో
Conditions Apply
వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై బాంబు దాడి దృశ్యం

భగ్గుమన్న పశ్చిమాసియా
ఇరాన్‌పై తొలుత ఇజ్రాయెల్ భీకర దాడులు
తర్వాత విరుచుకుపడిన అమెరికా

ఇజ్రాయెల్‌లోని టెల్ అవీవ్‌లో బాంబు సైరన్లు మోగడంతో చిన్నారులను ఎత్తుకొని పరుగులు తీస్తున్న వ్యక్తి

దద్దరిల్లిన టెహ్రాన్, ఇతర నగరాలు
6లో
భారీగా క్షిపణులు, బాంబు దాడులు
ఖమేనీ తదితరులే లక్ష్యంగా వేట.. ఇరాన్ రక్షణ మంత్రి, రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ మృతి?
స్కూలుపై దాడి, 85 మంది బలి
ఇరాన్‌వ్యాప్తంగా 200 మంది మృతి, 700 మందికిపైగా గాయాలు.. ప్రతిదాడులకు దిగిన ఇరాన్
ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్ల వర్షం
గల్ఫ్‌లోని అమెరికా స్థావరాలపైనా దాడులు
బహ్రెయిన్, యూఏఈ, సౌదీ సహా ఆరేడు దేశాల్లో పేలుళ్లు

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు ఘన స్వాగతం

తిరుపతి చేరుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి
స్వాగతం పలికిన హైకోర్టు సీజే జస్టిస్ ఠాకూర్, న్యాయమూర్తులు
వివరాలు 5లో

సీఎస్‌గా సాయిప్రసాద్ బాధ్యతల స్వీకరణ

- రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా జి.సాయి ప్రసాద్ శనివారం ఉదయం సచివాలయంలో బాధ్యతలు స్వీకరించారు. కె.విజయానంద్ పదవీ విరమణ చేయడంతో ఆయన నుంచి సాయిప్రసాద్ చార్జ్ తీసుకున్నారు. 10లో

ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్
పదవీ విరమణ చేయగానే సీఎం ఎక్స్ అఫిషియో ప్రత్యేక సీఎస్, విద్యుత్ శాఖ ప్రత్యేక సీఎస్‌గా విజయానంద్ నియామకం 10లో

రఘురామను తృప్తిపర్చేందుకే
నాపై చర్యలు
సీనియర్ ఐపీఎస్ పీవీ సునీల్ 5లో

NAAC GRADE A+
REVA UNIVERSITY Bengaluru, India
EMPOWERING TOMORROW'S ENTERPRISING LEADERS
#EDUCATETOENTERPRISE
UG & PG ADMISSIONS OPEN 2026
Apply Now
reva.edu.in
Call: 080 4696 6966

PROGRAMMES OFFERED IN
CSE | CSE (AI & ML) | CSE (AI & DS) | CS & IT | ISE |
CSE (IoT & Cybersecurity-Blockchain) | Robotics & AI | Civil |
Agricultural Engineering | Mechanical | Mechatronics | Aerospace |
ECE | ECM | EEE | Design Engineering | Architecture
Business | Management | Commerce | Applied Sciences | Allied Health Sciences | Computer Science & Applications | Sports & Exercise Science | English | Communication & Journalism | Political Science & International Relations | Psychology (incl. Clinical) | Economics | Performing Arts | Law
FUTURE SECURED AT REVA
₹45.5 LPA HIGHEST CTC
620+ RECRUITMENT PARTNERS
₹1 LAKH/MONTH STIPEND
REVA RISE REVA INITIATIVE FOR
UPTO 100%
For Admissions:
REVA University, Rukmini Knowledge Park, Kattigenahalli, Yelahanka, Bangalore -64

శ్రద్ధ మరియు వ్యక్తిగత స్పర్శతో కూడిన సంరక్షణ తీసుకున్నాం. ఈరోజు, ఎల్లప్పుడూ!

ఆరోగ్యం మన అందరి జీవితంలో అత్యంత ముఖ్యమైన అంశం. ఎందుకంటే ఆరోగ్యం బాగుంటే, అంతా బాగుంటుందని మా నమ్మకం. అందుకే ప్రధాన్ హాస్పిటల్స్ మీ కోసం వచ్చింది — మిమ్మల్ని శ్రద్ధగా చూసుకోవడానికి, మనసుతో వినడానికి, కుటుంబ సభ్యుల్లా దగ్గరగా ఉండి మీ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి.

ప్రతి ఒక్కరూ మాకు ముఖ్యం. ఎందుకంటే ఆప్యాయత మరియు అవగాహన ఉన్నచోట, ఆరోగ్య సంరక్షణపై నమ్మకం ఉంటుంది. అందుకే మన పెద్దలు "ఆరోగ్యమే మహా భాగ్యం" అన్నారు.

ఈ క్రింది సేవలు ప్రధాన్ హాస్పిటల్స్ మీకు అందిస్తుంది:
జనరల్ మెడిసిన్: సంరక్షణ, నివారణ మరియు సమగ్ర ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి.
గైనకాలజీ: మహిళల ఆరోగ్య సమస్యలనుఅర్థం చేసుకొని సమగ్ర పరిష్కారాలు.
పీడియాట్రిక్స్: మీ చిన్నారి మీకు ఎంత ప్రియమో, మా వైద్యులకు కూడా అంతే ప్రేమ.
సర్జరీ: స్పష్టత, భద్రత మరియు నైపుణ్యంతో అత్యున్నత స్థాయి సర్జరీ సేవలు.
ఇంటెన్సివ్ కేర్: 24 గంటల నిరంతర పర్యవేక్షణతో అత్యవసర స్థాయి వైద్య సంరక్షణ.
ఫార్మసీ: మీ సౌకర్యం కోసం 24 గంటల వైద్య ఔషధాల అందుబాటు.
ఎమర్జెన్సీ సేవలు: అత్యాధునిక అంబులెన్స్ సదుపాయం మరియు అనుభవజ్ఞులైన పారా మెడిక్ నిపుణులు.
డయాగ్నోస్టిక్స్: వేగవంతమైన నిర్ధారణ కోసం ఆధునిక ప్రయోగశాల.

గుంటూరును మరింత ఆరోగ్యవంతమైన, ఆనందకరమైన నగరంగా మారుద్దాం.
మరిన్ని వివరాలు, నియామకాలు కోసం:
+91 9000926369
ప్రధాన్ హాస్పిటల్స్
సదా మీ ఆరోగ్యమే మాకు ప్రధానం
4వ లైన్, లక్ష్మీపురం, LVR క్లబ్ ఎదురు రోడ్డు, గుంటూరు. pradhanhospitals.in
SV ADS @ 9848503336

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా.. మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 2125 9899

• భారీ విస్ఫోటనం

మాటలకందని విషాదం

కాకినాడ జిల్లా వేట్లపాలెం వద్ద భగ్గుమన్న బాణసంచా గోడౌన్

20 మంది సజీవ దహనం.. 11 మందికి తీవ్ర గాయాలు

ఆ సమయంలో మందు గుండు తయారీలో 30-40 మంది వరకు కూలీల నిమగ్నం

చెవులు చిల్లులు పడేలా ఏకధాటిగా రెండు గంటలపాటు పేలుళ్లు

20-30 అడుగుల ఎత్తున ఎగిరిపడ్డ తలలు.. కాళ్లు.. చేతులు.. మొండేలు

వేట్లపాలెం వద్ద జరిగిన భారీ అగ్ని ప్రమాదంలో చెల్లాచెదురుగా పడిఉన్న మృతదేహాలు

మృతులు: గోర్త నాని | గోర్త వీర వెంకట రమణ | కడిపిల్లి ధనరాజు | గంపల నాగరాజు | గంపల మంగ | నూకల మంగాదేవి | గండి మంగ | దర్శిపాటి నాని | సత్యవేణి (ఫైల్ ఫొటోలు) | సప్పా సత్యవెంకట లక్ష్మి (కొన ఊపిరితో ఉంది)

20 మంది మృతులు వీరే

వేట్లపాలేనికి చెందిన గంధి మంగ (43), వల్లూరి రవి (35), కడింపల్లి కృపమ్మ, గంపల మంగ, గంపల నాగరాజు, బిక్కిన కరుణ సుబ్బారావు (45), సాధనాల సత్యవేణి (44), గొడతా నాని (26), సంకుమళ్ల రాఘవ (50), ఫైర్క్స్ యజమాని అర్జున్ తండ్రి అడబాల శ్రీనివాసరావు (55), దుర్గానగర్‌కు చెందిన తుంపల లోవ (38), నూకెళ్ళ దేవి (45), జొన్నలదొడ్డికి చెందిన చింతల రమణ (60), గూడపర్తికి చెందిన మందపల్లి చిన్ని (44), గొడత మహేష్ (41), గొడత వీర వెంకట రమణ (48), కడింపల్లి ధనరాజు (55), కుమ్మరి వీధికి చెందిన దర్శిపాటి నాని (38), యేడిద సంపత్ కుమార్ (25), పెదబ్రహ్మదేవం గ్రామానికి చెందిన మాకర రాఘవమ్మ (55) మృతి చెందారు.

సాక్షి ప్రతినిధి, కాకినాడ: కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో భారీ విస్ఫోటనం సంభవించింది. సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ బాణసంచా తయారీ కేంద్రం శనివారం మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో భారీ శబ్దంతో పేలిపోయి భస్మీపటలమైంది. 20 మంది కూలీలు అక్కడికక్కడే సజీవ దహనమయ్యారు. మరో 11 మంది కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతున్నారు. వారిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పారు. మృతులందరూ పెద్దాపురం నియోజకవర్గం పెద్దాపురం, సామర్లకోట, వేట్లపాలెం, పెదబ్రహ్మదేవం, గూడపర్తి గ్రామాలకు చెందిన వారు. రెక్కాడితే కానీ డొక్కాడని ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారు. సామర్లకోట – పెదపూడి రోడ్డును ఆనుకుని పంట పొలాల మధ్య సుమారు మూడెకరాల్లో ఈ బాణసంచా తయారీ కేంద్రం ఉంది. ఉదయం బాణసంచా కేంద్రంలోని నాలుగు షెడ్లలో 60 మంది వరకూ కూలీలు మందు గుండు తయారీలో నిమగ్నమయ్యారు. సహజంగా ప్రతి రోజూ ఈ కేంద్రంలో 10–15 మంది పని చేస్తుంటారు. అయితే జగ్గంపేట మండలం మల్లిశాలలో జాతరకు భారీ ఆర్డర్ రావడంతో పాటు పెళ్లిళ్లు కూడా ఎక్కువగా ఉండటంతో బాణసంచాకు డిమాండ్ పెరిగింది. దీంతో 60 మందికి పైగా కూలీలతో పని చేయిస్తున్నారు. రాకెట్లు, జువ్వలు, సెర్ఫ్‌లైట్లు, మిడతల దండు, డిస్కో బుడ్లు, చిచ్చుబుడ్లు తయారు చేస్తున్నారు. పైగా మల్లిశాలలో జాతర కోసం సిద్ధమైన మందు గుండును కూడా ఇక్కడున్న గోడౌన్‌లోనే నిల్వ చేశారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అందరూ భోజనాలకు బయటకు వచ్చారు. 1.30 గంటలకంతా భోజనం ముగించుకున్న కూలీల్లో 30–40 మంది తిరిగి ఆ నాలుగు షెడ్లలోకి వెళ్లి పనిలో నిమగ్నం అయ్యారు. మరికొందరు బయటే సేద తీరారు. ఇంకొందరు సమీపంలోనే ఊరు ఉండటంతో భోజనానికి ఇంటికెళ్లి తిరిగి వస్తున్నారు.

పెద్ద శబ్దం.. ఎగిరిపడ్డ దేహాలు

మధ్యాహ్నం 1.30 గంటల సమయంలో ఒక్కసారిగా భారీ శబ్దంతో పేలుడు సంభవించింది. నాలుగు షెడ్లలో ఉన్న బాణసంచా ఒకదాని తర్వాత మరొకటి పేలిపోవడంతో చెవులు చిల్లులు పడేలా భయంకరమైన శబ్దం వినిపించింది. పేలుడు ధాటికి షెడ్లలో ఉన్న కూలీలు చెల్లాచెదురుగా ఎగిరిపడ్డారు. పేలుడు తీవ్రతకు మృతుల శరీర భాగాలు 20–30 అడుగుల ఎత్తున ఎగిరిపడ్డాయి. పెద్ద ఎత్తున చెలరేగిన మంటల్లో కాలిపోయిన మృతదేహాలు తునాతునకలైపోయాయి. శరీరాలు గుర్తు పట్టలేని రీతిలో ఛిద్రమైపోయాయి. కొందరి తలా, మొండెం, కాళ్లు, చేతులు వేర్వేరు ప్రాంతాల్లో, సమీపంలోని పంట కాలువలు, పచ్చని వరి పొలాల్లో దూరంగా పడ్డాయి. క్షణాల్లోనే ఆ ప్రాంతమంతా భీతావహంగా మారిపోయింది. సంఘటన ప్రాంతమంతా మృతులు, క్షతగాత్రుల బంధువుల ఆర్తనాదాలతో హృదయ విదారకరంగా మారింది.

భీతావహ దృశ్యం

పేలుడు ధాటికి ఘటన స్థలి ఎటుచూసినా మంటల్లో కాలిపోయిన కూలీల మృతదేహాలతో భయానక వాతావరణం కనిపించింది. ఆ సమయంలో పనిలో ఉన్నవారెవరు, ఎంత మంది మృతి చెందారు, ఎవరు మిగిలి ఉన్నారనేది తెలియక గందరగోళ పరిస్థితి నెలకొంది. చుట్టుపక్కల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కుటుంబ సభ్యులు, బంధువులు తరలివచ్చారు. పేలుడు ధాటికి సంఘటన స్థలానికి రెండు కిలోమీటర్ల దూరాన సామర్లకోట–రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డులో ఉన్న గూడపర్తిలోని ఇళ్లల్లో ఉన్న వారు భూకంపం వచ్చినట్టు భయపడి బయటకు పరుగులు తీశారు. ఇంటిపై ఉన్న ఇనుప రేకుల నుంచి సైతం శబ్దం వచ్చిందని స్థానికులు తెలిపారు. వేట్లపాలెం, గూడపర్తి, పెదబ్రహ్మదేవం, జి.మేడిపాడు గ్రామాలకు పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. కాగా, మృతదేహాలను సేకరించేందుకు స్థానికులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది అష్టకష్టాలు పడ్డారు. కాలువలు, చేలల్లో గాలింపు చేపట్టి నుజ్జునుజ్జు అయిన శరీర భాగాలను సేకరించి ఒక చోటకు చేర్చారు. ఏది ఎవరి అవయవమో గుర్తించలేక కొన్నింటిని మూటలు కట్టారు. ఇలా అన్ని మృతదేహాలను, మూటలను అతి కష్టం మీద సామర్లకోట ప్రభుత్వాస్పత్రికి తరలించి పోస్టుమార్టం నిర్వహించారు. ఇదిలా ఉండగా బాణసంచా నాణ్యత కోసం అధిక మోతాదులో సల్ఫర్, సూరేకారం కూరడం వల్లే ఒత్తిడికి గురై విస్ఫోటనం సంభవించిందని స్థానికులు చెబుతున్నారు.

11 మంది క్షతగాత్రులు వీరే

సప్పా సత్య వెంకట లక్ష్మి, మోర్తా శ్రీను, కాతేటి శ్రీను, చిటికెల లక్ష్మి, దర్శిపర్తి రాజు, వేమగిరి లోవరాజు, వేమగిరి దావీదు, పల్లాపాటి వేద శ్రీను, దర్శిపాటి లోవరాజు, పెద్దాపురానికి చెందిన చాపల శామ్యూల్, వేట్లపాలేనికి చెందిన పచ్చిగళ్ల నూకరాజు తీవ్రంగా గాయపడ్డారు. 70 శాతం కాలిన గాయాలతో వీరు కాకినాడ జీజీహెచ్ అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్నారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు తెలిపారు .

సూర్యశ్రీ ఫైర్‌వర్క్స్‌లో మంటలను ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

కాలిన గాయాలతో మహిళ..

పంట కాల్వలో ఎగిరిపడిన శరీర భాగాలు

ఫైరింజన్లు వెళ్లలేక... పెరిగిన ప్రమాద తీవ్రత

సంఘటన స్థలానికి సామర్లకోట–రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు నుంచి వెళ్లాలంటే సింగిల్ రోడ్డు. అది చాలా ఇరుకుగా ఉండటంతో ఆ సమయానికి అంబులెన్సులు చేరుకోలేకపోయాయి. ప్రమాదంలో మృతుల సంఖ్య పెరగడానికి ఇది కూడా ఒక కారణంగా చెబుతున్నారు. విస్ఫోటనం తీవ్ర స్థాయిలో ఉండటం, రెండు గంటల పాటు పేలుళ్లు కొనసాగడంతో స్థానికులు కూడా ఘటన స్థలి దగ్గరి వరకు చేరుకోలేని పరిస్థితి నెలకొంది. చివరకు ధైర్యం చేసి కొందరు స్థానికులు పేలుడు సంభవించిన ప్రాంతానికి చేరుకున్నారు. కానీ, అప్పటికే చాలా మంది అగ్నికి ఆహుతయ్యారు. శరీర భాగాలు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బాణసంచా తయారీ కేంద్రం పొలాల మధ్య ఉండటంతో అక్కడకు ఫైరింజన్, అంబులెన్స్ వెళ్లే మార్గం కూడా లేదు. వరి పొలాలు బురదమయంగా ఉండటంతో వాహనాలు వెళ్లలేని పరిస్థితి తలెత్తింది. ఇదిలా ఉండగా జీజీహెచ్‌లో క్షతగ్రాత్రులను డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరామర్శించారు. అంతకు ముందు హోం మంత్రి అనిత సంఘటనా స్థలాన్ని సందర్శించారు. ఈ ఘటనపై సామర్లకోట తహశీల్దార్ కొవ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు పోలీసులు ఫైర్ వర్క్స్ యజమాని అడబాల అర్జున్‌పై కేసు నమోదు చేశారు.

శ్మశానంలా మారిన ప్రమాద స్థలం వద్ద గుమిగూడిన వేట్లపాలెం ప్రాంత ప్రజలు

అగ్నిప్రమాదంలో బుగ్గి అయిన ద్విచక్ర వాహనం

మృతదేహాన్ని తరలిస్తున్న ఫైర్ సిబ్బంది..

ఘటనా స్థలంలో రోదిస్తున్న కుటుంబ సభ్యులు

నా మనసును కలచివేసింది

- వేట్లపాలెం దుర్ఘటనపై వైఎస్ జగన్ తీవ్ర దిగ్భ్రాంతి
- మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి
- బాధిత కుటుంబాలకు తగిన పరిహారం ప్రకటించి ప్రభుత్వం అండగా నిలవాలి
- క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి

సాక్షి, అమరావతి: కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా తయారీ కేంద్రంలో భారీ పేలుడు జరిగి, పలువురు మృతి చెందడం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేశారు. ఈ ప్రమాదంలో పలువురు కార్మికులు మృతిచెందడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. గాయపడిన వారందరికీ అత్యుత్తమ వైద్యం అందేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు చేపట్టి ప్రమాదానికి గల కారణాలను వెలికి తీయాలని, బాణసంచా తయారీ కేంద్రాల్లో భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు అవుతున్నాయా? లేదా? అన్నదానిపై పరిశీలన చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. మృతుల కుటుంబాలకు తగిన పరిహారం ప్రకటించి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు వైఎస్ జగన్ 'ఎక్స్'లోనూ పోస్టు చేశారు.

FORM IV
(See Rule 8)

Statement about ownership and other particulars about newspaper ***SAKSHI***

1. Place of Publication : **GUNTUR**
2. Periodicity of its publication : DAILY
3. Printer's Name : **R. DHANANJAYA REDDY**
   Nationality : INDIAN
   Address : **Jagati Publications Limited** 6-3-249/1, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad -500 034.
4. Publisher's Name : **R. DHANANJAYA REDDY**
   Nationality : INDIAN
   Address : **Jagati Publications Limited** 6-3-249/1, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad -500 034.
5. Editor's Name : **R. DHANANJAYA REDDY**
   Nationality : INDIAN
   Address : Flat No. 411, Ashoka Liviano Towers, Puppalaguda, Narsingi Service Road, Near My Home Avatar, Hyderabad - 500 089.
6. Name & Addresses of Individuals who own the Newspaper and shareholders holding more than one percent of the total capital :
   1. **M/s. Jagati Publications Limited,** 6-3-249/1, Sakshi Towers, Road No.1, Banjara Hills, Hyderabad -500 034.
   2. **M/s.Carmel Asia Holdings Pvt Ltd.,** No. 12/2, Commerce at mantri, Bannerghatta Main road, Opposite mantri home care office, Bangalore, Karnataka - 560 076.
   3. **M/s.Gilchrist Investments Pvt Ltd,** # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003.
   4. **M/s. Alpha Avenues Pvt Ltd.,** # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003.
   5. **M/s. Alpha Villas Pvt Ltd.,** # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003.
   6. **M/s. India Cements Ltd.** # 827, Annasalai, Dhun Building, IVth Floor, Chennai - 600 002
   7. **M/s. P.R. Enerrgy Holding Limited** Lakshmi Nivas, Plot. No. 705, Road. No.3, Banjara Hills, Hyderabad-500 034
   8. **M/s. PVP Business Ventures Pvt. Ltd.** # 46, Avenue 4, Street No.1, Road No. 10, Banjara Hills, Hyderabad - 500 034
   9. **M/s. PVP Business Towers Pvt Ltd.,** 8-2-609/K, Avenue 4, Street No. 1, Road No. 10, Banjara Hills, Hyderabad - 500 034.
   10. **M/s.R.R. Global Enterprises Pvt. Ltd.** 8-2-120/86/5, Third Floor, Sneha House, Road No. 3, Banjara Hills, Hyderabad - 500 034.
   11. **M/s. Sentia Developers Ltd.** 1A-Hamilton House, 1st Floor, Connaught Place, New Delhi - 110 001.
   12. **M/s.Avant Garde Fashion Wear Pvt. Ltd,** 54/3, Ejipura Main Road, Vivek Nagar, Bangalore - 560 047.
   13. **M/s. Beta Avenues Pvt. Ltd.,** # 1-1-151 & 1-1-151/1, Ground Floor, Sairam Towers, Alexander Road, Secunderabad - 500 003.
   14. **M/s. IA and IC Pvt. Ltd.,** Pada No.3, Balkum, Opp Casa Lodha Royal, Near Jalaram Mandir, Thane (West) - 400 608.

I, R. DHANANJAYA REDDY hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Sd/-
(R. DHANANJAYA REDDY)
Publisher

Date: 28-02-2026

హాహాకారాలు.. ఆర్తనాదాలు

పేలుడు ధాటికి శరీరాలు ఛిద్రం.. ఒక్కో అవయవం ఒక్కో చోట

ఏది ఎవరిదో తెలీక
కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరు
వివరాలు చెప్పేవారు లేక అంతా అయోమయ స్థితి

పిఠాపురం: తల ఒకచోట.. మొండెం మరోచోట.. కాలు ఒకచోట.. చెయ్యి మరోచోట.. ఇలా ఏ అవయవం ఎక్కడుందో.. అది ఎవరిదో తెలీనంత అతి దారుణంగా బాణసంచా పేలుడులో మృతుల శరీరాలు ఛిద్రమయ్యాయి. ఏది ఎవరి అవయవమో కూడా తెలీనంతగా కాలిపోయాయి. తమ వారి మృతదేహం ఎక్కడుందో తెలుసుకోడానికి మృతుల బంధువులు పడుతున్న వేదన.. చేస్తున్న ఆర్తనాదాలు అంతాఇంతా కాదు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం వేట్లపాలెంలో శనివారం సంభవించిన బాణసంచా పేలుడు ఘటనలో అసలు అక్కడ ఎంతమంది పనిచేస్తున్నారు.. ఎంతమంది చనిపోయారు అనేది కూడా చెప్పడానికి ఎవరు లేకపోవడంతో అంతా అయోమయ పరిస్థితి నెలకొంది.

మా వాళ్లు బతికుండేలా చూడు దేవుడా..

సంఘటన స్థలానికి చేరుకున్న మృతుల బంధువులు తమ వాళ్లు బతికున్నారో చనిపోయారో తెలీక 'మా వాళ్లు బతికుండేలా చూడు దేవుడా' అంటూ కన్నీటిపర్యంతమయ్యారు. ఒక పక్క అధికారులు, సిబ్బంది మృతదేహాల భాగాలను పోగుచేస్తుంటే.. ఆ పోగులో తమ వారెవరైనా ఉన్నారా అంటూ వెతుక్కోవాల్సిన దయనీయ పరిస్థితి నెలకొంది. బాణసంచా తయారీ పనికి వెళ్లిన వారి బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని తమ వారి జాడకోసం కాలువలు, చెట్లు, పుట్టలు, పొలాల్లో వెతుక్కుంటూ కనిపించారు. సంఘటన స్థలానికి దూరంగా ఉన్న కాలువల్లోనూ మృతదేహాల భాగాలు దొరకడంతో ఆ చుట్టుపక్కల అన్ని ప్రాంతాల్లోనూ అధికారులు గాలింపు చేపట్టారు. మొత్తం మీద 20 మృతదేహాలను గుర్తించినట్లు అధికారికంగా వెల్లడించగా.. తమవారి ఆచూకీ తెలీలేదంటూ కొందరు అధికారులకు సమాచారం ఇస్తున్నారు.

అప్పుడు తప్పించుకుని.. ఇప్పుడు కాలిపోయాడు..

గతంలో గ్రామంలో జరిగిన కొట్లాటలో గంపల నాగరాజు (55)ను కత్తులతో చంపడానికి కొందరు ప్రయత్నించగా అతను ఎలాగోలా తప్పించుకున్నాడు. బతుకు జీవుడా అంటూ మళ్లీ తన బతుకు తాను బతుకుతుంటే మృత్యువు పేలుడు రూపంలో అతడ్ని దహించేసిందని నాగరాజు బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. సామర్లకోట మండలం మేడపాడుకు చెందిన గంపల నాగరాజు, గంపల మంగ భార్యాభర్తలు. వేట్లపాలెం బాణసంచా తయారీ కేంద్రంలో వీరు పనిచేస్తున్నారు. శనివారం జరిగిన విస్ఫోటంలో ఇద్దరూ మృత్యువాత పడ్డారు. అంత పెద్ద గొడవలోనూ బతికి బయటపడ్డాడనుకుంటే ఇప్పుడు మంటల్లో ఆహుతయ్యాడని.. తండ్రితో పాటు తల్లి కూడా కానరాని లోకాలకు వెళ్లిపోయిందని.. ఇక తమకు పెద్ద దిక్కెవరంటూ నాగరాజు కుమారుడు వెంకటన్న రోదిస్తున్న తీరు చూపరులను కంటతడి పెట్టించింది.

రోదిస్తున్న మృతుడు గంపల నాగరాజు బంధువులు

రోదిస్తున్న మృతుడు రవి అత్త భద్రమ్మ

నా మాట వినుంటే అల్లుడు బతికేవాడు..

ఆ పని ప్రమాదకరమైంది.. ఆ పనిలోకి వెళ్లొద్దని ఎంత మొత్తుకున్నా వినకుండా బాణసంచా తయారీకి వెళ్లి చివరకు మృత్యువాతపడ్డాడని.. తన మాట వినుంటే తన అల్లుడు బతికేవాడని బాణసంచా ప్రమాదంలో మృతిచెందిన వల్లూరి రవి అత్త ముప్పిడి భద్రమ్మ కన్నీరుమున్నీరవుతోంది. పెదపూడి మండలం గొల్లల మామిడాడకు చెందిన భద్రమ్మ కుమార్తె లక్ష్మికి, వేట్లపాలేనికి చెందిన రవితో ఐదేళ్ల క్రితం వివాహమైంది. వీరికి ఒక కుమార్తె సోఫియా ఉంది. అయితే, మృతుడు రవికి కుట్టు మెషీన్, పెయిటింగ్ వంటి పనులు వచ్చు. కానీ, ఆ పనులు చేయకుండా బాణసంచా తయారీకి మాత్రమే వెళ్లేవాడు. దీంతో, ఆ పనికి వెళ్లొద్దంటూ తాను చాలాసార్లు వారించానని భద్రమ్మ రోదిస్తూ చెప్పింది. కావాలంటే కొత్త మెషీన్ కొనిస్తానని, దానిని కుట్టుకుని బతకమని ఎన్నోసార్లు చెప్పానని, అయినా తన మాట వినకుండా ఆ పనిలోకి వెళ్లి, తన అల్లుడు అనంత లోకాలకు వెళ్లిపోయాడని, ఇక తన కూతురుకు మనవరాలికి దిక్కెవరంటూ భద్రమ్మ గుండెలవిసేలా రోదిస్తుంటే ఆపడం ఎవ్వరి తరం కాలేదు.

మా అమ్మను చూపించండి..

'మా అమ్మ మందుగుండు సామగ్రి తయారుచేయడానికి వెళ్లింది. అందరూ చనిపోయారంటున్నారు.. మా అమ్మ కనిపిస్తే చూపించండి'.. అంటూ ఈ దుర్ఘటనలో అసువులు బాసిన వేట్లపాలేనికి చెందిన దూకెళ్ల దేవి కుమార్తె చంద్రకళ శోకతప్త హృదయంతో దీనంగా అడుగుతోంది. దీంతో ఏం చెప్పాలో తెలీక ఆమె బంధువులు కన్నీరుమున్నీరయ్యారు. మరోవైపు.. పేలుడులో మృతిచెందిన దేవి మృతదేహాన్ని సామర్లకోట ప్రభుత్వాసుపత్రి మార్చురీలో ఉంచడంతో అక్కడ తన తల్లిని చూపించడంటూ చంద్రకళ గుండెలు బాదుకుంటూ రోదిస్తున్న తీరు చూపరులను కలచివేసింది.

← రోదిస్తున్న దేవి కుమార్తె చంద్రకళ

శ్రమజీవుల జీవితాల్లో చిచ్చు

అనకాపల్లి జిల్లాలో..

- ఏప్రిల్ 2025: అనకాపల్లి జిల్లా కోటవురట్ల మండలం కైలాసపట్నంలో గల 'విజయలక్ష్మీ ఫైర్ వర్క్స్' బాణసంచా తయారీ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాదంలో 8 మంది కార్మికులు మృతి చెందారు. మరో ఎనిమిది మందికి గాయాలు.

కైలాసపట్నంలో పేలుడుధాటికి ధ్వంసమైన 'విజయలక్ష్మీ ఫైర్ వర్క్స్' కేంద్రం(ఫైల్)

సాక్షి నెట్‌వర్క్: సామర్లకోట మండలం వేట్లపాలెం బాణసంచా విస్ఫోట ఘటనతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఒక్కసారిగా ఉలిక్కిపడింది. ఈ ప్రమాదాలు అత్యధికంగా ఈ జిల్లాలోనే జరుగుతుండడం విషాదకరం. ఇక ఇప్పటి వరకూ జరిగిన ప్రమాదాల్లో చిచ్చుబుడ్లు కూరుతుండగా జరిగిన ప్రమాదాలే అధికం. వెరసి పొట్టకూటి కోసం పనిచేస్తున్న కూలీల కుటుంబాల్లో విషాదం అలముకుంటోంది. బాణాసంచా పేలుళ్లకు సంబంధించి విషాద ఘటనల్లో కొన్ని...

ఉమ్మడి జిల్లాలో ప్రమాదాలు

- **అక్టోబర్ 2025:** చిచ్చుబుడ్లు కూరే క్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో బాణసంచా విస్ఫోటం. గణపతి గ్రాండ్ ఫైర్‌వర్క్స్ యజమానితో పాటు పది మంది మృతి.
- **సెప్టెంబర్ 2025:** అయినవిల్లి మండలం విలసలో ఎలాంటి అనుమతులూ లేకుండా అనధికారికంగా బాణసంచా విక్రయించేందుకు సిద్ధమవుతుండగా మందుగుండు పేలిపోయి దంపతులు కంచర్ల శ్రీనివాసరావు, సీతామహలక్ష్మి మృతి.
- **అక్టోబర్ 2019:** తాళ్లరేవు మండలం వేమవరం బాణసంచా తయారీ కేంద్రంలో చిచ్చుబుడ్డి కూరుతుండగా ప్రమాదం. ముగ్గురు మృతి. ఎనిమిది మందికి గాయాలు.
- **అక్టోబర్ 2019:** సామర్లకోట మండలం జి.మేడపాడు బాణసంచా తయారీ కేంద్రంలో సంభవించిన ప్రమాదంలో ఆరుగురు మృతి
- **అక్టోబర్ 2014:** ఉప్పాడ కొత్తపల్లి మండలం వాకతిప్ప గ్రామంలోని మణికంఠ ఫైర్ వర్క్స్‌లో విస్ఫోటం. 18 మంది దుర్మరణం. లైసెన్స్ లేకుండా అనధికారికంగా బాణసంచా తయారు చేయడం, మందుగుండు భారీగా నిల్వ కారణం.
- **అక్టోబర్ 2014:** మండపేట మండలం ఏడిదలో బాణసంచా తయారు చేస్తుండగా ప్రమాదం. ఒకరు మృతి.

ప్రాణాలు హరిస్తున్న నిర్లక్ష్యం

- నిబంధనలకు నీళ్లొదలడం ప్రమాదాలకు కారణమవుతోంది. నిబంధనలు ఏం చెబుతున్నాయంటే..
- బాణసంచా తయారీ కేంద్రం చుట్టూ 9 మీటర్ల మేర ఖాళీ స్థలం ఉండాలి. అగ్ని నిరోధక పరికరాలు సిద్ధంగా ఉండాలి.
- షెడ్ల నిర్మాణానికి ఉపయోగించే మెటీరియల్ కనీసం రెండు గంటల పాటు అగ్నిని నిరోధించగలగాలి.
- షెడ్ల గుమ్మాలు 100 సెంటీమీటర్ల వెడల్పు, 200 సెంటీమీటర్ల ఎత్తు ఉండాలి.
- పనిచేసే కార్మికులు ఫైర్ ఫైటింగ్ కోర్సులో తర్ఫీదు పొందాలి.
- అగ్నిమాపక సిలిండర్లు, ఐదు ట్రక్కుల పొడి ఇసుక, నీరు, పొడి ఇసుకను నింపిన బకెట్లు అందుబాటులో ఉండాలి.
- మండుతున్న బాణసంచాను ఎట్టి పరిస్థితుల్లోనూ లోపల ఉంచకూడదు.
- ఫస్ట్ ఎయిడ్ బాక్స్, అందులో మందులు సిద్ధంగా ఉంచాలి. ఎక్స్‌ప్లోజివ్ యాక్టు ప్రకారం బాణసంచా తయారు చేసే షెడ్లు, ప్లాట్‌ఫాం తగినంత దూరంలో ఉండాలి.

నెల్లూరు జిల్లాలో..

కాలిబూడిదైన గోడౌన్

సెప్టెంబర్ 2024: నెల్లూరు రూరల్ మండలం కల్లూరుపల్లి హౌసింగ్ బోర్డు కాలనీ సమీపంలో గల భవానీ ట్రేడర్స్ బాణసంచా విక్రయ దుకాణం/ గోదాములో జరిగిన అగ్నిప్రమాదంలో వాచ్‌మెన్ సుబ్బయ్య సజీవదహనం.

ఎన్టీఆర్ జిల్లాలో...

జూపూడి భీమేశ్వరకాలనీలో పేలుడు ధాటికి ధ్వంసమైన డాబా ఇల్లు

సెప్టెంబర్ 2025: ఇబ్రహీంపట్నం మండలం జూపూడి భీమేశ్వర కాలనీలో రెంటపల్లి కోటమ్మ ఇంట్లో భారీ పేలుడు. గుట్టుచప్పుడు కాకుండా కాలనీలోని కొన్ని ఇళ్లల్లో గుంటూరుకు చెందిన కొందరు వ్యక్తులు దీపావళి సామాగ్రి తయారు చేయిస్తున్నట్లు అప్పట్లో బయటపడిన నిజం. పేలుడు ధాటికి చుట్టుపక్కల కొన్ని ఇళ్ల గోడలు అద్దాలు, కిటికీలు, రేకులు షెడ్లు ధ్వంసం. గోపి అనే ఒక వెల్డర్ మృతి. మరో వ్యక్తికి అంగవైకల్యం. పరిహారం కోసం గోపి భార్య ఏడాది వయస్సు బిడ్డతో పేలుడు జరిగిన ఇంటి వద్ద జరిగిన ఆందోళన అప్పట్లో సంచలనం. స్పందించని చంద్రబాబు ప్రభుత్వం.

నేను బతికే ఉన్నానా!

వణికిపోతూ అడిగిన బాణసంచా పేలుడు ఘటన బాధితుడు చాపల శామ్యూల్
నిద్రమత్తే అతడిని కాపాడింది
పెనువిస్ఫోటం నుంచి ప్రాణాలతో బయటపడ్డ మృత్యుంజయుడు

పిఠాపురం: 'నేను బతికే ఉన్నానా. బతికి ఉన్నానంటే నాకే నమ్మకం కుదరటం లేదు'అంటూ భయం నిండిన కళ్లతో వణికిపోతూ అడిగాడు సామర్లకోట మండలం వేట్లపాలెంలో పెను విస్ఫోటం నుంచి బయటపడ్డ చాపల శామ్యూల్. పెద్దాపురానికి చెందిన శామ్యూల్ జరిగిన ఘోరాన్ని కళ్లారా చూసి.. పడిపోతూనే పరుగులు తీసి ప్రాణాలు దక్కించుకుని మృత్యుంజయుడిగా మిగిలాడు. నిద్ర ముంచుకురావడంతో పడుకునేందుకు వెళ్తున్న శామ్యూల్ ప్రమాదం నుంచి తప్పించుకుని.. సామర్లకోట ప్రభుత్వాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ పెను విషాదంలో అక్కడ ఏం జరిగిందో చెప్పడానికి అతడు తప్ప మిగిలిన వారెవరూ మాట్లాడే పరిస్థితి కూడా లేదు. 'సాక్షి'తో శామ్యూల్ మాట్లాడుతూ.. 'నేను పని చేస్తున్న బాణసంచా షెడ్‌లో నాతోపాటు ఆరుగురం ఉన్నాం. ఆర్డర్ ఎక్కువగా ఉంది. ఎక్కువ సరుకు కావాలన్న ఉద్దేశంతో మందుగుండు సామగ్రి ఎక్కువగా తయారు చేయిస్తున్నారు. అందుకే రోజూ కంటే శనివారం ఎక్కువ మంది పనిలో ఉన్నారు. మధ్యాహ్నం ఒంటిగంటకు అందరం భోజనాలకు లేచాం. ఏ షెడ్‌లో ఉన్నవాళ్లు అక్కడే భోజనాలు చేశారు. నేను, నాతో పాటున్న ఆరుగురం మా షెడ్‌లోనే భోజనం చేశాం. భోజనాలు పూర్తయ్యాక అందరం కలిసి ఒక చోట కూర్చుని పిచ్చాపాటి మాట్లాడుకుంటున్నాం. ఇంతలో నాకు నిద్ర వచ్చింది. కునుకుపాట్లు పడుతుండటంతో అందరితో మాట్లాడుతున్న నేను సెల్‌ఫోన్ తీసుకుని పాటలు పెట్టుకుంటాను.. నాకు నిద్ర వస్తోందని చెప్పి పైకి లేచాను. షెడ్ చూరుకు తగిలించి ఉన్న నా చొక్కా జేబులో ఉన్న సెల్ తీసుకుందామని లేచి వెళ్లబోతుండగా నా వెనుక నుంచి భారీ శబ్దాలతో మంటలు ఎగసిపడటం కనిపించింది. వెంటనే పరుగు తీశాను. అప్పటికే నాకు మంటల వేడి తగిలి పరుగెత్తలేక కిందపడ్డాను. అయినా తెగించి మళ్లీ లేచి పరుగెత్తాను. కొంత దూరం వచ్చి పడిపోయాను. ఇంతలో నేను పని చేస్తున్న షెడ్‌లో ఉన్నవారు వారంతా మంటల్లో చిక్కుకుపోయారు. వారు కూర్చున్న చోటు నుంచి లేచే అవకాశం కూడా లేకుండా మంటల్లో కాలిపోయారు. నాకు నిద్ర రాకపోతే మంటల్లో కాలిపోయేవాడిని. ఎలా పరుగెత్తానో నాకే తెలియదు. నేను బతికి ఉన్నానంటే ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను'అని శామ్యూల్ చెప్పాడు.

చికిత్స పొందుతున్న మృత్యుంజయుడు శామ్యూల్

మృతుల కుటుంబాలకు

రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా

సామర్లకోట, కాకినాడలో క్షతగాత్రులకు సీఎం చంద్రబాబు పరామర్శ

సాక్షి ప్రతినిధి, కాకినాడ: బాణసంచా పేలుడు ఘటనలో క్షతగాత్రులను ముఖ్యమంత్రి చంద్రబాబు సామర్లకోట సీహెచ్‌సీ, కాకినాడ జీజీహెచ్‌లో పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. మృతుల కుటుంబాలకు రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కాకినాడ జీజీహెచ్‌లో మీడియాతో మాట్లాడారు. 'బాణసంచా పేలుడు ఘటన చాలా దురదృష్టకరం. హృదయ విదారక ఘటన. ఇప్పటి వరకు 20 మంది చనిపోగా, 9 మంది పరిస్థితి విషమంగా ఉంది. ఇద్దరికి ప్రమాదం తప్పింది' అని చెప్పారు. 12 మంది ఎస్సీలు, 9 మంది మహిళలు బాధితుల్లో ఉన్నారన్నారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంటుందన్నారు. రాబోయే రోజుల్లో ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

అధికారుల సస్పెన్షన్

పెద్దాపురం ఆర్డీఓ శ్రీరమణి, డీఎస్పీ శ్రీహరిరాజుతోపాటు జిల్లా కార్మిక అధికారి, జిల్లా అగ్నిమాపక అధికారులను సస్పెండ్ చేస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు. విచారణ అనంతరం సంబంధిత అధికారులపైనా చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు విచ్చలవిడితనానికి అలవాటు పడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, వారిని అరెస్ట్ చేయడమే కాకుండా ప్రాసిక్యూషన్ చేస్తామన్నారు. వాళ్ల ఆస్తులు కూడా జప్తు చేసి బాధితులకు అప్పగిస్తామని వెల్లడించారు. ప్రభుత్వ పరంగా ఒక్కో కుటుంబానికి రూ.20 లక్షల ఆర్థిక సాయం చేస్తామని, కేంద్రం రూ.2 లక్షల చొప్పున సాయం ప్రకటించిందన్నారు. తీవ్రంగా గాయపడిన వారిని కూడా ఆదుకుంటామని, చిన్న పిల్లలుండి, చదువుకునే వారికి రెసిడెన్షియల్ స్కూళ్లలో చదివిస్తామని, ఇళ్లు లేని వారికి ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. ఎక్స్‌ప్లోజివ్ మెటీరియల్ ఉన్నప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోలేదన్నారు. బాణసంచా కేంద్రాలకు అనుమతులు కఠినతరం చేస్తామని చెప్పారు.

వేట్లపాలెంలో ప్రమాదం జరిగిన బాణసంచా తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఎం చంద్రబాబు

క్షతగాత్రులకు వైఎస్సార్‌సీపీ పరామర్శ

సంఘటన స్థలాన్ని వైఎస్సార్‌సీపీ కాకినాడ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి దాడిశెట్టి రాజా ఆధ్వర్యంలో పార్టీ పెద్దాపురం కో ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, నేతలు సందర్శించారు. సామర్లకోట, కాకినాడ జీజీహెచ్‌లలో క్షతగాత్రులను పరామర్శించారు. బాధితులకు తక్షణ సాయం అందించాలని, క్షతగాత్రులకు మెరుగైన చికిత్స అందించాలని డిమాండ్ చేశారు.

పొగాకు గోదాములో అగ్నిప్రమాదం

దాదాపు రెండువేలకు పైగా పొగాకు బేళ్లు దగ్ధం

టంగుటూరు: ప్రకాశం జిల్లా టంగుటూరులో జీపీఐ కంపెనీకి చెందిన పొగాకు గోదాములో శనివారం రాత్రి అగ్నిప్రమాదం సంభవించింది. జీపీఐ కంపెనీ కొన్నేళ్లుగా బెల్లం కోటయ్యకు చెందిన పొగాకు గోదాములను లీజుకు తీసుకుని పొగాకు బేళ్లను నిల్వచేస్తోంది. రాత్రి 10 గంటల తరువాత మంటలు చెలరేగడంతో భద్రతా సిబ్బంది నిర్వాహకులకు సమాచారం అందించారు. దీంతో కంపెనీ సిబ్బంది అగ్నిమాపక శాఖాధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో టంగుటూరు, కొండపి, ఒంగోలు నుంచి అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశారు. సీఐ హజరత్తయ్య, ఎస్సై నాగమల్లేశ్వరరావు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు. ప్రమాదంలో సుమారు రెండు వేలకు పైగా బేళ్లు దగ్ధమైనట్లు తెలుస్తోంది. అయితే, ఎంత నష్టం వాటిల్లిందనేది ఇప్పుడే చెప్పలేమని అధికారులు చెప్పారు.

అప్పుడు, ఇప్పుడు ఒకే సంస్థలో..

ఇదిలా ఉంటే.. ఇటీవల ఇదే తరహాలో సింగరాయకొండ మండలం కలికివాయిలోని బీకే థ్రెషర్స్ కంపెనీలో ఇదే జీపీఐ కంపెనీకి చెందిన పొగాకు బేళ్లు దగ్ధమయ్యాయి. ఆ సమయంలో రూ.500 కోట్ల విలువైన పొగాకు అగ్నికి ఆహుతైంది. ఇప్పుడు ఇదే కంపెనీకి చెందిన గోదాములో అగ్నిప్రమాదం చోటుచేసుకోవడం పలు అనుమానాలకు తావిస్తోంది.

క్లుప్తంగా...

వేట్లపాలెం ప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి

మృతుల కుటుంబాలకు రూ.2లక్షలు, గాయపడిన వారికి రూ. 50 వేల పరిహారం

సాక్షి, న్యూఢిల్లీ/సాక్షి అమరావతి/పీలే రురూరల్: కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు ఘటనపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఘోర ప్రమాదంలో ప్రాణనష్టం జరగడం తనను తీవ్రంగా కలచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ప్రధానమంత్రి కార్యాలయం శనివారం ప్రకటన విడుదల చేసింది. మృతుల కుటుంబాలకు ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ఆర్ఎఫ్) నుంచి రూ. 2 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా, క్షతగాత్రులకు రూ. 50 వేల చొప్పున ఆర్థిక సాయం ప్రకటించారు.

మనసు కలచివేసింది: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



సీపీ రాధాకృష్ణన్



అమిత్‌షా

బాణసంచా ప్రమాదంలో ప్రాణనష్టం సంభవించడం మనసు కలచివేసిందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు హృదయపూర్వక సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను' అని పేర్కొన్నారు. కాగా ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో పాటు కేంద్ర మంత్రి పియూష్ గోయల్, ఒడిశా మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తదితరులు విచారం వ్యక్తం చేశారు.

బాణసంచా కేంద్రంలో ప్రమాదం బాధాకరం: ఎంపీ మిథున్‌రెడ్డి

కాకినాడ జిల్లా వేట్లపాలెంలోని బాణసంచా కేంద్రంలో ఘోర ప్రమాదం బాధాకరమని వైఎస్సార్‌సీపీ లోక్‌సభాపక్ష నేత, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్‌రెడ్డి అన్నారు. అన్నమయ్య జిల్లా పీలేరులో శనివారం ఎంపీ మాట్లాడుతూ ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. గాయపడ్డ వారికి ప్రభుత్వం అత్యుత్తమ వైద్యం అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.

వేట్లపాలెం ప్రమాదంపై తెలంగాణ నేతల దిగ్భ్రాంతి

రేవంత్ రెడ్డి

కిషన్‌రెడ్డి

బండి సంజయ్

సాక్షి, హైదరాబాద్: కాకినాడ జిల్లా వేట్లపాలెంలో జరిగిన ప్రమాదంపై తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భారీ పేలుడు ఘటనలో పలువురు సజీవ దహనం అవడం తనను కలిచివేసిందన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా స్థానిక అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సూచించారు. ఈ ప్రమాదంలో పలువురు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

రూ.50లక్షలు పరిహారం ఇవ్వాలి: సీపీఎం, సీపీఐ డిమాండ్

వి. శ్రీనివాసరావు

కె.రామకృష్ణ

జి.ఈశ్వరయ్య

కాకినాడ జిల్లా వేట్లపాలెం పేలుడు ఘటన అత్యంత బాధాకరమని సీపీఐ జాతీయ, రాష్ట్ర కార్యదర్శులు కె.రామకృష్ణ, జి.ఈశ్వరయ్య శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మృతులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50లక్షలు చొప్పున పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించాలని కోరారు.అలాగే,ఈ ప్రమాదంపై సీపీఎం రాష్ట్ర కమిటీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసింది. ఈ మేరకు పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు శనివారం ప్రకటన విడుదల చేశారు. ప్రమాదంలో చనిపోయిన వారికి సంతాపం వ్యక్తంచేశారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు. తొమ్మిది మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలిసిందని, వారికి మెరుగైన వైద్య సహాయాన్ని ప్రభుత్వమే అందించాలని ఆయన కోరారు. అధికారుల పర్యవేక్షణ లోపంవల్లే ఇలాంటి ఘటనలు పదేపదే జరుగుతున్నాయని, ఇవి పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని శ్రీనివాసరావు డిమాండ్ చేశారు.



రుచియైన భోజన పదార్థములున్నను కలహముతో
కూడియుండిన ఇంటనుండుట కంటే నెమ్మది
కలిగియుండి వట్టి రొట్టె ముక్క తినుట మేలు!

– క్రైస్తవ ధర్మం

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, ఉత్తరాయణం, శిశిరఋతువు, ఫాల్గుణ మాసం, **తిథి:** శు.త్రయోదశి రా.7.03 వరకు, తదుపరి చతుర్దశి, **నక్షత్రం:** పుష్యమి ఉ.8.39 వరకు, తదుపరి ఆశ్లేష, **వర్జ్యం:** రా.9.01 నుండి 10.34 వరకు, **దుర్ముహూర్తం:** సా.4.27 నుండి 5.14 వరకు, **అమృత ఘడియలు:** లేవు.

సూర్యోదయం : 6.23
సూర్యాస్తమయం : 6.02
రాహుకాలం : సా.4.30 నుంచి 6.00 వరకు
యమగండం : ప.12.00 నుంచి 1.30 వరకు

మోహన్‌లాల్ (అగ్ర నటుడు)

రాయని డైరీ

మాధవ్ శింగరాజు

ముఖ్యమంత్రి అధికార నివాసం 'క్లిఫ్ హౌస్'లోని పచ్చికలో పినరయి విజయన్, నేను పక్కపక్కన నడుస్తున్నాం. ఇంటర్వ్యూ ఇంకా మొదలు కాలేదు.

"ఒకటి చెప్పండి సీఎం గారూ! మీరెందుకు ఎక్కడా కూడా నవ్వుతూ కనిపించరు?! మోదీజీని చూడండి, నిరంతరం నవ్వుకు అందుబాటులో ఉంటారు. రాహుల్ గాంధీ అయితే, 'నవ్వు పిట్ట'లా ఎప్పుడూ ఎవరో ఒకరి భుజం మీద వాలుతూనే ఉంటారు. మీరెందుకు అలా ఉండరు?" అని అడిగాన్నేను.

"చూడండి మిస్టర్ లాల్... 'నవ్వని మనిషి' అని నా మీద ఈ పదేళ్లలో చాలానే దుష్ప్రచారం జరిగింది! నిజానికి, నేనూ నవ్వగలను" అన్నారు విజయన్, సీరియస్‌గా.

"కానీ, సీఎం గారూ... నవ్వటం, నవ్వగలగటం రెండూ ఒకటేనంటారా?! నవ్వగలిగి ఉండీ, నవ్వక పోవటం అంటే నవ్వును ఆచరణలో పెట్టకపోవటమే కదా?" అన్నాను. ఆ మాటకు ఆయన నవ్వే ప్రయత్నం చేశారు కానీ, నవ్వటం ఆయన వల్ల కాలేదు.

"ఆచరణలో పెట్టటానికి 'నవ్వు' అనేది పార్టీ సిద్ధాంతం కాదు మిస్టర్ లాల్! సహజసిద్ధమైన ఒక మెరుపు. నాలో మెరుపు కనిపించకుండానే నేను ఉరుమునై పోతానా! ముందు మెరుపు కనిపిస్తేనే కదా, తర్వాత ఉరుము వినిపిస్తుంది. నాలో మెరుపే లేకుంటే వీళ్లంతా అంటున్నట్లు ఉరుము ఎక్కడి నుంచి వస్తుంది! అది చెప్పండి" అన్నారు విజయన్.

మెల్లిగా ఆయన ఇంటర్వ్యూ మోడ్‌లోకి వస్తున్నట్లు నేను గ్రహించాను. ఇంటర్వ్యూ పేరు 'ఇరువర్'.

'విజయన్ సీరియస్ మనిషి' అనే ఇమేజ్‌ని పోగొట్టి, విజయన్ కూడా మామూలు మనిషే! ఆయనా సినిమాలు చూస్తారు, ఆయనా పూల మొక్కల్ని చూసి ఆహ్లాదపడతారు అనే కొత్త ఇమేజ్‌ను తీసుకురావడమే 'ఇరువర్' ఉద్దేశం.

2019లో ప్రధాని మోదీజీని అక్షయ్ కుమార్ ఇంటర్వ్యూ చేస్తూ, "మోదీజీ! మీరు మామిడి పండ్లను ఎలా తింటారు? కోసుకుని తింటారా? లేక, కొరుక్కుని తింటారా?" అని అడిగిన అత్యద్భుతమైన ప్రశ్న ఆనాడు దేశ ప్రజల్ని ఉర్రూతలూగించింది. ఆ ఒక్క ప్రశ్నతో మోదీజీని దేశానికి ప్రియతమ నాయకుడిని చేసేశారు అక్షయ్.

"మోహన్‌లాల్ గారూ! మీరు కూడా అక్షయ్ లానే, విజయన్ సార్‌ని మన రాష్ట్రానికి మూడోసారి ప్రియతమ నాయకుడిని చేయాలి" అని ముందే నాకు ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చారు ఇంటర్వ్యూ దర్శకుడు టీకే రాజీవ్.

నిజానికి మోదీజీని అక్షయ్ ఇంటర్వ్యూ చేయటానికి ఎనిమిదేళ్ల ముందే, కేరళ కాంగ్రెస్ లీడర్ ఊమెన్ చాందీని నేను ఇదే 'ఇరువర్' పేరుతో ఇంటర్వ్యూ చేయవలసి వచ్చింది. అప్పుడు కూడా అన్నీ మామిడి పండ్ల ప్రశ్నలే! ఇప్పుడు విజయన్ ఇంటర్వ్యూలోనూ అవే పండ్లు! ఉదయం మీరు ఎన్ని గంటలకు లేస్తారు? తిరిగి రాత్రి ఎన్ని గంటలకు పడుకుంటారు? మీ హాబీస్ ఏంటి? మీకు ఎవరి సినిమాలంటే ఇష్టం?... ఇలాంటివి!

ఇంటర్వ్యూ మొదలవటానికి ముందు విజయన్‌ను నేను స్క్రిప్ట్‌లో లేని ప్రశ్నొకటి అడిగాను. "కేరళ ప్రజల కోసం మీరెంతో చేస్తున్నారు. అలాంటప్పుడు మీరు 'నవ్వని మనిషి' అయితే మాత్రం ఏమిటి?! అసలీ ఇంటర్వ్యూ అవసరం ఉందా?" అని అడిగాను.

అప్పుడు నవ్వారు విజయన్! ఆ నవ్వు మెరుపులా ఉంది!!

"మిస్టర్ లాల్! నవంబర్ 1న 'కేరళ కంప్లీట్ డిజిటల్ లిటరసీ' ప్రోగ్రాంకి మీకు ప్రత్యేకంగా ఆహ్వానం పంపినా మీరు రాలేదు. 'దృశ్యం–3' షూటింగ్‌లో ఉన్నానని చెప్పి తప్పించుకున్నారు! ఇప్పుడు వరుసగా మూడోసారీ కేరళలో మా పార్టీనే రావాలని నేను ఊహిస్తున్న దృశ్యం–3 నిజం కావాలంటే మీలా ఏ పార్టీకీ చెందని స్టార్‌లను, వారి ఫ్యాన్స్‌ని దగ్గర చేసుకోవాలి కదా! అందుకే ఈ ఇంటర్వ్యూ" అని మెరుపు ఉరిమినట్లుగా చెప్పారు విజయన్!

ఆ ఉరుములో... నాకు 'దృశ్యం–4' కనిపించింది!

అవినీతి ఊబిలో ఏపీ పాలన!

జనతంత్రం

వర్ధెల్లి మురళి

ఊపిరాడనివ్వని అవినీతి కంపు నేడు ఆంధ్రావనిని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నది. పాలనా యంత్రాంగం లంచాల మత్తులో జోగుతున్నదని కూటమి నేతలే బహిరంగంగా విమర్శిస్తున్నారు. చిన్నాచితకా పనులు కూడా చేతులు తడపందే కావడం లేదని లోకవాణి కోడై కూస్తున్నది. జగన్‌మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో, కాణీ ఖర్చు లేకుండా ప్రభుత్వ సేవలను ఇంటికి చేర్చిన సచివాలయ వ్యవస్థ ఇప్పుడు కోమాలోకి జారి పోయింది. రెండున్నర లక్షల మంది వలంటీర్లను నమ్మించి గొంతులు కోసింది కూటమి ప్రభుత్వం. సర్వేల పేరుతో పనిభారం పెంచి సచివాలయ సిబ్బందిని ఉద్దేశపూర్వకంగానే వేధిస్తున్నారు. ఉద్యోగాలు వదిలేసి పారిపోయేలా ప్రేరేపిస్తున్నారు. ఇప్పటికే పదుల సంఖ్యలో వారి ఆత్మహత్యలు, అకాల మరణాలు రికార్డయ్యాయి.

నిస్సంకోచంగా, యథేచ్ఛగా, బరితెగించి సాగుతున్న లంచ గొండి దర్బార్‌లకు ప్రజాప్రతినిధులే గాడ్‌ఫాదర్‌లుగా వ్యవహరించడం సంక్షోభ తీవ్రతకు అద్దం పడుతున్నది. కీలక శాఖల్లో పనిచేసే అధికారులను ఏరికోరి నియమించుకొని వారి నుంచి నెలవారీ వాటాలను ప్రజాప్రతినిధులు డిమాండ్ చేస్తున్నారన్న వార్తలు పదేపదే వినవస్తున్నాయి. అందుకు సంబంధించి కొందరు అధికారుల ఆడియోలు కూడా అడపాదడపా వెలుగులోకి వస్తున్నాయి. ఈ వ్యవహార శైలితో ప్రజాప్రతినిధులే స్వయంగా ఉద్యోగస్వామ్యాన్ని అవినీతి మేత కోసం ఉసిగొల్పుతున్నారు. ఈ పని చేస్తున్న సదరు ప్రజాప్రతినిధులకు నదురూ లేదు... బెదురూ లేదు. 'ఆవు చేలో మేస్తే... దూడ గట్టున మేస్తుందా?' అన్న సామెతను వారు శిరోధార్యంగా స్వీకరిస్తున్నారు.

'ఉద్యోగాల కల్పన' అనే దేవతావస్త్రం పేరు చెబుతూ ఉర్సా, లుల్లూ అండ్ అదర్స్‌కు ఖరీదైన భూముల్ని కట్టబెడుతున్న ప్రభుత్వ పెద్దల దూకుడు నుంచి ప్రజాప్రతినిధులు స్ఫూర్తి పొందుతున్నారు. పెద్దల కనుసన్నల్లోనే నడుస్తున్న కల్తీ మద్యం కార్ఖానాల నుంచి పారుతున్న కరెన్సీ చూసి ఉత్తేజం పొందుతున్నారు. అధినాయకుడు తమ బంధుత్వాలను గౌరవించి వేలకోట్ల విలువైన భూముల్ని చుట్టబెట్టడం క్షేత్రస్థాయి నాయకత్వాన్ని పులకింపజేస్తున్నది. సొంత పాల కంపెనీ, దాని అనుబంధ సంస్థల లాభాల కోసం దేవదేవుడినే రాజకీయాల్లోకి లాగగలిగిన ఆ లాఘవం జూనియర్ నాయకులకు నిజంగా ఒక పాఠ్యాంశమే!

పై స్థాయి నుంచి పొంగిపారిన స్ఫూర్తిని కింది స్థాయి కూడా అందిపుచ్చుకోవడంతో అవినీతి ప్రవాహం రాష్ట్ర మంతటా కట్టలు తెంచుకున్నది. దాని ఫలితమే కల్తీ పాల చావులు, కలుషిత జలాల మరణాలు, కృత్రిమ మద్యపు మరణ మృదంగం! పోషక బలాన్నిచ్చే పాలే కాటేస్తాయని ఎప్పుడైనా ఊహించామా? ప్రాణావసరమైన మంచినీళ్లే ప్రాణాలు తీస్తాయని కలగన్నామా? పాలూ, నీళ్లే కాదు. నేడు ఆంధ్ర రాష్ట్రంలో తింటున్నదీ, తాగుతున్నదీ సమస్తం కల్తీయేనని పాలక కూటమి నేతలే చెబుతున్నారు. గుంటూరు జిల్లా 'జనసేన' అధ్యక్షుని వీడియో ఒకటి ఈ మధ్యనే సంచలనం సృష్టించింది. ''ఉద్యోగులు భయంకరంగా లంచాలు వసూలు చేస్తున్నారు. ఊహించని స్థాయిలో అవినీతి పెరిగింది. పాస్‌బుక్కులో పొరపాట్లు సరిదిద్దడానికి కూడా వేల రూపాయలు సమర్పించుకోవలసి వస్తున్నది. చిరంజీవి ఠాగూర్ సినిమాను మించి ఇవాళ ఆంధ్రప్రదేశ్‌లో లంచావతారాలున్నాయి. అవినీతి అధికారుల నుంచి ఎమ్మెల్యేలు లంచాలు తీసుకుంటున్నారని చెప్పడానికి సిగ్గేస్తున్నది. అసలీ రాష్ట్రంలో కల్తీ లేకుండా ఏదైనా తింటున్నామని గుండెల మీద చేయి వేసుకొని చెప్పగలమా?'' పాలక కూటమిలోని ఓ పార్టీ జిల్లా స్థాయి అధ్యక్షుని మాటలివి!

రాజకీయ నాయకులు – అధికారులు లంచాల కోసం కుమ్మక్కు కావడం వల్లనే రాష్ట్రంలో ఇవాళ తినేదీ తాగేదీ సమస్తం కల్తీ అయిందనే అభిప్రాయం జన సామాన్యంలో బలపడింది. అదే అభిప్రాయాన్ని జనసేన నాయకుడు బహిరంగంగా ప్రకటించారు. పైస్థాయిలో అవినీతి ఉండకపోతే కింది స్థాయిలో ఇంత బరితెగింపు ఉండేది కాదు. అవినీతి వాటాల ఫలితంగా పాలనా యంత్రాంగంలో జవాబుదారీతనం అటకెక్కింది. ప్రభుత్వ పాలన పూర్తిగా పట్టాలు తప్పింది. శాంతి–భద్రతల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచి దనిపిస్తుంది. రక్షక భటులు పొలిటికల్ పోలీసింగ్‌కు మాత్రమే పరిమితం కావడంతో సంఘ విద్రోహ శక్తులు చెలరేగుతున్నాయి. ఈ శక్తులకు రాజకీయ నాయకత్వం అండ దండిగా లభిస్తున్నది.

'పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఎంతో...' అంటూ మురిసిపోయాడు ఒక కవి. ఆ భవితవ్యాన్ని పసితనంలోనే మసి చేస్తున్న కీచకసేనల పదఘట్టనలు పలుచోట్ల వినిపిస్తున్నాయి. మాజీ మంత్రి పరిటాల సునీత నియోజకవర్గంలో ఓ మైనర్ దళిత బాలికను బెదిరించి 14 మంది యువకులు కొన్ని నెలలపాటు అత్యాచారాలు చేసిన ఘటన రాష్ట్రమంతటా సంచలనం సృష్టించింది. తండ్రి లేని ఆ బాలిక బయటికి చెబితే చంపేస్తారన్న భయంతో నోరు మెదపలేకపోయింది. బయటపడిన తర్వాత కూడా అధికార పార్టీ మద్దతుదారులైన నిందితులను పట్టుకోవడానికి చట్టం తటపటాయించింది. కర్నూలు జిల్లాలో చిన్నారి బాలికలను బెదిరించి మద్యం తాగించి పాలక పార్టీ యువకులు అత్యాచారాలు చేసి వీడియోలు కూడా తీశారు. చిన్నారులపై జరిగిన ఇటువంటి అత్యాచారాలే డజన్‌కు పైగా ఇప్పటివరకు వెలుగు చూశాయి. అత్యాచారాలు సగటున రెండు రోజులకొకటి జరుగుతున్నాయని అధికారిక గణాంకాలే చెబు తున్నాయి.

హత్యలైతే సగటున రోజుకొకటి. రాజకీయ ప్రత్యర్థులపై వేధింపులు, రెడ్ బుక్ అరాచకాలు నేడు జగమెరిగిన సత్యాలు. జగన్ సర్కార్ ప్రవేశపెట్టిన ఇంటింటికీ రేషన్ డెలివరీ పథకాన్ని బాబు సర్కార్ ఎత్తివేసింది. కానీ, ఇప్పుడు రాష్ట్రంలో కోరుకున్న చోటుకి, కోరుకున్న సమయంలో డ్రగ్స్, మద్యం డోర్ డెలివరీ చేసే విధానం అమల్లో ఉందట! డబ్బులు వెదజల్లితే జరగని పాడు పని ఏదీ లేదని చెప్పుకుంటున్నారు. పైనున్న అధినేతల స్థాయి నుంచి కింది స్థాయి అధికారుల వరకూ ఈ దురవస్థకు అందరూ బాధ్యులే. తిలాపాపం తలా పిడికెడు! నిరాటంకంగా సాగుతున్న అత్యాచారాలు, అక్రమాలు, దౌర్జన్యాలు, భూదందాలు, అవినీతి, అసాంఘిక కార్యక్రమాలు దాచేస్తే దాగేవి కాదు. అందుకని వాటిని అంగీకరిస్తూనే అందుకు బాధ్యతను అధికార యంత్రాంగంపైనో, కొందరు ప్రజాప్రతినిధులపైనో నెట్టేయడానికి యెల్లో మీడియా పడరాని పాట్లు పడుతున్నది. అధినేత హెచ్చరించినా అనుచరులు దారికి రావడం లేదంటూ వాపోతున్నది. అసలు అధినేత సుద్దపూసైతే కదా! ఎవరైనా దారిలోకి వచ్చేది.

ఆవు పాలు, గేదె పాలే కాదు... రాష్ట్రంలో 'మిక్సీ పాలు' అనే మాట కూడా బాగా పాపులరైంది. అంటే పాలే లేకుండా పాలను తయారు చేయడమన్నమాట! పాల తయారీకి రసాయనాలను ఉపయోగించడమన్నది విచ్చలవిడిగా జరుగుతున్నదనీ, అవి మోతాదు మించడం వల్లనే రాజమండ్రి దుర్ఘటన జరిగిందనే అభిప్రాయాలు కూడా వినపడుతున్నాయి. అధికార యంత్రాంగం చిత్తశుద్ధి చూపెడితే వీటిని నియంత్రించడం అసాధ్యమేమీ కాదు. కానీ, వ్యవస్థీకృతమైన అవినీతి అందుకు అవకాశమివ్వదు. ఐదుగురు ప్రాణాలు కోల్పోవడానికీ, పలువురు అస్వస్థతకు గురి కావడానికీ ఈ వ్యవస్థీకృత అవినీతే కారణం. మంచినీటి పైపులైన్లు మురుగు నీటితో కలుషితమై, డయేరియా ప్రబలి శ్రీకాకుళంలో నలుగురు ప్రాణాలు కోల్పోయిన ఘటన కూడా ఆందోళన కలిగించింది. రెండొందల మంది వరకు అస్వస్థులయ్యారు. ఇటువంటి దుర్ఘటనలను నివారించే ప్రయత్నం చేయకపోగా ఈ విషాద తీవ్రతను తగ్గించి చూపేందుకు ప్రభుత్వం చేసిన ప్రయత్నం బెడిసికొట్టింది.

కల్తీ పాలు, కలుషిత నీటి విషాద ఘటనలపై ప్రతిపక్ష నేత జగన్ తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 'మీ నిర్లక్ష్యంతో ఇంకెంత మంది ప్రాణాలు తీస్తార'ని ఆయన 'ఎక్స్'లో ప్రశ్నించారు. పరిపాలనపై ముఖ్యమంత్రి పట్టుకోల్పోవడం వల్లనే ఇటువంటి దుర్ఘటనలు జరుగుతున్నాయని ఆయన ఆరోపించారు. కలుషిత నీరు, ఆహారం కారణంగా పలుమార్లు సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో, గురుకుల పాఠశాలల్లో వందలాది మంది అస్వస్థులయ్యారు. కురుపాంలో ఇద్దరు విద్యార్థినులు చనిపోయిన విషయాన్ని, రాష్ట్రవ్యాప్తంగా 900 మందికి పైగా అస్వస్థులైన సంగతిని కూడా జగన్ ప్రస్తావించారు. ఇన్ని ఘటనలు జరుగుతున్నా పరిస్థితిలో మార్పు రాకపోవడానికి కారణం రాజకీయ నాయకులు – కొందరు అధికారుల అవినీతి మిలాఖతే!

విచ్చలవిడి అవినీతి కారణంగా పాలనా యంత్రాంగానికి పక్షవాతం సోకినా, పైకి మాత్రం బాబు పాలనలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నదనే భజనను యెల్లో మీడియా యథాశక్తి కొనసాగిస్తూనే ఉన్నది. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ తానేనంటూ సెల్ఫ్ ప్రమోషన్ కార్యక్రమంలో ముఖ్యమంత్రి కూడా ఏమాత్రం తగ్గడం లేదు. అభివృద్ధి పేరుతో తన ఖాతాలో వేసుకున్న చాలా కార్యక్రమాలు 'క్రెడిట్ చోరీ' ద్వారా జగన్ ఖాతాలోంచి తెచ్చుకున్నవేనని జనానికి కూడా బాగా అర్థమైంది. రాష్ట్రం అభివృద్ధి పథంలో కాదు తిరోగమనంలో ఉన్నదని పడిపోయిన ప్రజల కొనుగోలు శక్తే నిరూపిస్తున్నది. 'కాగ్' లెక్కల ప్రకారమే రాష్ట్ర జీఎస్టీ రాబడి నానాటికీ తగ్గుతున్నది. 'సూపర్ సిక్స్' ఎన్నికల హామీల్లో అత్యంత ముఖ్యమైన, అధిక వ్యయమయ్యే రెండు పథకాలను (నిరుద్యోగ భృతి, ఆడబిడ్డ నిధి) పూర్తిగా ఎగవేసి మిగతా వాటిని అరకొరగా అమలుచేసి... 'సూపర్ సిక్స్'ను సూపర్ హిట్ చేశారని పదేపదే చెప్పుకోవడం ముఖ్యమంత్రికే చెల్లింది. అత్యున్నత స్థాయిలో జరుగుతున్న అవినీతి కారణంగా పాలనా యంత్రాంగంలో అవినీతి పెచ్చరిల్లింది. ప్రజాపాలన పడకేసింది. కనీసావసరాల కోసం, వైద్యం కోసం, మెరుగైన విద్య కోసం పేద ప్రజలు హాహాకారాలు చేస్తున్నారు. లేని అభివృద్ధి పేరుతో భజన బృందం చేస్తున్న కృత్రిమ సందడిలో వారి ఆర్తనాదాలు వినిపించక పోవచ్చు. కానీ సరైన సమయంలో అవి దీర్ఘశ్రుతితో శంఖారావమై వినపడవచ్చు.

> రాజకీయ నాయకులు – అధికారులు లంచాల కోసం కుమ్మక్కు కావడం వల్లనే రాష్ట్రంలో ఇవాళ తినేదీ తాగేదీ సమస్తం కల్తీ అయిందనే అభిప్రాయం జన సామాన్యంలో బలపడింది. అదే అభిప్రాయాన్ని జనసేన నాయకుడు బహిరంగంగా ప్రకటించారు. పైస్థాయిలో అవినీతి ఉండకపోతే కింది స్థాయిలో ఇంత బరితెగింపు ఉండేది కాదు. అవినీతి వాటాల ఫలితంగా పాలనా యంత్రాంగంలో జవాబుదారీ తనం అటకెక్కింది. ప్రభుత్వ పాలన పూర్తిగా పట్టాలు తప్పింది. శాంతి – భద్రతల గురించి ఎంత తక్కువ మాట్లాడుకుంటే అంత మంచి దనిపిస్తుంది. రక్షక భటులు పొలిటికల్ పోలీసింగ్‌కు మాత్రమే పరిమితం కావడంతో సంఘ విద్రోహ శక్తులు చెలరేగుతున్నాయి. ఈ శక్తులకు రాజకీయ నాయకత్వం అండ దండిగా లభిస్తున్నది.
>
> 'పసిపాపల నిదుర కనులలో ముసిరిన భవితవ్యం ఎంతో...' అంటూ మురిసిపోయాడు ఒక కవి. ఆ భవితవ్యాన్ని పసితనంలోనే మసి చేస్తున్న కీచకసేనల పదఘట్టనలు పలుచోట్ల వినిపిస్తున్నాయి.

vardhelli1959@gmail.com

స్వార్థంతో రాష్ట్రాన్ని ఎడారి చేస్తారా?

అభిప్రాయం

డా॥ సాకే శైలజనాథ్

బచావత్ ట్రిబ్యునల్ ద్వారా హక్కు దక్కిన కృష్ణా జలాలను సమర్థవంతంగా వినియోగించుకుని దేశంలో అత్యంత దుర్భిక్ష ప్రాంతాలైన రాయలసీమ, నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం జిల్లాల ప్రజల తడారిన గొంతులను తడిపేందుకు, పంటలను రక్షించేందుకు 2020 మే 5న నాటి సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి రాయలసీమ ఎత్తిపోతలకు శ్రీకారం చుట్టారు. రాష్ట్ర విభజన (2014) తర్వాత కృష్ణా నదీ జలాల వినియోగంలో ఏపీ, తెలంగాణల మధ్య విభేదాలు తలెత్తకుండా చూసేందుకు కృష్ణా బోర్డును కేంద్రం ఏర్పాటు చేసింది. బోర్డు పరిధిని నిర్దేశించే వరకూ ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలంను ఏపీ, నాగార్జున సాగర్‌ను తెలంగాణ నిర్వహించాలని కేంద్రం నిర్దేశించింది. కానీ... శ్రీశైలం ఎడమ గట్టు కేంద్రం, పులిచింతల విద్యుత్కేంద్రం తమ భూభాగంలో ఉన్నాయని తెలంగాణ సర్కార్ తమ అధీనంలోకి తీసుకున్నా నాడు చంద్రబాబు సర్కార్ మౌనం వహించింది.

తరలిస్తున్నా పట్టించుకోలేదు!

శ్రీశైలంలో 777 అడుగుల నుంచే ఎడమ గట్టు కేంద్రంలో విద్యుదుత్పత్తి చేస్తూ, దిగువకు 4 టీఎంసీలను తరలిస్తూ శ్రీశైలం ప్రాజెక్టును ఖాళీ చేస్తుండటం వల్ల... రాష్ట్ర వాటా నీళ్లు ఉన్నప్పటికీ పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌కు నీటిని సరఫరా చేయలేని దుస్థితి. శ్రీశైలం నుంచి 798 అడుగుల నుంచే రోజుకు 2 టీఎంసీలు తరలించేలా పాలమూరు–రంగారెడ్డి, కల్వకుర్తి సామర్థ్యాన్ని పెంచి రోజుకు 0.45 టీఎంసీలు తరలించేలా తెలంగాణ సర్కార్ చర్యలు చేపట్టింది. జూరాల, శ్రీశైలం ప్రాజెక్టుల నుంచి రోజుకు 7.95 టీఎంసీలు తరలించే సామర్థ్యం తెలంగాణకు ఉంది.

శ్రీశైలం ప్రాజెక్టులో 841 అడుగుల వద్ద పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌ను అమర్చారు. ప్రాజెక్టులో నీటి మట్టం 841 అడుగులు ఉంటే 2 వేల క్యూసెక్కులు... 854 అడుగులు ఉంటే 7 వేల క్యూసెక్కులను మాత్రమే పోతిరెడ్డిపాడు ద్వారా తరలించే అవకాశం ఉంటుంది. 881 అడుగుల స్థాయిలో నీటి మట్టం ఉన్న రోజుల్లో మాత్రమే ప్రస్తుత డిజైన్ ప్రకారం పోతిరెడ్డిపాడు ద్వారా 44 వేల క్యూసెక్కులు తరలించడానికి ఆస్కారం ఉంటుంది. ఆల్మట్టి, నారాయణపూర్ డ్యామ్‌ల నుంచి దిగువకు లక్ష క్యూసెక్కులు విడుదల చేసినా... జూరాల, శ్రీశైలం నుంచి వచ్చిన నీటిని వచ్చినట్టుగా తెలంగాణ తరలిస్తుండటంతో శ్రీశైలంలో నీటి మట్టం పెరగడం లేదు. దాంతో పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్‌పై ఆధారపడిన ఎస్సార్బీసీ, తెలుగుగంగ, గాలేరు–నగరి ప్రాజెక్టులకు 101 టీఎంసీల కేటాయింపులు ఉన్నా సరే, ఆ ప్రాజెక్టుల కింద ఉన్న 10.33 లక్షల ఎకరాల ఆయకట్టుకు నీళ్లందించలేని దుస్థితి నెలకొంది. ఇక సుంకేశుల బ్యారేజీ జలవిస్తరణ ప్రాంతంలో తుమ్మిళ్ల ఎత్తిపోతలను తెలంగాణ సర్కార్ చేపట్టి కేసీ కెనాల్ ఆయకట్టు రైతుల హక్కులకు విఘాతం కల్పిస్తున్నా నాడు చంద్రబాబు సర్కార్ నోరు మెదపలేదు.

హక్కులను పరిరక్షించడానికే...

తెలంగాణకు చంద్రబాబు తాకట్టు పెట్టిన హక్కులను పరిరక్షించడానికే వైఎస్ జగన్ రాయలసీమ ఎత్తిపోతలను చేపట్టారు. శ్రీశైలం ప్రాజెక్టులో 800 అడుగుల నుంచి రోజుకు 3 టీఎంసీలను పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ దిగువన కాలువలోకి ఎత్తిపోయడం ద్వారా ఎస్సార్బీసీ, తెలుగుగంగ, గాలేరు–నగరి ఆయకట్టుకు సకాలంలో నీళ్లందించి సుభిక్షం చేయాలనే లక్ష్యంతో రాయలసీమ ఎత్తిపోతల పనులను పరుగులు పెట్టించారు. ఇది పూర్తయితే వైఎస్ జగన్‌కు మంచి పేరొస్తుందనే దుర్బుద్ధితో చంద్రబాబు మహబూబ్‌నగర్ జిల్లాలోని టీడీపీ సానుభూతిపరులతో ఎన్జీటీలో కేసులు వేయించి, ఆ ఎత్తిపోతలకు సైంధవుడిలా అడ్డుపడ్డారు. ఆ అడ్డంకులను తొలగించుకుంటూ 2024 మార్చి వరకూ పనులను కొనసాగించారు. 90 శాతం పనులు పూర్తి చేశారు. పంపులు, మోటార్లు కూడా తెప్పించారు. వాటికి విద్యుత్ సరఫరా చేయడం కోసం విద్యుత్ సబ్‌స్టేషన్‌ను కూడా నిర్మించారు. కేవలం పంపులు, మోటార్లు అమర్చే పనులు మాత్రమే మిగిలాయి. కానీ... 2024 ఎన్నికల్లో టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి విజయం సాధించి, 2024 జూన్ 12న సీఎంగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేయడంతో సీమ ఎత్తిపోతలకు గ్రహణం పట్టింది.

◆ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులన్నీ తానే చేపట్టానంటూ సీఎం చంద్రబాబు మాట్లాడటం చూస్తుంటే నవ్వొస్తుంది. ఎన్నికల సమయంలో సాగునీటి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం... ఆ తర్వాత వాటిని విస్మరించడం చంద్రబాబుకు రివాజు. ఆయన వల్లే సీమ ఎత్తిపోతలకు గ్రహణం పట్టింది.

బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ అవార్డు ఇప్పటిదాకా అమల్లోకి రాలేదు. దానిపై సుప్రీం కోర్టు విచారిస్తోంది. చట్ట విరుద్ధంగా కర్ణాటక ఆల్మట్టి ఎత్తును పెంచేస్తున్నా చంద్రబాబు సర్కార్ పట్టించుకోవడం లేదు. ఆల్మట్టి ఎత్తును 524.24 మీటర్లకు పెంచేస్తే... శ్రీశైలానికి ఎగువ నుంచి ఆగస్టు చివరికి గానీ వరద వచ్చే అవకాశం లేదు. ఇది శ్రీశైలంలో నీటి లభ్యతపై తీవ్ర ప్రభావం చూపుతుంది. 2014–19 మధ్య అప్పర్ తుంగ, భద్ర డ్యాంల నుంచి 29.90 టీఎంసీలను ఎత్తిపోసేసి 5.25 లక్షల ఎకరాలకు నీళ్లందించేలా అప్పర్ భద్ర ప్రాజెక్టును చేపట్టినా నాటి సీఎం చంద్రబాబు కిమ్మనలేదు. అక్రమంగా చేపట్టిన అప్పర్ భద్ర ప్రాజెక్టును నిలుపుదల చేసేలా కర్ణాటకను ఆదేశించాలని కోరుతూ సుప్రీం కోర్టులో 2023, ఫిబ్రవరి 5న జగన్ ప్రభుత్వం రిట్ పిటిషన్ దాఖలు చేసింది. చంద్రబాబు సర్కార్ ఆ రిట్ పిటిషన్‌ను పట్టించుకోకుండా రాష్ట్ర హక్కులను హరిస్తోంది.

పోలవరాన్ని గోదాట్లో కలిపేస్తారా?

ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టులన్నీ తానే చేపట్టానంటూ సీఎం చంద్రబాబు మాట్లాడటం చూస్తుంటే నవ్వొస్తుంది. ఎన్నికల సమయంలో సాగునీటి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేయడం... ఆ తర్వాత వాటిని విస్మరించడం చంద్రబాబుకు రివాజు. 1996–1999 మధ్య సీఎం చంద్రబాబు వేసిన శిలాఫలకాల ముందు 1999–2002 మధ్య నాటి ప్రతిపక్ష నేత వైఎస్ రాజశేఖరరెడ్డితో కలిసి మొక్కలు నాటి నిరసన తెలిపిన బృందంలో నేనూ ఉన్నా. మహానేత వైఎస్ 2004లో అధికారంలోకి వచ్చాక... పోలవరంతో సహా 84 ప్రాజెక్టులను రూ. లక్ష కోట్ల వ్యయంతో కోటి ఎకరాలకు నీళ్లందించేలా 'జలయజ్ఞం' కింద ఒకేసారి చేపట్టి... పనులను పరుగులు పెట్టించి చరిత్ర సృష్టించారు. గోదావరి ట్రిబ్యునల్ అనుమతి ఇచ్చిన మేరకు 45.72 మీటర్ల ఎత్తుతో 194.6 టీఎంసీలు నిల్వ చేసేలా వైఎస్ పోలవరం చేపడితే... ఆ మేరకు నీటిని నిల్వ చేసేలా స్పిల్ వేను ఆయన తనయుడు జగన్ 2021లోనే పూర్తి చేశారు. ఇప్పుడు నీటి నిల్వ ఎత్తును 41.15 మీటర్లకే పరిమితం చేసిన చంద్రబాబు పోలవరం మెగా రిజర్వాయర్‌ను బ్యారేజ్‌గా మార్చేసి... రాష్ట్ర హక్కులను కాలరాసి మరోరకంగా చరిత్రలో నిలిచిపోయారు.

పోలవరాన్ని చంద్రబాబు బ్యారేజ్‌గా మార్చేయడంతో... ఆ ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టు 7.20 లక్షల ఎకరాల్లో కేవలం 1.98 లక్షల ఎకరాలకు, అదీ గోదావరి వరద రోజుల్లో మాత్రమే నీళ్లందించడానికి ఆస్కారం ఉంటుంది. అలాంటిది పోలవరం–బనకచర్లను అనుసంధానం చేసి రాయలసీమకు గోదావరి జలాలను తరలిస్తానని చంద్రబాబు చెప్పడం నమ్మదగినదేనా? నదీ జలాలపై రాష్ట్ర హక్కులు పరిరక్షించు కోవాలన్నా... జలయజ్ఞ ఫలాలు పూర్తి స్థాయిలో ఒడిసిపట్టు కోవాలన్నా... రాష్ట్రాన్ని సుభిక్షం చేసుకోవాలన్నా... చంద్రబాబు సర్కార్ దిగివచ్చే వరకూ మడమ తిప్పకుండా పోరాడాల్సిందే!

వ్యాసకర్త మాజీ మంత్రి

కుల ఘాతుకం

2026 ఫిబ్రవరి 18న నాగర్ కర్నూల్ జిల్లా, తాడూరు మండలం, కుమ్మెర గ్రామంలో జరిగిన ఘటన ఒక సాధారణ నేరం కాదు. రెండు నెలల పసిపాప మౌనిక మరణం కులాధిపత్యం, వెట్టి భావజాలం, వ్యవస్థల వైఫల్యానికి ప్రతీకగా నిలిచింది. వంద రూపాయల కొబ్బరికాయ రుసుము వివాదం కేవలం సాకు మాత్రమే; అసలు సమస్య శతాబ్దాలుగా కొనసాగుతున్న కుల అహంకారం.

మల్లన్న జాతర సందర్భంగా బాధితురాలు కీర్తి తన కుటుంబంతో దర్శనానికి వెళ్లింది. వంద రూపాయలు చెల్లించాలని నిర్వాహకులు చెప్పగా ఆమె ప్రశ్నించింది: 'గ్రామస్థులమే కదా, రుసుము ఎందుకు? రశీదు ఇస్తారా?' బాధిత కుటుంబం ఆరోపణల ప్రకారం ఆధిపత్య వర్గానికి చెందిన వ్యక్తులు దీనిని అవమానంగా తీసుకుని దాడి చేశారు. ప్రాణ రక్షణ కోసం పసిపాపను కాళ్ల వద్ద పెట్టి వేడుకున్నా, కాలితో తన్నడంతో పాప మరణించిందని కుటుంబం చెబుతోంది. ఇది కేవలం ఘర్షణ కాదు; సమానత్వ హక్కును వినియోగించినందుకు విధించిన శిక్ష.

రాజ్యాంగ హక్కుల ఉల్లంఘన

సమానత్వ హక్కు (నిబంధనలు 14, 15), గౌరవంగా జీవించే హక్కు (నిబంధన 21) రాజ్యాంగం కల్పించిన హామీలు. కుల ఆధారంగా అవమానించడం, దాడి చేయడం ఈ హక్కుల ఉల్లంఘన. పసిపాప మరణానికి కారణమైన చర్యలపై తగిన ఆధారాలతో 302 సెక్షన్ కింద కేసు నమోదు చేయాలి. ఇటువంటి ఘటనలను దేశ సమగ్రతకు ముప్పుగా పరిగణించే తీవ్రమైన సామాజిక నేరంగా గుర్తించాలి. గ్రామాల్లో చేతివృత్తుల వర్గాలు ఉచిత సేవ చేయాలనే భావజాలం ఇంకా కనిపిస్తుంది. ఇది రాజ్యాంగంలోని బలవంతపు చాకిరీ నిషేధానికి విరుద్ధం.

తీవ్రమైన నేరం జరిగినప్పుడు వెంటనే ప్రథమ సమాచార నివేదిక నమోదు చేయాలని అత్యున్నత న్యాయస్థానం 'లలిత కుమారి వర్సెస్ ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం' కేసులో స్పష్టం చేసింది. అయినప్పటికీ, ఈ ఘటనలో బాధితులపైనే ఎదురు కేసులు నమోదు చేయడం అనుమానాలకు తావిస్తోంది. ఇది వ్యక్తిగత దాడి మాత్రమే కాదు, గ్రామీణ కుల సమీకరణలు నిందితులను కాపాడే వ్యవస్థీకృత హింసగా మారిన ఉదాహరణ.

గ్రామాల్లో బీసీ, ఎస్సీ వర్గాలపై దాడులు కొనసాగుతున్నాయి. ఎస్సీ, ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం తరహాలో బీసీ వర్గాల రక్షణకు ప్రత్యేక చట్టం అవసరం. బీసీ మహాజన సమితి, కుల నిర్మూలన వేదిక, సత్యశోధక మహాసభలు దీని కోసం దీర్ఘకాలంగా పోరాడుతున్నాయి. రాష్ట్ర బీసీ కమిషన్ సమగ్ర నివేదిక సమర్పించి, ప్రభుత్వం చట్టరూపం ఇవ్వాలి. మౌనిక మరణం ఒక కుటుంబ విషాదం మాత్రమే కాదు, అది మొత్తం సమాజపు నైతిక పరీక్ష. కులం పేరుతో దాడులు జరిగేంత కాలం ప్రజాస్వామ్యం అసంపూర్ణమే. కులం రద్దు కావాలి– సమానత్వం నిలవాలి – మనుషులంతా ఒక్కటవ్వాలి.

– పి. రేణుక భూంపల్లి । టీచర్

సీజేఐ జస్టిస్ సూర్యకాంత్‌కు ఘన స్వాగతం

సీజేఐకి స్వాగతం పలుకుతున్న టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో వెంకయ్య

రేణిగుంట/తిరుమల: రెండు రోజుల రాష్ట్ర పర్యటన నిమిత్తం శనివారం రాత్రి రేణిగుంట విమానాశ్రయానికి చేరుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌కు ఘన స్వాగతం లభించింది. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, చిత్తూరు జిల్లా పరిపాలన న్యాయమూర్తి జస్టిస్ నైనాల జయసూర్య, హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ దొనడి రమేష్, జస్టిస్ మహేశ్వరరావు కుంచెం, జస్టిస్ టి.సి.డి. శేఖర్, డీఐజీ షిముషిభాజ్‌పాయ్, చిత్తూరు ఉమ్మడి జిల్లా ప్రిన్సిపల్ జడ్జి అరుణ సారిక, అడిషనల్ జిల్లా జడ్జి గురునాథం, తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు సాదరంగా స్వాగతం పలికారు. కాగా, సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ శనివారం రాత్రి తిరుమల చేరుకున్నారు. పద్మావతి అతిథిగృహానికి చేరుకున్న ఆయనకు టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి తదితరులు ఘన స్వాగతం పలికారు.

ప్రజలను ఆకర్షించేందుకు అసత్యాలు వ్యాప్తి

సోషల్ మీడియా దుర్వినియోగంపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జేకే మహేశ్వరి ఆందోళన

సాక్షి, అమరావతి: డిజిటల్ యుగంలో ప్రజలను ఆకట్టుకునే క్రమంలో సత్యాన్ని మరుగుపరుస్తున్నారని సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జితేంద్రకుమార్ మహేశ్వరి ఆందోళన వ్యక్తంచేశారు. సోషల్ మీడియా వినియోగం పెరిగిన తరువాత ఓ చిన్న పోస్టు క్షణాల్లో ప్రపంచాన్ని చుట్టేస్తోందని.. ఇది అసత్యాలు, అపోహలు, ద్వేషం వంటి వాటిని వ్యాపింపజేస్తోందని చెప్పారు. అంతేకాక.. వాక్ స్వాతంత్య్రం, నియంత్రణ మధ్య సమతుల్యత ఉండేలా చూడటం పెద్ద సవాలుగా మారిందన్నారు. ఇప్పుడు స్మార్ట్‌ఫోన్ ఉన్న ప్రతీ వ్యక్తి ఓ ప్రచురణకర్తగా, ప్రసారకర్తగా, గ్లోబల్ వ్యాఖ్యాతగా భావిస్తున్నాడని ఆయన తెలిపారు. వాక్ స్వాతంత్య్రాన్ని వినియోగించే ముందు ఇతరుల హక్కులకు భంగం కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. విజయవాడలో శనివారం సోషల్ మీడియా దుర్వినియోగంపై సీఆర్ మీడియా అకాడమీ–స్వేచ్ఛ ఫౌండేషన్ సంస్థ నిర్వహించిన సదస్సుకు జస్టిస్ మహేశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. స్వేచ్ఛ ముసుగులో చేసే నేరపూరిత వ్యాఖ్యలు, చట్టవిరుద్ధ ఉపన్యాసాలను ప్రత్యేకంగా చూడాలన్నారు. ఏంతో కష్టపడి సమాచారాన్ని సేకరించి, దానిని విశ్లేషించి వార్తలు రాసే పాత్రికేయులు, వాస్తవం ఏమిటో తెలీకుండా ఓ చిన్న పోస్టుపెట్టే కంటెంట్ క్రియేటర్‌తో పోటీపడాల్సి రావడం చాలా దురదృష్టకరమని అన్నారు.

కల్యాణ వెంకన్న సేవలో సుప్రీంకోర్టు న్యాయమూర్తి

సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సరస వెంకటనారాయణ భట్టి శనివారం తిరుపతి జిల్లా నారాయణవనం మండలంలోని శింగిరి కోన లక్ష్మీనరసింహస్వామిని, పద్మావతీ సమేత కల్యాణ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఆలయంలో మూలమూర్తులకు అభిషేకం, సుదర్శన హోమాల్లో న్యాయమూర్తి పాల్గొని తీర్థ ప్రసాదాలను అందుకున్నారు.

– నారాయణవనం

జలాధివాసం వీడనున్న సంగమేశ్వరుడు

కొత్తపల్లి: రోజురోజుకు శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం తగ్గుముఖం పడుతోంది. శనివారం జలాశయం నీటిమట్టం 885 అడుగుల నుంచి 859 అడుగులకు చేరుకుంది. దీంతో సప్తనది సంగమ ప్రాంతంలోని ప్రాచీన సప్తనది సంగమేశ్వరాలయం ప్రధాన శిఖర భాగం పూర్తిగా బయట పడుతోంది. చుట్టూ ఉన్న ఆలయ గోపురాలు కూడా కనిపిస్తున్నాయి. మరో 19 అడుగుల మేర నీటిమట్టం తగ్గితే పూర్తిస్థాయిలో సంగమేశ్వరుడు జలాధివాసాన్ని వీడి భక్తులకు దర్శనమివ్వనున్నారు.

సుప్రీంకోర్టు న్యాయవాది, జర్నలిస్టు శివరామిరెడ్డి మృతి

సాక్షి, అమరావతి: సుప్రీం కోర్టు న్యాయవాది, సీనియర్ జర్నలిస్టు డి. శివరామిరెడ్డి శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఎస్కే యూనివర్సిటీలో విద్యాభ్యాసం పూర్తి చేసిన ఆయన చాలా కాలం వివిధ తెలుగు, ఇంగ్లిష్ దినపత్రికల్లో పని చేశారు. సాక్షిలో కూడా జర్నలిస్టుగా పని చేశారు. ప్రస్తుతం సుప్రీం కోర్టులో న్యాయవాదిగా కొనసాగుతున్నారు. శనివారం సాయంత్రం హైదరాబాద్‌లోని ఈఎస్ఐ హిందూ శ్మశానవాటికలో అంత్యక్రియలు జరిగాయి. ఆయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. పలువురు న్యాయవాదులు, జర్నలిస్టులు అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

నేడు, రేపు ఈ-టోకెన్ల జారీ రద్దు

తిరుమల: తిరుమల శ్రీవారి దర్శనాలకు సంబంధించి మార్చి 3న చంద్ర గ్రహణం కారణంగా 2, 3 తేదీల్లో తిరుపతిలో జారీ చేసే స్లాటెడ్ సర్వ దర్శనం టోకెన్లు రద్దు చేసినట్టు టీటీడీ శనివారం ఒక ప్రకటనలో తెలిపింది. మార్చి 2, 3 తేదీల ఎస్ఎస్‌డీ టోకెన్లు ముందురోజు అనగా మార్చి 1, 2 తేదీల్లో జారీ చేయరు. 4వ తేదీ దర్శనానికి సంబంధించిన ఎస్ఎస్‌డీ టోకెన్లను మార్చి 3న జారీ చేస్తారు. అదేవిధంగా మార్చి 3న వీఐపీ బ్రేక్ దర్శనాలను కూడా టీటీడీ రద్దు చేసింది. ఈ కారణంగా మార్చి 2న వీఐపీ దర్శన సిఫార్సు లేఖలు స్వీకరించరు.

అన్షుమాలికకు అవుట్ స్టాండింగ్ లీడర్ షిప్ అవార్డు

నగరి: వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి ఆర్కే రోజా కుమార్తె అన్షు మాలిక అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఆమెకు యునైటెడ్ స్టేట్స్ బ్లూమింగ్‌టన్‌లోని ఇండియానా వర్సిటీ అవుట్‌స్టాండింగ్ లీడర్‌షిప్ అవార్డును ప్రదానం చేసింది. 2024 నవంబర్‌లో నైజీరియాలోని లోగోస్‌లో జరిగిన గ్లోబల్ ఎంటర్‌ప్రెన్యూర్ ఫెస్టివల్ సోషల్ ఇంపాక్ట్ విభాగంలో ఆమెకు ఈ పురస్కారం లభించింది. ఈ అవార్డును ఆమెకు వర్సిటీ యాక్టింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ లీసా లెనోయర్ అందజేశారు. ఏడాదికి ఒక్కరికి మాత్రమే అందించే ఈ అవార్డును ఈ ఏడాది అన్షు మాలిక దక్కించుకుంది. కుమార్తె అవార్డు అందుకోవడంపై రోజా హర్షం వ్యక్తం చేశారు.

నేటి నుంచి ఇష్టకామేశ్వరి దర్శనం

శ్రీశైలం ప్రాజెక్ట్: నల్లమల అడవుల్లో వెలసిన శ్రీ ఇష్టకామేశ్వరీ మాత దర్శనం ఆదివారం నుంచి పునఃప్రారంభం కానుంది. పులుల గణన, అమ్మవారి ఆలయ పరిసరాల్లో పలు అభివృద్ధి పనుల నేపథ్యంలో కొద్ది నెలలుగా అమ్మవారి దర్శనాన్ని నిలిపివేశారు. ప్రతి రోజు శ్రీశైలం శిఖరేశ్వరం వద్ద క్యూలైన్ భక్తులకు 104 టికెట్లు ఇస్తారు. 16 టికెట్లు ఆన్‌లైన్‌లో పొందవచ్చు. టికెట్‌కు ఒక్కో భక్తుడి నుంచి రూ.1,000 వసూలు చేసి అటవీశాఖ ఆధ్వర్యంలోని వాహనాలలో అమ్మవారి దర్శనానికి తీసుకెళ్తారు.

రాజకీయ నేతల చేతుల్లో పావులుగా మారొద్దు

సహచర పోలీసు అధికారులను వేధించవద్దు

- పోలీసు అధికారులకు డీజీ మాదిరెడ్డి ప్రతాప్ హితవు
- బిహార్ ప్రభుత్వ చర్యను తప్పుబట్టిన రిటైర్డ్ ఐజీ ఇ. దామోదర్
- ఐపీఎస్‌ల గ్రూపులో ఆయన పోస్టుపై స్పందించిన మాదిరెడ్డి
- పోలీసు వాట్సాప్ గ్రూపులలో హల్‌చల్

మాదిరెడ్డి ప్రతాప్

సాక్షి, అమరావతి: 'రాజకీయ నేతల చేతుల్లో పావులుగా మారొద్దు... మన సహచర పోలీసు అధికారులను వేధించేందుకు మీ తెలివితేటలు ఉపయోగించవద్దు' అని డైరెక్టర్ జనరల్ స్థాయి అధికారి మాదిరెడ్డి ప్రతాప్ పోలీసు అధికారులకు చేసిన సూచన ఇది. బిహార్ క్యాడర్ ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ అక్రమ అరెస్టుకు ప్రయత్నించిన ఏపీ పోలీసులకు చెంపపెట్టులా బిహార్ ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం విదితమే. బిహార్ ప్రభుత్వ చర్యను తప్పుబడుతూ రిటైర్డ్ ఐజీ ఇ. దామోదర్ ఐపీఎస్ అధికారుల వాట్సాప్ గ్రూపులో ఒక పోస్టు పెట్టారు. ఆ గ్రూపులో ప్రస్తుతం సర్వీసులో ఉన్న, రిటైర్ అయిన ఐపీఎస్ అధికారులు సభ్యులుగా ఉన్నారు. దామోదర్ పోస్టుపై డీజీ మాదిరెడ్డి ప్రతాప్ స్పందిస్తూ సర్వీసులో ఉన్న ఐపీఎస్ అధికారుల వాట్సాప్ గ్రూపులో ఇచ్చిన జవాబు ప్రస్తుతం యావత్ పోలీసు శాఖలో తీవ్ర చర్చనీయాంశం మారింది. ఆ వివరాలు ఇలా ఉన్నాయి.

బిహార్ ప్రభుత్వ నోటిఫికేషన్ న్యాయబద్ధం కాదు: రిటైర్డ్ ఐజీ ఇ. దామోదర్

బిహార్ క్యాడర్ పోలీసు అధికారులపై ఏ చర్యలు తీసుకునేముందు తమ అనుమతి తప్పనిసరి అని ఆ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన నోటిఫికేషన్ న్యాయబద్ధమైనది కాదు. ఆ రాష్ట్ర క్యాడర్ పోలీసు అధికారి సునీల్ నాయక్‌ను రక్షించేందుకే హడావుడిగా ఆ నోటిఫికేషన్ జారీ చేశారు. కేంద్ర ప్రభుత్వ అధికారులకు ఉద్దేశించిన నిబంధనను పోలీసు అధికారులకు వర్తింపజేయడం సరైన చర్య కాదు.

రాజకీయ నేతల చేతిలో పావులు కావద్దు: మాదిరెడ్డి ప్రతాప్

'మన తెలివితేటలన్నీ కూడా సహచర పోలీసు అధికారులను వేధించేందుకు ఉపయోగించవద్దు. ఇప్పటికే దేశంలో ఏపీలో మాత్రమే పలువురు పోలీసు అధికారులు జైలుకు వెళ్లారు. విచారణ ఎదుర్కొంటున్నారు. అందుకే రాజకీయ నేతల చేతుల్లో పావులుగా మారొద్దు. అధికారిక వ్యవహారాలపై దృష్టి పెడతాం. అంతేగానీ రాజకీయ నేతల ప్రభావానికి గురై ఇటువంటి కక్ష సాధింపు, ప్రతీకార చర్యలకు పాల్పడవద్దు. వాటికి ముగింపు పలుకుదాం'.

మాదిరెడ్డి స్పందన పట్ల హర్షం

రిటైర్డ్ ఐజీ దామోదర్ పెట్టిన పోస్టుపై పోలీసు అధికారుల్లోనే తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. పోలీసు అధికారులకు రక్షణ కల్పిస్తూ ఓ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌ను సాటి పోలీసు అధికారి తప్పుబట్టడం ఏమిటని ప్రశ్నించారు. పైగా పోలీసు అధికారుల సంక్షేమం, సమన్వయం కోసం ఉద్దేశించిన వాట్సాప్ గ్రూపులో అందుకు విరుద్ధమైన పోస్టు పెట్టడం పట్ల కూడా పోలీసు అధికారులు అంతర్గత సంభాషణల్లో తప్పుబట్టారు. ఈ నేపథ్యంలోనే డీజీ ర్యాంకు అధికారి మాదిరెడ్డి ప్రతాప్ కాస్త కటువుగానే స్పందించి సరైన సమాధానం ఇచ్చారని పలువురు అధికారులు అభిప్రాయపడుతున్నారు. పోలీసు శాఖ తీవ్ర గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటున్న ప్రస్తుత తరుణంలో ఒక్కరైనా ధైర్యంగా స్పందించి పోలీసు అధికారులు చట్టబద్ధంగా చేయాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేశారని ప్రశంసిస్తున్నారు.

రఘురామను తృప్తిపర్చేందుకే నాపై చర్యలు

- ఆయన అహాన్ని చల్లార్చేందుకు బిహార్‌లో రాష్ట్ర పరువు తీశారు
- ఎస్సీలన్నా, కాపులన్నా, ఎస్టీలన్నా ఆయనకు చులకన భావం
- త్వరలో ఆయన అక్రమాలకు తెర
- సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్

సాక్షి, అమరావతి: కేవలం డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు అహాన్ని తృప్తిపరిచేందుకే రాష్ట్ర ప్రభుత్వం తనకు అపకారం తలపెడుతున్నట్లు స్పష్టమైందని సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్‌కుమార్ చెప్పారు. త్వరలో తనను అరెస్టుచేస్తారని, ఆ ధీమాతోనే ఆయన ఆ విషయం చెప్పగలిగారన్నారు. 'పీవీ సునీల్‌కుమార్ అనుమతిస్తే ఆయన రెండు కాళ్లు కట్టేసి ఎమ్మెల్యేల క్రీడలు జరుగుతున్న మైదానంలోనే రబ్బరు బెల్ట్‌తో కొట్టిస్తా'నంటూ రఘురామ శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. త్వరలో ఆయన అరెస్టవుతారని కూడా ఆ ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై సునీల్‌కుమార్ స్పందిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. తనపై నమోదైన కేసు దర్యాప్తుతో సంబంధంలేకుండా కేవలం రఘురామకృష్ణరాజు కోసమే ప్రభుత్వం తనపై చర్యలు తీసుకునే అవకాశమున్నట్లు స్పష్టమైందన్నారు. ఆయన అహాన్ని చల్లార్చడం కోసం చేసిన తెలివి తక్కువ పనితో బిహార్‌లో ఆంధ్రప్రదేశ్ పరువు పోయిందని వ్యాఖ్యానించారు. అందుకోసమే ఎస్పీ దామోదర్ చౌదరి ఏకంగా గోడదూకి మరీ గిరిజన ఐపీఎస్ అధికారి సునీల్‌నాయక్‌ను అక్రమంగా అరెస్టుచేయడానికి యత్నించారన్నారు. ఆయన తన బృందంతో బిహార్‌లో మకాంవేసి మరీ రాష్ట్రం పరువు తీస్తున్నారని విమర్శించారు.

రఘురామ అత్యంత అవినీతిపరుడు..

రఘురామకృష్ణరాజు అహం, పొగరుతోనే మాదిగ వర్గానికి చెందిన పోలీసు అధికారి విజయ్‌పాల్‌ను అక్రమంగా అరెస్టు చేశారని సునీల్‌కుమార్ తెలిపారు. అలాగే, ఆయనను సంతృప్తిపరిచేందుకే కాపు సామాజికవర్గానికి చెందిన డాక్టర్ ప్రభావతిని ప్రభుత్వం వేధిస్తోందన్నారు. దళిత, గిరిజన, కాపు సామాజికవర్గాలకు చెందిన వారంటే రఘురామకృష్ణరాజుకు చాలా చులకన భావమని ఆయన వ్యాఖ్యానించారు. ఉండి నియోజకవర్గంలో క్షత్రియ సామాజికవర్గానికి చెందిన పొత్తూరి వెంకటేశ్వరరాజును వేధిస్తూ ఆయన ఇంటిని కూల్చివేసిన ఉదంతాన్ని కూడా సునీల్‌కుమార్ ప్రస్తావించారు. అత్యంత అవినీతిపరుడైన రఘురామకు అసలు సాటి మనుషులంటేనే పడదని విమర్శించారు. బ్యాంకులను రూ.2 వేల కోట్ల మేర మోసం చేసిన ఆయన నీతులు చెబుతుండటం హాస్యాస్పదంగా ఉందన్నారు. తన బ్యాంకు ఖాతాలో ఒక లక్ష రూపాయలైనా అక్రమంగా డిపాజిట్ అయినట్లు ఆయన రుజువు చేయగలరా అని సవాల్ విసిరారు. రఘురామకృష్ణరాజు అక్రమాలకు తెరపడే రోజు, ప్రజలే బుద్ధిచెప్పే రోజు త్వరలోనే వస్తుందని సునీల్‌కుమార్ చెప్పారు.

దళిత యువకుడిపై ఎస్ఐ క్రౌర్యం

టీడీపీ కాంట్రాక్టరు ఫిర్యాదుతో బెల్టుతో చితకబాదిన ఎస్ఐ

అపస్మారక స్థితిలోకి బాధితుడు

బాధితుడు గోవిందరాజులు

తడ: అధికార పార్టీ నాయకుల ఒత్తిళ్లకు తలొగ్గి.. వారి మెప్పు పొందేందుకు తిరుపతి జిల్లా తడ మండలంలోని కారూరు దళితవాడకు ఓ యువకుడ్ని తడ ఎస్ఐ కొండపనాయుడు శనివారం బెల్టుతో విచక్షణారహితంగా చితక్కొట్టాడు. బాధితుడు గోవిందరాజులు, గ్రామస్తుల కథనం ప్రకారం..

కారూరు దళితవాడలోని టీడీపీ నాయకుడు సిమెంట్ రోడ్డు కాంట్రాక్టు తీసుకున్నాడు. దళితవాడకు వెళ్లే దారిలో గ్రామదేవత విగ్రహం ఉన్న ప్రాంతాన్ని వదిలి, మిగిలిన స్థలంలో రోడ్డు వేసుకోవాలని గ్రామస్తులు కాంట్రాక్టర్‌ను కోరారు. వారి మాటలను పెడచెవిన పెట్టి 'రోడ్డును వేస్తామని.. మీకు దిక్కున్న చోట చెప్పుకోండి' అని కాంట్రాక్టర్ మొండిగా రోడ్డు పనులు చేపట్టాడు. అయితే, రోడ్డు పనులు గురువారం రాత్రి పూర్తికావడంతో అదేరోజు రాత్రి గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తంచేసి గ్రామదేవత వద్ద సిమెంట్ రోడ్డును కొంతమేర తొలగించారు. దీంతో కాంట్రాక్టరు శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు అందుకున్న ఎస్ఐ కొండపనాయుడు ఆగమేఘాలపై గ్రామానికి చెందిన గోవిందరాజులును రాత్రి 8 గంటల సమయంలో స్టేషన్‌కు తీసుకెళ్లి తిరిగి 10.30 గంటలకు ఇంటికి పంపించారు.

ఎస్ఐ బెల్టుతో తీవ్రంగా కొట్టాడు

శనివారం ఉదయం నిద్రలేచిన గోవిందరాజులు ముందుకు తూలిపడిపోయి అపస్మారక స్థితిలోకి చేరుకున్నాడు. కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అతనిని సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పోలీసులు తనపై చేసిన దాడిని గ్రామస్తులకు వివరించాడు. ఎస్ఐ బెల్టుతో తీవ్రంగా కొట్టాడని బాధితుడు చెప్పాడు. దీంతో.. ఆస్పత్రి వద్ద వారు ఆందోళన నిర్వహించారు. గ్రామానికి చెందిన దళిత నాయకుడు రవి నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబుకు ఘటనపై ఫిర్యాదు చేశారు. తిరుపతిలో సోమవారం ఎస్పీని కూడా కలిసి ఫిర్యాదు చేస్తామన్నారు. రెక్కాడితే కాని డొక్కాడని బాధితుడ్ని తీవ్రంగా కొట్టడంతో కూలి పనులకు వెళ్లే పరిస్థితి లేకుండాపోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు.

వెంకటేశ్వరరాజు దీక్ష శిబిరం వద్ద విధ్వంసం

- డిప్యూటీ స్పీకర్ వైఖరిని నిరసిస్తూ దీక్ష చేపట్టిన టీడీపీ నేత వెంకటేశ్వరరాజు
- టెంట్లు ధ్వంసం చేసి, కారు అద్దాలు పగలగొట్టి టీడీపీ జెండాలతో విధ్వంసం సృష్టించిన కొందరు వ్యక్తులు

టెంట్లు తొలగిస్తున్న దృశ్యం

సాక్షి, టాస్క్‌ఫోర్స్: ఒక వ్యక్తిపై పగబడితే ఇంత దారుణంగా ఉంటుందా అన్నట్టుంది శుక్రవారం రాత్రి పశ్చిమగోదావరి జిల్లా ఉండి మండలం వెలివర్రులో జరిగిన ఘటన. తనకు జరిగిన అన్యాయంపై నిరాహార దీక్ష చేపట్టిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి పొత్తూరి వెంకటేశ్వరరాజు (బుడ్డియ్యరాజు) దీక్షను భగ్నం చేసేందుకు కుట్ర పన్నినట్లు తెలుస్తోంది. వెలివర్రులో శుక్రవారం సాయంత్రం కొందరు వ్యక్తులు టీడీపీ జెండాలు చేతపట్టుకుని వెంకటేశ్వరరాజు దీక్ష చేస్తున్న ప్రాంతానికి ర్యాలీలా వచ్చారు. రోడ్డుపై నిలిపి ఉంచిన వెంకటేశ్వరరాజు కారుకు కట్టిన టీడీపీ జెండాను పీకేసి.. తమ వద్ద ఉన్న కర్రతో కారు అద్దాలను ధ్వంసం చేశారు. ఇది సరికాదంటూ స్థానిక వృద్ధుడు ఒకరు అడ్డుపడగా ఆయన్ని తోసేసి, వెంకటేశ్వరరాజు దీక్ష చేస్తున్న ప్రదేశానికి వచ్చారు. అక్కడ ఉన్న టెంట్లు, సామగ్రిని ధ్వంసం చేశారు. ఈ సందర్భంగా వారు 'ఎవర్రా మాకు అడ్డు వచ్చేది?' అంటూ హెచ్చరించినట్లు తెలుస్తోంది. నిరాహార దీక్ష చేస్తున్న వెంకటేశ్వరరాజు టెంట్‌లో ఉండగానే ఇదంతా చోటు చేసుకోవడం గమనార్హం. కాగా, వెలివర్రులో పొత్తూరి వెంకటేశ్వరరాజును పోలీసులు భీమవరం ప్రభుత్వాస్పత్రికి తరలించగా ఆస్పత్రిలోనూ నిరాహారదీక్ష కొనసాగిస్తున్నట్టుగా తెలుస్తోంది. వెంకటేశ్వరరాజును జిల్లా కమిటీ సస్పెండ్ చేసినట్టు తమకు ఆదేశాలు వచ్చాయని టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు కరిమెరక నాగరాజు తెలిపారు.

సౌందరరాజన్‌కు కన్నీటి వీడ్కోలు

సౌందరరాజన్ భౌతిక కాయంపై బియ్యం వేస్తున్న వైఎస్సార్‌సీపీ అధికార ప్రతినిధి శ్యామల

హైదరాబాద్: జీర్ణదేవాలయాల పరిరక్షణ ఉద్యమ కన్వీనర్, చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకుడు ఎంవీ సౌందరరాజన్ అంత్యక్రియలు శనివారం అశ్రునయనాల మధ్య పూర్తయ్యాయి. సౌందరరాజన్ తీవ్ర అనారోగ్యంతో శుక్రవారం మధ్యాహ్నం కన్నుమూసిన విషయం తెలిసిందే. ఉదయం 9 గంటలకు కుటుంబ సభ్యులు, బంధువులు శాస్త్రోక్తంగా అంత్యక్రియలకు ఏర్పాట్లు మొదలు పెట్టారు. సుమారు రెండు గంటల పాటు హోమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11.30 గంటలకు అంతిమయాత్ర మొదలైంది. మధ్యాహ్నం 12.30 గంటలకు బాలాజీ దేవాలయం వెనక భాగంలోని గోశాల పక్కన ఏర్పాటు చేసిన చితిపైకి ఆయన భౌతిక కాయాన్ని చేర్చారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు మంత్రాలు జపించారు. తర్వాత దహన సంస్కారాలు పూర్తిచేశారు. కాగా, సౌందరరాజన్ అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు పాల్గొని నివాళులర్పించారు. ఏపీ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశం మేరకు ఆ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఆరె శ్యామల, సౌందరరాజన్ అంత్యక్రియల్లో పాల్గొని నివాళులు అర్పించారు.

టీటీడీ బడ్జెట్‌కు ఆమోదం

ప్రయోగాత్మకంగా శ్రీవారి ముడుపు పత్రం పథకం

ఆదాయ వ్యయాలపై రూ.5,456.26 కోట్ల సమగ్ర ప్రణాళిక

తిరుమల: తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రూ.5,456.26 కోట్ల బడ్జెట్‌కు ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. తిరుమల అన్నమయ్య భవనంలో శనివారం ధర్మకర్తల మండలి సమావేశం అనంతరం టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో ఎం.రవిచంద్ర మీడియాకు వివరాలు వెల్లడించారు. ఈ బడ్జెట్‌లో భక్తుల సౌకర్యాల విస్తరణ, విద్యాసంస్థల ఆధునికీకరణ, భద్రతా వ్యవస్థ బలోపేతం, ఆలయాల అభివృద్ధి, ధార్మిక ప్రచార కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు.

శ్రీవారి ముడుపు పత్రం పథకం

భక్తుల సౌకర్యార్థం శ్రీవారి ముడుపు పత్రం పథకాన్ని ప్రయోగాత్మకంగా ప్రారంభించాలని నిర్ణయించారు. భక్తులు యూపీఐ ద్వారా చెల్లింపులు చేసి ముడుపు పత్రాలు పొందవచ్చు. వాటిని నేరుగా హుండీలో సమర్పించవచ్చు. నగదు, నాణేలు తీసుకురావాల్సిన అవసరం లేకుండా చేసే ఈ విధానం భక్తులకు సులభతరం కానుంది.

రిలయన్స్ విరాళంతో అత్యాధునిక వంటశాల

తిరుమలలో మరో అన్నప్రసాద భవనం, అత్యాధునిక సాంకేతికతతో వంటశాల నిర్మాణానికి ధర్మకర్తల మండలి ఆమోదం తెలిపింది. రిలయన్స్ సంస్థ రూ.100 నుంచి రూ.120 కోట్ల విరాళంతో ఈ ప్రాజెక్టు అమలుకానుంది. ఆలయాలు, ప్రాకారాలు, రాజగోపురాల నిర్మాణ వ్యయాల దృష్ట్యా శ్రీవాణి ట్రస్టు మార్గదర్శకాలలో మార్పులకు సమావేశం ఆమోదం తెలిపింది. ఒంటిమిట్టలో 108 అడుగుల జాంబవంతుడి విగ్రహ నిర్మాణానికి రూ.20.17 కోట్లతో డ్రై ఐలాండ్ నిర్మాణం, కోయంబత్తూరు, గువహటి, బెలగావి, పాట్నా సమీపంలోని మోకామా ప్రాంతాల్లో ఆలయాల నిర్మాణానికి భూముల స్వీకరణ, పార్వతీపురం మన్యం జిల్లాలో రూ.14.25 కోట్లతో దివ్యక్షేత్ర నిర్మాణానికి నిర్ణయించారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాలకు ప్రత్యేక ఏర్పాట్లు, విద్యుత్ అలంకరణలు, ప్రజాప్రసార వ్యవస్థ, ఎల్‌ఈడీ బోర్డుల కోసం రూ.4.25 కోట్లు కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నారు. భక్తుల భద్రత నిమిత్తం తిరుపతిలో 356 మంది, తిరుమలలో 371 మంది భద్రతా సిబ్బందిని నియమించడంతోపాటు అలిపిరి తనిఖీ కేంద్రంలో రూ.8 కోట్లతో ఎక్స్–రే స్కానర్లు, లోహ గుర్తింపు పరికరాల ఏర్పాటు, దేశవ్యాప్తంగా టీటీడీ ఆలయాలు, సత్రాలు, వసతి గృహాల పర్యవేక్షణకు రూ.10.75 కోట్లతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గోశాలలు, ఇంక్యుబేషన్ సెంటర్ అభివృద్ధికి రూ.11.28 కోట్లు కేటాయించాలని వకుళమాత ఆలయంలో 'అక్షర గోవిందం' కార్యక్రమం చేపట్టాలని నిర్ణయించారు.

అసత్య ప్రచారం చేస్తే చర్యలు

తిరుమలపై అసత్య కథనాలతో సామాజిక మాధ్యమాల్లో పోస్టులు చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టీటీడీ హెచ్చరించింది.

జనసేన నేత చెర నుంచి స్థలాన్ని కాపాడండి

డిప్యూటీ సీఎంకు బాధితురాలి విన్నపం

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): గుంటూరు జిల్లాకు చెందిన జనసేన పార్టీ నేత కిలారి రోశయ్య చెర నుంచి తన స్థలాన్ని కాపాడాలని గుమ్మడి భారతి అనే మహిళ డిమాండ్ చేశారు. శనివారం గుంటూరులోని జీటీ రోడ్డులోని వారి స్థలం వద్ద ఆమె ఆవేదనను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు వీడియో రూపంలో విన్నవించారు. అందులో ఆమె మాట్లాడుతూ.. తన భర్త గుమ్మడి రాజారావు చనిపోయిన తరువాత జీటీ రోడ్డులో ఉన్న స్థలాన్ని రోశయ్య కబ్జా చేసి అక్రమ నిర్మాణం చేస్తున్నారని ఆరోపించారు. దీనిపై నగర కమిషనర్‌కు ఎన్నో సార్లు ఫిర్యాదు చేసినా ఫలితం లేదన్నారు. ఎవరైన స్థలం దగ్గరకు వస్తే వారి గుండాలను పెట్టి బెదిరించి.. దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు. ఆయన దగ్గర ఎటువంటి డాక్యుమెంట్స్ లేకపోయినప్పటికి కావాలనే ఎస్సీ కులానికి చెందిన తమ ఆస్తిని ఆక్రమించుకోవాలని చూస్తున్నారని ఆరోపించారు.

తప్పుడు వార్తపై 'జూడా'ల నిరసన

లబ్బీపేట(విజయవాడతూర్పు): తమ కాలేజీ ప్రతిష్టను దిగజార్చే విధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా, దురుద్దేశపూర్వకంగా ఆంధ్రజ్యోతిలో తప్పుడు వార్త రాశారని విజయవాడ సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాలకు చెందిన జూనియర్ వైద్యులు(జూడాలు) ఆగ్రహం వ్యక్తం చేశారు. 'విద్యావనంలో గంజాయి మొక్కలు' అంటూ ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనంపై శనివారం సిద్ధార్థ ప్రభుత్వ వైద్య కళాశాల వద్ద జూనియర్ వైద్యులు నిరసన తెలిపారు. ఇలాంటి అసత్య కథనాల వల్ల విద్యార్థుల గౌరవానికి, కళాశాల ప్రతిష్టకు భంగం కలుగుతుందని నినదించారు. ఈ సందర్భంగా పలువురు జూనియర్ వైద్యులు మాట్లాడుతూ నాలుగు దశాబ్దాల చరిత్ర కలిగిన, ఎంతో మంది వైద్యులను సమాజానికి అందించిన ప్రముఖ వైద్య కళాశాల గురించి తప్పుడు వార్త రాయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జూడాల అసోసియేషన్ ప్రతినిధులు, హాస్టల్ అసోసియేషన్ సభ్యులు డాక్టర్ పి.జాగృతి, డాక్టర్ రియాజ్, గణేష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

కొల్లేటి పెద్దింట్లమ్మకు కలువ బోనాలు

ఏలూరు జిల్లా కొల్లేటికోట పెద్దింట్లమ్మ జాతరలో ప్రధాన ఘట్టమైన శ్రీ జలదుర్గాగోకర్ణేశ్వర స్వామి కల్యాణోత్సవం తిలకించడానికి వేలాదిగా శనివారం కొల్లేరుకు తరలివచ్చారు. ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల కొల్లేరు గ్రామాల నుంచి 15 వేల మందికిపైగా మహిళలు పెద్దింట్లమ్మకు కలువ బోనాలు సమర్పించారు. కొల్లేరు సరస్సులో సహజసిద్ధంగా లభించే కలువ పువ్వులను బోనాలకు అలంకరించారు. – కైకలూరు

MSME TECHNOLOGY DEVELOPMENT CENTRE CHENNAI
Government of India Autonomous Body
CFTI, 65/1, G.S.T Road, Guindy, Chennai – 600 032
Organises 3 days training Program on
AI-Powered Performance Marketing Mastery
DATE : 13th Mar to 15th Mar 2026 | FEES : Rs.15000/- including GST
TIME : 10.00 am to 5.00 pm | EDUCATION : Minimum 8th std
VENUE : Vijayawada Chamber of Commerce & Industry, Chamber Road, Gandhi Nagar, Vijayawada – 520 003.
Course Content : Google Ads, Meta (Facebook & Instagram) Ads, LinkedIn Ads + AI-powered tools for creative, targeting & optimization. Funnel building, audience strategy, ad copywriting, campaign scaling, ROAS-driven decision making, and performance dashboard management. Includes case studies, and agency/freelance business model setup
Who may Attend : Business owners, Marketing professionals, Agency founders, Students, Freelancers, Sales leaders transitioning to digital, Corporate marketing teams, Retired people, Interested People
CASH DEPOSIT NOT ALLOWED
Fees to be paid by DD drawn in favour of "Director, MSME TDC CHENNAI payable at CHENNAI
For more details contact Deputy Director, Room No.1 – MSME TDC, Chennai – 32.
Ph: 044 22501529/27 Email: msmetdc@cftichennai.in. Web : www.cftichennai.in
88077 00655 / 88077 00688 / 88077 00622 / 96526 11022
GOVT OF INDIA CERTIFICATE WILL BE ISSUED TO SUCCESSFUL CANDIDATES

భగ్గుమన్న పశ్చిమాసియా

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా భీకర దాడులు | దద్దరిల్లుతున్న టెహ్రాన్, ఇతర నగరాలు

- భారీగా క్షిపణులు, బాంబు దాడులు
- ఖమేనీ తదితరులే లక్ష్యంగా వేట
- పలువురు కీలక కమాండర్ల మృతి!
- స్కూలుపై దాడి, 85 మంది బలి
- మృతులు 200, క్షతగాత్రులు 700
- భారీగా ప్రతిదాడులకు దిగిన ఇరాన్
- ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్ల వర్షం
- అమెరికా గల్ఫ్ స్థావరాలపై దాడులు
- బహ్రెయిన్, యూఏఈ, ఖతర్, సౌదీ సహా ఆరేడు దేశాల్లో పేలుళ్లు

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ | ఇరాన్ సుప్రీం నేత ఖమేనీ | ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు

దుబాయ్: అమెరికా అన్నంత పనీ చేసింది. పశ్చిమాసియాను మరోసారి రణరంగంగా మార్చింది. మిత్ర దేశం ఇజ్రాయెల్‌తో కలిసి ఇరాన్‌పై శనివారం భారీ స్థాయిలో దాడులకు దిగింది. 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'పేరిట అమెరికా, 'ఆపరేషన్ రోరింగ్ లయన్'పేరుతో ఇజ్రాయెల్ రణన్నినాదం చేశాయి. శనివారం ఉదయం ఇరాన్ రాజధాని టెహ్రాన్‌తో పాటు పలు ప్రాంతాలపై క్షిపణులు, బాంబు దాడులతో విరుచుకుపడ్డాయి. ముఖ్యంగా ఉత్తర టెహ్రాన్‌లో 30కి పైగా ప్రాంతాలపై ఒకేసారి దాడులకు దిగాయి. ఇరాన్ నాయకత్వాన్నే లక్ష్యం చేసుకున్నట్టు ఇరు దేశాలూ ప్రకటించాయి. సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ (86), అధ్యక్షుడు మసూద్ పెజెష్కియాన్‌తో పాటు ఇతర అగ్ర నేతలే లక్ష్యంగా దాడులు కొనసాగాయి. తొలి పేలుళ్లు ఖమేనీ, పెజెష్కియాన్ నివాసాలు, కార్యాలయాల సమీపంలోనే చోటుచేసుకున్నాయి. అప్పటికే ఖమేనీ, పెజెష్కియాన్‌ను సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు ఇరాన్ వర్గాలు పేర్కొన్నా, పలువురు ఇరాన్ కీలక సైనిక కమాండర్లు, నేతలు దాడుల్లో మరణించినట్టు చెబుతున్నారు. ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ ప్రధాన కార్యాలయ భవనంపై జరిగిన భారీ క్షిపణి దాడులు ఈ వార్తలకు బలం చేకూరుస్తున్నాయి. టెహ్రాన్‌తో పాటు ఇరాన్‌వ్యాప్తంగా పలు నగరాలు పేలుళ్లతో దద్దరిల్లిపోతున్నాయి. టెహ్రాన్‌లో ఎక్కడ చూసినా దట్టమైన పొగ వెలువడుతోంది. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడికి దిగడం 8 నెలల్లో ఇది రెండోసారి. గత జూన్‌లో అవి జరిపిన దాడుల్లో ఇరాన్ వైమానిక రక్షణ వ్యవస్థలు తదితరాలు బాగా దెబ్బతిన్నాయి. అమెరికాతో పూర్తి సమన్వయంతో దాడులు జరుపుతున్నట్టు ఇజ్రాయెల్ పేర్కొంది. ఇరు దేశాల సైన్యం నెలల తరబడి రూపొందించిన వ్యూహం మేరకు దాడులు కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. వీటిలో ఏ మేరకు ప్రాణనష్టం జరిగిందో తెలియరాలేదు. ఇరాన్ కూడా కొద్ది గంటల్లోనే తేరుకుని దీటుగా స్పందిస్తోంది. తొలుత ఇజ్రాయెల్‌పై క్షిపణులు, డ్రోన్లతో విరుచుకుపడింది. ఆ వెంటనే బహ్రెయిన్, కువైట్, ఖతార్, యూఏఈల్లోని అమెరికా సైనిక స్థావరాలపై కూడా క్షిపణి దాడులకు దిగింది. కువైట్ విమానాశ్రయంపై డ్రోన్లతో దాడి చేసింది. శనివారం రాత్రి సౌదీ అరేబియా, దుబాయ్‌పైనా క్షిపణుల వర్షం కురిపించింది. ఈ ఘర్షణలు కనీసం కొద్ది వారాల పాటు కొనసాగుతాయని అమెరికా, ఇజ్రాయెల్ రక్షణ శాఖ వర్గాలను ఉటంకిస్తూ వెలువడుతున్న వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. అదే జరిగితే పరిస్థితులు త్వరలోనే పూర్తిస్థాయి యుద్ధానికి దారి తీయవచ్చంటున్నారు. ఇరాన్‌పై అమెరికా దాడిని విపక్ష డెమొక్రటిక్ పార్టీ తీవ్రంగా తప్పుబట్టింది. కాంగ్రెస్ అనుమతి లేకుండా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏకపక్షంగా యుద్ధానికి దిగారంటూ మండిపడింది. మరోవైపు ఇరాన్‌కు దన్నుగా తామూ యుద్ధరంగంలోకి దిగుతామని హెజ్బొల్లా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌తో పాటు ఎర్ర సముద్రంలోని రవాణా నౌకలను కూడా తిరిగి లక్ష్యంగా చేసుకుంటామని యెమన్‌కు చెందిన హౌతీ మిలిటెంట్ గ్రూపు పేర్కొంది.

ఇరాన్ రక్షణ మంత్రి మృతి!

రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ కూడా

రక్షణ మంత్రి అమీర్

ఇజ్రాయెల్ జరిపిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నసీర్‌జాదే, రెవల్యూషనరీ గార్డ్స్ కమాండర్ మొహమ్మద్ పక్పూర్ చనిపోయినట్లు రాయిటర్స్ వార్తా సంస్థ తెలిపింది. అయితే వీరిద్దరి మరణాన్ని ఇరాన్ ఇంకా అధికారికంగా ధ్రువీకరించలేదు. రక్షణ మంత్రిగా బాధ్యతలు చేపట్టకముందు అమీర్ నసీర్‌జాదే ఇరాన్ సాయుధ దళాలకు డెప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్‌గా సేవలందించారు. ఆయన యుద్ధ పైలట్‌గా తన కెరీర్‌ను మొదలుపెట్టి దేశ రక్షణమంత్రి అయ్యారు.

అణు స్థావరాలపైనా దాడులు

ఇరాన్‌లోని అణు స్థావరాలపై ఇజ్రాయెల్, అమెరికా ముమ్మర దాడులు చేస్తున్నాయి. ఇస్ఫహాన్‌లోని అణు కేంద్రాలు పేలుళ్లతో దద్దరిల్లుతున్నాయి. ప్రధాన క్షిపణుల కేంద్రం తబ్రీజ్‌పైనా భారీ స్థాయిలో దాడులు జరుగుతున్నాయి. టెహ్రాన్, షిరాజ్, తబ్రిజ్‌తో పాటు నౌకా కేంద్రాలైన చాబహార్, బుషెహర్, అసాలుయెతో పాటు కోమ్, కరజ్, కెర్మన్‌షా తదితర నగరాలు కూడా దాడులకు గురయ్యాయి. వాటిమీదుగా వెలువడుతున్న దట్టమైన పొగ దాడుల తీవ్రతకు అద్దం పడుతోంది. దక్షిణ ఇరాన్‌లోని హార్మోగన్ ప్రావిన్స్‌లో మినాబ్ నగరంలో ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడుల్లో ఏకంగా 85 మందికి పైగా విద్యార్థులు దుర్మరణం పాలైనట్టు ప్రభుత్వ వార్తా సంస్థ పేర్కొంది. మరో 50 దాకా గాయపడ్డట్టు చెబుతున్నారు. దేశవ్యాప్తంగా మృతుల సంఖ్య 200 దాటిందని, 700 మందికి పైగా గాయపడ్డారని ఇరాన్ పేర్కొంది. ఇరాన్ సైనిక, ప్రభుత్వ, నిఘా కార్యాలయాలను కూడా ఇజ్రాయెల్ లక్ష్యంగా చేసుకుంది. ముఖ్యంగా రక్షణ, అణు స్థావరాలపై పెద్ద సంఖ్యలో క్షిపణి దాడులు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఖమేనీ, ఇతర అగ్ర నేతల నివాసానికి దారితీసే మార్గాలన్నింటినీ మూసేశారు. దేశవ్యాప్తంగా మొబైల్ సేవలను కూడా నిలిపేశారు. ఖమేనీని టెహ్రాన్ నుంచి సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు చెబుతున్నారు. దాడుల నేపథ్యంలో దేశవ్యాప్తంగా ప్రజలు నగరాలు వీడి సురక్షిత ప్రాంతాలకు తరలుతున్నారు. ఇరాన్ ప్రతిదాడులతో ఇజ్రాయెల్‌లో ఏ మేరకు ఆస్తి, ప్రాణనష్టం జరిగిందీ తెలియరాలేదు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో దేశవ్యాప్త ఎమర్జెన్సీ ప్రకటించారు. ఇరాన్ క్షిపణులను మధ్యలోనే అడ్డుకుంటున్నట్టు సైన్యం పేర్కొంది. ఇరాన్‌పై దాడులను ట్రంప్ ఫ్లోరిడాలోని మారా లాగో ఎస్టేట్ నుంచి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

అమెరికా సైనికులను వందలాదిగా చంపేశాం: ఇరాన్

గల్ఫ్‌వ్యాప్తంగా పలు దేశాల్లో ఉన్న అమెరికా స్థావరాలను ఇరాన్ లక్ష్యంగా చేసుకుంది. మొత్తం 14 స్థావరాలను తీవ్రంగా దెబ్బ తీయడంతో పాటు వందల మంది అమెరికా సైనికులను చంపేసినట్టు ప్రకటించింది! అబుదాబిలో అల్ దఫ్రా వైమానిక స్థావరంలోని అమెరికా సైనిక వ్యవస్థలపై క్షిపణి దాడులు జరిగాయి. తమ దేశంలోని అమెరికా నావికా స్థావరం ఐదో ఫ్లీట్ ప్రధాన కార్యాలయంపై క్షిపణి దాడులు జరిగినట్టు బహ్రెయిన్ ధ్రువీకరించింది. పశ్చిమాసియాలో అమెరికా సైన్యానికి ప్రధాన స్థావరమైన కువైట్ కూడా సైరన్లు, పేలుళ్ల మోతతో అట్టుడికిపోయింది. ఖతర్‌లోని అల్ ఎడెయిడ్, కువైట్‌లోని అల్ సలేం వైమానిక స్థావరాలపైనా దాడులు జరిగాయి. దుబాయ్, జోర్డాన్, దోహాతో పాటు ఇరాక్‌లో కూడా ఇవే దృశ్యాలు కన్పించాయి. రెండు బాలిస్టిక్ మిస్సైళ్లను నేలకూల్చినట్టు జోర్డాన్ సైన్యం పేర్కొంది. అయితే జోర్డాన్ రాజధాని అమ్మాన్‌తో పాటు ఇర్బిద్, జర్ఖా, మదాబా, జరాష్ తదితర నగరాల్లో బాంబు పేలుళ్లు చోటుచేసుకుంటున్నాయి. యూఏఈపై ఇరాన్ క్షిపణి దాడుల్లో ఒకరు మరణించినట్టు తెలుస్తోంది. తమపై రెండు దఫాలుగా జరిగిన దాడి యత్నాలను పూర్తిగా నిర్వీర్యం చేసినట్టు ఖతర్ ప్రకటించింది. యూఏఈ, బహ్రెయిన్, ఖతర్, కువైట్‌పై దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. వాటిని తక్షణం కట్టిపెట్టకుంటే తీవ్ర పరిణామాలు తప్పవని ఇరాన్‌ను హెచ్చరించింది. తర్వాత కాసేపటికే సౌదీలోని రియాద్ తదితర ప్రాంతాలపై ఇరాన్ క్షిపణి దాడులకు దిగింది! అయితే వాటిని మధ్యలోనే అడ్డుకుని కూల్చేసినట్టు సౌదీ ప్రకటించింది. తమపై ఇరాన్ దాడులను పిరికిపంద చర్యగా అభివర్ణించింది. ఆ దేశానికి తగిన రీతిలో బుద్ధి చెబుతామంటూ హెచ్చరించింది. రోజుకు 1.4 కోట్ల బ్యారెళ్ల చమురు రవాణా జరిగే హార్మూజ్ జలసంధి గుండా నౌకల రాకపోకలను నిలిపేసినట్టు ఇరాన్ ప్రకటించింది.

దుబాయ్‌పై ఇరాన్ క్షిపణి దాడి

టెహ్రాన్‌లో పేలుడు తీవ్రతను పరిశీలిస్తున్న స్థానికులు

జెరూసలేంపైకి దూసుకెళ్తున్న క్షిపణి

టెహ్రాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ క్షిపణి దాడుల దృశ్యాలు

బహ్రెయిన్‌లోని అమెరికా వైమానిక స్థావరంపై ఇరాన్ క్షిపణి దాడులు

తొలి దాడి ఇజ్రాయెల్‌దే

శనివారం తొలుత ఇజ్రాయెలే దాడులకు తెర తీసింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, అధ్యక్షుడు పెజెష్కియానే లక్ష్యంగా ఉదయాన్నే వారి నివాసాలు, కార్యాలయ సముదాయాలపై పెద్దపెట్టున క్షిపణి దాడులకు దిగింది. ఆ వెంటనే మొత్తం టెహ్రాన్‌తో పాటు దేశవ్యాప్తంగా పలు నగరాలపై బాంబుల వర్షం కురిపించింది. అనంతరం అమెరికా సైన్యం కూడా రంగంలోకి దిగింది. ఇరాన్ అగ్ర నేతలతో పాటు అణు స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుని క్షిపణులు, భారీ బాంబులతో విరుచుకుపడింది. కొద్ది గంటల అనంతరం ఇరాన్ తేరుకుని ప్రతి దాడికి దిగింది. తొలుత ఇజ్రాయెల్‌పై రెండు దఫాలుగా క్షిపణులతో విరుచుకుపడింది. అనంతరం పలు గల్ఫ్ దేశాల్లోని పలు అమెరికా స్థావరాలపైనా దాడులకు తెర తీసింది.

ఖమేనీ ఎక్కడ?

అమెరికా, ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో ఇరాన్ సుప్రీం నేత అయతొల్లా అలీ ఖమేనీ ఎక్కడున్నారన్నది పెద్ద ప్రశ్నగా మారింది. ఇరాన్‌లో నాయకత్వ మార్పే తమ లక్ష్యమని అమెరికా, ఇజ్రాయెల్ విస్పష్టంగా ప్రకటించడం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్ శనివారం ఉన్నట్టుండి విరుచుకుపడింది. ఖమేనీ నివాసం, కార్యాలయ సముదాయాలపై భారీ స్థాయి క్షిపణి దాడులతోనే యుద్ధానికి తెర తీసింది. ఆ వెంటనే అధ్యక్షుడు పెజెష్కియాన్ నివాసం, పరిసర ప్రాంతాలపైనా దాడులు చేసింది. అయితే అప్పటికే ఖమేనీని సురక్షిత ప్రాంతానికి తరలించినట్టు ఇరాన్ అధికార వర్గాలు చెబుతున్నాయి. అసలు దాడుల సమయంలో ఆయన టెహ్రాన్‌లోనే లేరంటున్నాయి. కానీ ఈ మేరకు అధికారికంగా మాత్రం ఎలాంటి ప్రకటనా రాకపోవడం అనుమానాలకు తావిస్తోంది. ఖమేనీ, అధ్యక్షుడు 'తనకు తెలిసినంత వరకూ'జీవించే ఉన్నారని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చీ చెప్పడం విశేషం. ఇజ్రాయెల్ సైనిక వర్గాలు మాత్రం తమ దాడుల్లో ఖమేనీ మరణించే ఉంటారని అంటున్నాయి!

సంయమనం పాటించండి

అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్‌కు భారత్ హితవు

న్యూఢిల్లీ/లండన్/మాస్కో: పశ్చిమాసియాలో యుద్ధజ్వాలలను ఎగదోస్తున్న అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ సంయమనం పాటించాలని భారత్ హితవు పలికింది. ప్రతి దేశం ఇతర దేశ సార్వభౌమత్వానికి గౌరవం ఇవ్వాలని సూచించింది. నిగ్రహం పాటించి ఉద్రిక్తతలను తగ్గించుకోవాలని హితబోధ చేసింది. పొరుగు దేశ ప్రాంతీయ సమగ్రతకు విలువ ఇవ్వాలంటూ విదేశాంగ శాఖ శనివారం ఒక ప్రకటన విడుదలచేసింది. ''కోట్లాది మంది పౌరుల భద్రత గురించి మరోమారు ఆలోచించండి. ప్రతి దేశం ఈ ఉద్రిక్తతల నుంచి దూరం జరగాలి. ఉద్రిక్తతలను తగ్గించేందుకు చర్చలు, దౌత్య మార్గాన్ని ఎంచుకోవాలి'' అని సూచించింది.

ఇరాన్‌పై దాడులను ఖండించిన రష్యా

ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్త సైనిక చర్య చేపట్టటాన్ని రష్యా తీవ్రంగా తప్పుబట్టింది. సార్వభౌమదేశమైన ఇరాన్‌పై ఏకపక్షంగా దాడులు చేయడం అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే అవుతుందని ఒక ప్రకటనలో పేర్కొంది. పశ్చిమాసియాలో యుద్ధం విస్తరించకముందే చర్చల దిశగా అడుగు వేయాలని బ్రిటన్ సహా పలు దేశాలు సూచించాయి.

పశ్చిమాసియాకు విమానాలు రద్దు

న్యూఢిల్లీ/లండన్: ఇరాన్‌లో యుద్ధమేఘాలు దట్టంగా కమ్ముకోవడంతో ఆ దేశానికి విమానసర్వీసులను తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు భారతీయ పౌర విమానయాన సంస్థలు ప్రకటించాయి. యుద్ధం కారణంగా విమాన ప్రయాణికుల భద్రతే లక్ష్యంగా ఇరాన్, ఇజ్రాయెల్, లెబనాన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సౌదీ అరేబియా, బహ్రెయిన్, ఒమన్, ఇరాక్, జోర్డాన్, కువైట్, ఖతార్‌లకు విమానసర్వీసులను తాత్కాలికంగా రద్దుచేయాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్(డీజీసీఏ) భారతీయ విమానయాన సంస్థలకు శనివారం సూచించింది. ఈ ఆదేశాల మేరకు తమ సర్వీసులను నిలిపేస్తున్నట్లు ఇండిగో, ఎయిర్ ఇండియా, ఆకాశ ఎయిర్, స్పైస్ జెట్ తదితర సంస్థలు వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశాయి. ప్రభుత్వ సూచనల మేరకు సర్వీస్‌లు ఆగిపోవడంతో శనివారం సాయంత్రం 5.45 గంటలవరకు ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి 57 దేశీయ, అంతర్జాతీయ సర్వీస్‌లు రద్దయ్యాయని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి. యుద్ధం కారణంగా రద్దయిన విమానాల్లో టికెట్లను వేరే తేదీలకు ఉచితంగా షెడ్యూల్ చేసుకోవడానికి లేదా రద్దుచేసుకోవడానికి ప్రయాణికులకు విమానయాన సంస్థలు అవకాశం కల్పించాయి. పశ్చిమాసియాకు అన్ని దేశాల నుంచీ విమాన సర్వీసులు రద్దయ్యాయి. ప్రపంచంలోనే అత్యధిక రద్దీగా ఉండే దుబాయ్ విమానాశ్రయం మూతపడింది.

బ్రిటన్ సహా పలు దేశాల నుంచి పశ్చిమాసియాకు విమానసర్వీసులు రద్దయ్యాయి. ప్రపంచంలోనే అత్యంత రద్దీగా ఉండే దుబాయ్ అంతర్జాతీయ విమానాశ్రయం మూతపడింది. బ్రిటన్ నుంచి దుబాయ్‌కు విమానాలు రద్దయ్యాయి. టర్కీ ఎయిర్‌లైన్స్ సైతం లెబనాన్, సిరియా, ఇరాక్, ఇరాన్, జోర్డాన్‌లకు సోమవారం దాకా సర్వీసులు ఆపేసింది. అమెరికాకు చెందిన డెల్టాఎయిర్‌లైన్స్, యునైటెడ్ ఎయిర్‌లైన్స్, నెదర్లాండ్స్‌కు చెందిన కేఎల్ఎం సైతం ఇజ్రాయెల్‌కు విమానాలను నిలిపేశాయి.

ఇక చమురు ధరల మంట!

ఫ్రాంక్‌ఫర్ట్: పశ్చిమాసియాలో పరిణామాలు ఉద్రిక్తంగా మారాయి. ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా మూకుమ్మడిగా దాడులకు దిగడం.. ఇరాన్ సైతం ప్రతిదాడులు ప్రారంభించడంతో ఇక చమురు ధరల మోత తప్పదని నిపుణులు చెబుతున్నారు. ఇరాన్‌లోని చమురు కేంద్రాల్లో కార్యకలాపాలు ఆగిపోయే పరిస్థితి ఏర్పడింది. హోర్ముజ్ జలసంధి నుంచి సరఫరాకు కూడా అవరోధాలు ఏర్పడుతున్నాయి. యుద్ధ భయంతో చమురు ధరలు ఇప్పటికే పెరిగాయి. శుక్రవారం ముడి చమురు బ్యారెల్‌కు 72.87 డాలర్లకు చేరింది. గత ఏడు నెలల్లో ఇదే గరిష్ట ధర.

హిబ్రూ వర్సిటీలో తరగతులు బంద్

జెరూసలేం: ఇరాన్‌తో యుద్ధం మొదలైన నేపథ్యంలో విద్యార్థుల భద్రతే ధ్యేయంగా వచ్చే వారం తమ పరిధిలో తరగతులను రద్దుచేస్తున్నట్లు ఇజ్రాయెల్‌లోని జెరూసలేంలో ఉన్న హిబ్రూ విశ్వవిద్యాలయం ప్రకటించింది. వర్సిటీలోని కాలేజీలు, హాస్టల్‌ల ప్రాంగణాల్లో దాదాపు 180 మంది భారతీయ విద్యార్థులు క్షేమంగానే ఉన్నారని తెలుస్తోంది. '' యుద్ధ వాతావరణం నెలకొనడంతో వచ్చే వారంరోజుల దాకా వర్సిటీ పరిధిలో పరీక్షలు, అసైన్‌మెంట్లు, కోర్స్‌వర్క్‌లను మార్చి ఆరో తేదీదాకా రద్దుచేస్తున్నాం ''అని తమ విద్యార్థులకు పంపిన సందేశాల్లో యూనివర్సిటీ పేర్కొంది. హోమ్ ఫ్రంట్ కమాండ్ ఆదేశాల మేరకే తదుపరి కార్యాచరణ ఉంటుందని స్పష్టంచేసింది. యుద్ధభయాలతో ఎవరైనా ఆందోళనకు గురైతే మానసిక స్థైర్యం అందించేందుకు సేవలు సిద్ధంగా ఉన్నాయి. వాళ్లు psyserv@mail.huji.ac.il ఐడీకి మెయిల్‌చేసి మమ్మల్ని సంప్రతించండి'' అని వర్సిటీ సూచించింది.

మీ ప్రభుత్వం మీ చేతుల్లోనే..

- సర్కారును స్వాధీనం చేసుకోండి
- ఇరాన్ ప్రజలకు ట్రంప్ పిలుపు
- ఇరాన్ వద్ద అణ్వాయుధాలు ఉండడాన్ని సహించమని స్పష్టీకరణ

వెస్ట్ పామ్ బీచ్: 'మీ ప్రభుత్వాన్ని మీరు స్వాధీనం చేసుకోండి'అంటూ ఇరాన్ ప్రజలకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పిలుపునిచ్చారు. ఇరాన్ అణ్వాయుధాల అభివృద్ధి కార్యక్రమం కొనసాగిస్తోందని, అమెరికా భూభాగాన్ని తాకే క్షిపణులను తయారు చేసే పనిలో నిమగ్నమైందని ఆరోపించారు. తమ మాట పెడచెవిన పెట్టినందుకే ఇరాన్‌పై దాడులకు దిగాల్సి వచ్చిందని తేల్చిచెప్పారు. ఇరాన్‌పై వైమానిక దాడుల పట్ల ఆయన స్పందించారు. ఈ మేరకు 8 నిమిషాల నిడివి గల వీడియోను 'ట్రూత్ సోషల్'లో పోస్టుచేశారు. ట్రంప్ ఏం చెప్పారంటే..

ఇరాన్ పాలకులు అమెరికా చావును కోరుకుంటున్నారు

''కొద్దిసేపటి క్రితమే అమెరికా సైన్యం ఇరాన్‌లో ఆపరేషన్ ప్రారంభించింది. ఇరాన్ నుంచి ఎదురవుతున్న ముప్పును అంతంచేసి, అమెరికా ప్రజలను రక్షించడమే మా అంతిమ ధ్యేయం. దుష్ట మనస్తత్వం కలిగిన కొందరు వ్యక్తుల గుంపు, వారి హానికర కార్యకలాపాలు అమెరికాకు, మా సైనిక దళాలకు, విదేశాల్లోని మా స్థావరాలకు, మా మిత్రదేశాలకు ప్రత్యక్షంగా ప్రమాదకరంగా మారాయి. ఇరాన్ పాలకులు గత 47 ఏళ్లుగా అమెరికా చావును కోరుకుంటున్నారు. రక్తపాతం సృష్టిస్తున్నారు. సామూహిక హత్యలకు తెగబడుతున్నారు. మా దేశాన్ని, మా సైన్యాన్ని, ఇంకా చాలా దేశాల్లో అమాయక ప్రజలను టార్గెట్ చేశారు. గతంలో టెహ్రాన్‌లోని అమెరికా రాయబార కార్యాలయాన్ని హింసాత్మకంగా స్వాధీనం చేసుకున్నారు. పదుల సంఖ్యలో అమెరికన్లను 444 రోజులపాటు బందీలుగా మార్చారు. 1983లో ఇరాన్ అండదండలున్న ముష్కరులు బీరూట్‌లో అమెరికా జవాన్లపై భీకర దాడులకు పాల్పడ్డారు. 241 మంది జవాన్లను బలి తీసుకున్నారు. 2000 సంవత్సరంలో మా నౌక(యూఎస్ఎస్ కోల్)పై దాడులు చేశారు. ఈ ఘటనలో చాలామంది మృతిచెందారు. ఇదంతా మేము మౌనంగా చూస్తూ కూర్చోవాలా? అరాచకానికి ముగింపు పలకాల్సిన అవసరం లేదా?

మీరు కోరుకున్నది ఇచ్చే అధ్యక్షుడిని నేనే

ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డులకు, ఇరాన్ సైనిక దళాలకు, పోలీసులకు నేను చెప్పేది ఒక్కటే. తక్షణమే ఆయుధాలు వదిలేసి లొంగిపోండి. అది సాధ్యం కాకపోతే ప్రత్యామ్నాయం ఒకటి ఉంది. అదే.. చచ్చిపోవడం. లొంగిపోతారో, చచ్చిపోతారో తేల్చుకోండి. లొంగిపోతే గౌరవప్రదంగా చూసుకుంటాం. ఇరాన్ ప్రజలకు చివరిగా నేను చెప్పేది ఏమిటంటే.. మీ స్వాతంత్ర్యం మీ చేతుల్లోనే ఉంది. భద్రంగా ఉండండి. ఇళ్ల నుంచి ఎవరూ బయటకు రావొద్దు. బయట పరిస్థితి భయానకంగా ఉంది. బాంబుల మోత మోగుతోంది. ఈ దాడులు ఆగిపోయాక మీ ప్రభుత్వాన్ని మీ చేతుల్లోకి తీసుకోండి. ఈ ప్రభుత్వం ముమ్మాటికీ మీదే. ప్రభుత్వాన్ని భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మీదే. మీరు ఎన్నో ఏళ్లుగా అమెరికా నుంచి సాయం కోరుతున్నారు. కానీ, ఆ సాయం దక్కలేదు. గతంలో ఏ అధ్యక్షుడు కూడా ఇరాన్ ప్రజలకు అండగా ముందుకు రాలేదు. ఈరోజు రాత్రి నేను ముందుకొచ్చా. మీరు కోరుకున్నది ఇచ్చే అధ్యక్షుడు మీ ముందున్నాడు. మా మద్దతు మీకు ఉంటుంది. ఇది చర్యకు దిగే క్షణం. ఈ సందర్భాన్ని వృథా కానివ్వొద్దు. మీ విధిని మీరే రాసుకోండి. సౌభాగ్యవంతమైన, గొప్పదైన భవిష్యత్తు మీకు చేతికి అందేటంత దూరంలోనే ఉంది''అని డొనాల్డ్ ట్రంప్ ఆకాంక్షించారు.

నరహంతక పాలకుల వద్ద అణ్వాయుధాలా: నెతన్యాహు

జెరూసలేం: ఇరాన్‌లోని ఉగ్రవాద పాలకుల నుంచి ఎదురవుతున్న ముప్పును తప్పించానికే పోరు ప్రారంభించినట్లు ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు చెప్పారు. ఇజ్రాయెల్ ప్రజలనుద్దేశించి శనివారం వీడియో సందేశం విడుదల చేశారు. ''ఖమేనీ పాలక వర్గం ఇజ్రాయెల్, అమెరికాలను దెబ్బకొట్టడానికి 47 ఏళ్లుగా ఎన్నో కుతంత్రాలు చేస్తోంది. 'డెత్ టు ఇజ్రాయెల్, డెత్ టు అమెరికా' అంటూ పిలుపులిచ్చింది. మా ప్రజల రక్తం కళ్లజూసింది. ఎంతోమంది అమెరికన్లను చంపేసింది. సొంత ప్రజలపైనా మారణకాండ సాగించింది. అలాంటి నరహంతకులైనా పాలకుల వద్ద అణ్వాయుధాలు ఉండడం సమంజసం కాదు. లేదంటే మొత్తం మానవాళికి ఎప్పటికైనా ప్రమాదం తప్పదు'' అని నెతన్యాహు ఆందోళన వ్యక్తంచేశారు. ఇరాన్ ప్రజలకు సదవకాశం వచ్చిందన్నారు. వారి విధిని వారి చేతుల్లోనే తీసుకొనే అవకాశాన్ని కల్పించామని స్పష్టంచేశారు. ఈ యుద్ధం ఇరాన్ పాలకులపైనే తప్ప అక్కడి ప్రజలపై కాదని వివరణ ఇచ్చారు. నిరంకుశ పాలకులను కూలదోసి.. స్వేచ్ఛాయుత, శాంతియుతమైన ఇరాన్‌ను నిర్మించుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. మనమంతా ఐక్యంగా ముందుకెళ్తూ ఇజ్రాయెల్‌ను కాపాడుకుందామని సొంత ప్రజలకు సూచించారు.

అది ముస్లిం లీగ్-మావోయిస్టు కాంగ్రెస్

కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ ఆగ్రహం

- రాజస్తాన్‌లో అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభం
- హెచ్‌పీవీ వ్యాక్సినేషన్‌కు శ్రీకారం



మాట్లాడుతున్న మోదీ



హెచ్‌పీవీ వ్యాక్సీన్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ప్రధాని

జైపూర్/సనంద్: విపక్ష కాంగ్రెస్‌పై ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి నిప్పులు చెరిగారు. ఏఐ ఇంపాక్ట్ సదస్సులో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పేసి నిరసన తెలపడం పట్ల ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రపంచ దేశాల ఎదుట మనదేశాన్ని అప్రతిష్ట పాలు చేయడానికి ఏ ఒక్క అవకాశాన్ని కూడా కాంగ్రెస్ వదులుకోవడం లేదని మండిపడ్డారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్‌సీ) నేడు ముస్లింలీగ్-మావోయిస్టు కాంగ్రెస్(ఎంఎంసీ)గా మారిందంటూ ధ్వజమెత్తారు. ముస్లిం లీగ్ వల్ల భారతదేశం ముక్కలైందని చెప్పారు. నేడు కాంగ్రెస్ కూడా అదే తరహాలో వ్యవహరిస్తోందని ఆక్షేపించారు. మావోయిస్టుల దారిలోనే నడుస్తూ దేశంపై దాడి చేస్తోందని విమర్శించారు. ప్రధాని మోదీ శనివారం రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో పర్యటించారు. రూ.16,600 కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించారు. మరికొన్నింటికి శంకుస్థాపన చేశారు. దేశవ్యాప్తంగా జరిగే హ్యూమన్ ప్యాపిలోమా వైరస్(హెచ్‌పీవీ) వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ప్రధానమంత్రి ప్రసంగించారు. ప్రపంచ దేశాలు మన దేశం గురించి గొప్పగా మాట్లాడినప్పుడు ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో ఉప్పొంగిపోతుందని అన్నారు. కానీ, కాంగ్రెస్ మాత్రం విదేశీయుల ఎదుట భారతదేశాన్ని కించపర్చడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. ఆ పార్టీ ఎన్నికల్లో వరుసగా ఓడిపోతూనే ఉందన్నారు. అది తట్టుకోలేక దేశ ప్రతిష్టను దెబ్బతీస్తూ ప్రతీకారం తీర్చుకుంటోందని దుయ్యబట్టారు. దేశాన్ని కించపర్చడం, సైనిక దళాలను బలహీనపర్చడం కాంగ్రెస్‌కు అలవాటేనని పేర్కొన్నారు. రాజస్తాన్‌లో కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు అవినీతి, పేపర్ లీక్ వార్తలు నిత్యం వచ్చేవని గుర్తుచేశారు. నేడు రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం అద్భుతమైన పాలన అందిస్తోందని, ప్రజలకు ఎనలేని మేలు చేస్తోందని ప్రధాని మోదీ ప్రశంసించారు. నేడు పేపర్ లీక్‌లు లేవని, అవినీతిపరులపై కఠిన చర్యలు తీసుకుంటున్నామని స్పష్టంచేశారు.

నేడు తిరుప్పరకుండ్రంలో మోదీ పూజలు

ప్రధాని మోదీ శనివారం తమిళనాడులోని చెన్నైకి చేరుకున్నారు. ఆయన ఆదివారం మదురై, పుదుచ్చేరిలో పర్యటించనున్నారు. తిరుప్పరకుండ్రంలోని అరుళ్‌మిగు సుబ్రహ్మణ్యస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయబోతున్నారు. అలాగే పలు అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభిస్తారు.

గుజరాత్‌లో సెమీకండక్టర్ ప్లాంట్ ప్రారంభం

గుజరాత్‌లోని సనంద్‌లో మైక్రాన్ టెక్నాలజీ కంపెనీ ఆధ్వర్యంలోని సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రధాని మోదీ శనివారం ప్రారంభించారు. సాఫ్ట్‌వేర్ రంగంలో భారత్ తన సత్తాను ఇప్పటికే నిరూపించుకుందని ఆయన చెప్పారు. అలాగే హార్డ్‌వేర్ రంగంలోనూ శరవేగంగా దూసుకెళ్తోందని, ప్రత్యేక గుర్తింపును సాధిస్తోందని తెలిపారు. అమెరికా భాగస్వామ్యంలో ఈ ప్లాంట్‌ను నిర్మించినట్లు వెల్లడించారు. ఇరుదేశాల మధ్య బలమైన మైత్రికి ఇదొక ఉదాహరణ అని వివరించారు. ఇది ఏటీఎంపీ(అసెంబ్లీ, టెస్టింగ్, మార్కింగ్, ప్యాకేజింగ్) ప్లాంట్. భారత్‌లో ఈ తరహా ప్లాంట్లలో ఇదే మొదటిది కావడం విశేషం. దేశంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని గ్లోబల్ ఇన్వెస్టర్లకు ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. వ్యాపార వృద్ధికి ఇక్కడ చక్కటి అవకాశాలు ఉన్నాయని సూచించారు. దేశంలో సెమీకండక్టర్ల తయారీపై ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. గత శతాబ్దాన్ని చమురు శాసించిందని, ఇప్పటి శతాబ్దాన్ని మైక్రోచిప్ శాసించబోతోందని తేల్చిచెప్పారు.

సాక్షి
గుంటూరు
ఆదివారం। 1। మార్చి। 2026

పశ్చిమ డెల్టాకు నీటి విడుదల

దుగ్గిరాల: విజయవాడలోని ప్రకాశం బ్యారేజీ నుంచి పశ్చిమ డెల్టాకు 2,618 క్యూసెక్కులు విడుదల చేసినట్లు, 12 అడుగుల నీటి మట్టం స్థిరంగా ఉందని అధికారులు తెలిపారు.



సాగర్ నీటిమట్టం

విజయపురి సౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం శనివారం 539.50 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 19,411 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

వైభవంగా శ్రీవారి కల్యాణం

నరసరావుపేట ఈస్ట్: బరంపేటలో వేంచేసి యున్న లీలా వేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం శ్రీవారి కల్యాణం వైభవంగా నిర్వహించారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (ఆది)	సహరి (సోమ)
నరసరావుపేట	6.22	5.11
గుంటూరు	6.20	5.09
బాపట్ల	6.20	5.09

ఆర్టీసీపై పినాకిల్ పిడుగు

- పీపీపీ విధానంలో ప్రైవేట్ కంపెనీకి విద్యుత్ బస్సుల నిర్వహణ
- అన్ని ఏర్పాట్లు చేయాల్సిన బాధ్యత మాత్రం ఆర్టీసీ అధికారులదే..
- రూ. 400 కోట్ల విలువైన భూమిని అప్పనంగా దోచిపెట్టే పన్నాగం

రూ. కోట్ల ఆర్టీసీ ఆస్తులను కాజేసేందుకు మరోసారి చంద్రబాబు సర్కార్ తెరలేపింది. పర్యావరణ పరిరక్షణ పేరుతో ఆర్టీసీ విద్యుత్ బస్సులు నడపాలని నిర్ణయించినా, వాస్తవానికి సంస ఆస్తులను కాజేసేందుకు కుట్ర పన్నుతోంది. దీని వలన ఆర్టీసీకి మేలు శూన్యం. పైగా సిబ్బంది సైతం అనేక ఇబ్బందులు పడే అవకాశం ఉంది.

ఆర్టీసీ బస్టాండ్ వద్ద రిలే దీక్షలు చేపట్టిన కార్మిక సంఘాల జేఏసీ (ఫైల్)

పట్నంబజారు (గుంటూరు ఈస్ట్): చంద్రబాబు సర్కార్ రాష్ట్రంలో 750 బస్సులు విద్యుత్ బస్సులు నడపాలని నిర్ణయం తీసుకుంది. దానిలో గుంటూరు జిల్లాకు సంబంధించి గుంటూరు డిపో 2, మంగళగిరి డిపోల నుంచి విద్యుత్ బస్సులు నడపాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. గుంటూరు డిపో 2 నుంచి వంద, మంగళగిరి డిపో నుండి 50 విద్యుత్ బస్సులు నడవనుంది. దీనిని ఆసరాగా తీసుకుని డిపో 2 బస్టాండ్, గ్యారేజ్‌కి పూణెకు చెందిన పినాకిల్ అనే ప్రైవేట్ కంపెనీకి నాలుగు ఎకరాలు ఇవ్వనున్నట్లు సమాచారం. సిబ్బంది కూడా పినాకల్ సంస్థ వారే ఉంటారు. దీంతో కార్మిక సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి.

బస్సుల తరలింపు..

గుంటూరు డిపో 2 పరిధిలో 120 ఆర్టీసీ బస్సులు, 22 అద్దె బస్సులు ఉన్నాయి. వీటిలో ఇప్పటికే అద్దె బస్సులను నిలిపివేశారు. 120 బస్సులకు సంబంధించి డిపో 1కు 19, తెనాలి డిపో 9, మంగళగిరి డిపో 23, పొన్నూరుకు 4 బస్సులు కేటాయించారు. డిపో 2 కింద ప్రస్తుతానికి 46 బస్సులు మాత్రమే ఉన్నాయి. మిగతా బస్సులను ఏ డిపోలకు కేటాయించాలనేది యోచిస్తున్నారు. డిపోల పరిధిలో సుమారు 485 మంది ఉద్యోగులు ఉన్నారు. డ్రైవర్లు, కండక్టర్లు కలిపి 300 మంది ఉండగా, సుమారు 100 మంది గ్యారేజ్ సిబ్బంది, 85 మంది వరకు హైర్ బస్సులను నమ్ముకుని జీవించే వారు ఉన్నారు. ఇప్పుడు ఉద్యోగులు, కార్మికులను ఇతర డిపోలకు బదిలీ చేసే ప్రక్రియ సాగుతోంది.

పనులకు సన్నాహాలు

పినాకిల్ కంపెనీకి త్వరలోనే డిపో స్థలాలను కేటాయించే అవకాశాలు ఉన్నాయి. పీఎం ఈ – బస్ సేవ కింద విద్యుత్ బస్సులను డిపోలకు కేటాయించారు. డిపో 2 గ్యారేజ్‌ని చార్జింగ్ పాయింట్ల కోసం, డిపోను మాత్రం బస్సులు నిలిపేందుకు కేటాయించనున్నారు. బస్సుల నిలుపుదల ప్రాంతాన్ని ఆరు అడుగులు మట్టంపైకి లేపి, సుమారు 30 వరకు చార్జింగ్ యూనిట్లు ఏర్పాటు చేసే ప్రక్రియను ఆర్టీసీ అధికారులకే అప్పజెప్పారు.

రూ. 400 కోట్లకుపైగానే...

పీపీపీ విధానంలో పినాకిల్ ప్రైవేట్ సంస్థకు కేటాయిస్తున్న డిపో విస్తీర్ణం సుమారు 5 ఎకరాలపైనే ఉందని ఆర్టీసీ ఉద్యోగులు చెబుతున్నారు. ఇందులో నాలుగు ఎకరాలు ప్రైవేట్ సంస్థకి కేటాయించారని తెలుస్తోంది. ఎకరం రూ. 100 కోట్లుపైగా ఉంటుందని అంచనా. దీనిని ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేసేందుకు కుట్రలు చేస్తున్నారని కార్మిక సంఘాల నేతలు ఆరోపిస్తున్నారు. ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకోవాలని తెలిపారు.

విలువైన స్థలాలు కాజేత

ప్రైవేట్ సంస్థలకు ఆర్టీసీ ఆస్తులను అప్పజెప్పే నెపంతో రూ.కోట్ల విలువైన స్థలాలను కాజేసే కుట్రలు చేస్తున్నారనే అనుమానం కలుగుతోంది. ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలుస్తాం.

– శేషగిరి పవన్, జిల్లా అధ్యక్షుడు, వైఎస్సార్ సీపీ ట్రేడ్ యూనియన్

సంస్థను నిర్వీర్యం చేసే కుట్ర

ఆర్టీసీ స్థలాలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పజెప్పాలనే నిర్ణయం సరికాదు. కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. ఉద్యోగుల ఇబ్బందులపై పోరాడతాం.

–కేవీఎస్ నరసింహారావు, రాష్ట్ర నేత, ఎంప్లాయీస్ యూనియన్

ఆర్టీసీయే నడపాలి

విద్యుత్ బస్సులకు మేం వ్యతిరేకం కాదు. ఆర్టీసీ సిబ్బందితోనే నడపాలనేది డిమాండ్. రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంతో కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోంది. చంద్రబాబు ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకునే వరకు మా ఉద్యమం ఆగదు.

– రవిశంకర్, జిల్లా కార్యదర్శి, ఎస్‌డబ్ల్యూఎఫ్

వైభవంగా నృసింహుని
హంస వాహనోత్సవం

రాత్రి గజవాహనంపై విహరించిన శ్రీవారు

మంగళగిరి టౌన్ : మంగళాద్రితో వేంచేసి యున్న శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా శ్రీదేవి భూదేవి సమేత నరసింహస్వామి వారు శనివారం ఉదయం హంస వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అర్చక స్వాములు స్వామివారి ఉత్సవ మూర్తులను హంసవాహనంపై అధిష్టింపజేసి రంగురంగు పూలతో అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామోత్సవం దేవస్థానం వద్ద నుంచి ప్రారంభమై సాధుసోడా సెంటర్, పూల మార్కెట్ సెంటర్‌మీదుగా మిద్దెసెంటర్ వరకు సాగింది. ఈ ఉత్సవంలో మహిళలు కోలాటం చేస్తూ స్వామివారి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. ఆయా సెంటర్లలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివార్లను దర్శించుకుని టెంకాలు కొట్టి కర్పూర నీరాజనాలు సమర్పించారు. రాత్రి గజవాహనంపై శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీవారు గ్రామోత్సవంలో భక్తులకు దర్శనమివ్వగా అశేష సంఖ్యలో హాజరైన భక్తులు స్వామివారిని దర్శించుకుని ముగ్ధులయ్యారు. ఉత్సవాలను ఆలయ కార్యనిర్వహణాధికారి కోగంటి సునీల్‌కుమార్ పర్యవేక్షించగా, హంసవాహన సేవా కైంకర్యపరులుగా వేదాంత గోపాలసత్యవతి, వేణుగోపాల వాసుదేవ భట్టర్, అరుణ ప్రియలు వ్యవహరించగా, గజవాహన సేవా కైంకర్యపరులుగా పాత మంగళగిరి శ్రీపద్మశాలీయ సంఘం వారు వ్యవహరించారు.

హంస వాహనంపై నారసింహుడు

గజవాహనంపై శ్రీవారు

నేడు పొన్న వాహనోత్సవం...

బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం ఉదయం స్వామివారు కల్పవృక్ష వాహనంపై విహరించనున్నారు. రాత్రి పొన్నవాహనం ఉత్సవం జరుగుతుందని ఆలయ ఈవో సునీల్‌కుమార్ తెలిపారు. భక్తులు ఉత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని శ్రీవారి ఆశీస్సులు పొందాలని కోరారు.

న్యూస్‌రీల్

అమరేశ్వరస్వామి సేవలో ఇస్రో మాజీ చైర్మన్

అమరావతి: ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అమరావతిలోని అమరేశ్వరస్వామిని శనివారం ఇస్రో మాజీ చైర్మన్ కిరణ్‌కుమార్ దర్శించుకున్నారు. తొలుత ఆలయ అధికారులు, అర్చకులు ఇస్రో మాజీ చైర్మన్ కిరణ్‌కుమార్‌ను దేవా లయంలోకి ఆహ్వానించారు. అమరేశ్వర స్వామి, ,బాలచాముండేశ్వరీదేవికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం ఆలయఅర్చకులు ఇస్రో మాజీ చైర్మన్ కిరణ్‌కుమార్‌కు వేదాశీర్వచనం చేసి స్వామివారి శేషవస్త్రం, తీర్థప్రసాదాలు అందించారు.

వైద్య కళాశాలకు 'భాష్యం' రూ. 4.50 లక్షల విరాళం

గుంటూరు ఎడ్యుకేషన్: భాష్యం విద్యా సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ జన్మదినం సందర్భంగా భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గుంటూరు మెడికల్ కళాశాలకు రూ.4.50 లక్షల విరాళాన్ని అందజేశారు. శనివారం సంబంధిత మొత్తాన్ని చెక్కు రూపంలో భాష్యం రామకృష్ణ కుమార్తె భాష్యం జనని, భాష్యం మెడెక్స్ ప్రిన్సిపాల్ బి.హరిబాబు చేతుల మీదుగా గుంటూరు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్వీ సుందరాచారికి అందజేశారు. గతేడాది సైతం ఇదే ఇదే విధంగా ట్రస్టు ఆధ్వర్యంలో జీజీహెచ్‌కు ఐదు శీతలీకరణ యంత్రాలను అందజేసినట్లు హరిబాబు తెలిపారు. సేవా భావంతో భాష్యం పేరమ్మ చారిటబుల్ ట్రస్టు నిర్వహిస్తున్న అనేక సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు, భాష్యం పూర్వ వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ నూతన డైరీ ఆవిష్కరణ

ఏఎన్‌యూ(పెదకాకాని): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం నూతనంగా ముద్రించిన విశ్వవిద్యాలయం డైరీ–2026ను ఉపకులపతి ఆచార్య కె.గంగాధరరావు, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలంలు శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వర్సిటీ వీసీ మాట్లాడుతూ నాగార్జున విశ్వవిద్యాలయంలోని విభాగాల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమాచారాన్ని డైరీ రూపంలో అందుబాటులోకి తెచ్చామన్నారు. రిజిస్ట్రార్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయం సొంతగా ముద్రించిన డైరీ ద్వారా పూర్తి సమాచారం అందుబాటులోకి వస్తుందన్నారు. డైరీ ముద్రణ కమిటీ కన్వీనర్ ఆచార్య పద్మావతి మాట్లాడుతూ ఎంతో విలువైన సమాచారంతో అధ్యాపకులకు ఉపయోగపడే విధంగా ముద్రించామన్నారు.

వాహనదారులు సహకరించాలని వినతి

మంగళగిరి టౌన్ : మంగళగిరి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ఊరేగింపులకు వాహనదారులు సహకరించాలని ఈవో కె. సునీల్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో కోరారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా మార్చి 5వ తేదీ వరకు ఆలయం చుట్టూ స్వామివారి ఊరేగింపు కార్యక్రమం జరుగుతుందని, ప్రతిరోజ ఉదయం 9 గంటల నుంచి 10 గంటల వరకు, రాత్రి 7 గంటల నుంచి 9 గంటల వరకు ఊరేగింపు ఉంటుందని తెలియజేశారు. ఆయా సమయాల్లో వాహనదారులు వేరే ప్రత్యామ్నాయ మార్గాల్లో ప్రయాణించాలని, స్వామివార్ల ఊరేగింపునకు అసౌకర్యం కలగకుండా సహకరించాలని కోరారు.

రైతుల భూములకు ప్రైవేటు ధర చెల్లించాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య

లక్ష్మీపురం(గుంటూరు వెస్ట్): ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న రైతులకు ప్రైవేటు ధరలు ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రాష్ట్ర అధ్యక్షుడు వై. రాధాకృష్ణమూర్తి పేర్కొన్నారు. పాత గుంటూరులోని సీఐటీయూ కార్యాలయంలో శనివారం ఔటర్ రింగ్ రోడ్డు ప్రభావిత రైతుల జిల్లా సదస్సు జరిగింది. రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె.శివశంకర్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా వి.కృష్ణయ్య మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు పేరుతో ఐదు జిల్లాల్లో 121 గ్రామాలకు చెందిన రైతుల భూములు ప్రభుత్వం సేకరిస్తోందన్నారు. స్పష్టమైన విధివిధానాలు ప్రకటించకపోవడంతో రైతులు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. నేషనల్ హైవే అథారిటీ అధికారులు ఇప్పటికే కొలతలతో మార్కింగ్ చేశారని తెలిపారు. భూములు కోల్పోతున్న రైతుల పేర్లు పొందుపరచపోవడం, గ్రామ సభలు నిర్వహించపోవడం చాలా దారుణమన్నారు. రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ మాట్లాడుతూ రాజధాని పరిధిలో ఉన్న ఈ భూములకు రాజధాని పద్ధతిలోనే నష్టపరిహారం చెల్లించాలన్నారు. కొన్ని గ్రామాల్లో పేద రైతులు, పేదలు నివాసం ఉన్న ఇల్లు కూడా కోల్పోతున్నారన్నారు. రైతులు మాట్లాడుతూ భూములే తమకు ఆధారమని, వాటిని కోల్పోతే కుటుంబాలు భారీగా నష్టపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేరళ తరహాలో 70 మీటర్లు మాత్రమే జాతీయ రోడ్లకి తీసుకోవటంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వం కూడా 25 శాతం బడ్జెట్ కేటాయించి రైతులకు న్యాయం చేయాలని కోరారు. వెంటనే గ్రామ సభలు నిర్వహించి తమ అభిప్రాయంతో పాటు వ్యవసాయ కార్మికుల, కౌలు రైతుల, గ్రామ ప్రజల అభిప్రాయం తీసుకోవాలన్నారు. రైతులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు ప్రభావిత రైతుల భూ పోరాట సమన్వయ కమిటీ పేరుతో ఇక నుంచి ఆందోళన చేపట్టాలని సమావేశంలో తీర్మానం చేశారు. వెంటనే గ్రామసభలు ఏర్పాటు చేయకుంటే, మార్చి 9న పెద్ద ఎత్తున కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా నాయకులు పాశం రామారావు, బొట్ల రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, అధ్యక్షుడు జె. బాలరాజు, రైతు సంఘం నాయకులు ములక శివ సాంబి రెడ్డి, బిక్కి శ్రీనివాసరావు, రైతులు కోయ కోటేశ్వరరావు, కిలారి పద్మావతి, సాంబశివరావు, జి. సాంబశివరావు, పిచ్చిరెడ్డి, వెంకటేశ్వరరావు, టి. రామారావు, లలిత తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మెడికల్ ఎగ్జిబిషన్

మొత్తం 85,669 మంది సందర్శన

గుంటూరు మెడికల్: వైద్య వృత్తిపై ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు గుంటూరు వైద్య కళాశాలలో మెడ్‌ఫ్యూజన్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ శనివారంతో ముగిసింది. గుంటూరు వైద్య కళాశాలలో 30 సంవత్సరాల తర్వాత నిర్వహించిన ఈ ఎగ్జిబిషన్ ఫిబ్రవరి 4న రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు. వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. సుందరాచారి, ఇతర సిబ్బందిని అభినందించారు. విదేశీ విద్యార్థులు, రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన విద్యార్థులు వీక్షించారు. మొత్తం 35 విభాగాలు 32 స్టాళ్లను ఏర్పాటు చేశాయి. సుమారు 350 ప్రదర్శనలు (ఎగ్జిబిట్లు), వేల సంఖ్యలో నమూనాలు (స్పెసిమెన్లు) వీక్షించేందుకు అందుబాటులో ఉంచారు. శనివారం డాక్టర్ సుందరాచారి మాట్లాడుతూ 85,669 మంది సందర్శించినట్లు తెలిపారు. బోధన సిబ్బందితో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీధర్, న్యూరాలజీ ఇన్‌చార్జి విభాగాధిపతి డాక్టర్ గాజుల రామకృష్ణ, పిల్లల వైద్య విభాగాధిపతి డాక్టర్ బి.దేవకుమార్, ఆర్థోపెడిక్ విభాగాధిపతి డాక్టర్ పాటిబండ్ల అనిల్‌కుమార్, డాక్టర్ శివగోపాల్, డాక్టర్ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు. ఎగ్జిబిషన్ నిర్వహణకు సహకరించిన అందరికీ ప్రిన్సిపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

నేడు సీజేఐ సూర్యకాంత్ రాక



తాడికొండ: నేడు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రానున్న నేపథ్యంలో స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు అమరావతి అభివృద్ధి సంస్థ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.లక్ష్మీపార్థసారథి తెలిపారు. ఆదివారం ఏపీ జ్యూడీషియల్ అకాడమి, క్లబ్ హౌస్ శంకుస్థాపన, హైకోర్టు అతిథి గృహాల ప్రారంభోత్సవాలలో పాల్గొనేందుకు విచ్చేస్తున్న ప్రముఖుల పర్యటనకు రాజధాని రహదారులను ముస్తాబు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో శనివారం రాజధానిలో ప్రధాన మార్గమైన సీడ్ యాక్సెస్‌రోడ్డులో రాయపూడి, దొండపాడు వద్ద జరుగుతున్న బీటీ రోడ్డు పనులు, ప్రధాన కూడళ్ల వద్ద బీటీ లేయర్ పనులను ఆమె పరిశీలించారు. ముఖ్యంగా ఎన్–16, ఎన్–17, ఈ– 4 రహదారులు ఇప్పటికే నిర్మాణ దశలో ఉండగా వాటిని బీటీ రహదారులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీసీఎల్ చీఫ్ ఇంజినీరు బి.నరసింహమూర్తి, టి.మోజెస్ కుమార్ పాల్గొన్నారు.

విభిన్న ప్రతిభావంతుల సమస్యలు పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా

విభిన్న ప్రతిభావంతుల సమస్యలను వింటున్న జిల్లా కలెక్టర్

గుంటూరు వెస్ట్: విభిన్న ప్రతిభావంతుల సమస్యలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చి తక్షణమే పరిష్కరించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆదేశించారు.

శనివారం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో విభిన్న ప్రతిభావంతుల స్పెషల్ గ్రీవెన్స్ నిర్వహించారు. అర్జీలు అందించడానికి వచ్చిన విభిన్న ప్రతిభవంతుల వద్దకే జిల్లా కలెక్టర్ స్వయంగా వెళ్లి వారి సమస్యలు తెలుసుకున్నారు. కదలలేని స్థితిలో ఆటోలో తీసుకువచ్చిన మంగళగిరికి చెందిన సింధు సాయి ఆటో వద్దకు వెళ్లి అర్జీ స్వీకరించారు. పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం 46 అర్జీలు అందించారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో షేక్ ఖాజావలి, జిల్లా విభిన్న ప్రతిభావంతుల సహాయం సంచాలకులు వెంకటరవణప్ప, జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ రమణ యశస్వి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

కల్తీపాలను ఇంట్లోనే గుర్తించవచ్చు

గుంటూరు మెడికల్: ఇంట్లోనే కేవలం రెండు నిమిషాల్లో పాలల్లో జరిగే కల్తీలు గుర్తించవచ్చని జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యుడు డాక్టర్ చదలవాడ హరిబాబు తెలిపారు. దీనిపై ప్రచార పోస్టర్లను శనివారం జిల్లా జాయింట్ కలెక్టర్ చాంబర్‌లో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

- ఈ సందర్భంగా జేసీ శ్రీవాత్సవ మాట్లాడుతూ స్వచ్ఛమైన పాలు తెల్లటి గీతపడుతూ మెల్లగా కిందకు జారతాయని, కల్తీ పాలు గీత లేకుండా వేగంగా జారతాయన్నారు.
- మందపాటి నురగ వచ్చి అది అలానే ఉండిపోతే అందులో సర్ఫ్ లేదా షాంపు కలిపినట్లని, రెండు చుక్కలు అయోడిన్ కలిపితే పాలు ముదురు నీలం రంగులోకి మారితే అందులో పిండి పదార్థం ఉన్నట్లు తెలుసుకోవచ్చు అన్నారు.
- వేళ్ల మధ్య రుద్దినప్పుడు సబ్బులా జారినా, వేడి చేసినప్పుడు పసుపు రంగులోకి మారినా అవి కృత్రిమ పాలుగా సింథటిక్ కలిపిన పాలని గుర్తించవచ్చన్నారు.

ప్రచార పోస్టర్లు ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు

- కల్తీ పాలలో యూరియా కలిపినట్లయితే దానిలో కందిపప్పు పొడి నీలం రంగులోకి మారుతుందని అది యూరియాగా గమనించమని, లిట్మస్ పేపరును ఆ పాలలో ముంచితే ఎరుపు రంగు నుంచి నీలం కలర్ లోకి మారుతుందన్నారు.

కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి కోమలి పద్మ, గర్తపురి కన్స్యూమర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా విజిలెన్స్ కమిటీ సభ్యులు విరాళ నాగేశ్వరరావు, చేకూరి రాజశేఖర్, మునిపల్లె కవిత, బేబీ, సరోజిని, ప్రముఖ చిత్ర దర్శకుడు అబ్బూరి జిమ్మీ జాన్ పాల్గొన్నారు.

'గ్యాస్' వసూళ్లు మానుకోవాలి

గుంటూరు వెస్ట్: గ్యాస్ సిలిండర్ల డెలివరీ బాయ్స్ ఖాతాదారుల నుంచి అధిక మొత్తాలు వసూలు చేయడంతోపాటు అమర్యాదగా మాట్లాడుతున్న సంఘటనలు నమోదవుతున్నాయని అటువంటి వారిని విధుల నుంచి తొలగించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీ వాస్తవ స్పష్టం చేశారు. శనివారం స్థానిక కలెక్టరేట్‌లోని మిని శంకరన్ సమావేశ మందిరంలో గ్యాస్ డిస్ట్రిబ్యూటర్లు, చౌకధరల దుకాణదారులతో సమావేశం నిర్వహించారు.

- జేసీ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి నిర్వహించిన సమావేశంలో పైన తెలిపిన అంశాలపై అసంతృప్తి వ్యక్తం చేశారన్నారు. జిల్లాలో గ్యాస్ ఏజెన్సీలనందు 30 శాతం కంటే ఎక్కువగా నెగిటివ్ రెస్పాన్స్ వస్తున్నట్లు తెలిపారన్నారు. ప్రతి నెలా ముఖ్యమంత్రి చేస్తున్న సమీక్షలో అన్ని విషయాలు చర్చిస్తున్నారన్న విషయం గుర్తించాలన్నారు.
- చౌక ధరల దుకాణాల విషయమై కూడా గత ఏడు మాసాలుగా జరుగుతున్న సర్వేలో ప్రజల నుంచి కొంతమంది డీలర్లపై నెగిటివ్ రెస్పాన్స్ వచ్చిందని, జిల్లాకు చెడ్డ పేరు తెస్తున్నారన్నారు.
- వృద్ధులు/దివ్యాంగులకు, మంచంలో ఉన్న వ్యాధిగ్రస్తులకు ప్రతినెల 26 నుంచి 31వ తేదీ వరకు వారి ఇంటి వద్దనే సరుకులు ఖచ్చితంగా పంపిణీ చేయాలన్నారు. కార్డుదారులకు బియ్యం తప్ప డబ్బులు ఇవ్వకూడదని, ప్రతి డీలరు పనితీరు మెరుగుపరచుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్ఓ కోమలి పద్మ పాల్గొన్నారు.

నేడు ఎన్టీఆర్ స్టేడియం పాలక వర్గం ఎన్నికలు

నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): గుంటూరు నగరపాలక సంస్థ ఎన్టీఆర్ మున్సిపల్ క్రీడా ప్రాంగణం, స్విమ్మింగ్ పూల్ సొసైటీ పాలకవర్గానికి ఆదివారం ఎన్నికలు జరగనున్నాయని ఎన్టీఆర్ స్టేడియం ఎక్స్ అఫీషియో వైస్ ప్రెసిడెంట్, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు తెలియజేశారు. ఆదివారం జరగనున్న ఎన్నికలకు విధులు కేటాయించబడిన అధికారులు, సిబ్బంది, అభ్యర్థులతో ఎన్నికల సరళి, నిబంధనలపై ఎన్టీఆర్ స్టేడియంలో శనివారం ప్రత్యేక సమావేశం నిర్వహించి, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో 2,160 మంది సభ్యులు ఓటు హక్కు వినియోగించుకోవడానికి ఏర్పాట్లు చేశామన్నారు. స్టేడియంలో ఆదివారం ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అనంతరం కౌంటింగ్ నిర్వహించి, ఫలితాలు వెల్లడిస్తామన్నారు. ఓటు హక్కు వినియోగించుకోవడానికి వచ్చే ఓటర్లు తప్పనిసరిగా స్టేడియం సభ్యత్వ కార్డు, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఫొటో గుర్తింపు కార్డు తప్పనిసరిగా తెచ్చుకోవాలని, లేని పక్షంలో పోలింగ్ కేంద్రంలోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. ఎన్నికలలో సెక్రెటరీ పోస్టుకి ఇద్దరు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌కి 11 మంది(పురుషులు), ముగ్గురు (మహిళలు) మొత్తం 16 మంది పోటీలో ఉన్నారన్నారు. ఇప్పటికే వైస్ ప్రెసిడెంట్ (దామా మహేశ్వరరావు), జాయింట్ సెక్రెటరీకి (పాకనాటి ఉమామహేశ్వరరావు), ట్రెజరర్‌కి (కండె కాంతారావు)నామినేషన్లు ఒక్కొక్కటి రాగా, ఆ పోస్టులు ఎన్నిక లేకుండా ఏకగ్రీవమైనట్లు తెలిపారు.

క్లుప్తంగా

నేటి నుంచి కార్మిక పథకాలు పునఃప్రారంభం

నెహ్రూనగర్: భవన నిర్మాణ కార్మికులకు ఆగి పోయిన సంక్షేమ పథకాలు మార్చి 1వ తేదీ నుంచి తిరిగి పునఃప్రారంభించేందుకు సీఎం చంద్రబాబునాయుడు ఆదేశించారని కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ఎ.గాయత్రీదేవి శని వారం ఒక ప్రకటనలో తెలియజేశారు. వివాహ కానుక, ప్రసూతి సహాయం(కాన్పు), సహజ మరణం, అంత్యక్రియలకు సంబంధించిన నాలుగు పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలోని భవన నిర్మాణ కార్మికులు తప్పనిసరిగా కార్మిక శాఖ భవన నిర్మాణ గుర్తింపు కార్డు కలిగి ఉండాలని, అర్హత ఉన్న కార్మికులు ఆప్‌డేట్ చేయించుకోవాలని సూచించారు.

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

తెనాలిరూరల్: రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన తెనాలి-చినరావూరు గేటు సమీపంలో శనివారం జరిగింది. సుమారు 55 ఏళ్ల వ్యక్తి పట్టాలు దాటుతుండగా హౌరా – బెంగళూరు ఎక్స్‌ప్రెస్ ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న జీఆర్పీ పోలీసులు ఘటనాస్థ లాన్ని పరిశీలించి, మృతదేహాన్ని తెనాలి వైద్య శాల మార్చురీకి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పరిశ్రమల స్థాపన వేగవంతం చేయండి

పల్నాడు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా

నరసరావుపేట: జిల్లాలో పరిశ్రమలు స్థాపించేం దుకు ప్రభుత్వంతో ఎంఓయూ చేసుకున్న యజ మానులను సమాయత్తం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా అధికారులను ఆదేశించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, రెవెన్యూ, సంబంధిత అధి కారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. 2025 భాగ స్వామ్య సదస్సులో కృష్ణా ఆగ్రో ఫ్యుయల్స్ ప్రైవేట్ లిమిటెడ్, మైహోం సిమెంట్స్ ప్రయి వేట్ లిమిటెడ్, ఇందన ఎనర్జీస్ ప్రైవేట్ లిమి టెడ్ వంటి భారీ, మెగా ప్రాజెక్టులు స్థాపించేం దుకు ముందుకొచ్చాయన్నారు. యజమానులకు ఉన్న సమస్యల పరిష్కారానికి. అధికారులు వేగ వంతంగా పనిచేయాలని సూచించారు.

నిబంధనల మేరకే పశు ఔషధి విక్రయ కేంద్రాలు

పశు ఔషధి విక్రయ కేంద్రాలను నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్ల అధికారులను ఆదేశించారు. శనివారం పశుసంవర్ధక శాఖపై వర్చువల్‌గా కలె క్టర్ జిల్లా పశు వైద్య శాఖ అధికారి, మండల వైద్య అధికారులతో సమీక్ష సమావేశం. శాఖకు చెందిన మండల పశు వైద్యాధికారులకు నిర్దేశిం చిన లక్ష్యాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఆదే శించారు. సత్తెనపల్లి, నరసరావుపేట, పిడుగు రాళ్ల, చిలకలూరిపేట, వినుకొండ ప్రాంతాలలో పశు వైద్య కేంద్రాలను పరిశీలించి, పశు ఔషధి కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. పశు వైద్య కేంద్రాలకు మంజూరైన టాయిలెట్లను త్వరగా పూర్తిచేయాలన్నారు.

కొమ్మమూరు కాలువలో గుర్తు తెలియని మృతదేహం

కారంచేడు: కొమ్మమూరు కాలువలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం కొట్టుకు వచ్చిం దని ఎస్ఐ షేక్ ఖాదర్‌బాషా తెలిపారు. ఆయన అందించిన సమాచారం మేరకు.. శనివారం మండలంలోని కుంకలమర్రు వం తెన సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృ తదేహం ఉన్నట్లు వచ్చిన సమాచారంతో తమ సిబ్బందికి ఘటనా స్థలానికి చేరుకున్నా మని, మృతదేహంను బయటకు తీయించా రన్నారు. సుమారు 35 నుంచి 40 సంవత్స రాల పురుషుడు, మృతుడు చామనఛాయ కలిగి ఉన్నాడని, ఎరుపు–నలుపు ఉన్న గళ్ల చొక్కా, గోధుమ రంగు ప్యాంట్ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహం ఉన్న తీరును బట్టి ఎగువ ప్రాంతమైన నరసాయిపాలెం లాకుల నుంచి దిగువకు నీటి ప్రవాహానికి కొట్టుకు వచ్చిందన్నారు. చనిపోయి నాలుగైదు రోజులు అయ్యింటుందన్నారు. ఈ ఆనవాళ్ళు కలిగిన వ్యక్తి సమాచారం తెలి సిన వారు వెంటనే ఇంకొల్లు సీఐ 91211 02147, కారంచేడు ఎస్ఐ 91211 02145 నంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే విధ్వంసకాండ

- పవన్‌కల్యాణ్ కారు అద్దాలు పగలకొట్టడం తప్పు..
- అంబటి ఇల్లు, కార్యాలయం ధ్వంసం చేయడం రైట్
- మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజం

మీడియాతో మాట్లాడుతున్న అంబటి రాంబాబు, చిత్రంలో మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, నూరిఫాతిమా

నగరంపాలెం(గుంటూరు వెస్ట్)/నెహ్రూనగర్ (గుంటూరు ఈస్ట్): నాలుగు వారాల క్రితం తన ఇల్లు, కార్యాలయం, కారు అద్దాలు, ఫర్నీచర్ ధ్వంసం అంతా చంద్రబాబు, లోకేష్ డైరెక్షన్‌లోనే జరిగిందని సీఎం వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు ధ్వజమెత్తారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లోని ఆయన కార్యాలయం వద్ద శనివారం మీడియాతో మాట్లాడారు.

■ ఆ రోజు తన ఇంటి వద్ద, కార్యాలయం వద్ద, తనను చంపేందుకు ప్రయత్నించిన వారిపై కేసులు ఎందుకు నమోదు చేయలేదని ప్రశ్నించారు. లోకేష్ కార్యాలయంలో ఉండి, ఈ దాడికి ఉసిగొల్పారని ధ్వజమెత్తారు. పోలీసులు నిర్వీర్యంగా ఉండిపోయారని, కొట్టినవాడిని అంటూ ఒక డీఎస్పీ మాట్లాడటం ఎంత వరకు సబబన్నారు.

■ ఒకట్రెండు రోజుల్లో వైఎస్సార్ సీపీ లీగల్ విభాగంతో ముందుకెళ్తామని అన్నారు. కోర్టులో కొట్టేసిన వార్తలపై హైకోర్టులో కేసులు ఫైల్ చేస్తున్నామన్నారు. డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ కార్యాలయం వద్ద కారు అద్దాలు పగలకొట్టడం తప్పేనని అన్నారు. కానీ తన కారు, తన ఇల్లు, తన కార్యాలయం, ఫర్నిచర్ ధ్వంసం చేస్తే రైటా అని అన్నారు.

అంబటి రాంబాబుకు పరామర్శ....

■ వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబును శనివారం పరామర్శించిన వారిలో యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యేలు తెల్లం బాలరాజు, వల్లభనేని వంశీ, గుంటూరు నగర అధ్యక్షురాలు నూరిఫాతిమా, పార్టీ శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీసునంద, ఎంపీపీ పద్మజరెడ్డి, జిల్లా అంగన్‌వాడీ అధ్యక్షురాలు లావణ్య, రాష్ట్ర అంగన్‌వాడీ కార్యదర్శి వెంకటజ్యోతి, దూదేల్ మహిళా అధ్యక్షురాలు రమాదేవి, కనిగిరి మండలం జెడ్పీటీసీ మడతల కస్తూరి రెడ్డి, వెలిగండ్ల మండలం జెడ్పీటీసీ ఉంటక తిరుపతి రెడ్డి, చెర్లపల్లి మండలం జెడ్పీటీసీ ఓకే రెడ్డి ఉన్నారు.

■ రాష్ట్రంలో నారా లోకేష్ రెడ్ బుక్ ఎర్రి పరిపాలన ఆపి ప్రజల శ్రేయస్సు కోసం పనిచేయాలని ఎమ్మెల్యే తాడిపర్తి చంద్రశేఖర్, కనిగిరి సమన్వయకర్త దద్దాల నారాయణయాదవ్‌లు పేర్కొన్నారు.

ఏపీజేఏసీ చైర్మన్‌గా ఘంటసాల శ్రీనివాసరావు

ఎన్నికైన జేఏసీ నూతన కమిటీ సభ్యులు

గుంటూరు మెడికల్: గుంటూరు నగరంలోని ఏపీ ఎన్జీజీవో సంఘ కార్యాలయంలో శనివారం జేఏసీ భాగస్వామ్య సంఘాలన్నీ కలిసి గుంటూరు జిల్లా ఏపీ జేఏసీ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. జిల్లాలోని వివిధ ఉద్యోగ సంఘాల అధ్య క్షులు, కార్యదర్శులు, ప్రతినిధులు పాల్గొన్న ఈ సమావేశంలో సంఘ ఐక్యత, ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, భవిష్యత్ కార్యాచరణపై చర్చించిన అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

చైర్మన్‌గా ఘంటసాల శ్రీనివాసరావు..

గుంటూరు జిల్లా జేఏసీ చైర్మన్‌గా ఘంటసాల శ్రీనివాసరావు (ఏపీ ఎన్జీజీవో గుంటూరు జిల్లా అధ్యక్షుడు) ఏకగ్రీవంగా ఎన్నిక కాగా, జేఏసీ సెక్రటరీ జనరల్‌గా మహ్మద్ ఖలీద్ (ఏపీటీఎఫ్–257 జిల్లా అధ్యక్షుడు) ఎంపికయ్యారు. సమావేశంలో కో-చైర్మన్లుగా ఎం.శ్రీనివాసరెడ్డి (ఆర్టీసీ సంఘం), షేక్ బాజీ (ఎస్టీయూ), ఎస్వీ రమణారావు (కమర్షియల్ టాక్స్ సంఘం) వైస్ చైర్మన్లుగా ఎం .కరీదర్ (యూటీఎఫ్), కె.నరసింహారావు(జిల్లా రిగేషన్ సంఘం) యశోదా దేవి (ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్) కె.పిచ్చయ్య (పెన్షనర్స్ సంఘం), జె.పూర్ణచంద్రారెడ్డి (ఏపీ పంచాయతీ రాజ్ మినిస్టీరియల్ సంఘం), జాయింట్ సెక్రటరీలుగా టి.మహేష్ (స్వర్ణ వార్డ్ స్వర్ణ గ్రామ ఎంప్లాయ్ అసోసియేషన్), ఎం వెంకయ్య (ఆర్ అండ్ బీ సంఘం), పి.సుజాత (ఏపీ ట్రెజరీ అసోసియేషన్), కె.రాంబాబు (వెటర్నరీ సంఘం), చింతల కళ్యాణ్ కుమార్ (కమర్షియల్ టాక్స్ సంఘం), వెల్లంపల్లి పద్మజ (నర్సింగ్ అసోసియేషన్), జి. సుకుమార్ (సీపీఎస్ ఎంప్లాయిస్ సంఘం), కె. సాంబశివరావు (పంచాయతీ సెక్రటరీ సంఘం), ఆర్గనైజింగ్ సెక్రటరీగా ఎ.శ్యాంసుందర్ శ్రీనివాస్ (ఏపీ ఎన్జీజీవో జిల్లా కార్యదర్శి), ట్రెజరర్‌గా ఎల్.శ్రీధర్ రెడ్డి (ఏపీ ఎన్జీజీవో) ఎన్నికయ్యారు. ఈసీ మెంబర్లుగా జి.వేణుగోపాల్ రాజు (ఏపీటీఎఫ్ 1938), డి.శ్రీనివాసరెడ్డి (పీఆర్టీయు), టి.వి. మోహన్ రాజు (రెవెన్యూ సర్వీసెస్ సంఘం), సిహెచ్.అంజనీ దేవి (పే అండ్ అకౌంట్స్), వై సి హెచ్ కోటేశ్వరరావు (స్టాటిస్టిక్స్ సంఘం), ఎం శ్రీనివాసరావు (అగ్రికల్చరల్ మినిస్టీరియల్ సంఘం), జె.వెంకటేశ్వరరావు(గ్రంథాలయాల శాఖ), ఎం కోటయ్య(ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ), ఎం శ్రీనివాసరావు (డీఈఓ ఆఫీస్), వి కోటేశ్వరరావు (ట్రెజరీ పోస్ట్ అసోసియేషన్) నుంచి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

■ నూతనంగా ఎన్నికైన జేఏసీ చైర్మన్ ఘంటసాల శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారం, హక్కుల సాధన, ఉద్యోగుల సంక్షేమ పరిరక్షణ కోసం జిల్లా స్థాయిలో అన్ని భాగస్వామ్య ఉద్యోగ సంఘాల నుంచి 30 మంది కార్యవర్గ సభ్యులతో సమన్వయంతో కూడిన బలమైన జేఏసీ ఏర్పడిందని తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీటీఎఫ్–257 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బసవలింగారావు హాజరై నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.

మిర్చి రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

గుంటూరు యార్డు చైర్మన్ కుర్రా అప్పారావు

కొరిటెపాడు(గుంటూరు): మిర్చి పంటను యార్డుకు తీసుకువచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బం దులు లేకుండా చూడాలని గుంటూరు మార్కెట్ యార్డు చైర్మన్ కుర్రా అప్పారావు సూచించారు. మిర్చి యార్డు ఆవరణలోని సమావేశ మందిరం లో మిర్చి ఎగుమతి వ్యాపారులతో శనివారం సాయంత్రం ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ మిర్చి రైతులకు మంచి ధర లభించేలా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. మిర్చి సీజన్ కావడంతో రోజుకు లక్షకు పైగా బస్తాలు వస్తాయని, యార్డులో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా ఏ రోజు కొనుగోలు చేసిన మిర్చిని ఆరోజే బయటకు తరలించాలని సూచించారు. ఎగుమతి వ్యాపారులంతా సహకరించాలని, ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా తనను సంప్ర దించాలని కోరారు. మిర్చి ఎగుమతి, దిగుమతి వ్యాపారుల సమస్యలు పరిష్కరించడానికి అం దుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మిర్చి రైతులకు ఎలాంటి అన్యాయం జరగరాదని పేర్కొన్నారు. సమావేశంలో పలువురు పాలక వర్గ సభ్యులు, మిర్చి ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ నాయకులు జుగిరాజ్ భండారి, పి.నరేంద్రకు మార్, కొత్తూరి సుధాకర్, వెలగపూడి సాంబశి వరావు, తోట రామకృష్ణ, ఏ.శ్రీనివాస్, వై.పుల్లా రావు, కందుకూరి వీరయ్య తదితరులు పాల్గొ న్నారు.

భద్రతా విభాగం అధికారులపై చర్యలు

మంగళగిరి జనసేన కార్యాలయంలో ఘటన

మంగళగిరి టౌన్ : మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలోకి ఓ వ్యక్తి చొరబడి కార్లను ధ్వంసం చేసిన ఘటనలో అధికారులు చర్యలు చేపట్టారు. భద్రతా విభాగం నుంచి ఐదుగురు అధికారులను మాతృశాఖకు పంపారు. రిజర్వ్‌డ్ ఇన్‌స్పెక్టర్ బి.పెం టారావుతో పాటు నలుగురు కానిస్టేబుళ్లను మాతృ విభాగంలో రిపోర్ట్ చేయాలని శనివారం అధికారులు ఆదేశించారు. శ్రీకాకుళం జిల్లా కవిటి మండలం ఖాజూరుకు చెందిన నారద నీలాద్రి శుక్రవారం జనసేన పార్టీ కార్యాలయంలోకి చొరబడి కార్లను ధ్వంసం చేయడం కలకలం రేపింది. డిప్యూటీ సీఎం కాన్వాయ్‌లోని రెండు కార్లను ధ్వంసం చేయడంతో పాటు అక్కడి సిబ్బందిపై దాడి చేశాడు. దీనిపై మం గళగిరి పట్టణ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేపట్టిన రాష్ట్ర పోలీస్ ఉన్నతాధికారులు భద్రతా వైఫల్యం కారణంగా ఈ దాడి జరిగినట్లు గుర్తించారు. ఈఘటన జరిగిన సమయంలో విధుల్లో ఉన్నవారిపై చర్యలు తీసుకున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

ఆర్.సి.నెం :MTMC-EGEN/102/2026/E1 నివే నెం.72/జి.టి.ఓ./2025-28 తే.28-02-2026

ఇ–ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు ప్రకటన

మంగళగిరి తాడేపల్లి నగరపాలకసంస్థ-సాధారణ నిధుల క్రింద ఈ దిగువ వివరించిన పనులకు గాను ఇ-ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండరు పిలువబడినవి.

మొత్తము పనులు : 25	అంచనా వ్యయము : రూ.191.35లక్షలు
పని నెం: 01 నుండి 25 వరకు:	
1.టెండరు డాక్యుమెంట్ డౌన్‌లోడ్ కొరకు నిర్ణయించిన ప్రారంభ తేది పని నెం: 01, 13, 22, 23, 24లకు	తే.26.03.2026 ఉదయము గం.11.00ల నుండి
2.టెండరు డాక్యుమెంట్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది	తే.05.03.2026 ఉదయము గం.11.00ల వరకు
3.ప్రైస్‌బిడ్ తెరచు తేది పని నెం : 02 నుండి 10, 19 మరియు 20లకు	తే.05.03.2026 మధ్యాహ్నము గం.02.00ల లకు
4.టెండరు డాక్యుమెంట్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది	తే.08.03.2026 ఉదయము గం.11.00ల వరకు
5.ప్రైస్ బిడ్ తెరచు తేది పని నెం: 11, 12, 14 నుండి 18 మరియు 21, 25లకు	తే.08.03.2026 మధ్యాహ్నము గం.02.00ల లకు
6.టెండరు డాక్యుమెంట్ డౌన్ లోడ్ కొరకు నిర్ణయించిన చివరి తేది	తే.16.03.2026 ఉదయము గం.11.00ల వరకు
7.ప్రైస్ బిడ్ తెరచు తేది	తే.16.03.2026 మధ్యాహ్నము గం.02.00ల లకు

మిగతా వివరములకు ఇ–ప్రొక్యూర్‌మెంట్ వెబ్‌సైట్ http://www.apeprocurement.gov.in చూడగలరు.

కమీషనర్, మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ

రేషన్ బియ్యం స్వాధీనం

ముప్పాళ్ళ: నార్నెపాడు గ్రామ పరిధిలో ఆటోలో తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని ముప్పాళ్ళ పోలీ సులు శుక్రవారం రాత్రి స్వాధీనం చేసుకున్నారు. అందిన సమాచారం మేర నార్నెపాడు మీదుగా బేతపూడి వైపు వెళుతున్న ఆటోను ఆపి తనిఖీ చేపట్టారు. ఆ సమయంలో ఆటోలో ఉన్న వారు పారిపోవటంతో ఆటోను పోలీస్‌స్టేషన్‌కు తరలిం చారు. ఆటోలో సుమారు పది బస్తాల రేషన్ బియ్యం ఉన్నట్లుగా గుర్తించి, స్వాధీనం చేసుకున్నారు.

డివిజన్ పరిధిలో హోలీ ప్రత్యేక రైళ్లు

లక్ష్మీపురం: దక్షిణ మధ్య రైల్వే గుంటూరు రైల్వే డివిజన్ పరి ధిలోని ప్రయాణికుల సౌకర్యార్థం హోలీ పండుగ సందర్భం గా ప్రత్యేక రైళ్లను కేటాయించడం జరిగిందని డివిజన్ సీని యర్ డీసీఎం ప్రదీప్‌కుమార్ శనివారం తెలిపారు. రైలు నం బర్ 06233 యశ్వంత్‌పూర్–సంత్రగచీ రైలు గుంటూరు డివి జన్ మీదుగా మార్చి 1వ తేదీన ప్రత్యేక రైలు కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ రైలు యశ్వంత్‌పూర్ స్టేషన్ నుంచి ఆదివారం ఉదయం 7.30 గంటలకు బయలు దేరి సం త్రగచీ స్టేషన్‌కు మరుసటి రోజు రాత్రి 8.45 గంటలకు చేరు కుంటుందని తెలిపారు. రైలు నంబర్ 06234 రైలు సంత్రగ చీ–యశ్వంత్ పూర్ రైలు మార్చి 3వ తేదీన మధ్యాహ్నం 2.45 గంటలకు సత్రగంచీ స్టేషన్ నుంచి బయలు దేరి యశ్వంత్‌పూర్ స్టేషన్‌కు మరుసటి రోజు ఉదయం 4 గం టలకు చేరుకుంటుందని తెలిపారు. ఈ రైలు యల్‌హంకా, హిందూపూర్, ధర్మవరం, అనంతపూర్, గుత్తి, డోన్, నం ద్యాల, గిద్దలూరు రోడ్డు, మార్కాపూర్ రోడ్డు, నరసారావు పేట, గుంటూరు, విజయవాడ, రాజమండ్రి, విజయనగరం , భరంపూర్, కూర్దు రోడ్డు, భువనేశ్వర్, కటక్, భద్రాక, బలేష్వర్, ఖరగ్‌పూర్, స్టేషన్‌ల మీదుగా ప్రయాణిస్తుందని తెలిపారు. ప్రయాణికులు గమనించి సురక్షితమైన ప్రయాణం చేయాల్సిందిగా తెలిపారు.

డ్రగ్ మాఫియాను అరికట్టాలి

నరసరావుపేట ఈస్ట్: రాష్ట్రంలో కల్తీ మందులను నియంత్రిం చాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్ర వ్యాప్త రణభేరిలో భాగంగా శనివారం పట్టణంలోని ఔషధ నియం త్రణ శాఖ కార్యాలయం ఎదుట సీపీఐ శ్రేణులు ఆందోళన నిర్వ హించాయి. సీపీఐ జిల్లా కార్యదర్శి మారుతీ వరప్రసాద్ మాట్లా డుతూ కల్తీ మందుల కారణంగా ప్రజల ఆరోగ్యం గాలిలో దీపంలా మారిందని విమర్శించారు. రాష్ట్రంలో ఔషధ నియం త్రణ శాఖ, మెడికల్ ట్రేడ్ మాఫియా కారణంగా ప్రజల ప్రాణాలు తీవ్ర ప్రమాదంలో పడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కల్తీ మందులను నియంత్రించాల్సిన డ్రగ్ అధికా రులు మామూళ్ల మత్తులో జోగుతున్నారని ఆరోపించారు. అన వసరంగా పరీక్షల పేరుతో డాక్టర్లు లక్షలు దండుకుంటున్నార న్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి మెడికల్ మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేసారు.

భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేయాలి

ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య

లింగాపురంలో రైతులతో మాట్లాడుతున్న కృష్ణయ్య

అమరావతి: తరతరాలుగా భూమిని నమ్ముకున్న రైతు లకు న్యాయం చేయాలని, భూసేకరణ విధానాలపై రైతు లకున్న సందేహాలకు సహేతుకమైన విధానంలో వివరిం చాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్య అన్నారు. శనివారం మండల పరిధిలోని లింగాపురం, ధర ణికోట గ్రామాలలో ఔటర్ రింగ్ రోడ్డు ద్వారా భూములు కోల్పోతున్న రైతుల అభిప్రాయసేకరణ కార్యక్రమం నిర్వ హించారు. ఈసందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ రైతు సంఘాలతో ప్రభుత్వం అవగాహన కార్యక్రమం నిర్వ హించి స్పష్టమైన విధానాన్ని తెలియపరచాలన్నారు. ఆయా గ్రామాల్లో భూసేకరణకు వ్యతిరేకంగా రైతులు అభిప్రాయాలు వెల్లడిస్తున్నారన్నారు. ఇప్పటికి ఔటర్ రిం గ్ రోడ్డు ద్వారా భూములు కోల్పోతున్న రైతులకి ప్రభుత్వం నష్టపరిహారం స్పష్టంగా ప్రకటించలేదని, భూములు కోల్పోతున్న రైతుల పేర్లు, సర్వే నెంబర్లు ఇప్ప టికీ వెల్లడించలేదన్నారు. తమ భూమి ఎంతపోతుందో అని ఆందోళనలో రైతులు ఉన్నారన్నారు. అమరావతి, పెదకూరపాడు మండలాల్లో ఔటర్ రింగ్ రోడ్ లో భూములు కోల్పోతున్న రైతులతో ఆరు నెలలు కిందట అధికారులు వచ్చి మాట్లాడటమే తప్ప మళ్లీ ఇంతవరకు సమాచారం ఇవ్వలేదన్నారు. ధరణికోట, లింగాపురం గ్రామాల్లో రైతులతో అభిప్రాయ సేకరణ చేశారు. వ్యవ సాయ కార్మిక సంఘం పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రవి బాబు, వెంకటేశ్వరరాజు, రైతు సంఘం నాయకుడు దర్శి శేషారావు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బి.సూరిబాబు, మొహద్దీన్ వలి పాల్గొన్నారు.

సాక్షి సండే క్లాసిఫైడ్స్

AUTOMOBILES

VEHICLE FOR SALE

■ 2020 మోడల్ ertiga vx1 పెట్రోల్, 56,000 k.m. తిరిగి. మంచి రన్నింగ్ కండీషన్‌లో ఉన్నది. Rate: 8.50 లక్షలు. నో బ్రోకర్స్. సంప్ర: 9963133466

EDUCATION

SHORT HAND

■ SSC Stenos Target Mains Skill Classes. Raman Babu Short Hand in 40 Days. Govt. Certificate. Guntur & Vijajawada. 7799061986

REAL ESTATE

■ చిలకలూరిపేట సెంటర్ నుండి నరసరావుపేట రోడ్డులో 5కి.మీ కావూరు దగ్గర 50ఎ॥ వెంచర్ ప్రక్కన రోడ్డుకి 2ఎ॥ తర్వాత 4ఎ॥ వెంచర్‌లో 33అ॥రోడ్డులో 100గ॥, 200గ॥, 600గ॥, 1200గ॥ అపార్ట్‌మెంట్‌కు 9908685888

■ గుంటూరు సిటీ, గోరంట్ల, లాం, అగతవరప్పాడు, రెడ్డిపాలెం, వెనిగండ్ల, పెదకాకాని, నంబూరు, కంతేరు, కాజా మరెక్కడైన ప్లాట్స్ అ/కొ॥ సంప్రః జన చైతన్య ప్లాట్స్ మా ప్రత్యేకత. 9492770739

BUILDINGS FOR SALE

■ పాత గుంటూరు ఏరియాలో నాలుగు స్టేర్లు బిల్డింగు అమ్మకానికి కలదు. నెలకు 60 వేలు అద్దె వచ్చును. డైరెక్ట్ పార్టీ సంప్ర నో బ్రోకర్స్: 78933 54446

FLAT FOR SALE

■ గుంటూరు, గుజ్జనగుండ్ల సెంటర్, పలకలూరు రోడ్డుకి ఆనుకొని 2 BHK ఫ్లాట్స్ రెడీ టూ ఆక్యుపై అమ్మకమునకు కలదు. సంప్ర: 9000054902, 9154261480

HOUSE FOR SALE

■ గుంటూరు కన్నవారితోట 2వలైనులో 100గ॥ స్థలంలో నిర్మించిన 3 అంతస్తుల బిల్డింగ్ అన్ని సౌకర్యములతో అమ్మకమునకు కలదు. సంప్ర॥ 6309075756

■ గుంటూరు హౌసింగ్ బోర్డు కాలనీ నల్లపాడు రోడ్డులో వెస్ట్ ఫేసింగ్ 217 Sq.yd ఇల్లు అమ్మకానికి ఉంది. కాల్: 6302549602.

■ చీరాల కొత్తపేట RTC కాలనీలో 9సెంట్లు విస్తీర్ణములో కల 2 అంతస్తుల డాబా ఇల్లు సౌత్ (ఈస్ట్ రోడ్) అమ్మకానికి కలదు. వివరాలకు సం॥ 91776 44898, 70933 21399.

OLD BUILDINGS

■ పాతబిల్డింగ్‌లు, అపార్ట్‌మెంట్‌లు, రేకుల షెడ్ లు, పెంకుటిల్లు పగలగొట్టి నేలమట్టం చేసి ఇవ్వబడును. పాత కలప, రేకులు కొనబడును. సంప్ర॥ 8639394993

PLOT FOR SALE

■ గుంటూరు పేరేచర్ల అమీనాబాద్ 40అ రోడ్డు 6600 స్క్వేర్‌యార్డ్స్ ఈస్ట్ ఫేసింగ్ నేషనల్ హైవే 5440 దగ్గరలో స్థలం అమ్మకమునకు కలదు. సం॥ 7330816499

■ నల్లపాడు మరియు కొప్పురావూరు రోడ్లలో ప్లాట్స్ అమ్మకానికి కలవు. కొప్పురావూరులో చ॥గ॥ 14,000 & నల్లపాడులో 17000 అమ్మకానికి కలవు. డైరెక్ట్ పార్టీ సంప్ర॥ 9347815466

TO-LET COMMERCIAL

■ 3000చ॥అ॥ల కమర్షియల్ స్పేస్ బ్యాంకులకు / హాస్పిటల్స్‌కు అద్దెకు ఇవ్వబడును. రిషీ వాల్యూ హోమ్స్, జి.టి.రోడ్. ✆9394101244, 9390827957

SERVICES

BUSINESS OFFER

■ నో పెట్టుబడి. మీ పని/ఉద్యోగం చేసుకుంటూ ఖాళీ సమయంలో మా వెంచర్స్ లో ప్లాట్స్ సేల్స్ చేయుచూ లక్షల్లో సంపాదించుకునే గొప్ప అవకాశం. సంప్ర॥ 83175 28192

FUNCTION HALL

■ ఈవెంట్స్ ఆర్గనైజర్‌కు అధిక ఆదాయం పొందటానికి శుభవార్త. తాడేపల్లి, నులక పేట సెంటర్‌లో 5,700 గ॥లో ఉన్న SSSV AC & గార్డెన్స్ కళ్యాణమండపము. అతిథుల కొరకు 15 AC రూమ్స్, 100 కార్స్ పార్కింగ్ స్థలం, ఈవెంట్స్ ఆర్గనైజర్స్‌కు ప్రత్యేక తగ్గింపు. సంప్ర ✆ 94935 02289, 99499 11302

MARRIAGE SERVICES

■ పెళ్లి సంబంధాలు. సాఫ్ట్‌వేర్, డాక్టర్స్, NRI, బిజినెస్, హై ప్రొఫైల్స్ ఫస్ట్, డివోర్స్, విడో, లేట్ Matches సకాలంలో సెట్ చేయబడును. WhatsApp: 6304826162.

వధువు కావలెను

■ BCదూదేకుల 32సం॥, 5.8, ఫెయిర్, మార్బుల్ వర్క్ మేస్త్రీ, సొంత ఇల్లు గల 2వ మ్యారేజ్ వరునికి తగిన వధువు కావలెను. (దూదేకుల /ముస్లిం) సంప్ర॥ 9440806115, 888686771

WANTED

■ బిజినెస్ మేనేజర్స్ / బిజినెస్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. డిగ్రీ, ఫ్రెషర్స్, మంచి కమ్యూనికేషన్ స్కిల్స్ ఉన్న 30సం॥లోపు వారు రెజ్యూములను kamathamjob@gmail.com కు పంపగలరు.

■ టాటా కార్పొరేట్ కంపెనీలో లైఫ్; హెల్త్ ఇన్సూరెన్స్ ఏజెంట్స్ మరియు టీం లీడర్స్ కావలెను. FT/PT శ్రమకు తగిన ఆదాయం సంప్ర॥ 9848083351

■ తెనాలి సూర్య సోలార్ ఎనర్జీ సొల్యూషన్ నందు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్, బ్రాంచ్ మేనేజర్ కావలెను. (M/F) జీతం: 30,000+TA వెంటనే సంప్రదించండి. 8886973753

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతము: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజనము వసతి కల్పించబడును) విద్యా ఆర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరముల పైన ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33329

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేయుటకు స్త్రీలు మరియు పురుషులు కావలెను. జీతము: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యాఅర్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాలపైన ఉండవలెను. వివరములకు సంప్రదించ గలరు. ఫోన్ నెంబర్: 91548 93478

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వ బడును. అర్హతలు: ఇంటర్ నుండి పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 89784 80429

■ గుంటూరు కృష్ణమహల్ థియేటర్ ఎదురుగా గల శుభం రెసిడెన్సీ లాడ్జి నందు రిసెప్షన్ మేనేజర్ కావలెను. గుంటూరు లోకల్ వారు మాత్రమే. జీతం: 13,000/- సంప్ర॥ 7794946666

■ Wanted Lady Telecallers,Age:25+, Salary: 10k,Timing 10:00 a.m - 6:00 p.m. and recovery executives part time or full time Guntur Locals only Cont: 9480419685, 8121502699

■ వారాహి మోటర్స్ ఆథరైజ్డ్ డీలర్స్ ఐషర్ ట్రాక్టర్స్ నందు పనిచేయుటకు సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. ఈ క్రింది మండలాల్లో గుంటూరు, మంగళగిరి, పొన్నూరు, తాడేపల్లి, మేడికొండూరు, కాకుమాను, రేపల్లె, చెరుకుపల్లిలో పని చేయుటకు కావలెను. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంప్ర: Ph: 8374550999, 9778959999. అడ్రస్: వారాహి మోటార్స్ ఆథరైజ్డ్ డీలర్స్, ఐషర్ ట్రాక్టర్స్, NH-5,ఆటోనగర్, గుంటూరు.

■ ఆఫీస్ స్టాఫ్, నర్సెస్ (MPHW) కావలెను. కొత్త వారికి కూడా ప్రాధాన్యత. అహల్యా నర్సింగ్ హోమ్, శివాలయం వెనుక, కొత్తపేట, గుంటూరు. 92464 27459

■ Wanted Experienced Accountant in a company at Autonagar, Guntur. Salary Package Follows Experience. 9063183834

■ నరసరావుపేటలో పనిచేయుటకు డిగ్రీ అర్హత కలిగి, కంప్యూటర్ అనుభవం ఉన్న అభ్యర్థి కారు డ్రైవర్‌గా కావలెను. నరసరావుపేట మరియు పరిసర ప్రాంతాల వారికి ప్రాధాన్యత. సంప్ర॥ 9347313558

■ Lady Staff Wanted B.Tech/ MBA, Study Abroad Consultancy Salary upto 15k, Good Communication Skills Exp./ Freshers. 93819 85468

■ ఇంగ్లీషు, కంప్యూటర్, మాథ్స్, హిందీ టీచర్స్ & లేడీ రిసెప్షనిస్ట్ కావలెను. స్త్రీలకు స్పోకెన్ ఇంగ్లీషు & కంప్యూటర్ కోర్సు ఫ్రీగా నేర్పి జాబ్స్ ఇవ్వబడును. గుంటూరు, మంగళగిరి, చెరుకుపల్లి, వినుకొండ, తెనాలి. 8639024439

■ స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పని చేయుటకు వాచ్‌మెన్ ఫ్యామిలి (వసతి కలదు) ఆయమ్మలు కావలెను. ✆ 81214 00100

■ టెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 9398991579

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 50సం॥ వయస్సు వారు కావలెను. 7036761665

■ గుంటూరు సిటీలోని ప్రముఖ బ్యాంక్ అనుబంధ సంస్థతో కలిసి పనిచేయుటకు విశ్రాంత ఉద్యోగులు, హౌస్ వైఫ్స్, 10th పాస్, 30సం॥ వయస్సు వారు కావలెను. 9177988077

■ గుంటూరులోని హాస్పిటల్ నందు ANM, GNM నర్సింగ్‌స్టాఫ్ Pharmacist అనుభవం కలిగిన M/F వారు మరియు ఆయా కావలెను. Accommodation సౌకర్యం కలదు. ✆ 799 7777 108

■ మంగళగిరి ఏరియాలలో ప్రముఖ పురుగు మందుల కంపెనీకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: డిగ్రీ, జీతం: 15,000+3000 సంప్ర॥ 9121469383

■ జయభారత్ సోలార్ కంపెనీ గుంటూరు కొరకు టెక్నీషియన్ కమ్ హెల్పర్, వాన్‌డ్రైవర్ కావలెను. వసతి కలదు. సంప్ర॥ 8499898093, 9392227337

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజిలో ఉద్యోగ ఖాళీలు: సీనియర్ బ్యాచ్ ఇన్‌ఛార్జిలు, లింగం: పురుషులు మాత్రమే, విద్యార్హత: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాల మధ్య ఉండవలెను. నెలకు జీతము: 16000/- వరకు ఇవ్వబడును. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 92487 22246

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్ మరియు క్లాస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతము: 12000/- నుండి 14000/- వరకు ఇవ్వబడును. (నాన్ లోకల్ వారికి ఉచిత భోజనము, వసతి కల్పించబడును) విద్యాఅర్హతలు: ఇంటర్ నుండి డిగ్రీ వరకు, వయస్సు: 22 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలు ఉండవలెను. వివరములకు సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 92487 33320

■ గుంటూరు ఆయుర్వేదిక్ హాస్పిటల్‌లో పని చేయుటకు రిసెప్షనిస్ట్ కావలెను. స్త్రీ / పురుషులు కావలెను. 10th పాస్ జీతం: 15000/-వరకు+బోనస్. ✆ 94408 70099

■ మా సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ సేల్స్‌గర్ల్స్ కావలెను. జీతం: 10,000/- వరకు, పార్ట్ టైం సౌకర్యం కలదు. సంప్రదించగలరు: 93904 03143

■ ప్రముఖ కంపెనీ గుంటూరు నందు ఉచితంగా ఏ.సి మరియు ఎలక్ట్రానిక్ రిపేరు కొరకు శిక్షణ ఇవ్వబడును. సర్టిఫికెట్ & ఏ ప్రదేశంలో అయినా ఉద్యోగం కల్పించబడును. భోజనం & వసతి కలదు. ✆ 9701363586, 7382343839

■ విజయవాడలో A/C Rental Events కంపెనీకి డ్రైవింగ్ తెలిసిన హెల్పర్స్, A/C టెక్నీషియన్స్ కావలెను. జీతం: 20,000 - 31,000/- ఫ్రీ + వసతి + ఫ్రీ ట్రైనింగ్. ✆ 99660 44671

■ శ్రీ త్రినేత్ర టీవీ ఛానల్‌లో పని చేయుటకు సిబ్బంది కావలెను. యాంకర్లు, కెమెరామెన్, టెలికాలర్లు, స్క్రిప్టు రచయితలు, విలేఖరులు గ్రాఫిక్ డిజైనర్లు, జిల్లా వారీగా మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి. సెల్ : 93928 04200.

■ తాడేపల్లి ఏరియాలో ప్రముఖ హాస్పిటల్ నందు పనిచేయుటకు అనుభవజ్ఞులైన సెక్యూరిటీ గార్డ్స్ & ఆయాలు కావలెను ✆ 8247 66 22 99. 9866614236

■ సెక్యూరిటీ గార్డ్స్ రాజధాని ఏరియాలలో అర్జెంటుగా కావలెను డ్యూ 12 గం Q. టెన్త్ పాస్ వ: 50 లోపు భోజనం+ రూమ్ సౌకర్యం. 94902 48039, 9490 380213

■ చీరాల ITC డిస్ట్రిబ్యూటర్ వద్ద పనిచే యుటకు సిగరెట్, ఫుడ్ సేల్స్‌మెన్స్ డెలివరీ బాయ్స్ కంప్యూటర్ ఆపరేటర్స్ కావలెను. చీరాల వారికి ప్రాధాన్యం ✆ 95736 75527

■ ఏ.పీలో ప్రముఖ మద్యం పంపిణీ సంస్థకు జిల్లా వారీగా అనుభవజ్ఞులైన మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ అవసరం. జీతం: 30 వేలు, TA/DAతో సహా. ఫోన్: 9246363624. ఇమెయిల్ : jobsimfl@gmail.com

■ అంజన్న హోంకేర్‌లో పెద్ద వారికి సేవలు చేయుటకు Exp. స్త్రీ/పు/నర్సులు కావలెను. జీతం:20,000/- నుండి 25,000/- వరకు. Hydలో. Ph: 9966568882/ 9963489661.

■ విజన్ ఆటోమొబైల్స్ అపె ఆటో షోరూము ఉమ్మడి గుంటూరు జిల్లా నందు గుంటూరు సిటీ, పిడుగురాళ్ళ, మంగళగిరి, తెనాలి, నరసరావుపేట, బాపట్ల నందు పనిచేయుటకు 3 Wheeler మార్కెట్ నందు కనీసము 5 సం॥ Experience ఉన్న సేల్స్ మేనేజర్లు-5, సేల్స్ ఎగ్జిక్యూటివ్స్ -18, అకౌంటెంట్లు-2 (విజయవాడ సిటీ), మెకానిక్‌లు-10, (పైన తెలిపి న పోస్టులకు అభ్యర్థి అనుభవము ను బట్టి జీతము నిర్ణయించబడును) సంప్ర: 7799009045/ 77999 09050. E-mail: visionauto.jobs@gmail.com.

■ నరసరావుపేట గుంటూరు బ్యాంక్ వాల్యూయర్ ఆఫీస్‌లో పనిచేయుటకు ITI Civil / డిప్లొమా సివిల్ ఇంజనీర్ కావలెను. ఫోన్ : 95057 99599

సాక్షి క్లాసిఫైడ్స్ గుంటూరు ప్యాక్ రూ.475/- మాత్రమే (ప్రతి అదనపు లైను రూ.100/- మాత్రమే) ప్రతి 3 ప్రకటనలకు 2 ప్రకటనలు ఉచితం. ప్రతి ప్రకటనపై G.S.T. 5% అదనం

ఈ క్లాసిఫైడ్స్‌లో ప్రకటనల కొరకు సంప్రదించండి గుంటూరు 7075167663 7075167541

గమనిక: సాక్షి తెలుగు దినపత్రికలో ప్రచురితమయ్యే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని క్షుణ్ణంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులకు మనవి. ప్రకటనకర్తలు చేసే క్లెయిమ్‌లతో ఈ వార్తాపత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ ఖాతాల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేసేటప్పుడు పాఠకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి.

క్లుప్తంగా

మేజిస్ట్రేట్ బుల్లాకు సత్కారం

తాడేపల్లి రూరల్: పట్టణ పరిధిలోని గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ స్వచ్ఛంద సంస్థ కార్యాలయంలో నందిగామ కోర్టు మేజిస్ట్రేట్‌గా నియామకం అయిన బుల్లా విజయ రాఘవను సంస్థ సిస్టర్స్ శనివారం సత్కరించారు. ఈ సందర్భంగా చాలిస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సిస్టర్ లత మాట్లాడుతూ ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం, ఏ పని అయినా అంకిత భావంతో చేసే మనస్తత్వం కలిగిన వ్యక్తి బుల్లా విజయ రాఘవ అని కొనియాడారు. గతంలో ఆయన ఇక్కడ తన సేవలను అందించారని, ఒక కుటుంబ సభ్యునిగా కలసి పనిచేశారని పేర్కొన్నారు. బుల్లా విజయ రాఘవ నందిగామ కోర్టుకు మేజిస్ట్రేట్‌గా నియామకం కావడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ మేర్సీ జార్జి, గుడ్ షెఫర్డ్ కాన్వెంట్ సిస్టర్స్ విద్య, నీరజ, వసుంధర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతో ఎదగాలి

తాడేపల్లి రూరల్: విద్యార్థులు క్రమశిక్షణ అలవర్చుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని మంగళగిరి నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ సీహెచ్ మురళీకృష్ణ సూచించారు. తాడేపల్లి రూరల్ వడ్డేశ్వరంలో శనివారం నిర్వహించిన కృష్ణవేణి పాలిటెక్నిక్ కళాశాల వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా వారిలో సృజనాత్మకత పెరుగుతుందని చెప్పారు. సోషల్ మీడియా, బెట్టింగ్ యాప్‌లకు, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. కృష్ణవేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎం.శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ టి.పార్థసారధి, తాడేపల్లి సీఐ వీరేంద్రబాబు, ఎస్ఐ ఖాజావలి పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల పంపిణీ

ఫిరంగిపురం: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినప్పుడే ఉన్నతస్థాయికి ఎదుగుతారని సెయింట్‌పాల్స్ హైస్కూల్ విశ్రాంత హెచ్ఎం పి.శౌర్యయ్యారెడ్డి అన్నారు. మండలకేంద్రంలోని సెయింట్‌ఆన్స్ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో పాఠశాల యాన్యువల్ డే శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. వివిధ తరగతుల్లో నిర్వహించిన పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో సుపీరియర్ సిస్టర్ విజయ, సిస్టర్ కె.నిర్మలమేరి , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

తాడేపల్లి రూరల్: రూరల్ మండలం వడ్డేశ్వరం కేఎల్ యూనివర్సిటీ బిజినెస్ స్కూల్ ఆధ్వర్యంలో సస్టెయినబిలిటీ అండ్ ఈఎస్‌జీ స్ట్రాటజీ ఫర్ ఫ్యూచర్ లీడర్స్ శీర్షికతో ఎంబీఏ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మార్ ఫ్యూచర్ ఫౌండేషన్ చైర్ పర్సన్ మేఘనరెడ్డి కొల్లి ముఖ్య వక్తగా హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వ్యూహాత్మక వ్యాపార నిర్ణయం తీసుకోవడంలో ఈఎస్‌జీ సూత్రాలను సమగ్ర పరచడంలో పెరుగుతున్న ప్రాముఖ్యత గురించి ఆమె వివరించారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కెఎస్ లింగేశ్వర కుమార్ కార్యక్రమ సమన్వయం చేశారు. కార్యక్రమంలో వైస్‌చాన్సలర్ డాక్టర్ జి.పార్థసారధివర్మ, ప్రో వైస్ చాన్సలర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆయేషామీరా కుటుంబానికి న్యాయం చేయాలి

దుగ్గిరాల: ఆయేషా మీరా కుటుంబానికి న్యాయం చేయాలని వైఎస్సార్ సీపీ మైనార్టీ విభాగం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్.సుభాని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో దుగ్గిరాల ముస్లింనగర్‌లో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో సుభాని మాట్లాడారు. ఆయేషా మీరా దారుణ హత్యకు గురై 20 సంవత్సరాలు అయినా ఆ కుటుంబానికి ఎలాంటి న్యాయం చేకూరలేదని పేర్కొన్నారు. అలనాటి తల్లిదండ్రులకు న్యాయం ఎండమావే అయిందని ఆవేదన చెందారు. చంద్రబాబు సర్కారు ఆ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

పాఠశాలకు కుర్చీల వితరణ

దుగ్గిరాల: మండలంలోని దేవేంద్రపాడు గ్రామంలో కేఎల్ ఇంజినీరింగ్ విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించిన సమావేశంలో వలంటీర్ల బృందం పాఠశాలకు రూ.9 వేల విలువైన 13 కుర్చీలను పాఠశాల హెచ్.ఎం బి.వి.కృష్ణారావుకు అందజేశారు. వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

భారాలు రద్దు చేయకపోతే ఉద్యమాలు

మంగళగిరి టౌన్: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలపై భారాన్ని మోపే విధానాలను రద్దు చేయాలని, లేని పక్షంలో ఉద్యమాలకు సిద్ధమని సీపీఎం జిల్లా కార్యదర్శి కొట మాల్యాద్రి తెలిపారు. మంగళగిరిలోని సీపీఎం కార్యాలయంలో శనివారం నియోజకవర్గ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు.

ఘనంగా జాతీయ సైన్స్ డే వేడుకలు

మంగళగిరి టౌన్: ప్రతి పాఠశాలలో అత్యంత ప్రతిభావంతమైన విద్యార్థులు ఉన్నారని, వారు భవిష్యత్తులో గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని కెఎల్ యూనివర్సిటీ అధ్యాపక బృందం పేర్కొంది. మంగళగిరి మండలం నూతక్కి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం తాడేపల్లి వడ్డేశ్వరంలోని కెఎల్ యూనివర్సిటీ సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ ఆక్టివిటీస్ (సి.ఇ.ఎ), సిఎస్ఇ-2 విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు.

తాడేపల్లి రూరల్: మండలంలోని వడ్డేశ్వరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.జోజప్ప ఆధ్వర్యంలో జాతీయ సైన్సెడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు ఉపాధ్యాయులు సైన్స్ ప్రాముఖ్యత, విద్యార్థుల పాత్ర గురించి వివరించారు. ఉపాధ్యాయులు రామ్‌ప్రసాద్, ఎం. రమాదేవి, సాయిరామ్, సునీత పాల్గొన్నారు. విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ ఎంతో ఉపయోగపడుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. ఉండవల్లి వంశీ హైస్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. సైన్స్ టీచర్లు విశాలి, ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందించిన పలు రకాల ప్రాజెక్టులు, చార్టులను ప్రదర్శించారు. నులకపేటలోని శ్రీ చైతన్య స్కూల్‌లో శనివారం సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుధీర్ ప్రసాద్ మాట్లాడారు.

మేడికొండూరు: మండలంలో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. యూనివర్సల్ కళాశాలలో డిపార్ట్‌మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, మెషిన్ లెర్నింగ్, రోబోటిక్స్, పర్యావరణ అనుకూల సాంకేతిక ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించారు. సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్ ఫాదర్ డాక్టర్ పి.బాలస్వామి, ప్రిన్సిపల్ ఎం.కోటిరెడ్డి మాట్లాడారు. ఇంటెల్ హైస్కూల్లో సైన్స్ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కొనూరి జయకుమార్ తెలిపారు.

సీవీ రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఫిరంగిపురం: మానవ జీవితం సైన్సు విజ్ఞానంతో ముడిపడి ఉందని సుపీరియర్ సిస్టర్ విజయ అన్నారు. మండలకేంద్రంలోని సెయింట్‌ఆన్స్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో శనివారం జాతీయ విజ్ఞాన దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు పలు రకాల ప్రాజెక్టులు ఏర్పాటు చేశారు. హెచ్ఎంలు సిస్టర్ బ్రిజా, సిస్టర్ ఒట్టి ఫెలిసమ్మ, సిస్టర్ కె.నిర్మలమేరి తదితరులు పాల్గొన్నారు. వేమవరం గ్రామంలోని ఎంపీపీ పాఠశాలలో హెచ్ఎం కార్తీక్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్‌ను అరికట్టడమే లక్ష్యం

డీఎంహెచ్ఓ డాక్టర్ కె. విజయలక్ష్మి

మంగళగిరిటౌన్: మహిళల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌తో పాటు మరికొన్ని రకాల క్యాన్సర్లను అరికట్టడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కార్యక్రమం చేపట్టినట్టు గుంటూరు డీఎంహెచ్ఓ డాక్టర్ కె. విజయలక్ష్మి తెలిపారు. రాజస్థాన్‌లోని అజ్మీర్‌లో ప్రధాని నరేంద్ర మోదీ టీకా వ్యాక్సినేషన్ క్యాంపైన్ ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రారంభించినట్టు పేర్కొన్నారు. దీనిపై మంగళగిరి ఇందిరానగర్‌లోని అర్బన్ హెల్త్ సెంటర్‌లో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ క్యాంపైన్ ప్రత్యక్ష ప్రసారానికి హాజరై ఆమె మాట్లాడారు. 14 సంవత్సరాలు ఉన్న బాలికలకు టీకాను ఉచితంగా ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లా పరిధిలో 14 సంవత్సరాలు ఉన్న బాలికలు సుమారుగా 22176 మంది ఉన్నారని, వారందరికీ హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. వేల రూపాయలు ఖరీదు చేసే ఈ వ్యాక్సిన్‌ను ప్రభుత్వం ఉచితంగా అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ శ్రావణ్ బాబు, మంగళగిరి యూపీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ పి. అనూష పాల్గొన్నారు.

వ్యాక్సిన్ గురించి వివరిస్తున్న డీఎంహెచ్ఓ డాక్టర్ కె. విజయలక్ష్మి

సంక్షిప్త వార్తలు

పాల విక్రయ కేంద్రాల్లో తనిఖీలు

మంగళగిరి టౌన్ : మంగళగిరిలోని పలు ప్రాంతాల్లో పాల విక్రయ కేంద్రాలపై ఆహార భద్రత, నియంత్రణ (ఫుడ్ సేఫ్టీ) అధికారులు శనివారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆహార భద్రతాధికారి బి. నరసింహుడు మీడియాతో మాట్లాడుతూ గుంటూరు జిల్లా కలెక్టర్, ఫుడ్ సేఫ్టీ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మంగళగిరిలోని మూడు పాలకేంద్రాలను తనిఖీ చేశామని తెలిపారు. ఆయా కేంద్రాల్లో పాలు, వెన్న సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్ ల్యాబ్‌కు పంపనున్నామని పేర్కొన్నారు. మంగళగిరి, పరిసర ప్రాంతాల్లో గేదెపాలు, పెరుగు, వెన్న, నెయ్యి విక్రయదారులు లైసెన్స్ పొందకపోతే రూ.10 లక్షల వరకు జరిమానా విధిస్తామని స్పష్టం చేశారు. ఫుడ్ సేఫ్టీ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఉన్నారు.

యాజమాన్యం స్పందించకపోవడం దారుణం

తాడేపల్లి రూరల్: పట్టణ పరిధి బ్రహ్మానందరపురంలోని ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు ఒక్కొక్కరుగా మృతి చెందుతున్నా యాజమాన్యం స్పందించకపోవడం దారుణమని, ప్రభుత్వం కార్మికుల సమస్యను పరిష్కరించడం లేదని యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని సుభాని, బి. సూర్యప్రకాష్, టి. నాగేశ్వర రావు, నవనీతమ్మ, సిహెచ్.పిచ్చయ్యలతో కలసి ప్రారంభించారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుడు ఏనుగుల సుబ్బారావు అనారోగ్యంతో మృతి చెందడం విషాదకరమని అన్నారు. సుబ్బారావుకు నివాళులర్పించారు.

మిరప పంటపై సస్యరక్షణ చర్యలు

ఫిరంగిపురం: మండలంలోని పొనుగుపాడు, యర్రగుంట్లపాడు గ్రామాల్లో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో మిరప పంటపై తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు గురించి శాస్త్రవేత్త అనిల్‌కుమార్ వివరించారు. మిరపలో వచ్చే తామర పురుగు, బొబ్బర తెగుళ్ల గురించి వివరించారు. తీసుకోవాల్సిన జాగ్రత్తలు తెలియజేశారు. ఉద్యాన శాఖ అధికారి జనని, షహెనాజ్, జానీబాష పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

మంగళగిరి టౌన్: మంగళగిరి పట్టణ పరిధిలో విద్యుత్ లైన్ల మరమ్మతుల దృష్ట్యా ఆదివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్ శాఖ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జి. సురేష్‌బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ ఆటోనగర్ విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మతుల నిర్వహిస్తున్నందున నగర పరిధిలోని టిప్పర్ల బజార్, మార్కండేయ కాలనీ, రాజీవ్ గృహకల్ప, టిడ్కో గృహ సముదాయం, కుబేర రైస్‌మిల్ బజార్, ఆల్ఫా హోటల్, రాయల్ కన్వెన్షన్ ఏరియా, ఆటోనగర్, ఎన్ఆర్ఐ వెనుక ఉన్న అపార్ట్‌మెంట్ ప్రాంతాల్లో ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు.

కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం

తాడికొండ: పార్టీకోసం కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికీ సముచిత స్థానం తప్పక ఉంటుందని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తాడికొండ నియోజకవర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు (డైమండ్) అన్నారు. రాష్ట్ర ట్రేడ్ యూనియన్ జనరల్ సెక్రటరీగా ఎన్నికైన గద్దె రూబేన్, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శిగా ఎన్నికైన కర్రి రవిపాల్ శనివారం ఆయనను కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీకి నాయకులు, కార్యకర్తలే పునాదులు అని తెలిపారు. పని చేసే ప్రతి కార్యకర్తకు పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తగిన ప్రాధాన్యం ఉంటుందన్నారు.

భవన నిర్మాణ కార్మికులు కార్డులు పొందాలి

మంగళగిరి టౌన్: మంగళగిరి, తాడేపల్లి, తాడికొండ మండలాల్లోని భవన నిర్మాణ కార్మికులు తప్పనితసరిగా లేబర్ కార్డు పొందాలని మంగళగిరి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ జి. ప్రభాకరరావు సూచించారు. ఇటీవల భవన నిర్మాణ కార్మికులకు పలు సదుపాయాలు కల్పిస్తూ జీవో విడుదలైన సందర్భంగా శనివారం మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల ప్రైవేట్ ఎలక్ట్రికల్ అండ్ ప్లంబర్ యూనియన్ నాయకులతో కలసి వివరాలు వెల్లడించారు.

వ్యాపార సముదాయాలు తొలగింపు

తాడికొండ: ప్రభుత్వ భూములు, సీఆర్డీయే ఆధీనంలో ఉన్న భూములు, రహదారులు, ఖాళీ స్థలాలు, ప్రజా ప్రదేశాల్లో ఉన్న ఆక్రమణలు గత కొన్ని రోజులుగా తొలగింపు చర్యలు చేపడుతున్నామని సీఆర్డీయే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతిలో అనుమతి లేకుండా కంటైనర్లు, బండ్లు, కియోస్కులు, తాత్కాలిక షెడ్లు లేదా ఇతర శాశ్వత నిర్మాణాలు అనుమతించబడవని చెప్పారు. వాటి తొలగింపు, రవాణా, నిల్వ ఇతర ఖర్చులు సంబంధిత ఆక్రమణదారుల నుంచే వసూలు చేయబడతాయని తెలిపారు. మొబైల్ వ్యాన్లు, తోపుడు బళ్ళు (ఏ రోజుకా రోజు తరలించే విధంగా ఉన్నవి) ద్వారా వ్యాపారం నిర్వహించుకోవడంపై సీఆర్డీయేకి ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ సంబంధిత నిర్వాహకులు వారి వ్యాపారాలను ప్రజా రవాణాకు అడ్డంకిగా ఉంచకూడదన్నారు.

సీఆర్డీయే గ్రీవెన్స్‌కు 18 ఫిర్యాదులు

తాడికొండ: సీఆర్డీయే ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన గ్రీవెన్స్ డేకు రాజధాని రైతులు నుంచి 18 అర్జీలు వచ్చినట్లు అధికారులు తెలిపారు. రాజధానిలో రైతులు, రైతు కూలీల సమస్యల పరిష్కారం కోసం రాయపూడి సీఆర్డీయే ప్రధాన కార్యాలయం- గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం గ్రీవెన్స్‌డే నిర్వహించారు. కమిషనర్ కె .కన్నబాబు ఆధ్వర్యంలో తొలుత పెండింగ్‌లో ఉన్న ఫిర్యాదులు, పరిష్కరించిన ఫిర్యాదులను సక్రమంగా ఆరా తీసి అధికారులతో సమీక్షించారు. ల్యాండ్ పూలింగ్, రిటర్నబుల్ ప్లాట్ల రీ అలాట్‌మెంట్ తదితర సమస్యల గురించి పలువురు రాజధాని ప్రాంత వాసులు తమ అర్జీలను కమిషనర్‌కు అందజేశారు.

యువత ఆధ్వర్యంలో ఆవిష్కరణలు అవసరం

తాడికొండ: వికసిత భారత్ 2047 లక్ష్యానికి యువత ఆధ్వర్యంలో ఆవిష్కరణలు అవసరమని ఇస్రో మాజీ చైర్మన్ ఏఎస్ కిరణ్ కుమార్ అన్నారు. విఐటీ–ఏపీ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ ఆధ్వర్యంలో జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఏఎస్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యత యువతలో శాస్త్రం దేశాభివృద్ధి దైనందిన జీవితంలో ఎంత ముఖ్యమో అవగాహన కల్పించడంలో ఉందని చెప్పారు. గౌరవ అతిథి ఎమెరిటస్ ప్రొఫెసర్ ప్రసాంత కె పాణిగ్రాహి, మాజీ డీఆర్‌డీఓ శాస్త్రవేత్త ప్రొఫెసర్ రావు తటవర్తి మాట్లాడారు. విట్–ఏపీ విశ్వవిద్యాలయ వైస్ చాన్సలర్ డాక్టర్ పి. ఆరుల్మొళివర్మన్, ఎంఫాసిస్, బెంగళూరు చీఫ్ రిస్క్ ఆఫీసర్ డాక్టర్ రాజ్‌కుమార్ ఎలగిరి రామలింగం, విఐటీ– ఏపీ రిజిస్ట్రార్ డీన్ డాక్టర్‌జగదీష్ ముదిగంటి, ప్రొఫెసర్ ఎస్. శ్రీనివాస్, కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

RACPC మంగళగిరి బ్రాంచ్, 1వ అంతస్తు, CA-5, CFC ఏరియా, హోండా షోరూమ్ వెనుక, ఆటోనగర్, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503.

రూల్-8(1) **స్వాధీనత ప్రకటన** (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు, సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (2002 సంగ నెం.3) యొక్క 3తో చదువుకోవలసిన సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ సదరు నోటీసులు అందిన తేది నుండి 60 రోజులలోపు ఆ నోటీసులలో పేర్కొనబడిన మొత్తములను మరియు వాటిపై వడ్డీతో తిరిగి చెల్లించవలసిందిగా క్రింద పేర్కొనబడిన ఋణగ్రహీతలను & హామీదారులను కోరుతూ డిమాండ్ నోటీసులను జారీచేయడమైనది.

ఋణగ్రహీతలు & హామీదారులు బకాయి సొమ్మును సదరు సమయములోపు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఈ దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13, సబ్-సెక్షన్ (4) కు అనుబంధమైన సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చట్టం, 2002 సందలి రూల్ 8 ప్రకారం **దిగువ వివరించిన ఆస్తులను స్వాధీనత తీసుకోవడమైనదని** ఋణగ్రహీతలు/హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు ఇందుమూలముగా తెలియజేయడమైనది. ముఖ్యంగా ఋణగ్రహీతలు & హామీదారులు మరియు సాధారణ ప్రజానీకమును ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవరు ఎట్టి లావాదేవీలు జరుపరాదు మరియు సదరు ఆస్తికి సంబంధించిన ఏవిధమైన లావాదేవీలైనా వారి పేర్ల ఎదురుగా పేర్కొనబడిన బాకీల మొత్తములకు మరియు వానిపై వడ్డీ మరియు ఇతర ఖర్చులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి ఛార్జీకి లోబడి ఉంటాయి. సెక్షన్ 13, సబ్-సెక్షన్ (8) చట్టప్రకారము ఋణగ్రహీతలు & హామీదారులు తమ తనఖా ఆస్తులను విడిపించుకోవటానికి ఉన్న కాలవ్యవధిని వినియోగించడమునకై శ్రద్ధ వహించవలెను.

ఋణగ్రహీతలు, బకాయి, డిమాండ్ నోటీసు & స్వాధీనత నోటీసు తేదీలు మరియు ఆస్తుల వివరాలు

1\. **ఋణగ్రహీత పేరు & చిరునామా :** శ్రీమతి భూదేటి వీర రాఘవమ్మ, భర్త : రాము, హెచ్ నెం.11-460M, NCC రోడ్, పాత మంగళగిరి, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. **హోమ్ లోన్ అకౌంట్ నెం.40644272282. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.10.2025 నాటికి రూ.4,80,473/- (అక్షరాల నాలుగు లక్షల ఎనభై వేల నాలుగు వందల డెబ్బై మూడు రూపాయలు మాత్రమే) + తేది.23.10.2025 నుండి** భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. **డిమాండ్ నోటీసు తేది : 04.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026**
స్థిరాస్తుల వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రాజీవ్‌గృహకల్ప ఏరియా పరిధి, మంగళగిరి సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) లో మొత్తం విస్తీర్ణం ఎకరా. 14.70 సెంట్లులోని భూమి. **హద్దులు : ఉత్తరం :** బ్లాక్ నెం.B15, **దక్షిణం :** 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** బ్లాక్ నెం.B6, **తూర్పు :** బ్లాక్ నెం.B8.
షెడ్యూల్-బి : PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీ, సర్వే నెం. 39/4 (పాత సర్వే నెం. 39/3) లో మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B7 లోని ఫ్లాట్ నెం.SF-3 తో ఉన్న ఒక ఫ్లాట్. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-3 యొక్క హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.SF-4, **దక్షిణం :** ఫ్లాట్ నెం.SF-2, **పడమర :** బ్లాక్ నెం.B6, **తూర్పు :** ఫ్లాట్ నెం.SF-6.

2\. **ఋణగ్రహీత పేరు & చిరునామా :** శ్రీమతి దివి హేమలత, భర్త : వెంకటేశ్వరరావు, హెచ్.నెం.5-788, కొప్పురావు కాలనీ, మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. **హోమ్ లోన్ అకౌంట్ నెం.40659765939. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.10.2025 నాటికి రూ.4,05,784/- (అక్షరాల నాలుగు లక్షలు ఐదు వేల ఏడు వందల ఎనభై నాలుగు రూపాయలు మాత్రమే) + తేది.23.10.2025 నుండి** భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. **డిమాండ్ నోటీసు తేది : 04.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026**
స్థిరాస్తుల వివరములు : షెడ్యూల్-ఎ : గుంటూరు జిల్లా రిజిస్ట్రేషన్, మంగళగిరి సబ్-రిజిస్ట్రేషన్, మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పోరేషన్, రాజీవ్‌గృహకల్ప ఏరియా పరిధి, మంగళగిరి సర్వే నెం.39/4 (పాత సర్వే నెం.39/3) లో మొత్తం విస్తీర్ణం ఎకరా. 14.70 సెంట్లులోని భూమి. **హద్దులు : ఉత్తరం :** బ్లాక్ నెం.B12, **దక్షిణం :** 09.00 మీ॥ వెడల్పు రోడ్డు, **పడమర :** బ్లాక్ నెం.B3, **తూర్పు :** బ్లాక్ నెం.B5.
షెడ్యూల్-బి : PMAY (U)-వైఎస్ఆర్ జగనన్న నగర్, రాజీవ్ గృహకల్ప కాలనీ, సర్వే నెం. 39/4 (పాత సర్వే నెం. 39/3) లో మొత్తం బ్లాక్ ఏరియా 319.61 చ॥గ॥లులోని అవిభాజ్యమైన వాటాతో ఉన్న విస్తీర్ణం 19 చ॥గ॥లు భూమి నందు రెండవ అంతస్తులోని విస్తీర్ణం 365 చ॥అ॥లుతో (కామన్ ఏరియాలోని ప్రతిపాదిత వాటాతో కలిపి) బ్లాక్ నెం.B4 లోని ఫ్లాట్ నెం.SF-7 తో ఉన్న ఒక ఫ్లాట్. **రెండవ అంతస్తులోని ఫ్లాట్ నెం.SF-7 యొక్క హద్దులు : ఉత్తరం :** ఫ్లాట్ నెం.SF-6, **దక్షిణం :** ఫ్లాట్ నెం.SF-8, **పడమర :** ఫ్లాట్ నెం.SF-2, **తూర్పు :** బ్లాక్ నెం.B5.

3\. **ఋణగ్రహీత పేరు & చిరునామా :** శ్రీమతి గంధ గంగాదేవి, భర్త : వెంకటేశ్వరరావు, హెచ్ నెం.10-88, సినిమా హాల్ సెంటర్ దగ్గర, యర్రబాలెం, టి.వి శానిటోరియం మంగళగిరి, గుంటూరు జిల్లా-522503. **హోమ్ లోన్ అకౌంట్ నెం.41116048346. చెల్లించవలసిన మొత్తం బకాయి : తేది.22.10.2025 నాటికి రూ.4,62,207/- (అక్షరాల నాలుగు లక్షల అరవై రెండు వేల రెండు వందల ఏడు రూపాయలు మాత్రమే) + తేది.23.10.2025 నుండి** భవిష్య వడ్డీ, ఖర్చులు, కాస్ట్స్, ఇతర ఛార్జీలు మొ॥వి. **డిమాండ్ నోటీసు తేది : 03.11.2025 స్వాధీనత నోటీసు తేది : 26.02.2026**
1. Women's literacy rate is very low.
2. They are not politically motivated.
3. Society thinks that politics is not the profession of women.
4. Parties are not giving tickets to women.

3. "India is a Secular state". _ Comment.

1. There is no official religion for the Indian state.
2. Our Constitution does not give a special status to any religion.
3. The Constitution provides freedom of religion.
4. The Constitution prohibits bias on the religious grounds.
5. Indian Constitution prohibited caste-based discrimination.

4. Write about the caste inequality today in Indian society.

1. Caste is an important source of economic inequality.
2. 'Untouchable' castes were denied the right to own land.
3. Today we can find rich and poor in every caste.
4. The Dalits and Adivasis are worst off.
5. The backward classes are in between.

5. How can you say there is gender discrimination in the society?/ Gender discrimination still prevails in India. Give examples.

1. An Indian woman works one hour more than a man.
2. Equal wages should be paid to equal work.
3. Women are paid less than men.
4. Sex ratio means number of girl children per thousand boys.
5. Sex ratio in the country to merely 919.

6. Write about the role of the caste in Politics. / What is meant by communalism in politics? Provide a real-life example.

1. Caste continues to be closely linked to politics.
2. Parties choose candidates on the caste composition.
3. Some political parties are known to favour some castes.
4. Politics brings the caste system into the political arena.
5. Backward and forward caste groups came up in the politics.

7. Do you think Americas and Europe have achieved a satisfactory level of women's representation?

1. No, they have not achieved a satisfactory levels.
2. In America there are only 29.5 %.
3. In Europe only 26.4 % women in the national parliament.
4. These percentages are not proportional to their population.

Prepared by
K. Suresh,
Subject Expert

Daily Quiz

సమాధానాలు రాయడానికి ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

1. The officer who scrutinizes the nominations and announces the list of eligible contesting candidadesis

A) The Election Commissioner
B) The Prime Minister
C) The Returning Officer D) The Chief Justic

2. The election officer for Polling station is

A) Presiding Offcer
B) The Election Commissioner
C) The Returning Officer D) MRO

3. NOTA means

A) No One Eligible
B).None Of the The Above
C) No One is Acceptable
D) None Of The All

4. One of the following is a reform recomm-ended by T.N. Seshan

A) 14 days time limit for campaigning
B) Prohibition of advertisements of government schemes
C) Prohibition of campaigning within 100 meters of a polling booth
D) Prohibition of using government vehicles for campaigning

5. The Present Chief Election Commission Of India is

A) Sanjay Malhotra B) Anil Arora
C) Gyanesh Kumar D) Sanjay Kulakarni

విశేషాలకు కొదవ లేని కొడవ కల్యాణం

అక్కడ పురోహితులు ఉండరు...
వేద మంత్రోచ్చారణలు వినిపించవు... వధూవరులు ఏడడుగులు వేయరు...
'కొడవ' సంప్రదాయ పద్ధతిలో జరిగే వివాహ వేడక ఇలానే ఉంటుంది. అంతేనా?
ఇంకా చాలా విశేషాలుంటాయి. తెలుగు సంప్రదాయానికి పూర్తి భిన్నంగా ఈ వేడుక ఉంటుంది.
టాలీవుడ్ లవ్‌బర్డ్స్ విజయ్ దేవరకొండ, రష్మికా మందన్నా
ఈ రెండు పద్ధతుల్లోనూ పెళ్లి చేసుకున్నారు.
ఫిబ్రవరి 26న ఉదయం తెలుగు సంప్రదాయంలో
వీరి పెళ్లి వేడుక ఘనంగా జరిగింది. అదే రోజు సాయంత్రం కర్ణాటకలోని
కొడవ పద్ధతిలో పెళ్లి జరిగింది.
దీంతో కొడవ తెగకు సంబంధించిన వేడుక ఎలా జరిగి ఉంటుందా?!
అనే చర్చలు మొదలయ్యాయి. ఆ విశేషాలేంటో తెలుసుకుందాం...

విరోష్ సెలబ్రేషన్స్

"దేశంలోని ప్రజలందరూ ఎప్పుడూ మా ప్రయాణం, ప్రేమలో భాగమయ్యే ఉన్నారు. అందుకే మీ అందరితో మా వెడ్డింగ్‌ను సెలబ్రేట్ చేసుకోవడం మాకెంతో సంతోషం. ప్రతి వేడుకను ఇండియా ఎలా అయితే ఫుడ్ అండ్ మిఠాయిలతో సెలబ్రేట్ చేసుకుంటుందో అలా మా జీవితంలోని ఈ బిగ్ మూమెంట్‌ను మీతో కలిసి సెలబ్రేట్ చేసుకునేందుకు మార్చి 1న దేశవ్యాప్తంగా ఫుడ్ అండ్ స్వీట్ ట్రక్స్‌ను పంపిస్తున్నాం (కొన్ని నగరాల్లో మాత్రమే). అలాగే దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నాం. మాకు మీ అందరి ఆశీస్సులు కావాలి. ప్రేమతో విజయ్ అండ్ రష్మిక'' అంటూ విజయ్ దేవరకొండ, రష్మిక 'ఎక్స్' లో శనివారం రాత్రి ఓ పోస్ట్ షేర్ చేశారు. అలాగే 'విరోష్ సెలబ్రేషన్స్' అంటూ, ఏయే నగరాల్లో స్వీట్స్ పంచనున్నారు, ఏయే దేవాలయాల్లో అన్నదానం నిర్వహించనున్నారన్న జాబితాను కూడా ఈ ఇద్దరూ షేర్ చేశారు.

స్వీట్స్ డిస్ట్రిబ్యూషన్... ● తెలంగాణ – హైదరాబాద్, మహబూబ్‌నగర్, కరీంనగర్, ● ఢిల్లీ (ఎన్‌సీటీ) – ఢిల్లీ ● చండీఘర్ (యూటీ)– చండీఘర్ ● ఉత్తరప్రదేశ్ – నోయిడా, గజియాబాద్ ● గుజరాత్ – అహ్మదాబాద్ ● మధ్యప్రదేశ్ – భోపాల్ ● మహారాష్ట్ర – ముంబై ● రాజస్థాన్ – జైపూర్ ● ఆంధ్రప్రదేశ్ – వైజాగ్, విజయవాడ, పుట్టపర్తి ● కేరళ – కొచ్చి ● కర్ణాటక – మైసూర్, కూర్గ్, బెంగళూరు ● తమిళనాడు – కోయంబత్తూర్, చెన్నై ● పాండిచ్చేరి (యూటీ) – పాండిచ్చేరి ● బిహార్– (ట్రైన్ యాక్సిడెంట్ కారణంగా సోమవారానికి వాయిదా).

విజయ్ దేవరకొండది తెలంగాణలోని నాగర్ కర్నూలు. రష్మికది కర్ణాటకలోని కొడగు జిల్లాలోని విరాజ్ పేట. కొడగునే కూర్గ్ అని కూడా పిలుస్తారు. అక్కడి స్థానిక వారియర్ కమ్యూనిటీనే కొడవగా పిలుస్తారు. కొడవ ప్రజల సంస్కృతి, ఆహార్యం, సంప్రదాయాలు మిగతా వారితో పోల్చితే భిన్నంగా ఉంటాయి. వారి పూర్వీకులను గౌరవిస్తూ వివాహ వేడుకలను జరుపుతారు. మామూలుగా జరిగే తెలుగు వివాహాలకు భిన్నంగా కొడవ వెడ్డింగ్ ఉంటుంది. అగ్నిసాక్షిగా ఏడడుగులు నడుస్తూ ప్రమాణాలు చేసుకోవడం వంటిది ఏమీ ఉండదు. సుదీర్ఘంగా పెళ్లి మంత్రాలు వినిపించవు. అరిటాకుల్లో విందు, సంప్రదాయ అలంకరణలు ఈ వేడుకలో ప్రత్యేక ఆకర్షణ. ఈ వివాహ వేడుకను వాళ్లు 'మంగళ' అని పిలుస్తారు. అంతా పెద్దల సమక్షంలో, ప్రకృతి సాక్షిగా జరుగుతుంది. వేదికను అరిటాకులతో పచ్చదనానికి ప్రతీకగా అలంకరిస్తారు.

భిన్నమైన కట్టు

కొడవ పెళ్లిలో వధూవరులిద్దరూ అభ్యంగన స్నానం చేస్తారు. అనంతరం తమ సంప్రదాయ దుస్తులు ధరిస్తారు. పెళ్లి కొడుకు 'కుప్య' అనే నల్లని కోటు, 'చేలే' అని పిలిచే నడుముకు కట్టే పట్టీ, 'పీచే కత్తి' (చిన్న కత్తి) ధరిస్తాడు. ఇక వధువు చీరకట్టు సంప్రదాయం మిగతా చీరకట్టులతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. సాధారణంగా భారతీయ వస్త్రధారణలో చీర పల్లును ముందు నుంచి వెనక వైపుకు వేస్తారు. కానీ కొడవ సంప్రదాయంలో చీర కొంగును వెనక నుంచి ముందుకు తీసి, వేస్తారు. అలాగే, వెనక వైపు కుచ్చిళ్లు వచ్చేలా కట్టుకునే ప్రత్యేకమైన కట్టు ఈ కమ్యూనిటీలో కనిపిస్తుంది. ఇక వేడుక అంతా డ్రమ్ బీట్స్, పాటలతో వారియర్ నేపథ్యాన్ని గుర్తుచేసే నృత్యాలు చేస్తారు. అలాగే గన్ సెల్యూట్స్ కూడా ఆ వేడుకలో భాగమే. ఈ పద్ధతిని అనుసరిస్తూ విజయ్ దేవరకొండ, రష్మికా మందన్నా కూడా ఈ నృత్యాలు చేశారు.

కొడవలు ఎవరు

కొడవలను 'కూర్గులు' అని కూడా అంటారు. వీరిది కర్ణాటక రాష్ట్రంలోని కొడగు (కూర్గ్) ప్రాంతం. వీరు సుమారు 1.6 లక్షల దాకా ఉన్నారని అంచనా. గతంలో వీరు వ్యవసాయం, ఇతర పనుల మీద ఆధారపడి జీవించేవారు. 19వ శతాబ్దంలో కాఫీ సాగు ద్వారా వీరి పనికి ప్రాధాన్యం లభించింది. మొదట వ్యవసాయ ఆధారిత పండుగలు జరుపుకునే వీరు అనంతరం ఇతర పండుగలూ జరుపుకోవడం మొదలుపెట్టారు. కావేరి నది వీరికి ప్రాధాన్యమైనది. బ్రిటిష్ పాలన సమయంలో వీరు ఇతర రంగాల్లోకి ప్రవేశించారు. వీరి నైపుణ్యాలను గమనించి బ్రిటిష్ అధికారులు వీరిని మొదటి, రెండో ప్రపంచ యుద్ధ సమయాల్లో వినియోగించారు. కొడవల్లో అనేకమంది స్వాతంత్ర్య సమరయోధులు ఉన్నారు.

బంగారు నాణేల మూట

పెళ్లి వేదికకు వచ్చే మార్గంలో అరటి చెట్టు నాటుతారు. వరుడు దీని చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి, అనంతరం ఆ చెట్టు కాండాన్ని నరకడం ఒక ముఖ్యమైన ఆచారంగా ఉంటుంది. ఇది వరుడి పరాక్రమానికి, అడ్డంకులను తొలగించడానికి ప్రతీకగా నిలుస్తుంది. తర్వాత వరుడు పెళ్లి పీటల చుట్టూ మూడు ప్రదక్షిణలు చేసి, తూర్పు ముఖంగా కూర్చుంటాడు. ఆ సమయంలో ముందుగా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధువులు వరుడిని ఆశీర్వదిస్తారు. తర్వాత వధువు అక్కడికి చేరుకుని వరుడికి పాలు, బహుమతులు, బంగారం, వెండి, రాగి నాణేలను అందిస్తుంది. ఇది సంపద, శుభం, స్థిరత్వానికి సంకేతంగా భావిస్తారు.

12 గులకరాళ్లతో వధువుపై సర్వహక్కులు

వధూవరులిద్దరూ మల్లెపూల దండలు మార్చుకుంటారు. పవిత్ర దీపం ఎదురుగా నిలబడి వధువు బాధ్యత వరుడికి అప్పగిస్తున్నామని పెద్దలు చెబుతారు. దీంతో పాటు వధువు తరపు పెద్దలు 12 గులకరాళ్లు వరుడి పెద్దలకు ఇచ్చి, వధువుపై సర్వహక్కులు ఇస్తున్నామని చెబుతారు. అయితే వరుడి వైపు పెద్దలు 11 రాళ్లు తీసుకొని ఒకటి తీసుకోకుండా వదిలేస్తారు. అవసరమైన సందర్భంలో వధువుపై వారికీ హక్కు ఉందనే అర్థంలో ఇలా చేస్తారు. పుట్టింటివారికి కూతురి పట్ల కొంత బాధ్యత ఉంటుందని సూచించడానికే ఇలా చేస్తారని చెప్పవచ్చు.

నీళ్ల బిందె తలపై పెట్టుకొని..

పెళ్లి తర్వాత వధువు తమ అత్తగారి ఇంటి వద్ద గంగా పూజ చేస్తుంది. ఈ పూజ కోసం వధువు బావి నుంచి నీటిని తోడి, ఆ బిందెను తలపై పెట్టుకుని నడుచుకుంటూ వస్తుంది. ఈ సమయంలో వరుడి కుటుంబ సభ్యులు ఆమెను ఆటపట్టిస్తూ, ఆమె నడవకుండా అడ్డుకునే ప్రయత్నం చేస్తారు. ఆమె సహనాన్ని, ఓర్పును పరీక్షించడానికే ఈ ఘట్టం. ఇతర హిందూ వివాహాలకు భిన్నంగా కొడవ పెళ్లిళ్లలో మాంసాహారాన్ని వడ్డిస్తారు. అందులో ప్రధానంగా పంది మాంసం, మద్యం తప్పనిసరిగా ఉంటాయట. దీంతో విజయ్–రష్మిక పెళ్లి వేడుకలో ఈ వంటకాన్ని కూడా వడ్డించారు. ఇలా ఉదయం తెలుగు సంప్రదాయ పద్ధతిలో, సాయంత్రం కొడవ సంప్రదాయ పద్ధతిలో జరిగిన విజయ్–రష్మికల వివాహ వేడుకలు 'టాక్ ఆఫ్ ది నేషన్' అయ్యాయి. మార్చి 4న హైదరాబాద్‌లో వీరి వివాహ రిసెప్షన్ అత్యంత వైభవంగా జరగనుంది. ఈ వేడుకకు పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు హాజరు కానున్నారు.

● మహిళా దినోత్సవం
కథనాలు

మన మధ్యే మహాశక్తి

సామాన్యుల్లా కనిపిస్తారు గాని అసామాన్య స్త్రీలు వారు. రాక్షస సంహారం చేయరు గాని జీవితంలో ఎదురైన సమస్యల పెను భూతాన్ని తుదముట్టిస్తారు. ఎనిమిది చేతులుండవు గాని ఇంటి పని, పిల్లల పని, చిన్న ఉద్యోగం, అతి చిన్న ఉపాధి... అవలీలగా చేసి బతుకును నిలబెట్టుకుంటారు. గుంపులో ఒకరుగా కనిపిస్తారుగాని వారి పోరాట బలానికి ఎదురు నిలవాలంటే ఒక దేశ సైన్యం సరిపోదు.

ఎల్లమ్మ, మల్లమ్మ, లక్ష్మి, సుజాత, మేరి, మస్తానమ్మ... మామూలు పేర్లుగా కనిపిస్తాయి గాని వీరంతా పిడుగుల దారుల్లో వడగండ్ల దాడుల్లో సాగుతున్న తెగువ చిరునామాలు.

ఎవ్వరి తోడు లేకపోయినా వీరు ముందుకు నడుస్తారు.
ఓడించాలని చూసే కొద్దీ గెలుస్తూ ఉంటారు. కష్టాలను లెక్క చేయరు.
బాధల్లో కూడా నవ్వడం మానరు.
మన ఇరుగూ పొరుగే ఉంటారు. కాని ఝాన్సీ లక్ష్మీబాయిని మించి ఉంటారు.
కామన్ విమెన్ అన్‌కామన్ జీవన పోరాటాలను తెలుసుకుందాం రండి.

● తన ఐదుగురు కూతుళ్లతో సువర్ణ

సువర్ణ రేఖలు!

బిడ్డలకు ప్రోత్సాహమిస్తే చక్కగా ఎదుగుతారనే నమ్మకమే ఆమె బలం.. బలగం. చదువు, ఉద్యోగం, సొంత ఇల్లు, కుటుంబ అండ ఏమీ లేకున్నా... ఒంటరిగా ఐదుగురు కూతుళ్లను పోషిస్తూ, వారిని చేతనైనంతగా చదివిస్తోంది హైదరాబాద్ లాలాగూడలో ఉంటున్న సువర్ణ. భర్త మద్యానికి బానిసై ఎప్పుడో చనిపోయాడు. ఆదుకునే వారెవరూ లేకున్నా... పాచిపనిచేస్తూ, రెక్కల కష్టంతో సంసారాన్ని లాక్కొస్తోంది. కొండంత ఆత్మవిశ్వాసంతో జీవన పోరాటం చేస్తున్న సువర్ణను పలకరిస్తే.. ' మంచిగ సదువుకుంటేనే పిల్లలకు మంచి భవిష్యత్తు. అందుకే, ఎంత కష్టమైనా భరిస్తనమ్మ' అని చెప్పింది... 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఓ సువర్ణ పాఠాలకు శ్రీకారం.

''నా అసలు పేరు సుహాసిని. పెళ్లయ్యాక సువర్ణ అని మార్చారు. ఇంకో రెండేళ్లు దాటితే నలభై ఏళ్లు వస్తాయి. మా చుట్టుపక్కల వాళ్లు 'పిల్లల్ని కూడా పనిలో పెట్టరాదూ... ఎందుకంత కష్టపడతావు' అని చెబుతుంటారు. కానీ, నాలాగా ఇళ్లలో పనులు చేసుకుంటే ఈ రోజు రూపాయి సంపాదించుకుంటారేమో... కానీ, చదువుకుంటే రేపు పది రూపాయలు సంపాదించుకుంటరు. అంతేకాదు, బయట ఎట్ల బతకాలో తెలుసుకుంటరు. మంచిగ బతుకతరు. అందుకే 'కష్టమైనా పర్లేదు, నేనే ఇంకో నాలుగిండ్లలో పనిచేసి, బిడ్డల్ని చదివిస్తా' అని చెబుతుంటా. ఐదుగురు కూతుళ్లలో పెద్దమ్మాయి పెండ్లి చేసిన. మిగతా నలుగురిలో ఇద్దరు ఇంటర్మీడియెట్, మరో ఇద్దరు స్కూల్లో చదువుకుంటున్నరు.

సారా ముంచింది...

పిల్లలంతా ఏడాది, రెండేళ్ల తేడాతో పుట్టారు. కొడుకు కావాలని, ఆపరేషన్ చేయించుకోవద్దని బెదిరింపులు, చేయిచేసుకోవడం... సారాకు అలవాటు పడిన ఆయన పైసా సంపాదించకపోగా నా దగ్గరే పైసలు తీసుకునెటోడు. రోజంతా తాగుతూ పిల్లలను కూడ చూసుకునేవాడు కాదు. తాత చూస్తే బాగా ముసలాయన అయిపోయాడు. అప్పటికే చెల్లెలు పెళ్లయి వెళ్లిపోయింది. అయినా పిల్లలను తాత దగ్గరే వదిలేసి, పనికి పోయేదాన్ని. మా చిన్న బిడ్డ ఐదో ఏటన మా ఆయన చనిపోయాడు. ఇప్పటికి ఎనిమిదేళ్లు అయ్యాయి. ఆ తర్వాత తాత కూడా చనిపోయాడు. పిల్లలను స్కూల్‌లో వేసి, ఇళ్లలో పనిచేస్తూ ఇన్నేళ్లుగా గడుపుతున్నాను.

ఎవరి అండా లేదు...

నా చిన్నప్పుడే అమ్మానాయినలు చనిపోయారు. మా తాతనే నన్ను, మా చెల్లెల్ని సాదిండు. మా ఊరు తెలంగాణలోని గజ్వేల దగ్గర ధవలాపురం. అమ్మానాన్నలు లేరని హాస్టల్‌లో పెడితే ఐదవ తరగతి వరకు చదువుకున్నాం. ఆ తర్వాత మళ్లా తాత దగ్గరకు వచ్చేసినం. అప్పటినుంచి ఊళ్లనే. తాత ఏదో చేతనైన పని ఏదో చేసేవాడు. పదిహేనేళ్ల వయసులో మా ఊరి అబ్బాయితోనే పెళ్లయ్యింది. హైదరాబాద్‌కు వచ్చి, ఓ రూమ్ అద్దెకు తీసుకుని బతుకుతుండేవాళ్లం. కూతురు పుట్టిన రెండేళ్లకు అత్తింటివాళ్లతో గొడవలయ్యాయి. అవి పెద్దగై విడిపోవాల్సి వచ్చింది. ఎట్ల బతకాలో అర్థం కాలేదు. ఇళ్లలో పనికి కుదిరా. నా భర్త మరో పెళ్లి చేసుకున్నాడని తెలిసి, బాధతో కిరోసిన్ పోసుకుని, నిప్పు పెట్టుకున్న. గాంధీ ఆసుపత్రిలో నెల రోజుల పాటు చికిత్స కోసం ఉన్నా. బిడ్డ మొఖం చూసి, బతకాలని నిర్ణయించుకున్న. తిరిగి ఇళ్లలో పనిచేసుకుంటూ, బిడ్డను సాదుకుంటూ ఉండేదాన్ని. ఆ తర్వాత ఇంకో పెళ్లి చేసుకుంటే మంచిదని, మా కాలనీ వాళ్లే చెప్పడంతో మా దోస్త్ బంధువుతో రెండో పెళ్లి చేసుకున్న. మొదట జీవితం సాఫీగానే సాగిపోయింది. కానీ తర్వాత కొట్టడం, హింసించడం చేసేవాడు. తాగీతాగి చనిపోయాడు.

కష్టాలే మార్చాయి...

పెద్ద బిడ్డ గర్భవతిగా ఉందని తెలిసి, డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లా. 'గుండెకు రంధ్రం ఉంది, పిల్లలు పుడితే ఆమె బతకదు' అన్నారు. చూస్తూ చూస్తూ బిడ్డను అలా వదిలేయలేక, గుండె ఆపరేషన్ చేయించిన. ఉండటానికి సొంత ఇల్లు లేదు. ఆఫీసుల చుట్టూ తిరగగా తిరగగా మొన్నటి నెలనే రేషన్ కార్డు వచ్చింది. వితంతు పింఛను లేదు. ఏ ఆస్తులూ లేవు. కానీ, పిల్లలు నా కష్టాన్ని అర్థం చేసుకున్నరు. మంచిగ చదువుకుంటున్నరు. నా పిల్లలకు నేను అండ. పిల్లలు నాకు ఆసర అవుతున్నరు.

రెక్కల కష్టమ్మీదనే బిడ్డలను సాకుతున్నాను అని, తెలిసినవాళ్లు 'ఎన్నాళ్లు ఇట్లా కష్టపడతావు..' అంటుంటారు. నా చిన్నప్పుడు అలాగే హాస్టల్‌లో ఉండి చదువుకునుంటే, ఏదైనా ఉద్యోగం చేసుకుని బతికేదాన్ని. కానీ, అప్పుడు అమ్మానాన్నలేక, పరిస్థితులు బాగోలేక చదువుకోలేకపోయిన. నాలాగా నా పిల్లలు పనిమనుషులు కావద్దు. వాళ్ల జీవితాలు బాగుపడితే నా అన్ని కష్టాలూ చిన్నవే అయిపోతాయి'' అని వివరించింది సువర్ణ కూతుళ్లను దగ్గరకు తీసుకుంటూ. అచంచలమైన ఆమె ఆత్మవిశ్వాసానికి చేతులెత్తి మొక్కాలనిపించింది.

– **నిర్మలారెడ్డి**, సాక్షి ఫీచర్స్ ప్రతినిధి

'మహిళ చరిత్ర అంటే స్వేచ్ఛ, సమానత్వం కోసం వారు చేసిన పోరాట చరిత్ర'
- క్లారా జెట్కిన్

గివ్ టు గెయిన్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) సందర్భంగా ఈ ఏడాది.. అంటే 2026 సంవత్సరానికి గాను ఐక్యరాజ్యసమితి ఒక శక్తిమంతమైన పిలుపునిచ్చింది. హక్కులు, న్యాయం, కార్యాచరణ ప్రధానాంశాల లక్ష్యంతో గివ్ టు గెయిన్ అనే థీమ్‌ని రూపొందించింది. అంటే... మహిళలకు మనం ఇచ్చే ప్రతి చిన్న ప్రోత్సాహం, తిరిగి సమాజానికి వంద రెట్లు లాభాన్ని తెచ్చిపెడుతుంది అని. యువతులకు సరైన మార్గదర్శకత్వం అందించడం, మహిళా పారిశ్రామికవేత్తలకు తక్కువ వడ్డీకే రుణాలు, ప్రోత్సాహకాలు ఇవ్వడం, నిర్ణయాధికార స్థానాల్లో మహిళలకు చోటు కల్పించడం ఈ గివ్ టు గెయిన్ ప్రధాన ఉద్దేశం.

థీమ్ ప్రధానాంశాలు...

- లింగ వివక్ష లేని సమాజ నిర్మాణం.
- మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టడం.
- సమాన పనికి సమాన వేతన చట్టం.
- రాజకీయ, కార్పొరేట్ రంగాల్లో మహిళా ప్రాతినిధ్యాన్ని పెంచడం.
- కేవలం మాటలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో మహిళల సాధికారత కోసం పటిష్టమైన చర్యలు చేపట్టడం.
- ఆధునిక కాలానికి తగినట్టుగా డిజిటల్, వృత్తిపరమైన నైపుణ్యాలను అందించడం.
- స్వయం ఉపాధి కోసం బ్యాంక్ రుణాలు, పెట్టుబడి అవకాశాలు సులభతరం చేయడం.
- ఇంట్లో, సమాజంలో కీలక నిర్ణయాల్లో మహిళలను భాగస్వాములను చేయడం.

ఆఖరి వన్డే గెలుస్తారా!

హోబర్ట్: ఆస్ట్రేలియా పర్యటనలో టి20 సిరీస్ నెగ్గిన భారత మహిళల జట్టు వన్డే సిరీస్‌ను కోల్పోయింది. ఇప్పుడు క్లీన్‌స్వీప్ నుంచి తప్పించుకునేందుకు, గెలుపు తృప్తితో ముగించేందుకు ఆఖరి వన్డే బరిలోకి దిగుతోంది. ఒత్తిడిలో ఉన్న హర్మన్‌ప్రీత్ సేన జోరు మీదున్న ఆసీస్‌ను సొంతగడ్డపై ఎలా నిలువరిస్తుందో చూడాలి. వన్డే సిరీస్‌కు వచ్చేసరికి భారత బ్యాటింగ్ తడబడుతోంది. టాపార్డర్‌లో స్మృతి మంధాన, మిడిలార్డర్‌లో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ మెరుగ్గా ఆడుతున్నప్పటికీ సహచరులంతా ఆసీస్ బౌలింగ్‌కు దాసోహం కావడం జట్టుకు ప్రతికూలంగా పరిణమిస్తోంది. బ్యాటింగ్‌లో షఫాలీ, జెమీమా, రిచా ఘోష్, దీప్తిశర్మలు రాణించాలి. అలాగే బౌలింగ్ విభాగం కూడా మెరుగవ్వాలి. రేణుక, క్రాంతి, కాశ్వీ గౌతమ్‌లు ఆరంభంలో వికెట్లు తీయగలిగితే పటిష్టమైన ఆస్ట్రేలియాపై వన్డే సిరీస్‌ను సంతృప్తికరంగా ముగిస్తుంది. లేదంటే వైట్‌వాష్ ఖాయమవుతుంది. గత రెండు మ్యాచ్‌ల్లోనూ కంగారూ జట్టు అద్భుతంగా ఆడింది. బౌలింగ్‌తో కట్టడి చేసి... బ్యాటింగ్‌లో అదరగొట్టింది. ఇప్పుడు ఇదే జోరుతో 'హ్యాట్రిక్' విజయంపై కన్నేసింది. ఇదే జరిగితే ఓవరాల్ చాంపియన్‌షిప్ (టి20, వన్డే, ఏకైక టెస్టు సిరీస్)లోనూ ఆస్ట్రేలియా పైచేయి సాధిస్తుంది. ఒకే ఒక టెస్టును డ్రా చేసుకున్నా... ఆసీసే ఓవరాల్ చాంప్‌గా నిలుస్తుంది.

ఉ. గం. 9:20 నుంచి 'స్టార్‌స్పోర్ట్స్'లో ప్రసారం

సెమీఫైనల్ లక్ష్యంగా...

సూర్యకుమార్, తిలక్

నేడు భారత్, వెస్టిండీస్ పోరు

- గెలిచిన జట్టు సెమీస్‌కు
- ఆత్మవిశ్వాసంతో టీమిండియా
- బ్యాటింగ్‌నే నమ్ముకున్న విండీస్
- రా. గం.7:00 నుంచి స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లలో ప్రసారం

టి20 ప్రపంచ కప్ డిఫెండింగ్ చాంపియన్ భారత్ తమ టైటిల్‌ను నిలబెట్టుకునే ప్రయత్నంలో కఠిన పరీక్షకు సిద్ధమైంది. సెమీస్‌లో చేరాలంటే తప్పనిసరిగా గెలవాల్సిన మ్యాచ్‌లో మాజీ చాంపియన్, హిట్టర్లకు మారుపేరైన వెస్టిండీస్‌తో టీమిండియా తలపడనుంది. ఇరు జట్లు 'సూపర్ ఎయిట్స్' దశలో దక్షిణాఫ్రికా చేతిలో చిత్తయి జింబాబ్వేపై ఘన విజయాలు సాధించి సమ ఉజ్జీలుగా కనిపిస్తున్నాయి. 2024 టి20 వరల్డ్ కప్ నుంచి ఇరు జట్ల మధ్య ఒక్క మ్యాచ్ కూడా జరగలేదు. అయితే అనుభవంలో మేటిగా ఉన్న టీమిండియా ఎలా పైచేయి సాధిస్తుందా అనేది ఆసక్తికరం

కోల్‌కతా: టి20 వరల్డ్ కప్‌లో రెండు సార్లు విజేతలుగా నిలిచిన జట్లు ఈ సారి టోర్నీ కీలక దశలో ముఖాముఖీకి సన్నద్ధమయ్యాయి. ఈడెన్ గార్డెన్స్ వేదికగా 'క్వార్టర్ ఫైనల్'లాంటి పోరులో నేడు (ఆదివారం) వెస్టిండీస్‌ను భారత్ ఎదుర్కొంటుంది. ఈ మ్యాచ్‌లో గెలిచే జట్టు సెమీస్ చేరుకుంటుంది. ఓడిన టీమ్ టోర్నీనుంచి నిష్క్రమిస్తుంది. అయితే రన్‌రేట్‌లో ప్రత్యర్థికంటే భారత్ కాస్త వెనుకబడి ఉంది. ఒక వేళ ఊహించని విధంగా వర్షం కారణంగా మ్యాచ్ రద్దు కావడం జరిగితే విండీస్ ముందంజ వేస్తుంది. అయితే ఈ అంచనాలను పక్కనపెడితే... వరల్డ్ కప్‌లో రెండు టీమ్‌లూ సిక్సర్లతో చెలరేగాయి. మరోసారి మైదానంలో భారీ మోత ఖాయంగా కనిపిస్తోంది.

మార్పుల్లేకుండా...

జింబాబ్వేపై చెలరేగిన భారత తుది జట్టులో ఎలాంటి మార్పులు చేయాల్సిన అవసరం కనిపించడం లేదు. మేనేజ్‌మెంట్ కూడా అదే వ్యూహాన్ని కొనసాగించాలని భావిస్తోంది. తండ్రి మరణం తర్వాత రింకూ సింగ్ మళ్లీ జట్టుతో చేరినా...అతనికి అవకాశం దక్కకపోవచ్చు. మరో సారి అభిషేక్, సామ్సన్ ఓపెనర్లుగా సత్తా చాటేందుకు సిద్ధమయ్యారు. గత భారీ స్కోర్ల మ్యాచ్‌లో ఫర్వాలేదనిపించిన సామ్సన్ మరింత పెద్ద స్కోరు చేయాల్సి ఉంది. జింబాబ్వేపై కాస్త తగ్గి ఆడిన అభిషేక్ మళ్లీ తనదైన శైలిలో చెలరేగితే జట్టుకు శుభారంభం ఖాయం. తర్వాతి బ్యాటింగ్ భారాన్ని ఇషాన్, సూర్య మోస్తారు. పాండ్యా, దూబేల దూకుడు అదనపు బలం కాగా, అక్షర్ కూడా తన బ్యాటింగ్‌తో జట్టుకు కీలకం కాగలడు. ఎనిమిదో స్థానం వరకు బ్యాటింగ్ చేయగల సామర్థ్యం ఉండటం జట్టు ప్రధాన బలం. బౌలింగ్‌లో కూడా మన టీమ్ పదునుగా ఉంది. స్పిన్‌ను పెద్దగా ఆడలేని విండీస్‌పై వరుణ్ పూర్తిగా ఆధిపత్యం ప్రదర్శించగలడు. బుమ్రా, అర్ష్‌దీప్‌లు విండీస్ హిట్టర్లను ఆరంభంలో నిలువరిస్తే తిరుగుండదు.

తుది జట్లు (అంచనా)

భారత్: సూర్యకుమార్ (కెప్టెన్), అభిషేక్, సామ్సన్, ఇషాన్ కిషన్, తిలక్, పాండ్యా, దూబే, అక్షర్, అర్ష్‌దీప్, బుమ్రా, వరుణ్.

వెస్టిండీస్: షై హోప్ (కెప్టెన్), కింగ్, హెట్‌మైర్, పావెల్, ఛేజ్, రూథర్‌ఫర్డ్, షెఫర్డ్, హోల్డర్, ఫోర్డ్, మోతీ, జోసెఫ్.

షై హోప్

బౌలింగ్‌లో రాణించేనా!

వెస్టిండీస్ టీమ్ మొదటినుంచి తమ బ్యాటింగ్ బలాన్నే నమ్ముకుంది. ఒకరితో పోటీ పడి మరొకరు సిక్సర్లు బాదగల సమర్థులు ఆ జట్టులో ఉన్నారు. దక్షిణాఫ్రికా చేతిలో ఓడిన మ్యాచ్‌లో కూడా ఎక్కువ పరుగులు సిక్సర్ల ద్వారానే రాబట్టింది. ప్రపంచ వ్యాప్తంగా లీగ్‌లు ఆడే హిట్టర్లు బౌలర్లు ఎవరైనా ప్రత్యర్థి ఎవరైనా లెక్క చేయకుండా బౌండరీ దాటించడమే పనిగా ఆడుతున్నారు. హెట్‌మైర్, పావెల్, రూథర్‌ఫర్డ్, షెఫర్డ్, హోల్డర్... ఇలా అంతా భారీ షాట్లు ఆడేవారే. అంతా సమష్టిగా చెలరేగితే భారత్‌పై ఒత్తిడి పెరగడం ఖాయం. అయితే భారత్‌తో పోలిస్తే విండీస్ బౌలింగ్ చెప్పుకోదగినట్లుగా లేదు. ఒక్క షామర్ జోసెఫ్ ఫర్వాలేదనిపించే బౌలర్ కాగా...ఫోర్డ్, మోతీ, హోల్డర్, ఛేజ్ మన బ్యాటర్లను నిలువరించలేరు. అందుకే జట్టు భారీ స్కోరు సాధించడంపైనే గురి పెట్టింది. 2016 టి20 వరల్డ్ కప్ గెలిచిన తర్వాత వెస్టిండీస్ మరే ఐసీసీ ఈవెంట్‌లో కూడా సెమీఫైనల్ చేరలేకపోయింది.

పిచ్, వాతావరణం

ఈడెన్ గార్డెన్స్ పిచ్ బాగా పొడిగా ఉంది. బ్యాటింగ్‌కు ఎంతో అనుకూలంగా ఉండటంతో భారీ స్కోర్లకు అవకాశం ఉంది. రద్దు గురించి భారత అభిమానులు భయపడుతున్నా... మ్యాచ్ రోజున ఎలాంటి వర్ష సూచన లేదు. 1983 నుంచి మూడు ఫార్మాట్‌లలో కలిపి భారత్‌తో 11 మ్యాచ్‌లలో తలపడిన వెస్టిండీస్ ఒక్కటీ గెలవలేదు. 2 టెస్టులు డ్రా కాగా మిగతా 9 సార్లు (4 టి20లు) ఓడింది.

రంజీ ట్రోఫీతో జమ్మూకశ్మీర్ జట్టు

జయహో జమ్మూకశ్మీర్


పారస్ డోగ్రా

తొలిసారి రంజీ ట్రోఫీ టైటిల్ కైవసం

కర్ణాటకపై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో గెలుపు
ముఖ్యమంత్రి, ప్రధాని అభినందనలు ● రూ. 2 కోట్ల నజరానా

హుబ్లీ: జమ్మూకశ్మీర్ జట్టు చరిత్ర సృష్టించింది. దేశవాళీ క్రికెట్ టోర్నమెంట్ రంజీ ట్రోఫీలో తొలిసారి విజేతగా నిలిచింది. సీజన్ ఆసాంతం అసాధారణ ఆటతీరు కనబర్చిన జమ్మూకశ్మీర్ జట్టు... ఫైనల్లో కర్ణాటకపై తొలి ఇన్నింగ్స్ ఆధిక్యంతో విజయం సాధించింది. 1959–60 నుంచి రంజీ ట్రోఫీ ఆడుతున్న జమ్మూకశ్మీర్ జట్టు... దశాబ్దాల నిరీక్షణ తర్వాత ట్రోఫీని ముద్దాడింది. మేటి జట్లను మట్టికరిపిస్తూ ఫైనల్ చేరిన జమ్మూకశ్మీర్ జట్టు... ఎనిమిదిసార్లు చాంపియన్ కర్ణాటకను వారి సొంత గడ్డపై చిత్తుచేసి టైటిల్ కై వసం చేసుకోవడం విశేషం. ఓవర్‌నైట్ స్కోరు 186/4తో శనివారం చివరి రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన జమ్మూకశ్మీర్ జట్టు... చివరకు 113 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 342 పరుగులు చేసింది. కమ్రాన్ ఇక్బాల్ (311 బంతుల్లో 160 నాటౌట్; 16 ఫోర్లు, 3 సిక్సలు), సాహిల్ లోత్రా (226 బంతుల్లో 101 నాటౌట్; 8 ఫోర్లు, 3 సిక్సలు) అజేయ సెంచరీలతో కదంతొక్కారు. ఐదో రోజు రెండు సెషన్‌ల పాటు బౌలింగ్ చేసిన కర్ణాటక జట్టు... ఒక్క వికెట్ కూడా పడగొట్టలేకపోయింది. తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం 291 పరుగులతో కలుపుకొని జమ్మూకశ్మీర్ 633 పరుగుల ముందంజలో నిలిచింది. ఒక్క సెషన్ మాత్రమే మిగిలి ఉండగా... ఇరు జట్ల కెప్టెన్‌లు 'డ్రా'కు అంగీకరించారు. దీంతో జమ్మూకశ్మీర్ జట్టులో సంబరాలు అంబరాన్నంటాయి. తొలి ఇన్నింగ్స్‌లో కీలక సెంచరీ చేసిన జమ్మూ బ్యాటర్ శుభమ్ పుండిర్‌కు 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్', ఈ సీజన్‌లో 245 పరుగులు చేయడంతో పాటు 60 వికెట్లు పడగొట్టిన జమ్మూ పేసర్ అఖీబ్ నబీకి 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్' అవార్డులు లభించాయి.

రూ. 2 కోట్ల నజరానా

రంజీ ట్రోఫీ టైటిల్ గెలిచిన జమ్మూకశ్మీర్ జట్టుపై సర్వత్ర ప్రశంసలు కురుస్తున్నాయి. చారిత్రక క్షణాలను ప్రత్యక్షంగా వీక్షించేందుకు శుక్రవారమే హుబ్లీకి చేరుకున్న ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా ఆటగాళ్లను ప్రత్యేకంగా అభినందించారు. తొలిసారి టైటిల్ గెలిచిన జట్టు సభ్యులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున రూ. 2 కోట్ల నజరానా ప్రకటించారు. దీంతో పాటు ఆటగాళ్లకు ప్రభుత్వ ఉద్యోగాలు సైతం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నుంచి మొదలుకొని క్రీడా, రాజకీయ, సినీ, వ్యాపార రంగాల ప్రముఖులు జట్టుకు అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) అధ్యక్షుడు జై షాతో పాటు బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్ జమ్మూ జట్టు స్ఫూర్తిని కొనియాడారు.

1 1959–60 సీజన్ నుంచి రంజీ ట్రోఫీలో ఆడుతున్న జమ్మూకశ్మీర్ జట్టుకు ఇదే తొలి టైటిల్.

60 రంజీ సీజన్‌లో జమ్మూకశ్మీర్ పేసర్ అఖీబ్ నబీ తీసిన వికెట్లు. జైదేవ్ ఉనాద్కట్ (67 ; 2019–20), దొడ్డ గణేశ్ (62 ; 1998–99) తర్వాత ఒక సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన మూడో పేసర్‌గా నిలిచాడు.

గెలిచి ఇంటికి పాక్... సెమీస్‌కు న్యూజిలాండ్

- మెరుగైన రన్‌రేట్‌తో కివీస్ ముందంజ
- లంకపై 5 పరుగులతో గట్టెక్కిన పాక్
- ఫర్హాన్ శతకం వృథా

పల్లెకెలె: శ్రీలంకతో తమ చివరి లీగ్ మ్యాచ్‌లో పాకిస్తాన్ 212 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది... మ్యాచ్ గెలవడం మాత్రమే కాకుండా లంకను 147 పరుగుల వరకే పరిమితం చేసి ఉంటే పాక్ సెమీఫైనల్‌కు చేరేది. కానీ తారిఖ్ వేసిన 16వ ఓవర్ ఐదో బంతికి షనక సింగిల్ తీయడంతో లంక స్కోరు 148 పరుగులకు చేరింది. దాంతో పాక్ ఆశలు గల్లంతయ్యాయి. 'గ్రూప్ 2'లో పాక్‌కంటే మెరుగైన రన్‌రేట్ ఉన్న న్యూజిలాండ్ సెమీఫైనల్‌కు అర్హత సాధించింది. లంకపై మ్యాచ్‌లో చివరకు 5 పరుగుల తేడాతో గెలిచినా పాక్ టోర్నీనుంచి నిష్క్రమించింది.

శనివారం జరిగిన మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్‌కు దిగిన పాకిస్తాన్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 212 పరుగుల భారీస్కోరు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' సాహిబ్‌జాదా ఫర్హాన్ (60 బంతుల్లో 100; 9 ఫోర్లు, 5 సిక్సలు) మెరుపు శతకం సాధించగా, ఫఖర్ జమన్ (42 బంతుల్లో 84; 9 ఫోర్లు, 4 సిక్సలు) చెలరేగాడు. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన శ్రీలంక 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 207 పరుగులు చేసి పోరాడి ఓడింది. కెప్టెన్ షనక (31 బంతుల్లో 76 నాటౌట్; 2 ఫోర్లు, 8 సిక్సలు) విరుచుకుపడగా, పవన్ రత్నాయకే (37 బంతుల్లో 58; 4 ఫోర్లు, 3 సిక్సలు) రాణించాడు.

ఫర్హాన్, ఫఖర్ ధనాధన్

టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాక్‌కు ఓపెనర్లు ఫర్హాన్, ఫఖర్‌లు ధనాధన్ ఆరంభమిచ్చారు. ఇద్దరు పోటీ పడి బౌండరీలు, సిక్సలు బాదుతూ పాక్ స్కోరును వాయువేగంతో పెంచారు. పవర్‌ప్లేలో 64/0 స్కోరు చేసిన పాకిస్తాన్... పదో ఓవర్ ముగియక ముందే 100కు చేరుకుంది. ఫర్హాన్ 32 బంతుల్లో, ఫఖర్ 27 బంతుల్లో అర్ధసెంచరీలు సాధించారు. ఓవర్‌కు 10 పైచిలుకు రన్‌రేట్ నమోదు చేసిన పాక్ 14వ ఓవర్లలోనే 150 పరుగుల మార్క్ దాటింది. 16వ ఓవర్ వేసిన చమీర ఎట్టకేలకు ఫఖర్‌ను బౌల్డ్ చేసి 176 పరుగుల ఓపెనింగ్ జోడీని విడగొట్టాడు. తర్వాత పాక్ వికెట్లు పేకమేడలా కూలాయి. నాఫే (2), షాదాబ్ (7), నవాజ్ (0), కెప్టెన్ సల్మాన్ (0) ఇలా వరుసగా బ్యాటర్లంతా విఫలమయ్యారు. మరో వైపు 59 బంతుల్లో ఫర్హాన్ సెంచరీ పూర్తయింది.

ఆశలు రేపిన షనక

భారీ లక్ష్యఛేదనలో ఆతిథ్య లంక తడబడింది. నిసాంక (3), మిశార (26), అసలంక (25) వేగంగా ఆడేందుకు యత్నించి వికెట్లు పారేసుకున్నారు. దీంతో విజయానికి ఆమడ దూరంలో నిలిచింది. అయితే రత్నాయకే రాణించగా, కెప్టెన్ షనక అనూహ్యంగా ఆఖరి ఓవర్లో చెలరేగి గెలుపు ఆశలు పెంచాడు. 6 బంతుల్లో 28 పరుగుల అసాధ్యమైన సమీకరణం ఉండగా... షాహీన్ అఫ్రిది చివరి ఓవర్లో షనక వరుసగా 4, 6, 6, 6లతో 22 పరుగులు పిండుకున్నాడు. ఇక 2 బంతుల్లో 6 పరుగులు చేయాల్సిన తరుణంలో స్టేడియమంతా మునివేళ్లపై నిలబడింది. కానీ ఒత్తిడికి గురైన షనక ఆ రెండు బంతులకు పరుగు తీయలేకపోవడంతో పాక్ గెలుపు ఖాయమైంది.

ఫర్హాన్

స్కోరు వివరాలు

పాకిస్తాన్ ఇన్నింగ్స్: ఫర్హాన్ (సి) లియనాగే (బి) మదుషంక 100; ఫఖర్ (బి) చమిర 84; ఖాజా నాఫే (సి) అసలంక (బి) మదుషంక 2; షాదాబ్ రనౌట్ 7; నవాజ్ (సి) తీక్షణ (బి) షనక 0; సల్మాన్ (సి) తీక్షణ (బి) షనక 0; ఉస్మాన్ నాటౌట్ 8; షాహీన్ అఫ్రిది (ఎల్బీడబ్ల్యూ) (బి) మదుషంక 4; నసీమ్ షా రనౌట్ 1; అబ్రార్ నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 6; **మొత్తం (20 ఓవర్లలో 8 వికెట్లకు) 212. వికెట్ల పతనం:** 1–176, 2–179, 3–198, 4–199, 5–199, 6–203, 7–207, 8–210. **బౌలింగ్:** మదుషంక 4–0–33–3, చమిర 4–0–48–1, తీక్షణ 4–0–35–0, షనక 4–0–42–2, వెల్లలాగే 3–0–37–0, లియనాగే 1–0–14–0. **శ్రీలంక ఇన్నింగ్స్:** నిసాంక (సి) నవాజ్ (బి) నసీమ్ షా 3; మిశార (బి) అబ్రార్ 26; అసలంక (బి) అబ్రార్ 25; రత్నాయకె (సి) అయూబ్ (బి) అఫ్రిది 58; మెండిస్ (బి) అబ్రార్ 3; లియనాగే (బి) నవాజ్ 5; షనక నాటౌట్ 76; వెలలాగే నాటౌట్ 2; ఎక్స్‌ట్రాలు 9; **మొత్తం (20 ఓవర్లలో 6 వికెట్లకు) 207. వికెట్ల పతనం:** 1–8, 2–33, 3–75, 4–94, 5–101, 6–162. **బౌలింగ్:** షాహీన్ అఫ్రిది 4–0–48–1, నసీమ్ షా 4–0–36–1, అబ్రార్ 4–0–23–3, ఉస్మాన్ 4–0–43–0, నవాజ్ 2–0–21–1, షాదాబ్ 2–0–33–0.

'సూపర్-8' గ్రూప్-2 పాయింట్ల పట్టిక

జట్టు	ఆ	గె	ఓ	రద్దు	పా	నె.ర.రే
ఇంగ్లండ్	3	3	0	0	6	1.096
న్యూజిలాండ్	3	1	1	1	3	1.390
పాకిస్తాన్	3	1	1	1	3	-0.123
శ్రీలంక	3	0	3	0	0	-1.950

నోట్: ఆ-ఆడినవి, గె-గెలిచినవి, ఓ-ఓడినవి, పా-పాయింట్లు, నె.ర.రే-నెట్ రన్‌రేట్

టి20 ప్రపంచకప్‌లో నేడు

జింబాబ్వే X దక్షిణాఫ్రికా
వేదిక: ఢిల్లీ, మ. 3 గంటల నుంచి

భారత్ X వెస్టిండీస్
వేదిక: కోల్‌కతా, రాత్రి 7 గంటల నుంచి

స్టార్ స్పోర్ట్స్, జియో హాట్‌స్టార్‌లో ప్రత్యక్ష ప్రసారం

హిమ శిఖరాన

ఒకవైపు ఆహ్లాదాన్ని పంచే మంచు కొండలు... మరోవైపు కవ్వించే శత్రు మూకలు! పర్యాటకులకు భూతల స్వర్గం... స్థానికులకు నిత్య నరకం! ఇదీ ఒకప్పుడు జమ్మూకశ్మీర్ పరిస్థితి. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు మారాయి. అన్ని రంగాల్లో దూసుకెళ్తున్న అక్కడి యువత... ఇప్పుడు దేశవాళీ క్రికెట్‌లో సంచలనం నమోదు చేసింది. మహామహా జట్లను మట్టికరిపిస్తూ... రంజీ ట్రోఫీలో చాంపియన్‌గా నిలిచింది. 67 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో తొలిసారి కప్పును కైవసం చేసుకుంది. అయితే అదేదో సోమవారం ప్రారంభమై... శనివారం ముగిసిన ప్రక్రియ మాత్రం కాదు. దాని వెనకున్న కృషిని ఓ సారి పరిశీలిస్తే...

-సాక్షి, క్రీడావిభాగం

లీగ్ దశలో జమ్మూకశ్మీర్ జట్టు ఆడిన ఏడు మ్యాచ్‌ల్లో రాజస్తాన్, ఢిల్లీ, హైదరాబాద్‌పై విజయాలతో గ్రూప్ 'డి'లో రెండో స్థానంతో నాకౌట్‌కు చేరింది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల్లో కేవలం ముంబై చేతిలో మాత్రమే ఓడి మూడు మ్యాచ్‌లను 'డ్రా'చేసుకోవడం ద్వారానే 'ఈసారి వదిలి పెట్టేదే లేదు'అనే సంకేతాలు పంపింది. ఇప్పటి వరకు క్వార్టర్ ఫైనల్ దశ దాటిన అనుభవం లేని జమ్మూకశ్మీర్ జట్టు... ఈ సారి పక్కా ప్రణాళికతో ముందడుగు వేసింది. ఒక్కో ప్రత్యర్థి కోసం ఒక్కో వ్యూహాన్ని రచించడమే కాకుండా... దాన్ని మైదానంలో పకడ్బందీగా అమలు చేసి ఫలితం సాధించింది. క్వార్టర్ ఫైనల్లో మధ్యప్రదేశ్‌ను మట్టికరిపించిన జమ్మూ... సెమీస్‌లో బెంగాల్‌ను బెంబేలెత్తించింది. ఈ రెండు జట్లలో స్టార్ ఆటగాళ్లు ఉన్నా... జమ్మూ సమష్టి ప్రదర్శన ముందు నిలవలేకపోయాయి. ఫైనల్లో అయితే సంపూర్ణ ఆధిపత్యం కనబర్చింది. కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, దేవదత్ పడిక్కల్, మయాంక్ అగర్వాల్, ప్రసిధ్ కృష్ణ వంటి టీమిండియా ప్లేయర్లు ఉన్న కర్ణాటకపై ఐదు రోజుల పాటు ఏ దశలోనూ వెనక్కి తగ్గని జమ్మూ... నిజమైన చాంపియన్‌గా నిలిచింది.

విజయాల వెనక ఆ ముగ్గురు

దేశవాళీ ట్రోఫీలో దిగ్గజ జట్లను దాటుకుంటూ... జమ్మూకశ్మీర్ విజేతగా నిలవడం ఒక్క రోజులో సాధ్యమైందేమీ కాదు. క్రమశిక్షణ, కఠోర దీక్ష, సరైన ప్రణాళికతో సుదీర్ఘ కాలం పాటు చేసిన కృషికి దక్కిన ఫలితం. ఆ జట్టు ఈ స్థాయికి చేరడం వెనక ప్రధానంగా ముగ్గురి కృషి ఉంది. 2011లో జమ్మూ జట్టుకు కోచ్‌గా వ్యవహరించిన బిషన్ సింగ్ బేడీ... జట్టు దృక్పథాన్ని మార్చాడు. ఆయన శిక్షణలో రాటుదేలిన జమ్మూకశ్మీర్ జట్టు... 2013–14 సీజన్‌లో క్వార్టర్ ఫైనల్‌కు అర్హత సాధించింది. అప్పటి నుంచి అడపాదడపా విజయాలు సాధించడం పరిపాటిగా మార్చుకుంది... ఆ తర్వాత ఇర్ఫాన్ పఠాన్ మెంటార్‌గా ఉన్న సమయంలోనూ ఆ జట్టు క్వార్టర్స్‌కు చేరింది. అయితే మెరుగైన ఫలితాలు కావాలంటే మౌలిక వసతులు కల్పించాలని సంకల్పించింది మాత్రం ప్రస్తుత బీసీసీఐ అధ్యక్షుడు మిథున్ మన్హాస్. 2021లో బీసీసీఐ నియమించిన సబ్ కమిటీలో సభ్యుడైన మిథున్... ఆ దిశగా అడుగులు వేశారు. ఆటగాళ్ల కోసం జిమ్, స్విమ్మింగ్‌పూల్ వంటి సౌకర్యాల మొదలు... అజయ్ శర్మ వంటి మేటి కోచ్‌ను నియమించాడు. దీంతో జమ్మూ కశ్మీర్ ఆటతీరు పూర్తిగా మారిపోయింది. అడపా దడపా విజయాలు సాధించే దశ నుంచి నిలకడైన ఆటతీరుతో ప్రత్యర్థులను భయపెట్టే స్థాయికి చేరుకుంది.

సమష్టి కృషితో

నాలుగు పదుల వయసు దాటిన కెప్టెన్ పారస్ డోగ్రా సారథ్య చతురత... జమ్మూకశ్మీర్ చాంపియన్‌గా నిలవడంలో కీలకపాత్ర పోషించింది. దేశవాళీల్లో పదివేలకు పైగా పరుగులు సాధించిన అనుభవం ఉన్న పారస్ జట్టును ముందుండి నడిపించడంలో సఫలీకృతమయ్యాడు. 17 ఏళ్ల పాటు హిమాచల్ ప్రదేశ్, పాండిచ్చేరి జట్లకు ప్రాతినిధ్యం వహించి గతేడాదే జమ్మూ పగ్గాలు అందుకున్న డోగ్రా... ఆ జట్టు చిరకాల స్వప్నాన్ని సాకారం చేశాడు. ప్రత్యర్థి ఆటగాళ్లు కవ్విస్తున్నా సంయమనంతో ముందుకు సాగడమే కాకుండా... అవసరమైనప్పుడు దూకుడుతో ఆకట్టుకున్నాడు. అతడికి శుభమ్ పుండిర్, కమ్రాన్ ఇక్బాల్, సాహిల్ లోత్రా, కన్హయ్య వాధ్వాన్, అబ్దుల్ సమద్, శుభమ్ ఖజూరియా చక్కటి సహకారం అందించారు. బౌలింగ్‌లో నజీర్, ఆబిద్ ముస్తాక్, సునీల్ కుమార్ సహకారంతో అఖీబ్ నబీ ఒక్కడే జట్టును లాక్కొచ్చాడు.

అతనొక్కడే!

జమ్మూకశ్మీర్ జట్టు నుంచి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న ఆటగాళ్లలో ముఖ్యంగా చెప్పుకోవాల్సింది పర్వేజ్ రసూల్ గురించే. టీమిండియాకు ప్రాతినిధ్యం వహించిన అతడు... జట్టు బలోపేతానికి విశేష కృషి చేశాడు. ఆ తర్వాత అబ్దుల్ సమద్, ఉమ్రాన్ మాలిక్ వంటి వాళ్లు వేర్వేరు వేదికలపై మెరుగైన ప్రదర్శన చేసినా... దేశవాళీల్లో నిలకడ కనబరుస్తున్న ఘనత మాత్రం కుడిచేతివాటం పేసర్ అఖీబ్ నబీదే. గత రంజీ సీజన్‌లో 44 వికెట్లు పడగొట్టి... అందరి దృష్టి ఆకర్షించిన నబీ... ఈ సీజన్‌లో విశ్వరూపం కనబర్చాడు. 10 మ్యాచ్‌ల్లో 60 వికెట్లు పడగొట్టి ప్రత్యర్థుల వెన్ను విరిచాడు. ఈ సీజన్‌లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్ అతడే. అందులో ఏడుసార్లు ఐదు వికెట్ల ప్రదర్శన కనబర్చాడు. జమ్మూ జట్టు నిలకడైన విజయాలు సాధించడం వెనక అతడి కృషి ఎంతో ఉంది. పేస్‌కు కచ్చితత్వాన్ని జోడిస్తూ... అతడు సంధిస్తున్న బంతులకు ప్రత్యర్థుల దగ్గర సమాధానాలే కరువయ్యాయి. హైదరాబాదీ సిరాజ్ మాదిరిగా వరుసగా పది ఓవర్ల పాటు అలుపెరగకుండా ఒకే తీవ్రతతో బౌలింగ్ చేయగల సత్తా... ప్రత్యర్థిని ఉక్కిరిబిక్కిరి చేయగల వైవిధ్యభరిత అస్త్రాలు అతడి సొంతం. టీమిండియా తరఫున టెస్టు మ్యాచ్‌లు ఆడటమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అఖీబ్ గత రెండు సీజన్‌లలో 104 వికెట్లు పడగొట్టి... సెలెక్టర్లకు తనని ఎంపిక చేయక తప్పని పరిస్థితి నెలకొల్పాడు. ఇప్పటికే మాజీలు చెబుతున్నట్లు... టీమిండియా తదుపరి ఆడబోయే తొలి టెస్టు మ్యాచ్ తుది జట్టులో అఖీబ్‌కు చోటు దక్కకపోతే ఆశ్చర్యమే!

అఖీబ్ నబీ

గమనిక

సాక్షి పెళ్ళిచూపులు ఒక వివాహ వేదిక మాత్రమే. ప్రకటనదారులకు సంబంధించి ఎటువంటి హామీలకు పత్రిక సాక్ష్యం కాదు. ఈ వేదికలో వచ్చే ప్రకటనల సాధ్యాసాధ్యాలు, వధూవరుల వివరాలను పెండ్లి పెద్దలు స్వయముగా వెళ్ళి పరిశీలించిన తరువాత నిర్ణయాలు తీసుకోవాలి. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు.** కావున పాఠకులు ఈ విషయాన్ని గమనించి మీకు తగిన సంబంధాన్ని నిర్ణయించుకోండి.

వధువు కావలెను

రెడ్డి/34/6'/CA in Australia in Auditor Practice, వెల్ సెటిల్డ్ వరునికి, వధువు (Prefer Doctors) ఆస్ట్రేలియాలోనే ఉండేటట్లుగా కావలెను. డైరెక్ట్ ఫోన్: 9652778110 [HA-15939]

రెడ్డి విడో/45/సెంట్రల్ గవర్నమెంట్ Employee / ఇద్దరు పిల్లలు గల వరుడుకి ఏ బాదరబందీ లేని రెడ్డి విడో / డైవర్సీ/లేట్ మ్యారేజ్ వధువు కావలెను. 9494797779. [A-3139]

గౌడ/B.Tech / SWE / 90,000/-PM / 5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి తగిన వధువు కావలెను. Ph: 7075953400 [HA-15841]

38 సం॥/గల బిజినెస్ చేసే వరునికి 1వ లేదా 2వ సంబంధం వధువు కావలెను. పిల్లలు ఉన్నా పర్వా లేదు. కుల ప్రసక్తి లేదు. నో డౌరీ. Ph: 8008440189, 6301943220, 9652012478 [HA-15841]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ Govt.Jr.రెవెన్యూ ఆఫీసర్/60,000/- PM/5'10"ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 7075953400 [HA-15841]

2వ పెళ్లి, Govt. ఎంప్లాయి, 65000/-PM, 38Y, పిల్లలు లేని సొంత ఇల్లు గల వరునికి వధువు కావలెను. కుల, కట్నం పట్టింపు లేదు. Ph: 9848023736 [HA-15841]

SC హిందు మాల/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/ Govt. తహసీల్దార్/ రెవెన్యూ Dept/ 80,000/- PM/ 6' ఎత్తు/29 సం॥ల అందమైన వరుడికి వధువు కావలెను. Ph: 9908222406 [HA-15835]

SC హిందు మాదిగ/MBBS, MD/జనరల్ మెడిసిన్/ DM/ 20 Lakhs PA/5'11" ఎత్తు/30 సం॥ల అందమైన వరునికి Any డాక్టర్/ SWE/ Govt వధువు కావలెను. Ph: 6305007091 [HA-15835]

యాదవ/కట్నం ప్రసక్తి లేదు/M.Tech(EEE) / C.Govt మేనేజర్/SBI/85,000/- PM/5'9" ఎత్తు/28 సం॥ల వరునికి వధువు కావలెను. Ph: 9676995093, 9515755529 [HA-15835]

వడ్డెర/కట్నం ప్రసక్తి లేదు/B.Tech/ C.Govt బ్యాంక్ మేనేజర్ /SBI/90,000/- PM/5'10" ఎత్తు/29 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 8341650195 [HA-15835]

మున్నూరు కాపు/కట్నం ప్రసక్తి లేదు/ B.Tech/Govt AE/ R&B/ Dept/ 12 Lakhs PA/5'8" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 9912280929 [HA-15835]

విశ్వబ్రాహ్మణ/కట్నం ప్రసక్తి లేదు/B.Tech, IIT/C.Govt Asst. మేనేజర్/IOCL/1 Lakh PM/5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి వధువు కావలెను. Ph: 7780299703 [HA-15835]

మాల/M.Tech/C.Govt AE/ రైల్వే/ 98,000/- PM/5'10" ఎత్తు/28 సం॥ల అందమైన వరునికి తగిన వధువు కావలెను. Ph: 6304816087 [HA-15835]

గుడ్ పర్సనాలిటీ/కాపు/32/5'11"/ B.Com, CA/ 5 Lakhs PM/30 Cr. ఆస్తి **2వ పెళ్లి/రెడ్డి/ 45/6'/ B.Com/ 5 Lakh PM/25 Cr ఆస్తి వరులకు వధువులు కావలెను. అర్జెంట్. వాట్సప్: 8187053655, 6303293337 [HA-801316]

వైదిక బ్రాహ్మణ/38y,6ft,Hydలో సొంత బిజినెస్, కట్నం ప్రసక్తి లేని వరుడికి డిగ్రీ చదివిన, మధ్య తరగతి వైదిక బ్రాహ్మణ వధువు కావలెను. Ph: 9948888781 [HA-801316]

BC/50 years బిజినెస్ చేయు వరుడికి భార్య చనిపోయింది. ఇల్లు ఉన్నది. వీలుగా ఉంటే ఇల్లరికం. కులప్రసక్తి లేదు. వధువు కావలెను. నో బ్రోకర్స్. Ph: 9063279183 [HA-801316]

వరుడు కావలెను



రెడ్డి విడో/అన్ని వయస్సుల వారికి 1st & 2nd సంబంధాలు కలవు/కుల, ఆస్తి పట్టింపు లేదు/50yrs, డిగ్రీ/ Govt. JOB స్థిర ఆస్తి గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) Ph: 9063623252 [HA-15836]

కుల పట్టింపు లేదు/40yrs/ఫెయిర్/ సొంత ఇల్లు/ప్రైవేట్ స్కూల్ టీచర్/20K/-PM పంట పొలాలు కలిగిన అందమైన వధువుకి తగిన వరుడు కావలెను. 7842013706 [H-821235]

రాజులు/50y/విడో/బ్యాంక్ మేనేజర్/Own Super Market/70 Acres Land /15 Lac Income/కోట్ల ప్రాపర్టీ కలిగిన ఒంటరి వధువుకి FC/BC వరుడు కావలెను. 6304494883 [H-821235]

కమ్మ/విడో/Govt Rtd Bank Manager/ సొంత ఇల్లు & రెంట్స్/ 30 ఎకరాల కొబ్బరి తోట/ రైస్ ఫ్యాక్టరీ కలిగిన సాంప్రదాయ వధువుకు వరుడు కావలెను. కుల, ఆస్తి ప్రసక్తి లేదు. 9030200295 [H-821235]

కమ్మ/50y/విడో/సెంట్రల్ గవర్నమెంట్ జాబ్/ కాటన్ మిల్ & రైస్ మిల్/35 Acres Land / 2 Lac Income కోట్ల ప్రాపర్టీ కలిగిన వధువుకి వరుడు కావలెను. కుల ప్రసక్తి లేదు. 7601079508 [H-821235]

వైశ్య/ విడో సొంత ఇల్లు/ బిజినెస్ / 2L/-pm గల వధువుకి కుల ఆస్తి ప్రసక్తి లేని వరుడు కావలెను. 6281735930 [H-821235]

అవినాష్ రెడ్డి మ్యారేజెస్ (D.V. కోటి రెడ్డి)

D. V. Koti Reddy, 690, Road No : 3, Banjara Hills (TV - 9, Opp: Colony) (Near The Leela Hotel) Hyderabad. (Tuesday & Wednesday Holiday) Timings: 10 AM - 5 PM. www.avinashreddy.com + 91 98480 11818 , + 91 93933 11818

వధువు కావలెను

రెడ్డి Citizen, BS, MBA, 28, 6' 1", Engineer, USA, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 28, 5' 10", 230 K, 10 Crores, USA, Handsome. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 30, 5' 7", Sr. SWE, 22 L P/A, 12 Crores, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderbad. 9393311818, 9848011818.

వరుడు కావలెను

రెడ్డి Citizen, BS, MS, 26, 5' 7", Sr. SWE, USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MBA (ISB), 27, 5' 4", 28 L P/A, 10 Crores, Hyderabad, Fair. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 33, 5' 3", QA Specialist, 2 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE (IIT), MS, 29, 6', AI Engineer, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి BE, MSc, 31, 5' 10", Data Scientist, 50 L P/A, Hyderabad. Avinash Reddy Marriages, 690, Road No. 3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 29, 5' 11", USA, Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి Divorce, BE, MS, 33, 5' 8", Quality Engineer, 10 Crores, H1, USA. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి MBBS, Residency Doctor, 25, 5' 2", 50 Crores, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, MS, 26, 5' 6", SWE, 5 Crores, H1, USA, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd.9393311818, 9848011818.

రెడ్డి MBBS, 30, 5' 9", Doctor, Hyderabad, Very Rich Family. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyd. 9393311818, 9848011818.

రెడ్డి BE, 22, 5' 2", Job, Hyderabad, Fair & Slim. Avinash Reddy Marriages, 690, Road No.3, Banjara Hills, Hyderabad. 9393311818, 9848011818.

LETTER

గౌడ/B.Tech,NIT/C.Govt. Asst. మేనేజర్/ SBI/1 Lakh PM/5'4" ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9550166072 [HA-15835]

క్రిస్టియన్ మాల/B.Tech, IIST/ C.Govt. సైంటిస్ట్/ఇస్రో/ 1.5 Lakh PM/ 5'5'' ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 9908222406 [HA-15835]

క్రిస్టియన్ మాదిగ/ఏకైక కుమార్తె/ B.Tech/ C.Govt. డిజిటల్ అకౌంటెంట్/ (CAG) Dept/ 85,000/- PM/ 5'5'' ఎత్తు/26 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 6305007091 [HA-15835]

రజక/M.Sc/Govt.ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్ /50,000/-PM/5'4"ఎత్తు/25 సం॥ల అందమైన వధువుకు వరుడు కావలెను. Ph: 7075953400 [HA-15841]

రెడ్డి 2nd (కుల-ఆస్తి) పట్టింపు లేదు/ Age: 31, Q: MBA/ Well settled & Properties గల వధువుకి వరుడు కావలెను. (ఇల్లరికం Ok) అన్నీ వయస్సుల వారికి 1వ/2వ సంబంధాలు కలవు. Ph: 9100502526 [HA-15836]

50 సం॥ల వధువుకి రెంట్స్, ప్రాపర్టీస్, Govt. JOB పెన్షనర్ వరుడు కావలెను. (ఇల్లరికం Ok) ఆల్‌టైప్ 1,2, మ్యాచెస్. లేడీస్‌కి ఫ్రీ సర్వీస్ ఫాస్ట్ సెటిల్‌మెంట్. Ph: 6281147818 [HA-15836]

REDDY ELITE MATRIMONY (Since 25 Years)

From : నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో గత 25 సంవత్సరాలుగా అన్ని ప్రాంతాలవారికి కేవలం రెడ్డి సంబంధాలు మాత్రమే చూస్తూ 4 బ్రాంచీలు కలిగి ఉన్నటువంటి ఏకైక అగ్రగామి సంస్థ మీ నవీన్‌రెడ్డి మ్యారేజ్ బ్యూరో Timings 10.30 AM to 6.30 PM

వధువు కావలెను

రెడ్డి / 1997 / 5'8" / MBBS / MBA Director Own Colleges. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి / 1995 / 5'10" / B.Tech Own Company CEO / Hyderabad & Banglore. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1995 / 5'9" / B.Tech / MS US H1B I-140. Holder. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 1996 / 5'9" / MBBS / Business Income 1 Core PA. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి / 1997 / 6'2" / Railway System Engineer US Citizen. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1995 / 5'11" / B.Tech / Own Industry Manufacturing Company Hyd. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph: 7893333726 / 9848221166

రెడ్డి / 1990 / 5'11" / B.Tech / MS / Business Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి / 1996 / 5'7" / B.Tech / MS / Microsoft H1B USA. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1996 / 5'7" / B.Tech / MS / Germany Blue Card Holder సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph:7893333726 / 9848221166

రెడ్డి / 1987 / 6" / B.Tech / MS / Business Hyderabad Annual Turnover 200 CR. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

వరుడు కావలెను

రెడ్డి / 2000 / 5'3" / B.Tech / MS / Own Business Hyderabad Rental Income 10L PM. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి / 1999 / 5'5" / MBBS / MD Radiology Rental Income 15 L PM. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 2001 / 5'9" / MBBS / MS (Apth). సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 2000 / 5'4" /MBBS / MD Dermatology. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

రెడ్డి / 2001 / 5'4" / MS (UK) Working in Hyderabad Rental Income 10L PM. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1993 / 5'2" / B.Tech / MS / Business Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 2000 / 5'3" / B.Tech & M.Tech (IIT) Structural Engineer Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph: 8885559579 / 9848221166

రెడ్డి / 1995 / 5'3" / B.Tech / MS US Full Time Job. Only for Reddys. Ph : 9505551788 / 9848221166

రెడ్డి / 1999 / 5'4" / B.Tech (IIT) SWE 40L PA Hyderabad. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 7893333726 / 9848221166

రెడ్డి / 1996 / 5'4" / BDS / Health Care USA 100K Full Time Job H1B Holder. సంప్ర॥ నవీన్ రెడ్డి మ్యారేజ్ బ్యూరో. Only for Reddys. Ph : 8885559579 / 9848221166

LETTER

రెండో పెళ్లి/24y&25y&26y&27y&28y& 29y& 30y&31y&33y&34y&35y& 36y& 37y& 39y& 40y&41y&42y&43y&44y&45y&47y& 48y& 49y& 50y/"మా సేవ" (Since 1998): Ph: 9291503949 [HA-15836]

రెండవ పెళ్లి/విడో/55y/Govt Teacher/ కరీంనగర్/Own House (Rents)/పిల్లలు లేని ఏబాదరబందీ లేని వధువుకు Fc/Bc వరుడు కావలెను. (సపోర్ట్ ఉండును) Ph: 8519803423 [HA-15836]

CNB BC డైవర్సి 32/5'4/B.Tech, MBA వధువుకు Sweng & బిజినెస్ వరుడు కావలెను. Ph: 9885144375 [HA-15836]

శ్రీ శ్రీరస్తు శుభమస్తు మ్యాట్రిమోని

The Ultimate Reddy's [VIPS & ELITE Matches]
* Indian & Abrods 1వ, 2వ, పెళ్ళి సంబంధాలకై సంప్రదించండి. Pro : G.P.R - 9966808059, 9059189869
– రెడ్డీస్ ప్రత్యేకం –

వధువు కావలెను

రెడ్డి/1994 / 5'11" / MS Engg / USA / 200Crs / 10 Lakhs per Month గల వరుడుకు తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1995/ 6 feet/Md Internal Medicine/ 100Crs/ Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1994 /6feet/ M.Tech/ 400 Crs/ Own Colleges గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1995 / 5'11" / MBH LLB/ 100 Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1993 / 5'8"/ IAS/50 Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1991/ 6 feet/ ISB MBA/ 500Crs/ Own Software Company గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1999 / 6 feet/ Ms Engee / 500Crs / Own Business గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1994 / 5'11" / MBA IIM/ Salary 80 Lakh's/ 30 Crs ప్రాపర్టీ గల వరుడుకి తగిన అందమైన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/డైవర్సీ: 1993 / 6 feet / MSC/ 50Cr/ Software Job/Salary 40 Lakhs గల వరుడుకి తగిన వధువు కావలెను. 9059189869.

రెడ్డి/1998 / 5'10"/ M.Tech/50 Crs/ Software Job/68 Lakhs Per Month గల వరుడుకి 1వ 2వ వధువు కావలెను. 9059189869.

వరుడు కావలెను

రెడ్డి/1997 / 5'4" / MBBS / 300 Crs / Own Business గల వధువుకి Business/ IAS/ Doctors వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1997 / 5'8" / MD Radiology / 50Crs ప్రాపర్టీ గల వధువుకి Doctor's or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/2000/ 5'5"/ MD General Medicine /50Crs ప్రాపర్టీ గల వధువుకి Doctors or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/2002 / 5'8" / BA, LLB / 200 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Business గల వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1998/5'6" / B.Tech/ 100 Crs ప్రాపర్టీ గల వధువుకి Well Settled Job or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1998 / 5'8" / MBA/50Crs ప్రాపర్టీ గల వధువుకు Job or Business వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1995 / 5'6" / B.ARCH/ 50 Crs ప్రాపర్టీ గల వధువుకి తగిన వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/1997 /5'5"/ M.S Engg in USA/50Crs ప్రపార్టీ గల వధువుకు తగిన India or USAలో వున్న వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/డైవర్సీ: 1990 /MBA/ 5'4" / 30 Crs Own Startup Company గల వధువుకి 1వ 2వ వరుడు కావలెను. 9059189869.

రెడ్డి/డైవర్సీ/ 1997 / 5'3" / MD General Medicine/40 Crs ప్రపార్టీ గల వధువుకి 1వ 2వ వరుడు కావలెను. 9059189869.

[D-000]

వేదికలు

USA, UK, CANANDA, AUS పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-15840]

అతి తక్కువ ఖర్చుతో My Wedding Help Forever మ్యాట్రిమోనీ సేవలతో మీకు సరైన జోడీని కనుగొనండి. 100% నిజమైన ప్రొఫైల్స్. ఫోన్ : 93800 01648, 81869 47035, e-mail: myweddinghelpforever@gmail.com [SCA26011756]

కమ్మ, కాపు, రెడ్డి పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-15840]

Divorcee & Widowed పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. *Shyam. Ph: 8522047149/ Blue Trend Matrimonial (P) Ltd. [HA-15840]

Christian పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. * Shyam. Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-15840]

మాదిగ-మాల పెళ్ళి సంబంధాలకై సంప్ర: Verified Profiles & నమ్మకమైన సంస్థ. * Shyam. Ph: 8522047149 / Blue Trend Matrimonial (P) Ltd. [HA-15840]

శ్రీ వాసవి ఆర్యవైశ్య వాట్సాప్ (ఎలైట్ & గోల్డెన్) వివాహ వేదిక (AP/TS) 1వ, 2వ వివాహ సంబంధాలకై సంప్రదించండి మొబైల్: 9030451189, 7207841184 Hyd [HA-02992]

ఆంధ్ర,తెలంగాణ రజక వివాహ పరిచయ వేదిక 22/03/2026 రజక సంఘం కమ్యూనిటీ హాల్ మూసారంబాగ్, హైదరాబాద్ ముందుగా ఫోన్ చేసి మీ పేరు నమోదు చేసుకోగలరు. 7660803720, 9515607936 [HA-801316]

సాక్షి పెళ్ళిచూపులు ప్రకటనల కొరకు
3+2 3 ప్రకటనలకు చెల్లించండి 2 ప్రకటనలు ఉచితంగా పొందండి
AP+TS+Metros: (Chennai + Bengaluru + Delhi + Mumbai) 1800/- for 4 Lines 485/- Extra Line
Telangana: (Incl. Hyd) 1100/- for 4 Lines 300/- Extra Line
Andhra Pradesh: (Incl. Hyd) 1350/- for 4 Lines 375/- Extra Line
* Color 25% Extra
గమనిక: ప్రకటనలపై 5% GST అదనం
అనంతపూర్-9912220718 | గుంటూరు - 9912220356
కర్నూలు - 9010825556 | విజయవాడ - 7995554534
YSR కడప - 9951602932 | తాడేపల్లిగూడెం-9912220558
తిరుపతి - 9912220586 | రాజమండ్రి - 9912220358
నెల్లూరు - 9951602861 | విశాఖపట్నం - 9912220550
ఒంగోలు - 9912225431 | శ్రీకాకుళం - 9912220343

సాక్షి సినిమా

మా సినిమాను లీక్ చేసి.. బ్లాక్ మెయిల్ చేశారు

– శ్రీ విష్ణు

''విష్ణు విన్యాసం'ను ఇంత ఫాస్ట్‌గా రిలీజ్ చేయడానికి కారణాలు ఉన్నాయి. మా సినిమా మొత్తాన్ని డిసెంబరులో లీక్ చేసి, బ్లాక్‌మెయిల్ చేశారు'' అని శ్రీవిష్ణు అన్నారు. శ్రీ విష్ణు, నయన్ సారిక జంటగా నటించిన చిత్రం 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీరావు దర్శకత్వంలో సుమంత్ నాయుడు .జి నిర్మించిన ఈ చిత్రం ఫిబ్రవరి 27న విడుదలైంది. ఈ చిత్రం సక్సెస్ మీట్‌లో శ్రీ విష్ణు మాట్లాడుతూ– ''నవ్వించాలనే ప్రయత్నంతో చేసిన చిత్రమిది. అలాగే యూఎస్ ఆడియన్స్ అందరికీ థ్యాంక్స్. నా కెరీర్‌లోనే మంచి నంబర్స్ (వసూళ్లు) ఇచ్చారు'' అన్నారు. ''విష్ణు విన్యాసం' వసూళ్లు పెరుగుతున్నాయి. రిలీజ్‌కి ముందు మా యూనిట్ నుంచే తెలియకుండా సన్నివేశాలు బయటకు వెళ్లిపోయాయి. మా సినిమా క్లిప్‌లను పంపిన నంబర్‌ను ట్రేస్ చేసి, ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్‌లో ఫిర్యాదు చేశాం. కానీ, పరిస్థితి అదుపు తప్పడంతో వెంటనే రిలీజ్ చేశాం. అంతేకానీ... 'మృత్యుంజయ్' (శ్రీ విష్ణు నటించిన మరో సినిమా) సినిమాకు పోటీగా రిలీజ్ చేయాలన్న ఉద్దేశ్యం లేదు'' అన్నారు సుబ్రహ్మణ్యం. ''ఫ్యామిలీతో చూడాల్సిన సినిమా ఇది'' అన్నారు సుమంత్ నాయుడు.

సుమంత్, నయన్ సారిక, శ్రీవిష్ణు, సుబ్రహ్మణ్యం

దేశం గర్వించేలా మహిళా కబడ్డీ

రామకృష్ణ గౌడ్, పూజ నర్వాల్, సుమన్, శ్రీనివాస్ రెడ్డి

సుమన్, ఆక్సా ఖాన్, తులసి, ఇండియన్ ఉమెన్స్ కబడ్డీ టీమ్ వైస్ కెప్టెన్ పూజ నర్వాల్, ఇండియన్ కబడ్డీ టీమ్ కోచ్ శ్రీనివాస్ రెడ్డితో పాటు ఏడుగురు రియల్ కబడ్డీ ప్లేయర్స్ కీలక పాత్రల్లో నటించనున్న చిత్రం 'మహిళా కబడ్డీ'. ప్రతాని రామకృష్ణ గౌడ్ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న సినిమా ఇది. శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుమన్ మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో కూతుర్ని కబడ్డీ ప్లేయర్‌గా ఉన్నత స్థాయికి తీసుకెళ్లే తండ్రి పాత్రలో నటిస్తున్నాను. పల్లెటూరి పేద ఫ్యామిలీ అమ్మాయి కబడ్డీలో దేశం గర్వించేలా ఎంత కష్టపడి ఎదిగింది? అన్నది ఈ సినిమాలో చూస్తారు'' అని చెప్పారు. ''నేను కూడా కబడ్డీ ప్లేయర్‌నే. ఈ సినిమా స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది. త్వరలో షూటింగ్ స్టార్ట్ చేస్తాం'' అని పేర్కొన్నారు ప్రతాని రామకృష్ణ గౌడ్. ''ఆర్కే గౌడ్ ఈ సినిమా కోసం నన్ను, పూజ నర్వాల్‌ని అప్రోచ్ అయ్యారు. మేం ఇద్దరం ఈ సినిమాలో నటిస్తున్నాం. క్రికెట్‌లో మహిళల జట్టు ఎలా రాణిస్తున్నారో, కబడ్డీలోనూ అలాగే ప్రతిభ చాటుతున్నారు'' అన్నారు శ్రీనివాస్ రెడ్డి. ''కబడ్డీని ప్రొఫెషనల్‌గా ఎంచుకునే అమ్మాయిలకు మంచి భవిష్యత్ ఉంది. ఇలాంటి టైమ్‌లో 'మహిళా కబడ్డీ' సినిమాను ఆర్కే గౌడ్ రూపొందిస్తుండటం, ఇందులో నేను నటిస్తుండటం హ్యాపీగా ఉంది'' అని చెప్పారు పూజ నర్వాల్. ''ఇందులో కబడ్డీ ప్లేయర్‌గా చేస్తున్నాను'' అన్నారు ఆక్సా ఖాన్. కబడ్డీ ప్లేయర్ రాధికా రెడ్డి, నటి తులసి మాట్లాడారు.



విజయ్ దేవరకొండ, రష్మిక

ఏందయ్య సామి..

'ఏందయ్య సామి.. ఇంత కాస్తాందీ వెన్నెల, ఊపేస్తావుంది సిత్తరాల ఉయ్యాలా...' అంటూ సాగుతుంది 'రణబాలి' సినిమాలోని 'ఏందయ్య సామి..' పాట. 'గీతగోవిందం, డియర్ కామ్రేడ్' చిత్రాల తర్వాత విజయ్ దేవరకొండ, రష్మికా మందన్నా జంటగా నటిస్తున్న చిత్రం 'రణబాలి'. రాహుల్ సాంకృత్యాయన్ దర్శకత్వంలో గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్ సమర్పణలో నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్న ఈ సినిమా సెప్టెంబరు 11న రిలీజ్ కానుంది. 19వ శతాబ్దం నేపథ్యంలో 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ చారిత్రక ఘటనల ఆధారంగా రూపొందుతున్న ఈ సినిమాలో రణబాలి పాత్రలో విజయ్ దేవరకొండ, జయమ్మగా రష్మిక నటిస్తున్నారు. ఫిబ్రవరి 26న విజయ్ దేవరకొండ– రష్మికా మందన్నాల వివాహం జరిగిన విషయం తెలిసిందే. ఈ ఇద్దరికీ 'రణబాలి' యూనిట్ శుభాకాంక్షలు తెలియజేసి, ఈ సినిమాలో రణబాలి–జయమ్మల పెళ్లి సన్నివేశాలతో కూడిన 'ఏందయ్య సామి...' పాటను తెలుగు, తమిళ, కన్నడ, మలయళ, హిందీ భాషల్లో రిలీజ్ చేశారు. ఈ పాటకు రామజోగయ్యశాస్త్రి లిరిక్స్ అందించగా, శ్వేతా మోహన్–అజయ్ గోగవాలే పాడారు. ఈ సినిమాకు సంగీతం: అజయ్–అతుల్.

అదొక పెద్ద కథ!

శ్రీనాథ్ మాగంటి హీరోగా సాయి కామాక్షీ భాస్కర్ల, గాయత్రీ రమణ హీరోయిన్లుగా నటించిన చిత్రం 'మెన్షన్ హౌస్ మల్లేష్'. బాల సతీష్ దర్శకత్వంలో రాజేశ్ నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 6న విడుదల కానుంది. ఈ మూవీ ట్రైలర్‌ని డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా లాంచ్ చేశారు. 'అదొక పెద్ద కథ' అంటూ నటుడు మురళీధర్ గౌడ్ డైలాగ్‌తో ఈ ట్రైలర్ మొదలవుతుంది. ''డైరెక్టర్ బాల సతీష్ అందరికీ కనెక్ట్ అయ్యే కథతో 'మెన్షన్ హౌస్ మల్లేష్'ని తీర్చిదిద్దారు. మల్లేశ్ పాత్రలో శ్రీనాథ్ మాగంటి ఒదిగిపోయారు. తన బాడీ లాంగ్వేజ్, డైలాగ్ డెలివరీ, పెర్ఫార్మెన్స్ అద్భుతంగా ఉంటాయి. సురేష్ బొబ్బిలి సంగీతం, అమ్మముత్తు కెమెరా వర్క్ కథకి డెప్త్‌ని జోడించాయి'' అని చిత్రబృందం పేర్కొంది.



గాయత్రి, శ్రీనాథ్

మంగాపురంలో వెంకటప్పయ్య

ఘట్టమనేని జయకృష్ణ, రాషా తడాని హీరో హీరోయిన్లుగా పరిచయం అవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. అజయ్ భూపతి దర్శకత్వంలో అశ్వినీదత్ సమర్పణలో చందమామ కథలు పతాకంపై పి. కిరణ్ నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో వెంకటప్పయ్య నాయుడు పాత్రలో మోహన్‌బాబు నటిస్తున్నట్లుగా వెల్లడించి, ఆయన ఫస్ట్ లుక్‌ను శనివారం విడుదల చేశారు. ప్రస్తుతం ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోందని యూనిట్ పేర్కొంది. ఈ సినిమాకు సంగీతం: జీవీ ప్రకాశ్‌కుమార్.

మోహన్‌బాబు

ప్రేమ... వినోదం

శ్రీధర్, నవ్య, జగన్ యోగిరాజు

జగన్ యోగిరాజు, నవ్య చిట్యాల జోడీగా దేవీ ప్రసాద్ ముఖ్య పాత్రలో నూతన చిత్రం ఆరంభమైంది. రఘువర్ధన్ కోట్ల దర్శకత్వంలో శ్రీ హన్సిక పెద్దిరెడ్డి నిర్మిస్తున్న ఈ మూవీ ప్రారంభోత్సవం హైదరాబాద్‌లో జరిగింది. తొలి సన్నివేశానికి స్రవంతి పెద్దిరెడ్డి కెమెరా స్విచ్చాన్ చేయగా శ్రీధర్ పెద్దిరెడ్డి క్లాప్ కొట్టారు. స్క్రిప్ట్‌ని దర్శకుడికి అందజేసిన అనంతరం శ్రీ హన్సిక మాట్లాడుతూ– ''సినిమా అనేది నాకు కల, అభిరుచి, బాధ్యత. ఆ ప్రేమతో హన్సి ప్రొడక్షన్స్ స్థాపించి, తొలి సినిమా నిర్మిస్తున్నాం. ప్రేమ, భావోద్వేగాలు, వినోదం వంటి అంశాలతో ప్రేక్షకులను అలరించేలా ఈ కథను ఎంపిక చేసుకున్నాం. ప్రతి యువకుడి మనసుకు దగ్గరయ్యే భావాలు, ప్రతి కుటుంబం ఆస్వాదించే వినోదం ఈ చిత్రంలో ఉంటాయి'' అని తెలిపారు. ''త్వరలో రెగ్యులర్ షూటింగ్ ఆరంభిస్తాం'' అని రఘువర్ధన్ కోట్ల పేర్కొన్నారు. ఈ చిత్రానికి కెమెరా: సాయివంశీ దాచపల్లి, సంగీతం: రాజీవ్ రాజ్, సహ నిర్మాత: తవిటిరాజు తలచింతల.

అదే నా సక్సెస్ – సాయి సింహాద్రి

మీరా, సింహాద్రి

సాయి సింహాద్రి హీరోగా నటించి, నిర్మించిన సినిమా 'సన్ ఆఫ్'. బత్తుల సతీష్ దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 27న విడుదలైంది. ఈ చిత్రం సక్సెస్ మీట్‌లో సాయి సింహాద్రి మాట్లాడుతూ–''యూఎస్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఉన్న నేను సినిమా రంగంపై ఆసక్తితో ఇండస్ట్రీకి వచ్చాను. ఏడాదిన్నర పాటు ఇక్కడే ఉంటూ ఒడిదొడుకులు ఎదుర్కొంటూ సినిమాను పూర్తి చేశాను. 'సన్ ఆఫ్' సినిమాకు ప్రేక్షకుల నుంచి వస్తున్న స్పందనే నా సక్సెస్'' అని చెప్పారు. ''ఈ సినిమాలోని తండ్రీ కొడుకుల ఎమోషనల్ బాండింగ్, సంఘర్షణ కాన్సెప్ట్ నాకు నచ్చడంతో రిలీజ్‌కి ముందుకు వచ్చాను'' అని చెప్పారు నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ శోభారాణి.

క్లుప్తంగా...

గన్నవరం తిరిగి వచ్చిన షార్జా విమానం

ఇజ్రాయెల్– ఇరాన్ యుద్ధం ఎఫెక్ట్

గన్నవరం: విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం (గన్నవరం) నుంచి శనివారం మధ్యాహ్నం 12 గంటలకు షార్జాకు బయలుదేరిన ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానం తిరిగి వెనక్కి వచ్చింది. 184 మంది ప్రయాణికులతో బయలుదేరిన విమానం షార్జా వరకు వెళ్లింది. ఇరాన్– ఇజ్రాయెల్, యూఎస్ఏ మధ్య నెలకొన్న యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో షార్జా విమానాశ్రయం మూసివేయడంతో ముంబైకి చేరుకుని, అక్కడి నుంచి శనివారం రాత్రి 8.15 గంటలకు గన్నవరం చేరుకుంది. ప్రయాణికులు తిరిగి స్వస్థలాలకు వెళ్లారు. యుద్ధ పరిస్థితుల కారణంగా మరోవారం రోజుల పాటు షార్జా సర్వీస్‌లు నిలిపివేయనున్నట్లు ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ ప్రతినిధులు పేర్కొన్నారు.

శంషాబాద్ నుంచి పలు విమానాలు రద్దు

శంషాబాద్ నుంచి దోహా, షార్జా, కువైట్, ధమామ్, అబుదాబి, రస్ అల్‌ఖైమాకు వెళ్లే విమానాలు దోహా, బహ్రెయిన్ ఎయిర్ పోర్టు లు మూసివేయడంతో రద్దయ్యాయి. ఇప్పటికే 14 విమానాలు రద్దు కాగా గల్ఫ్‌తో పాటు వివిధ దేశాలకు వెళ్లే 19 సర్వీసులను రద్దు చేసినట్లు అధికారులు తెలిపారు.

మార్చి నుంచే భగభగలు

సాక్షి, అమరావతి: ఈ ఏడాది రాష్ట్రంలో ఎండల తీవ్రత గతం కంటే ఎక్కువగా ఉంటుందని వాతావరణ శాఖ తెలిపింది. సాధారణంగా ఏప్రిల్‌లో మొదలయ్యే ఎండల తీవ్రత ఈసారి మార్చి రెండో వారం నుంచే మొదలయ్యే అవకాశం ఉన్నట్లు అంచనా వేసింది. దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 4 డిగ్రీల వరకు పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖాధికారులు పేర్కొన్నారు. రాయలసీమలో సాధారణంగా ఉండే 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఈసారి 42 నుంచి 44 డిగ్రీలకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్రంలో చోటుచేసుకుంటున్న మార్పులే కారణమని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల పగలుతో పాటు రాత్రుళ్లు కూడా వేడి తగ్గకుండా ఉక్కపోత ఎక్కువగా ఉండనుంది. కోస్తా తీర ప్రాంతాల్లో బయట 38 డిగ్రీలు ఉన్నా, మనకు అది 43 డిగ్రీల ప్రభావం చూపుతుందని వాతావరణ శాఖాధికారులు తెలిపారు. ఈసారి 15 రోజుల కంటే ఎక్కువ కాలం వడగాడ్పులు వీచే ప్రమాదం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

గుండెపోటుతో పదో తరగతి విద్యార్థిని మృతి

జాహ్నవి (ఫైల్)

వీరులపాడు: పదో తరగతి విద్యార్థిని గుండెపోటుతో మృతి చెందిన ఘటన ఎన్టీఆర్ జిల్లా వీరులపాడులో జరిగింది. కంచికచర్ల శ్రీచైతన్య పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న శీలం జాహ్నవి (15) శుక్రవారం రాత్రి స్టడీ అవర్స్‌కు వెళ్లి వచ్చింది. అనంతరం 10.30 గంటలకు ఛాతీలో నొప్పిగా ఉందని తల్లిదండ్రులకు చెప్పడంతో హుటాహుటిన కంచికచర్లలోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతూ అర్ధరాత్రి దాటాక మృతి చెందింది. జాహ్నవి తల్లి శీలం లక్ష్మీప్రసన్న వైఎస్సార్‌సీపీ మండల మహిళా కన్వీనర్‌గా ఉన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు తదితరులు విద్యార్థిని మృతదేహానికి నివాళులర్పించారు.

వ్యక్తిగత జీవితాలను రాజకీయాలతో ముడిపెట్టొద్దు

నటి కుష్బూ

తమిళసినిమా: నటుడు, తమిళగ వెట్రికళగం (టీవీకే) పార్టీ అధ్యక్షుడు విజయ్, ఆయన భార్య విడాకుల వ్యవహారంపై నటి, తమిళనాడు బీజేపీ నాయకురాలు కుష్బూ స్పందించారు. వ్యక్తిగత జీవితాన్ని రాజకీయాలతో ముడి పెట్టకూడదన్నారు. ఎవరికీ ఎలాంటి సమస్యలైనా ఉండవచ్చని, అదేవిధంగా దంపతుల మధ్య ఉండే సమస్య గురించి మాట్లాడే హక్కు ఎవరికీ లేదన్నారు.

వేధింపులు తాళలేక ప్రైవేట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఆత్మహత్య

సునీల్ (ఫైల్)

పొదలకూరు: ఓ ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం వేధింపులకు ఓ ప్రిన్సిపాల్ బలైన ఘటన శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో చోటు చేసుకుంది. చిల్లకూరు మండలం కలవకొండకు చెందిన సునీల్(35) పొదలకూరులోని ఓ ప్రైవేట్ స్కూల్లో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నాడు. గురువారం స్కూల్‌కు సంబంధించిన సమావేశానికి వెళ్లి తిరిగొస్తూ, మనుబోలు మండలం మడమనూరు సమీపంలో గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. బంధువులు చికిత్స నిమిత్తం చెన్నై తరలించగా చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందాడు. మనుబోలు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ఏజీఎం వేధింపులే తన చావుకు కారణమని సునీల్ సూసైడ్ నోట్ రాశారు.

లోన్స్‌లో గోల్డ్ టాప్

బంగారం రుణాలు భారత్‌లో సరికొత్త రికార్డులను నమోదు చేస్తున్నాయి. కొత్తగా మంజూరైన రిటైల్ లోన్స్‌లో దాదాపు మూడింట ఒకవంతు వాటాతో ఈ విభాగం అగ్రస్థానం కైవసం చేసుకుంది. పసిడి ధర పరుగు తీస్తుండడంతో తాకట్టు ద్వారా అందుకునే రుణ మొత్తమూ పెరుగుతోంది. దీంతో జనం గోల్డ్‌లోన్స్ వైపు మొగ్గు చూపుతున్నారు. దేశవ్యాప్తంగా కొత్తగా 2025 అక్టోబర్-డిసెంబర్ కాలంలో రూ.8.17 లక్షల కోట్ల గోల్డ్‌లోన్స్ మంజూరయ్యాయి. ఇదే కాలంలో పర్సనల్ లోన్స్, హోమ్, ఆటో, కంజ్యూమర్ డ్యూరబుల్, టూ వీలర్ లోన్స్ కలిపి కస్టమర్లు మొత్తం రూ.8.03 లక్షల కోట్ల రుణం అందుకున్నారు. విలువపరంగా పసిడి రుణాలు ఈ ఐదు విభాగాల కంటే అధికంగా నమోదు కావడం విశేషం. గత ఏడాది జూలై-సెప్టెంబర్‌లో కొత్తగా తీసుకున్న పసిడి రుణాలు రూ.6.04 లక్షల కోట్లు. దీనిని బట్టి రుణ మార్కెట్లో పుత్తడి ఏ స్థాయిలో ట్రెండ్ సెట్టర్‌గా నిలిచిందో అర్థం చేసుకోవచ్చు. ఇక డిసెంబర్ నాటికి కస్టమర్లు మొత్తం రూ.43 లక్షల కోట్ల హోమ్ లోన్స్ అందుకున్నారు. బంగారం రుణాలు రూ.16.2 లక్షల కోట్లకు చేరుకున్నాయి. ఆశ్చర్యం కలిగించే విషయం ఏమంటే గోల్డ్‌లోన్స్ రెండేళ్లలో రెండింతలు కావడమే.

- సాక్షి, స్పెషల్ డెస్క్

అత్యధికులు లక్ష లోపే..

తాకట్టు పెట్టిన బంగారం ద్వారా కస్టమర్లు అందుకున్న సగటు రుణం 2025 అక్టోబర్–డిసెంబర్‌లో రూ.1.9 లక్షలకు చేరింది. రెండేళ్ల క్రితం ఇది కేవలం రూ.1.1 లక్షలు మాత్రమే. అంటే సగటు లోన్ మొత్తం 72% పైగా పెరిగిందన్నమాట. ఇక రూ.లక్ష లోపు రుణం తీసుకున్న వారి సంఖ్య 51.1% ఉంది. కొత్త కస్టమర్లలో సగం మంది బ్యాంకింగేతర ఆర్థిక సంస్థల (ఎన్‌బీఎఫ్‌సీ) ద్వారా గోల్డ్‌లోన్ స్వీకరించారు. ప్రభుత్వ బ్యాంకుల నుంచి 32.7%, ప్రైవేట్ బ్యాంకుల ద్వారా 8.5% మంది రుణం పొందారు. వినియోగదారుల్లో 36–45 వయసున్నవారు దాదాపు మూడింట ఒకవంతు ఉన్నారు. 56% మంది రుణగ్రహీతలు పురుషులు కాగా మిగిలినవారు స్త్రీలు.

మూడు నెలల్లో రూ. 8.17 లక్షల కోట్ల బంగారం రుణాలు

కొత్త రుణాల్లో విలువ పరంగా అగ్రస్థానం

పసిడి తాకట్టులో టాప్-4లో ఏపీ, తెలంగాణకు చోటు

భారత్‌లో పసిడి రుణాలు ఇలా..

2025 డిసెంబర్ నాటికి మొత్తం గోల్డ్‌లోన్స్	రూ.16.2 లక్షల కోట్లు
ఏడాదిలో రుణ విలువ వృద్ధి	44.1%
ఖాతాల సంఖ్య	9.07 కోట్లు
గత ఏడాది అక్టోబర్-డిసెంబర్‌లో కొత్తగా మంజూరైన రుణం	రూ.8.17 లక్షల కోట్లు

టాప్-5 రాష్ట్రాలవారీగా డిసెంబర్ నాటికి గోల్డ్‌లోన్స్ (రూ.లక్షల కోట్లు)..

రాష్ట్రం	మొత్తం రుణం	ఏడాదిలో వృద్ధి
తమిళనాడు	5.35	41%
ఆంధ్రప్రదేశ్	2.66	37%
కర్ణాటక	1.58	48%
తెలంగాణ	1.37	55%
కేరళ	1.28	33%

డిసెంబర్ నాటికి సగటు రుణ మొత్తం

సగటు లోన్ (రూ.లక్షల్లో)	2023	2024	2025
	1.1	1.3	1.9

లోన్ ఎంత తీసుకున్నారంటే..

రుణ మొత్తం	కస్టమర్ల వాటా (శాతాల్లో)
రూ.లక్ష లోపు	51.1
రూ.లక్ష-2.5 లక్షలు	27
రూ.2.5-5 లక్షలు	14.5
రూ.5 లక్షలకుపైగా	7.4

నీళ్ల చారు.. ఉడకని అన్నం

- బీసీ గురుకులాల్లో దారుణ పరిస్థితులు
- ప్రభుత్వానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ నివేదిక

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే బీసీ సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లో దారుణ పరిస్థితులు నెలకొన్నాయి. ఇక్కడి పేద పిల్లలు నీళ్ల చారు, ఉడకని అన్నంతో కడుపునింపుకునే దుస్థితి నెలకొంది. ఈ దారుణ పరిస్థితులపై తాజాగా ఏపీ ఫుడ్ కమిషన్ సమావేశమై చర్చించింది. సమస్యలను ప్రభుత్వానికి నివేదించింది. దీంతో కమిషన్ ప్రస్తావించిన అంశాలను పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని బీసీ గురుకులాల సంస్థ కార్యదర్శి మాధవీలత సంబంధిత ప్రిన్సిపాల్స్‌కు సర్క్యులర్ జారీ చేశారు.

అధ్వాన్న పరిస్థితులు

ఫుడ్ కమిషన్ చైర్మన్ విజయ్ ప్రతాప్‌రెడ్డి, కమిషన్ సభ్యులు సందర్శించిన గురుకులాల్లో గుర్తించిన దయనీయ అంశాల్లో కొన్ని..

- స్టోర్ రూమ్‌లు అస్తవ్యస్తంగా ఉన్నాయి.
- అల్పాహారంలో నీళ్ల చట్నీ వేస్తున్నారు.
- ఇడ్లీలు సరిగా ఉడకడం లేదు.
- అన్నం సరిగా వండటం (ఉడకడం)లేదు.
- కొన్ని చోట్ల వండిన అన్నంలో ఎలుక పెంటలు కూడా ఉంటున్నాయి.
- నిల్వ బియ్యాన్ని కనీసం శుభ్రం చేయకుండా వండేస్తున్నారు.
- వండిన ఆహారంలో వెంట్రుకలు కనిపిస్తున్నాయి.
- భోజనంలో కేవలం రెండు చికెన్ ముక్కలు మాత్రమే వేసి ఎక్కువగా గ్రేవీ వేస్తున్నారు.
- రుచిలేని కూరలు.. అదీ తక్కువ పరిమాణంలో వేస్తున్నారు.
- వారానికి ఆరు గుడ్లు(ఎగ్స్) ఇవ్వకపోగా మూడు, నాలుగు గుడ్లతో సరిపెడుతున్నారు.
- రోజువారీ పండ్లు ఇవ్వడం లేదు.
- కొన్నిచోట్ల గడువు తేదీ (ఎక్స్‌పైరీ డేట్) దాటినా పాల ప్యాకెట్లు వాడుతున్నారు.
- మెనూ, పరిమాణ బోర్డులు ప్రదర్శించడంలేదు.
- మెనూ ప్రకారం ఆహారం అందించడంలేదు.
- వంటశాల, స్టోర్ రూమ్‌లలో శుభ్రతలేదు.
- సాంబారు తయారీకి కందిపప్పు బదులు శనగపప్పు వాడుతున్నారు.
- రిజిస్టర్లు (స్టాక్, క్యాష్ మొదలైనవి) సరిగా నిర్వహించడంలేదు.



MAHATMA JYOTHIBAPHULE ANDHRA PRADESH BACKWARD CLASSES WELFARE RESIDENTIAL EDUCATIONAL INSTITUTIONS SOCIETY (MJPAPBCWREIS)

D.No.12-169/1, Life Style Apartment, 3rd Floor (1&2), Revenue Ward No.12, Kunchanapalli, Thadepalli, Guntur District-522501, Phone : 08645-297293.

MEMO

Rc.No. 20/AS/2026, Dated:26.02.2026.

Sub:- MJPAPBCWREIS, THADEPALLI – Visit reports of the A.P. State Food Commission members – Conducted review meeting – Common instructions to all the Principals of MJPAPBCWR Institutions for strict compliance – Regarding.

Ref:- Notes for Review Meeting on 20.02.2026 at 02.00 PM of the A.P. State Food Commission.

*** *** ***

The followings are the observations made by the A.P. State Food Commission members.

1. Store rooms were checked and found unorganised.
2. Watery chutney in breakfast is found.
3. Only 2 or 3 chicken pieces are given to the students with more gravy.
4. Curries are tasteless and giving in small quantities.
5. In some schools, eggs are giving in 3 or 4 times in a week instead of 6 eggs.
6. Daily fruit is not giving.
7. Rice is not cooked properly.
8. Rat droppings are coming in cooked rice.
9. Hairs are appearing in cooked food.
10. Idlies are not properly cooked.
11. When enquire about removing starch from cooked rice, the cooks are replying that they removing the starch while cooking the rice.
12. It is observed that in some institutions, milk packets are appeared even though expiry date is crossed.
13. Menu and quantity boards were not displayed.
14. The Menu prescribed by the Government was not followed.
15. Kitchen and store room hygiene condition was found to be very poor.
16. It was found that Bengal gram is being utilized for preparation of Sambar instead of Redgramdal.
17. Registers (especially stock, cash etc.) are not maintained up to date.

Contd.........2.

Circulation to Dy. Warden, Food committee, teachers, cooking staff.

26 Feb.26

స్టేట్ ఫుడ్ కమిషన్ ప్రస్తావించిన లోపాలపై బీసీ గురుకులాల కార్యదర్శి మాధవీలత ప్రిన్సిపల్స్‌కు జారీ చేసిన ఉత్తర్వులు

సాక్షి SAKSHI.COM
సాక్షి టీవీ ప్రసారాలను నిలిపివేయడం..
చట్టరీత్యా నేరం...
సాక్షి టీవీ ప్రసారాలు మీ హక్కు..
ప్రసారాలను అడ్డుకోవడం చట్టవిరుద్ధం...
ప్రజల కోసమే మా పోరాటం ప్రజా గొంతుకై నినదిస్తాం
వార్తల వెనుక వాస్తవాలు తెలియాలంటే
సాక్షి టీవీ చూడండి
సాక్షి టీవీ ప్రసారాల కోసం...
మీ స్థానిక కేబుల్ ఆపరేటర్‌ను వెంటనే సంప్రదించండి.
డీటీహెచ్‌లో సాక్షి ప్రసారాల కోసం: 1456 | 2449 | airtel 907 | SUN 184
ఇంటర్నెట్‌లో సాక్షి ప్రసారాల కోసం: youtube.com/SakshiNews | Jio Fiber | Xstream
సత్యమేవ జయతే

దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం

సాక్షి, అమరావతి: దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం పథకాన్ని ప్రభుత్వం వర్తింపజేసింది. కనీసం 40 శాతం దివ్యాంగులు అని సర్టిఫికెట్ ఉన్నవారికి ఈ పథకం వర్తించనుంది. దివ్యాంగులకు ఎస్కార్ట్‌గా ఉన్న ఒక వ్యక్తికి బస్సు చార్జీల్లో 50 శాతం రాయితీ ఇస్తారు. మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమలు చేస్తున్న పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఈ పథకం వర్తిస్తుంది. ఈ మేరకు ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

ఆ భూములు శారద పీఠానికే...

జలమండలికి కేటాయింపులు రద్దు

సాక్షి, హైదరాబాద్: కోకాపేటలో శారద పీఠానికి కేటాయించిన భూమిని ఆ పీఠానికే కొనసాగించాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. శారద పీఠం భూములు జల మండలికి కేటాయించిన నేపథ్యంలో అక్కడ సాగుతున్న నిర్మాణ పనుల విషయాలను పీఠం ప్రతినిధులు సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. ఈ అంశంపై శనివారం సచివాలయంలో సీఎం ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కోకాపేట భూముల్లో పీఠం ఆధ్వర్యంలో వివిధ నిర్మాణాల తాజా స్థితిని సీఎం అడిగి తెలుసుకున్నారు. పీఠం భూములను జలమండలికి కేటాయించే సమయంలో నిర్మాణాల స్థితిని తెలియజేయకపోవడంపై సీఎం సంబంధిత అధికారులపై మండిపడ్డారు. జల మండలికి కేటాయింపులు రద్దు చేసి శారద పీఠానికే ఆ భూములు కొనసాగించాలని ఆదేశించారు. మంత్రి శ్రీధర్‌బాబును కలిసి నిర్మాణాలు, ఇతర పరిస్థితులను వివరించాలని శారద పీఠం ప్రతినిధులకు సీఎం సూచించారు.

సీట్లన్నీ భర్తీ అయ్యే వరకు కౌన్సెలింగ్ నిర్వహించాలి

ఏపీ ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్

సాక్షి, అమరావతి: మెడికల్ పీజీ సీట్లు మొత్తం భర్తీ అయ్యే వరకు స్పెషల్ స్ట్రే రౌండ్ కౌన్సెలింగ్‌లు నిర్వహించాలని ఏపీ ప్రైవేట్ మెడికల్, డెంటల్ కాలేజీల మేనేజ్‌మెంట్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఈమేరకు శనివారం వైద్య శాఖ కార్యదర్శి, ఆరోగ్య విశ్వవిద్యాలయం వీసీ, రిజిస్ట్రార్లకు లేఖలు రాశారు. మేనేజ్‌మెంట్ కోటా సీట్ల కోసం నిర్వహించిన స్ట్రే రౌండ్ కౌన్సెలింగ్ ముగిశాక ప్రైవేట్ మెడికల్ కాలేజీల్లో 33 క్లినికల్ సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. క్లినికల్ సీట్లతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ కాలేజీల్లో పెద్దసంఖ్యలో ప్రీ, పారా క్లినికల్ సీట్లు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. నేషనల్ మెడికల్ కమిషన్ నంద్యాలలోని శాంతిరామ్ మెడికల్ కాలేజీలో 2025–26 విద్యా సంవత్సరానికి గానూ అదనంగా 11 పీజీ క్లినికల్ సీట్లకు అనుమతి ఇచ్చిందన్నారు. ఈ సీట్లు ఖాళీగా ఉండడంతో 2025–26 విద్యా సంవత్సరానికి పీజీ మెడికల్ కోర్సుల్లో చేరడానికి కౌన్సెలింగ్ తేదీని వచ్చేనెల 20 వరకు పొడిగించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సీనియారిటీ ఉన్నా.. పీఎస్ హెచ్‌ఎంలుగానే!

- 4,800 స్కూల్ అసిస్టెంట్ల కేడర్‌ను మార్చేసిన ప్రభుత్వం
- ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాల్లో గందరగోళం
- అభ్యంతరం వ్యక్తం చేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు

సాక్షి, అమరావతి: ఉపాధ్యాయుల పదోన్నతులు, సీనియారిటీ జాబితాల్లో పీఎస్ హెచ్ఎంలుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్ల కేడర్ పూర్తిగా మారిపోయింది. గతేడాది బదిలీల్లో బలవంతంగా మోడల్ ప్రైమరీ స్కూళ్లకు హెచ్ఎంలుగా పంపిన ప్రభుత్వం.. ఈ ఏడాది చేపట్టే బదిలీల్లో వీరిని తిరిగి స్కూల్ అసిస్టెంట్ సీనియారిటీగా పరిగణిస్తారని ఆశించినా నిరాశే ఎదురైంది. వారిని కేవలం పీఎస్ హెచ్ఎంలుగానే పరిగణించినట్టు తేలింది. ఉపాధ్యాయుల సీనియారిటీ జాబితాలను టీచర్ ఇన్ఫర్మేషన్ సిస్టంలోని వివరాల మేరకు జిల్లా విద్యాశాఖ అధికారులు శనివారం విడుదల చేశారు. వీటిపై రెండు రోజుల్లో అభ్యంతరాలు తెలియజేయాలని కోరారు. కానీ.. స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తూ సర్దుబాటులో భాగంగా పీఎస్ హెచ్ఎంలుగా వెళ్లిన స్కూల్ అసిస్టెంట్లకు సీనియార్టీ జాబితాలో తీరని అన్యాయం జరిగినట్టు తెలుస్తోంది. గతంలో వీరందరినీ యూడైస్‌లో ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంలుగా మార్చగా, తీవ్ర వ్యతిరేకత రావడంతో వీరి హోదాను పీఎస్ హెచ్ఎం/ఎస్ఏగా మార్చారు. కానీ.. ప్రస్తుతం విడుదల చేసిన సీనియార్టీ జాబితాలో వీరిని యథావిధిగా పీఎస్ హెచ్ఎంలుగానే పేర్కొన్నారు. అంటే మే నెలలో చేపట్టే బదిలీల్లో వీరిని తిరిగి ప్రాథమిక పాఠశాలలకే పరిమితం చేయనున్నట్టు తెలుస్తోంది. కేవలం సర్దుబాటు కోసం బలవంతంగా పీఎస్ హెచ్ఎంలుగా వచ్చిన దాదాపు 4,800 మంది స్కూల్ అసిస్టెంట్ల సీనియార్టీని వారి సబ్జెక్టుల జాబితాలో చూపించకుండా పీఎస్ హెచ్ఎం జాబితాలో చూపించడంపై ఆందోళన వ్యక్తమవుతోంది.

కేడర్ మార్పుపై తీవ్ర అభ్యంతరం

గతేడాది రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా మోడల్ ప్రైమరీ స్కూల్ విధానాన్ని ప్రవేశపెట్టింది. తరగతికి ఒక ఉపాధ్యాయుడంటూ గొప్పలు చెప్పుకుంది. ఈ క్రమంలో సబ్జెక్టు టీచర్లు అయిన స్కూల్ అసిస్టెంట్లను హైస్కూళ్లగా మిగులు చూపి వారికి ఇష్టం లేకున్నా ఎంపీఎస్‌లకు హెచ్ఎంలుగా పంపింది. తర్వాత జరిగే బదిలీల్లో స్కూల్ అసిస్టెంట్లుగా అవకాశం కల్పిస్తామని వారికి హామీ ఇచ్చింది. కానీ ప్రస్తుత సీనియారిటీ జాబితాల్లో మాత్రం పీఎస్ హెచ్ఎంలుగానే చూపించారు. స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న తమను పీఎస్ హెచ్ఎంలుగా ఏ ప్రాతిపదికన చూపుతారని ప్రశ్నిస్తున్నారు. సర్దుబాటుపై వచ్చిన తమని మాతృ పోస్టులోకి పంపే విధంగా రాష్ట్ర విద్యాశాఖ చర్యలు చేపట్టకపోగా సీనియార్టీ జాబితాలో కూడా తమ హోదాకు అన్యాయం చేయడంపై మండిపడుతున్నారు. వెంటనే తమను బదిలీల కంటే ముందు తమ సబ్జెక్టు ఖాళీల్లోకి సర్దుబాటు చేయాలని డిమాండ్ చేస్తున్నారు. కానీ.. పాఠశాల విద్యాశాఖ ఇవేమీ పట్టించుకోకుండా సీనియార్టీ జాబితాలను విడుదల చేయడంపై అభ్యంతరం చెబుతున్నారు. ఎస్ఏ స్థాయిలోని తమను ఎస్జీటీలతో సమానంగా పనిచేయాలంటూ ఆదేశించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వీరంతా న్యాయపరమైన పోరాటానికి సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. బీఈడీ అర్హత ఉన్నవారిని ఎస్జీటీ పోస్టుకు పరీక్ష రాసేందుకు కూడా నిరాకరించిన ప్రభుత్వం.. ఇక్కడ ఎందుకు విస్మరిస్తోందని ప్రశ్నిస్తున్నారు.

సబ్జెక్టు సీనియారిటీ జాబితాలో పేర్లు చేర్చండి: ఏపీపీఎస్ హెచ్ఎం అసోసియేషన్

జిల్లా స్థాయిలో విడుదల చేసిన ఉపాధ్యాయుల సీనియార్టీ జాబితాలో పీఎస్ హెచ్ఎంలుగా ఉన్న స్కూల్ అసిస్టెంట్లను వారి సబ్జెక్టుల సీనియార్టీ జాబితాలో చేర్చాలని ఏపీ పీఎస్ హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. తక్షణం సీనియార్టీ జాబితాను సవరించాలని, దీనిపై ప్రతి జిల్లాలోని అసోసియేషన్ ప్రతినిధులు డీఈవోలకు అభ్యంతరాల లేఖను ఇవ్వాలని పిలుపునిచ్చారు. సీనియార్టీ జాబితాలో పీఎస్ హెచ్ఎం/ఎస్ఏ హోదా కనిపించలేదని, దీనిపై నిరసన గళం వినిపించాలని ఆయన పిలుపునిచ్చారు.

మన భాష.. మన ఉనికి

- ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు
- అమలాపురంలో ప్రపంచ తెలుగు మహాసభలు ప్రారంభం
- మండలి చైర్మన్ మోషేన్‌రాజు సహా పలువురు ప్రముఖులు హాజరు

ప్రపంచ తెలుగు మహాసభల్లో ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు తదితరులు

సాక్షి, అమలాపురం: 'మన భాష.. మన ఉనికిని, మన అస్తిత్వాన్ని ప్రతిబింబిస్తుంది. అటువంటి అమ్మ భాష తెలుగుకు వెలుగులు తేవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది' అని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. మూడో ప్రపంచ తెలుగు మహాసభలు శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో ప్రారంభమయ్యాయి. ఈ సభలో హరిబాబు మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఎక్కడెక్కడో ఉన్న తెలుగువారు భాషను కాపాడుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారని చెప్పారు. శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్‌రాజు మాట్లాడుతూ.. తెలుగు కేవలం ఒక సంభాషణ మార్గం మాత్రమే కాదని, అది మన ఆత్మగౌరవమన్నారు. తెలుగు మహాసభల సందర్భంగా నిర్వహించిన సాహితీ చర్చలు, కవి సమ్మేళనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. తెలుగు భాష పట్ల పిల్లల్లో ఆసక్తి, మక్కువ పెంపొందించాలనే లక్ష్యంతో వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో గెలిచినవారికి బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, ఎంపీ గొల్ల బాబూరావు, ప్రముఖ ప్రవచనకర్తలు చాగంటి కోటేశ్వరరావు, గరికపాటి నరసింహారావు, బీజేపీ జాతీయ నేత రాంమాధవ్, మాజీ ఎంపీ తులసిరెడ్డి, సినీ నటుడు, కవి తనికెళ్ల భరణి, ఎమ్మెల్సీలు సూర్యనారాయణరావు, పేరాబత్తుల రాజశేఖర్, సోము వీర్రాజు, బొర్రా గోపీమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఇరాన్, ఇజ్రాయెల్‌లో చిక్కుకున్న తెలుగువారు

గోల్కొండ: ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ చేస్తున్న దాడుల్లో భారతీయులు అక్కడ చిక్కుకున్నారు. గల్ఫ్ దేశాల్లో కూడా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇరాన్‌లో 50 వేల మంది భారతీయులు ఉండగా, ఇజ్రాయెల్‌లో 10 వేల మంది ఉన్నారు. యుద్ధం నేపథ్యంలో తెలుగు విద్యార్థులు చిక్కుకోవడం ఆందోళన కలిగిస్తోంది. తమ ను క్షేమంగా రప్పించాలంటూ ఓ తెలుగు విద్యార్థి మొర పెట్టుకుంటున్నాడు.

ఇరాన్, ఇజ్రాయిల్‌లో జాగ్రత్తగా ఉండండి

- సహాయం కోసం +91 8500027678 హెల్ప్‌లైన్ నంబర్‌లో సంప్రదించాలి
- ప్రవాసాంధ్రులకు ఏపీ ఎన్ఆర్టీఎస్ విజ్ఞప్తి

సాక్షి, అమరావతి: ఇరాన్‌పై అమెరికా యుద్ధం ప్రారంభించిన నేపథ్యంలో ఇరాన్, ఇజ్రాయిల్‌తోపాటు, సౌదీ అరేబియాల్లో ఉన్న ప్రవాసాంధ్రులు జాగ్రత్తగా ఉండాలని ఏపీ ఎన్ఆర్టీఎస్ సూచించింది. ఇజ్రాయిల్, ఇరాన్‌లో ఉన్న భారతీయులు సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లడంతో పాటు ఆయా దేశాలు జారీచేసిన సూచనలను తప్పకుండా పాటించాల్సిందిగా భారత విదేశాంగ శాఖ సూచించింది. తదుపరి నోటీసు వచ్చేవరకు అనవసర ప్రయాణాలను రద్దుచేసుకోవాలని కోరింది. ఇజ్రాయెల్‌లోని భారత రాయబార కార్యాలయం, టెల్ అవీవ్-24×7 హెల్ప్‌లైన్: +972-54-7520711.. ఇరాన్‌లోని +989128109 115, +989128109109, +989128109102, +9899321793 59 నంబర్లలో సంప్రదించాలని కోరింది. యుద్ధం విస్తరిస్తున్నందున పశ్చిమాసియాలోని ప్రవాసాంధ్రులు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని చెప్పింది. భారత ఎంబసీతో ఏపీ ఎన్ఆర్టీఎస్ సంప్రదింపులు జరుపుతుందని, అత్యవసరమైతే హెల్ప్‌లైన్ నంబర్ +91 8500027678ను సంప్రదించాలని ఎన్ఆర్ఐ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Jagati Publications Limited, Sakshi Press, Sy.No. 766/2, Ankireddypalem Village, Guntur Rural, Guntur District. A.P., **EDITOR: Dhananjaya Reddy Rakkasi,** (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801.
Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

జోడీ రిపీట్

సక్సెస్ రిపీట్

వెండితెరపై ఓ హీరో, హీరోయిన్ మధ్య కెమిస్ట్రీ కుదిరి, ఆ సినిమా హిట్ కూడా అయితే అప్పుడు 'హిట్ పెయిర్' అనిపించుకుంటారు. ఆ హిట్ పెయిర్ కాంబినేషన్‌కి ఓ స్పెషల్ క్రేజ్ ఉంటుంది. అలాంటి ప్రత్యేకమైన గుర్తింపు ఉన్న కొన్ని జోడీలు రిపీట్ అవుతున్నాయి. తొలిసారి జోడీగా నటించి, సక్సెస్ సాధించిన ఈ జంటకు సక్సెస్ రిపీట్ కావడం ఖాయం అనే అంచనాలున్నాయి. ఇక... రిపీట్ అవుతున్న జోడీల గురించి తెలుసుకుందాం.

● చిరంజీవి ● నాగార్జున ● విజయ్ దేవరకొండ ● టబు ● త్రిష ● శర్వానంద్ ● అనుపమ పరమేశ్వరన్ ● రష్మిక మందన్నా ● శ్రీవిష్ణు ● ఆనంద్ దేవరకొండ

● **రెండోసారి...**

ఈ మధ్య చిరంజీవి హీరోగా నటించిన చిత్రాల్లో 'విశ్వంభర' మూవీ ఒకటి. 'బింబిసార' మూవీ ఫేమ్ వశిష్ట దర్శకత్వం వహించారు. త్రిష మెయిన్ హీరోయిన్‌గా, ఆషికా రంగనాథ్ సెకండ్ హీరోయిన్‌గా నటించారు. చిరంజీవి, త్రిష కాంబినేషన్‌లో వచ్చిన తొలి చిత్రం 'స్టాలిన్'. ఏఆర్ మురుగదాస్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2006 సెప్టెంబరు 20న విడుదలై, హిట్‌గా నిలిచింది. ఆ చిత్రం తర్వాత వీరి కాంబోలో మరో సినిమా రాలేదు. దాదాపు 20 ఏళ్ల తర్వాత వీరి జోడీ 'విశ్వంభర' సినిమాతో రిపీట్ అవుతోంది. 'స్టాలిన్' సినిమాతో ప్రేక్షకులను అలరించిన చిరంజీవి–త్రిష జోడీ 'విశ్వంభర'తో రెండోసారి అలరించనుంది. సోషియో ఫ్యాంటసీ అడ్వెంచరస్ ఫిల్మ్‌గా ఈ మూవీ రూపొందింది. విక్రమ్ రెడ్డి సమర్పణలో యూవీ క్రియేషన్స్‌పై వంశీకృష్ణా రెడ్డి, ప్రమోద్ ఉప్పలపాటి తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఈ చిత్రాన్ని నిర్మించారు. చిరంజీవి పుట్టినరోజుని పురస్కరించుకుని 2025 ఆగస్టు 22న విడుదల చేసిన 'విశ్వంభర' సినిమా గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. ఈ సినిమా 2025 సంక్రాంతి కానుకగా జనవరి 10న విడుదల కావాల్సి ఉండగా వాయిదా పడింది. ఈ వేసవిలో సినిమాని రిలీజ్ చేయనున్నట్లు మేకర్స్ ప్రకటించారు. ''వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ పనుల వల్ల సినిమా విడుదల ఆలస్యం అయింది. చందమామ కథలా సాగిపోయే టటువంటి అద్భుతమైన కథ 'విశ్వంభర'. ముఖ్యంగా చిన్నపిల్లలకు, మరీ ముఖ్యంగా పెద్ద వాళ్లలో ఉండే చిన్న పిల్లలను సైతం ఇది అలరిస్తుంది... వినోదపరుస్తుంది. ఈ వేసవికి ఈ సినిమా మీ ముందు ఉంటుంది. నాది భరోసా'' అని చిరంజీవి పేర్కొన్న సంగతి తెలిసిందే.

● **వందో చిత్రంలో...**

హీరో నాగార్జున, హీరోయిన్ టబు జోడీకి ప్రేక్షకుల్లో ప్రత్యేకమైన క్రేజ్ ఉంది. వీరి పేరు చెప్పగానే 'నిన్నే పెళ్లాడతా' సినిమా గుర్తొస్తుంది. కృష్ణవంశీ దర్శకత్వం వహించిన 'నిన్నే పెళ్లాడతా' సినిమాలో మొదటిసారి నటించారు నాగార్జున–టబు. 1996 అక్టోబరు 4న రిలీజైన ఈ చిత్రం సూపర్‌హిట్‌గా నిలిచింది. ఈ మూవీలో తమదైన నటనతో ఆడియన్స్‌ని ఆకట్టుకున్నారు నాగార్జున–టబు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. ఆ తర్వాత నాగార్జున–టబు కలిసి నటించిన చిత్రం 'ఆవిడా మా ఆవిడే'. ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వం వహించిన ఈ సినిమా 1998 జనవరి 14న విడుదలైంది. ఈ చిత్రంలోనూ మరోసారి సందడి చేశారు. ఆ తర్వాత వీరిద్దరూ జోడీగా నటించలేదు. కానీ, 'సిసింద్రి' (1995) సినిమాలో మాత్రం 'ఆటాడుకుందాం రా అందగాడా...' అంటూ సాగే స్పెషల్ సాంగ్‌లో సందడి చేశారు. దాదాపు 28 ఏళ్ల తర్వాత నాగార్జున–టబు ముచ్చటగా మూడోసారి నటిస్తున్నారు. నాగార్జున కెరీర్‌లో 100వ సినిమాగా రూపొందుతోన్న చిత్రం 'కింగ్ 100' (వర్కింగ్ టైటిల్). ఈ మూవీకి తమిళ డైరెక్టర్ కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. అన్నపూర్ణ స్టూడియోస్‌పై అక్కినేని నాగార్జున ఈ సినిమాని నిర్మిస్తున్నారు. నాగార్జున కెరీర్‌లో మైలురాయిలాంటి ఈ చిత్రంలో మరోసారి ఆయనకి జోడీగా టబు నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ మైసూర్‌లో జరుగుతోంది.

● **మూడోసారి...**

హీరో విజయ్ దేవరకొండ, హీరోయిన్ రష్మికా మందన్నా జోడీకి పాన్ ఇండియా స్థాయిలో విపరీతమైన క్రేజ్ ఉంది. ఇప్పటికే 'గీత గోవిందం, డియర్ కామ్రేడ్' వంటి సినిమాల్లో జంటగా నటించిన వీరిద్దరూ కలిసి నటిస్తున్న తాజా చిత్రం 'రణబాలి'. విజయ్–రష్మిక కాంబినేషన్‌లో వచ్చిన తొలి చిత్రం 'గీత గోవిందం'. పరశురాం దర్శకత్వం వహించిన ఈ సినిమా 2018 ఆగస్టు 15న విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచింది. ఆ మూవీ తర్వాత వీరిద్దరూ జోడీగా నటించిన చిత్రం 'డియర్ కామ్రేడ్'. భరత్ కమ్మ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2019 జూలై 16న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ చిత్రం విడుదలైన దాదాపు ఏడేళ్లకు విజయ్–రష్మిక కలిసి నటిస్తున్న చిత్రం 'రణబాలి'. విజయ్ దేవరకొండతో 'టాక్సీవాలా' (2018) వంటి హిట్ మూవీ తెరకెక్కించిన రాహుల్ సంకృత్యాన్ 'రణబాలి'కి దర్శకత్వం వహిస్తున్నారు. గుల్షన్ కుమార్, భూషణ్ కుమార్, టీ సిరీస్ ఫిలింస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై. రవిశంకర్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమా వారి లైఫ్‌లో ప్రత్యేకంగా నిలవనుంది. ఎందుకంటే.. రీల్ లైఫ్‌లో జోడీగా నటించిన విజయ్ దేవరకొండ, రష్మికా మందన్నా రియల్ లైఫ్‌లో వైవాహిక బంధంలోకి అడుగుపెట్టడమే. ఫిబ్రవరి 26న వీరి వివాహం రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరిగిన సంగతి తెలిసిందే. పెళ్లి తర్వాత వీరి కాంబోలో రానున్న 'రణబాలి' మూవీపై ఇటు ఇండస్ట్రీలో, అటు ప్రేక్షకుల్లో ఫుల్ క్రేజ్ నెలకొంది. 19వ సెంచరీ నేపథ్యంలో 1854 నుంచి 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన వాస్తవ చారిత్రక ఘటనల ఆధారంగా పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపొందుతోన్న ఈ మూవీలో విజయ్ రణబాలిగా, రష్మిక జయమ్మ పాత్రల్లో కనిపించనున్నారు. ఈ సినిమా సెప్టెంబరు 11న రిలీజ్ కానుంది.

● హర్ష్ రోషన్

● **సెకండ్ టైమ్**

హీరో శర్వానంద్, హీరోయిన్ అనుపమా పరమేశ్వరన్‌లది హిట్ జోడీ. 'శతమానం భవతి' మూవీలో ఫస్ట్ టైమ్ జోడీగా నటించిన ఈ జంట సెకండ్ టైమ్ 'భోగి' సినిమాలో నటిస్తున్నారు. ఈ చిత్రానికి సంపత్ నంది దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీలో అనుపమా పరమేశ్వరన్ హీరోయిన్‌గా, డింపుల్ హయతి కీలక పాత్రలో నటిస్తున్నారు. లక్ష్మీ రాధామోహన్ సమర్పణలో శ్రీ సత్యసాయి ఆర్ట్స్‌పై కేకే రాధామోహన్ నిర్మిస్తున్నారు. పాన్ ఇండియా ప్రాజెక్ట్‌గా రూపొందుతోన్న ఈ సినిమాలో తొమ్మిదేళ్ల తర్వాత మరోసారి జోడీగా నటిస్తున్నారు శర్వానంద్–అనుపమ. వీరిద్దరూ ఫస్ట్ టైమ్ నటించిన చిత్రం 'శతమానం భవతి'. సతీష్ వేగేశ్న దర్శకత్వంలో 'దిల్' రాజు నిర్మించిన ఈ మూవీ 2017 సంక్రాంతి కానుకగా జనవరి 14న రిలీజై బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ మూవీలో క్యూట్ జోడీగా ఆకట్టుకున్నారు శర్వా, అనుపమ. ఈసారి పీరియాడిక్ యాక్షన్ డ్రామాగా రూపొందుతోన్న 'భోగి'లో నటిస్తున్నారు.1960లో ఉత్తర తెలంగాణ–మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతంలో జరిగిన వాస్తవ ఘటనల నేపథ్యంలో ఈ సినిమా రూపొందుతోంది. ఈ మూవీ తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో ఆగస్టు 28న విడుదల కానుంది.

● **ఈసారి భయపెడతారు**

'సామజ వరగమన' సినిమాతో ప్రేక్షకులకు కడుపుబ్బా వినోదాలు పంచారు హీరో శ్రీవిష్ణు, హీరోయిన్ రెబా మోనికా జాన్. వీరిద్దరూ తొలిసారి కలిసి నటించిన చిత్రం 'సామజవరగమన'. రామ్ అబ్బరాజు దర్శకత్వం వహించిన ఈ చిత్రం 2023 జూన్ 29న విడుదలై, థియేటర్లలో నవ్వుల జల్లులు కురిపించింది. 'సామజవరగమన' వంటి హిట్ మూవీ తర్వాత శ్రీవిష్ణు, రెబా మోనికా జాన్ నటించిన సెకండ్ మూవీ 'మృత్యుంజయ్'. హుస్సేన్ షా కిరణ్ దర్శకత్వం వహించారు. రమ్య గుణ్ణం సమర్పణలో సందీప్ గుణ్ణం, వినయ్ చిలకపాటి నిర్మించారు. ఈ మూవీ కోసం రెండోసారి జోడీ కట్టారు శ్రీవిష్ణు–రెబా. తొలి చిత్రంలో ప్రేక్షకులకు నవ్వులు పంచిన ఈ జంట 'మృత్యుంజయ్'లో మాత్రం భయపెట్టనున్నారు. పూర్తి స్థాయి ఇన్వెస్టిగేటివ్ థ్రిల్లర్‌గా ఈ సినిమా రూపొందింది. 'సాంగ్స్, కామెడీ లేకుండా హానెస్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన చిత్రం 'మృత్యుంజయ్'. ఈ చిత్రం చాలా కొత్తగా ఉంటుంది. నా నటన కూడా సరికొత్తగా ఉంటుంది'' అంటూ ఇటీవల శ్రీ విష్ణు తెలిపారు. ఈ సినిమా ఫిబ్రవరి 27న విడుదల కావాల్సి ఉంది. అయితే అదే రోజు శ్రీవిష్ణు హీరోగా నటించిన 'విష్ణు విన్యాసం' మూవీ రిలీజ్ అవుతుండటంతో ఈ నెల 6కి ఈ మూవీ రిలీజ్‌ని వాయిదా వేశారు.

● **బేబీ హిట్‌తో...**

'బేబీ' మూవీతో ఓవర్‌నైట్ స్టార్స్ అయిపోయారు హీరో ఆనంద్ దేవరకొండ, హీరోయిన్ వైష్ణవీ చైతన్య. వారిద్దరూ కలిసి నటించిన మొదటి సినిమా 'బేబీ'. సాయి రాజేశ్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 2023 జూలై 14న విడుదలై కల్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ప్రత్యేకించి వీరి జోడీపై యూత్‌లో విపరీతమైన క్రేజ్ నెలకొంది. 'బేబీ'తో హిట్ పెయిర్ అనిపించుకున్న ఆనంద్– వైష్ణవి జంటగా నటిస్తున్న రెండో సినిమా 'ఎపిక్'. '90స్' (ఎ మిడిల్ క్లాస్ బయోపిక్) వెబ్ సిరీస్ ఫేమ్ ఆదిత్య హాసన్ దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. కాగా ఎపిక్– ఫస్ట్ సెమిస్టర్ పేరుతో రిలీజ్ చేసిన ఈ మూవీ గ్లింప్స్‌కి అద్భుతమైన స్పందన వచ్చింది. 'శేఖర్ కమ్ముల సినిమాల్లో హీరోలాంటి అబ్బాయికి... సందీప్ రెడ్డి వంగా సినిమాల్లో హీరో లాంటి అమ్మాయికి మధ్య జరిగే ప్రేమకథ' అంటూ ఆనంద్ దేవరకొండ చెప్పిన డైలాగ్ సినిమాపై ఆసక్తి రేకెత్తించేలా ఉంది. 'బేబీ' మూవీతో సూపర్‌హిట్ జోడీ అనిపించుకున్న ఆనంద్–వైష్ణవి కలిసి నటిస్తున్న 'ఎపిక్' మూవీపై మంచి క్రేజ్ నెలకొంది.

● **రెండోసారి...**

'కోర్ట్' సినిమాతో హిట్ జోడీగా పేరు తెచ్చుకున్నారు హర్ష్ రోషన్, శ్రీదేవీ అపల్లా. ఈ ఇద్దరూ పరిచయమైన తొలి చిత్రం 'కోర్ట్'. ఇప్పుడు రెండోసారి జంటగా నటించిన చిత్రం 'బ్యాండ్ మేళం'. ప్రియదర్శి, శివాజీ, రోషన్, శ్రీదేవి ముఖ్య పాత్రల్లో నటించిన చిత్రం 'కోర్ట్'. రామ్ జగదీష్ దర్శకత్వం వహించారు. నాని వాల్ పోస్టర్ సినిమా సమర్పణలో ప్రశాంతి తిపిర్నేని నిర్మించిన ఈ సినిమా 2025 మార్చి 14న విడుదలై, సూపర్ హిట్‌గా నిలిచింది. ఈ సినిమాలో తొలిసారి జోడీగా నటించిన హర్ష్ రోషన్–శ్రీదేవి హిట్ పెయిర్‌గా నిలిచారు. సినిమా మంచి విజయం అందుకోవడంతో ఆడియన్స్‌లో వీరి జోడీకి ఫుల్ క్రేజ్ నెలకొంది. ఈ నేపథ్యంలో వీరు జంటగా నటించిన తాజా చిత్రం 'బ్యాండ్ మేళం'. సతీష్ జవ్వాజీ దర్శకత్వం వహించారు. మ్యాంగో మాస్ మీడియా సమర్పణలో కోన ఫిల్మ్ కార్పొరేషన్ బ్యానర్‌పై కావ్య, శ్రావ్య నిర్మించారు. ఈ సినిమా ఈ నెల 13న విడుదల కానుంది. ఇప్పటికే విడుదలైన ఈ మూవీ టీజర్, పాటలకు మంచి స్పందన వచ్చింది. లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రూపొందిన ఈ చిత్రంపై ఫుల్ బజ్ నెలకొంది.

– దేరంగుల జగన్ మోహన్

● వైష్ణవీ చైతన్య ● రెబా మోనికా ● శ్రీదేవి అపల్లా

ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్‌లోకి హోంబాలే ఫిల్మ్స్

'కేజీఎఫ్ చాప్టర్ 1, కేజీఎఫ్ చాప్టర్ 2, కాంతార, కాంతార చాప్టర్ 1, సలార్, మహావతార్ నరసింహ' వంటి భారీ చిత్రాలను హోంబాలే ఫిల్మ్స్ పతాకంపై నిర్మించారు విజయ్ కిరగందూర్. ఇప్పుడు ఈ సంస్థ ఓవర్సీస్ డిస్ట్రిబ్యూషన్‌లోకి అడుగుపెట్టింది. ఈ విషయాన్ని ఆ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ''మా ప్రయాణంలో ఇది ఒక కీలక అధ్యాయం. భారతీయ సినిమాను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తృతంగా ప్రేక్షకులకు చేరవేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ఈ నిర్ణయం తీసుకున్నాం. భాషలు, సంస్కృతులను దాటి ప్రేక్షకుల హృదయాలను తాకే భారీ చిత్రాలను నిర్మించిన అనుభవంతో అంతర్జాతీయ స్థాయిలో డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను విస్తరింపజేయాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. ఈ ప్రయత్నం కేవలం హోంబాలే ఫిల్మ్స్ సినిమాలకు మాత్రమే పరిమితం కాదు. భారతదేశంలోని ఇతర దర్శకులు, నిర్మాణ సంస్థలతో కలిసి పని చేసి, ప్రపంచంలోని ప్రతి మూలలో ఉన్న ప్రేక్షకులకు భారతీయ కథలను మరింత చేరువ చేయాలన్నదే ఈ కొత్త అడుగు వెనక ఉన్న ప్రధాన ఉద్దేశ్యం'' అని హోంబాలే ఫిల్మ్స్ ఓ ప్రకటనలో తెలిపింది.

బిజినెస్ రీల్

మహీంద్రా నుంచి సరికొత్త రోటావేటర్ సిరీస్

ముంబై: మహీంద్రా అండ్ మహీంద్రా వ్యవసాయ రంగ యంత్రీకరణకు సంబంధించి తాజాగా సరికొత్త రోటావేటర్ సిరీస్‌ని ఆవిష్కరించింది. ఇవి హెవీ డ్యూటీ మహావేటర్, మహావేటర్ హెచ్‌డీ కింద లభిస్తాయి. నాలుగు నుంచి తొమ్మిది అడుగుల వెడల్పు ఉంటాయి. ట్రాక్టర్లకు అమర్చే రోటావేటర్లను పంటలు వేసేందుకు అనువుగా నేలను సిద్ధం చేసేందుకు ఉపయోగిస్తారు. ఇక తేజ్–ఈ బ్రాండ్ కింద బ్లూటూత్ టెక్నాలజీని పొందుపర్చిన ఇంటెలిజెంట్ రోటావేటర్లను కూడా అందిస్తున్నట్లు సంస్థ తెలిపింది. వీటిని తెలంగాణలోని జహీరాబాద్, పంజాబ్‌లోని నాభా ప్లాంట్లలో తయారు చేస్తున్నట్లు వివరించింది.

రూ. 2వేల కోట్ల క్లెయిమ్‌ల సెటిల్మెంట్‌కి పాలసీబజార్ దన్ను

ముంబై: టర్మ్ ఇన్సూరెన్స్‌కి సంబంధించి 2018 నుంచి ఇప్పటివరకు మొత్తం 2,660 క్లెయిమ్స్‌వ్యాప్తంగా రూ. 2,069 కోట్ల సెటిల్మెంట్‌కి తోడ్పాటు అందించినట్లు పాలసీబజార్ వెల్లడించింది. అత్యధికంగా మహారాష్ట్రలో రూ. 332 కోట్ల విలువ చేసే 405 క్లెయిమ్స్ వచ్చినట్లు పీబీ ఫిన్‌టెక్ జాయింట్ గ్రూప్ సీఈవో సర్బ్‌వీర్ సింగ్ తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్ (రూ. 266 కోట్లు), ఢిల్లీ (రూ. 272 కోట్లు) తర్వాత స్థానాల్లో ఉన్నట్లు వివరించారు. దేశీయంగా మధ్యతరగతికి టర్మ్ ఇన్సూరెన్స్ అత్యంత కీలకమైన ఆర్థిక భద్రత సాధనంగా ఉంటోందని ఆయన పేర్కొన్నారు. అత్యధిక సంఖ్యలో క్లెయిమ్‌లు పాలసీని తీసుకున్న తొలి మూడేళ్లలోనే నమోదు కావడమనేది ఆయా కుటుంబాలకు టర్మ్ ఇన్సూరెన్స్‌తో సకాలంలో ఆర్థిక భరోసా దక్కడాన్ని సూచిస్తోందన్నారు.

నకిలీ విత్తనాలతో వ్యయ భారం

ముంబై: అనియంత్రిత మాధ్యమాల ద్వారా విక్రయించే నకిలీ హెర్బిసైడ్ టాలరెంట్ బీటీ (హెచ్‌టీబీటీ) పత్తి విత్తనాలతో దిగుబడులకు హామీ లభించక, రైతులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతున్నారని పంట సంరక్షణ ఉత్పత్తుల పరిశ్రమ పేర్కొంది. ఇలాంటి వాటి వల్ల వ్యయాల భారం పెరుగుతోందని, మొండి కలుపు మొక్కలు పెరిగే ప్రమాదం కూడా ఉందని, రాశి సీడ్స్ చైర్మన్ ఎం రామసామి తెలిపారు. వీటిని కట్టడి చేసేందుకు మరిన్ని కఠిన చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో కేవలం కలుపు మందులపై ఆధారపడకుండా సమగ్ర కలుపు నివారణ (ఐడబ్ల్యూఎం) విధానాలను పాటిస్తే స్థిరమైన దిగుబడులు పొందవచ్చని గోద్రెజ్ ఆగ్రోవెట్ క్రాప్ ప్రొటెక్షన్ బిజినెస్ సీఈఓ ఎన్.కె. రాజవేలు చెప్పారు.

వెర్టెక్స్ గ్రూప్ నుంచి ఏఐ ల్యాబ్

మూడేళ్లలో రూ. 100 కోట్ల ఇన్వెస్ట్‌మెంట్

న్యూఢిల్లీ: ఇంటెలిజెంట్ ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్ల కంపెనీ వెర్టెక్స్ గ్రూప్ రెస్పాన్సిబిల్ ఏఐ ల్యాబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. ఇందుకు అనుగుణంగా పరిశోధన, అభివృద్ధి(ఆర్అండ్‌డీ)పై మూడేళ్లలో రూ. 100 కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నట్లు వెల్లడించింది. గుర్గావ్‌లో ఏర్పాటు చేయనున్న కొత్త ల్యాబ్.. ప్రపంచవ్యాప్త విస్తరణ, డిజిటల్ వృద్ధి ప్రణాళికల(విజన్) వెర్టెక్స్ వ్యూహాలకు మద్దతివ్వనున్నట్లు పేర్కొంది. కంపెనీ ఇన్నోవేషన్ ఇంజిన్‌గా, విశ్వాసానికి, జవాబుదారీతనానికి కొత్త ప్రమాణాలు నెలకొల్పుతూ ఎంటర్‌ప్రైజ్ టెక్నాలజీలో సమ్మిళిత వృద్ధికి కీలకంగా నిలవనున్నట్లు వివరించింది. వెరసి బిజినెస్ నిర్వహణలో బాధ్యతాయుత, నైతికత, పారదర్శకతలను మిళితం చేయడంలో ఏఐ సహకరించనున్నట్లు వివరించింది.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

1-3-2026

విశాఖ	465–00
చిత్తూరు	513–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	458–00
విజయవాడ	500–00
రిటైల్ ధర (డజను)	72.00
హైదరాబాద్	450–00
వరంగల్	452–00
రిటైల్ ధర	5.10

ట్రావెల్‌కి హోలీ జోష్

70 శాతం పెరిగిన ఫ్లైట్, బస్ బుకింగ్స్

- ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకు అత్యధిక ప్రయాణాలు
- ఇక్సిగో, అభిబస్ నివేదికల్లో వెల్లడి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: హోలీ పండుగ నేపథ్యంలో ప్రయాణాలు ఊపందుకున్నాయి. కుటుంబాలతో కలిసి వేడుకలు జరుపుకొనేందుకు పెద్ద సంఖ్యలో ప్రజలు సొంతూళ్లకు బైల్దేరుతుండటంతో విమానాలు, బస్సులకు డిమాండ్ నెలకొంది. దేశీయంగా అగ్రగామి ఏఐ ఆధారిత ట్రావెల్ ప్లాట్‌ఫాం ఇక్సిగో ప్రకారం హోలీ పండుగ వారాంతానికి సంబంధించి ఫ్లయిట్ బుకింగ్స్ వార్షిక ప్రాతిపదికన 70–75 శాతం పెరిగాయి. ఇక ఇక్సిగోలో బస్సుల విభాగం అభిబస్‌లో అడ్వాన్స్ బుకింగ్స్ 70 శాతం పెరిగాయి. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలకి కూడా ఫ్లయిట్, బస్సు సర్వీసులకు భారీగా డిమాండ్ నెలకొంది. ఫ్లైట్ బుకింగ్స్‌లో 94 శాతం వృద్ధితో గోరఖ్‌పూర్ అగ్రస్థానంలో ఉండగా భోపాల్ (89 శాతం), కాన్పూర్ (86 శాతం), దర్భంగా (76 శాతం), వారణాసి (72 శాతం) తర్వాత స్థానాల్లో ఉన్నాయి. **వారం మధ్యలో హోలీ రావడంతో వారాంతం వరకు సెలబ్రేట్ చేసుకునేలా ప్రజలు** ట్రిప్‌లను ప్లాన్ చేసుకుంటున్నారని ఇక్సిగో సహ వ్యవస్థాపకుడు అలోక్ బాజ్‌పాయ్ తెలిపారు.

హైదరాబాద్ జోరు..

మెట్రో నగరాల విషయానికొస్తే 108 శాతం ఫ్లయిట్ బుకింగ్స్ వృద్ధితో హైదరాబాద్ రెండో స్థానంలో ఉంది. తొలి స్థానంలో అహ్మదాబాద్ (118 శాతం), మూడో స్థానంలో చెన్నై (101 శాతం) ఉన్నాయి. ఇక అత్యధిక డిమాండ్ నెలకొన్న రూట్లలోని రైళ్లలో చాంతాడంత వెయిటింగ్ లిస్టులు ఉండటంతో గమ్యస్థానాలను **చేరుకునేందుకు ట్రావెలర్లు బస్సులవైపు మళ్లుతున్నారు. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి విజయవాడ, బెంగళూరుకు అడ్వాన్స్ బుకింగ్స్ 70 శాతం పెరిగాయి. అటు బెంగళూరు–చెన్నై కారి**డార్‌లో 65 శాతం, ముంబై నుంచి పుణె, నాగ్‌పూర్ రూట్లలో 75 శాతం పెరిగాయి.

క్రికెట్ ఫీవర్ కూడా తోడు..

టీ20 క్రికెట్ వరల్డ్ కప్ సందడి కూడా ప్రయాణాలకు ఊతమిస్తోంది. కీలక మ్యాచ్‌లు జరిగే ప్రాంతాల్లో ఫ్లయిట్ సర్వీసులు, హోటళ్లకు డిమాండ్ గణనీయంగా పెరిగింది. హోమ్ షేరింగ్ కంపెనీ ఎయిర్‌బీఎన్‌బీ ప్రకారం మ్యాచ్‌లకు ఆతిథ్యమిచ్చే నగరాల్లో హోటళ్ల కోసం ఆన్‌లైన్ సెర్చ్‌లు రెండు రెట్లు పెరిగాయి. దేశంలోనే అతిపెద్ద స్టేడియం ఉన్న అహ్మదాబాద్‌లో మార్చి 7–10 మధ్య బస చేసేందుకు అనువైన హోటళ్ల కోసం సెర్చ్‌లు 170 శాతం ఎగిశాయి. అయితే, ఈ ధోరణి కీలక మెట్రో హబ్‌లకు మాత్రమే పరిమితం కాకుండా చిన్న, ద్వితీయ శ్రేణి పట్టణాల్లో కూడా కనిపించడం గమనార్హం. రాంచీలో సెర్చ్‌లు 120 శాతం, తిరువనంతపురంలో 110 శాతం, జైపూర్‌లో 70 శాతం ఎగిశాయి. కొన్ని ఆన్‌లైన్ పోర్టల్స్ ప్రకారం ఫిబ్రవరి–మార్చి మధ్య కాలంలో మ్యాచ్‌లకు ఆతిథ్యమిస్తున్న నగరాలకు ఎయిర్ ట్రావెల్ బుకింగ్స్ 25–30 శాతం పెరిగాయి. అదే విధంగా మ్యాచ్ లున్న రోజుల్లో హోటల్ సెర్చ్‌లు 20–25 శాతం వృద్ధి చెందాయి.

ట్రిప్‌ల పొడిగింపు..

ఆధ్యాత్మిక టూరిజం లేదా వేసవి సెలవులతో పోలిస్తే ఇలాంటి పర్యటనల వ్యవధి తక్కువే ఉంటుందని, కాకపోతే మ్యాచ్‌ల తర్వాత కూడా ట్రిప్ కొన్ని రోజుల పాటు పొడిగించుకునే అవకాశం ఉందని ఈజ్‌మైట్రిప్ సీఈవో రికాంత్ పిట్టీ తెలిపారు. స్థానిక సంస్కృతి, వంటకాల గురించి తెలుసుకునేందుకు, దగ్గర్లోని ప్రాంతాలను సందర్శించేందుకు పర్యాటకులు ఆసక్తి చూపుతుంటారని ఎయిర్‌బీఎన్‌బీ వర్గాలు తెలిపాయి. క్రికెట్ టూరిజానికి సంబంధించి ఎక్కువ శాతం పర్యాటకులు యువ ట్రావెలర్లే ఉంటున్నారని వివరించాయి.

నివేదికలో మరిన్ని అంశాలు..

➜ హోలీ సందర్భంగా హాలిడే స్పాట్స్‌కి వెళ్లే వారి సంఖ్య కూడా పెరిగింది. ఉదయ్‌పూర్‌కి ఫ్లయిట్ బుకింగ్స్ 94 శాతం పెరగ్గా, డెహ్రాడూన్ (90 శాతం), శ్రీనగర్ (85%), గోవా (81%) మిగతా స్థానాల్లో ఉన్నాయి.

➜ ఈసారి హోలీ పండుగ సందర్భంగా మహిళా ప్రయాణికులు కూడా గణనీయంగా పెరిగింది. అభిబస్ గణాంకాల ప్రకారం ఉమెన్ ప్యాసింజర్ల అడ్వాన్స్ బస్ బుకింగ్స్ 80 శాతం ఎగిశాయి. బస్సుల్లో బుక్ అయిన మొత్తం సీట్లలో 40 శాతం వాటా వారిదే ఉంది.

అదానీ గ్రీన్ ఎనర్జీకి నార్వేజస్ బ్యాంక్ బైబై

పోర్ట్‌ఫోలియోలో షేర్ల విక్రయం

న్యూఢిల్లీ: తమ పోర్ట్‌ఫోలియో నుంచి అదానీ గ్రీన్ ఎనర్జీ(ఏజీఈఎల్)ను తప్పించనున్నట్లు నార్వేకు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ నార్జెస్ బ్యాంక్ పేర్కొంది. ఆర్థిక అవకతవకలకు సంబంధించిన ఆరోపణల నేపథ్యంలో షేర్లను విక్రయించనున్నట్లు తెలియజేసింది. ఇలాంటి ఆరోపణలతోనే 2024 మే నెలలోనూ సంస్థ అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ షేర్లను వదిలించుకుంది. నార్జెస్ బ్యాంక్ 2020 జూలైలో తొలిసారి ఏజీఈఎల్ షేర్లను కొనుగోలు చేసింది. షేరుకి రూ. 341 ధరలో వీటిని సొంతం చేసుకోగా.. ప్రస్తుతం షేరు రూ. 944 వద్ద కదులుతోంది. కాగా.. గతంలోనూ నార్వేజియన్ వెల్త్ ఫండ్ వివిధ కారణాలతో దేశీ బ్లూచిప్స్ ఐటీసీ, ఎల్అండ్‌టీ, ఎన్‌హెచ్‌పీసీ, ఎన్‌టీపీసీ, వేదాంతాలను పోర్ట్‌ఫోలియో నుంచి తప్పించింది. మార్కెట్ గణాంకాల ప్రకారం 2025 ప్రారంభంనుంచి నార్జెస్ బ్యాంక్ 4.39 కోట్ల డాలర్ల విలువైన ఏజీఈఎల్ షేర్లను విక్రయించగా.. దేశీ మ్యూచువల్ ఫండ్స్ 50 కోట్ల డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేశాయి.

జియో ఫైనాన్షియల్ యాప్‌లో థర్డ్ పార్టీ ఉత్పత్తులు విక్రయం

ముంబై: జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ (జేఎఫ్ఎస్) ఇతర సంస్థల ఉత్పత్తులను కూడా విక్రయించే విధంగా తమ యాప్‌ను మార్కెట్‌ప్లేస్ తరహాలో విస్తరిస్తోంది. కృత్రిమ మేధ, మెషిన్ లెర్నింగ్‌లాంటి టెక్నాలజీలను పొందుపర్చడంతో వివిధ ఆర్థిక వ్యవహారాల నిర్వహణలో తగు సలహాలు, ఫైనాన్షియల్ స్కోర్ మొదలైనవి కూడా ఇవ్వనుంది. ఆర్థిక సేవల పంపిణీని సరికొత్తగా నిర్వచించేలా ఇలాంటి వినూత్న ఫీచర్లను యాప్‌లో జోడిస్తున్నట్లు జేఎఫ్ఎస్ ఎండీ హితేష్ సేథియా తెలిపారు. యూజర్లు తమ సందేహాలు, అవసరాలను టైప్ చేస్తే వారికి అనువైన ఆర్థిక సాధనాలు, క్రెడిట్ కార్డులు, వ్యక్తిగత రుణాలు మొదలైన వాటికి గురించి యాప్ సిఫార్సు చేస్తుంది. దాదాపు ఏడాదిగా నిర్వహిస్తున్న యాప్‌కి ప్రస్తుతం 2 కోట్ల మంది యూజర్లు ఉన్నట్లు వివరించారు. 50 క్రెడిట్ కార్డులు, 90 బీమా పథకాలను అందించేందుకు ఆయా సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకున్నట్లు చెప్పారు.

సిమ్ బైండింగ్‌పై ఆదేశాలు రాజ్యాంగ విరుద్ధం

కేంద్రానికి బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం లేఖ

న్యూఢిల్లీ: వాట్సాప్, సిగ్నల్, టెలిగ్రాంలాంటి యాప్ ఆధారిత కమ్యూనికేషన్ సర్వీసులు తప్పనిసరిగా యాక్టివ్ సిమ్‌కార్డుతో లింక్ అయి ఉండాల్సిందేనంటూ (సిమ్ బైండింగ్) కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇది టెలికమ్యూనికేషన్స్ చట్టాన్ని అతిక్రమించడమేనని, రాజ్యాంగవిరుద్ధమని టెలికం శాఖ కార్యదర్శి అమిత్ అగ్రవాల్‌కి ఫిబ్రవరి 23న రాసిన లేఖలో వ్యాఖ్యానించింది. దీని వెనుక గల అసలు కారణాలను తాము అర్థం చేసుకోగలమని, కాకపోతే నియంత్రణ సంస్థ జోక్యమనేది నిర్దిష్ట చట్టపరిధికి లోబడి ఉండాలని కోరుతున్నామని పేర్కొంది. మెటా, గూగుల్‌లాంటి టెక్ దిగ్గజాలన్నీ బ్రాడ్‌బ్యాండ్ ఇండియా ఫోరంలో సభ్యులుగా ఉన్నాయి. దేశ భద్రత రీత్యా సిమ్ బైండింగ్ నిబంధనలను మార్చే ప్రసక్తి లేదంటూ కేంద్ర టెలికం మంత్రి జ్యోతిరాదిత్య సింధియా స్పష్టం చేసిన నేపథ్యంలో బీఐఎఫ్ లేఖ ప్రాధాన్యం సంతరించుకుంది.

వర్ల్‌పూల్ నుంచి ప్రోటాన్ నెక్స్ రిఫ్రిజిరేటర్

న్యూఢిల్లీ: గృహోపకరణాల సంస్థ వర్ల్‌పూల్ ఇండియా కొత్తగా ప్రోటాన్ నెక్స్ శ్రేణిలో 3 డోర్ రిఫ్రిజిరేటర్లను ప్రవేశపెట్టింది. సంప్రదాయ 2 డోర్ మోడల్స్‌తో పోలిస్తే దీని లోపల కూలింగ్, ఉష్ణోగ్రతలు మరింత స్థిరంగా ఉంటాయని సంస్థ తెలిపింది. అలాగే పండ్లు, కూరగాయల కోసం 40 శాతం అదనంగా స్టోరేజ్ స్పేస్ ఉంటుందని వివరించింది. కన్వర్టిబిలిటీ, సిక్స్‌త్ సెన్స్ టెక్నాలజీ, ఓజోన్ రిఫ్రెష్ టెక్నాలజీ మొదలైన ప్రత్యేకతలు ఇందులో ఉంటాయని కంపెనీ తెలిపింది. ప్రోటాన్ నెక్స్ 3 డోర్ ఫ్రిజ్‌ల శ్రేణి ధర రూ. 27,500 నుంచి ప్రారంభమవుతుంది.

అడ్డా ఎడ్యుకేషన్‌తో యాక్సిస్ బ్యాంక్ జట్టు

ముంబై: ప్రైవేట్ రంగ యాక్సిస్ బ్యాంక్ తమ కమర్షియల్ బ్యాంకింగ్ గ్రూప్ (సీబీజీ) కార్యకలాపాలకి సంబంధించి రిలేషన్‌షిప్ మేనేజర్లను (ఆర్ఎం) తీర్చిదిద్దుకునేందుకు అడ్డా ఎడ్యుకేషన్‌తో జట్టు కట్టింది. హైర్–ట్రెయిన్–డిప్లాయ్ (హెచ్‌టీడీ) ప్రోగ్రాంను ఆవిష్కరించింది. చిన్న, మధ్య తరహా సంస్థల (ఎస్ఎంఈ) విభాగానికి అవసరమైన నైపుణ్యాలతో ఆర్ఎంలను తయారు చేసుకునేందుకు ఇది ఉపయోగపడనుంది. కొత్తగా నియమితులయ్యే వారికి హెచ్‌టీడీ మోడల్ కింద బాధ్యతలు చేపట్టిన మొదటి రోజునుంచే ఉద్యోగ విధులను నిర్వర్తించే నైపుణ్యాల్లో ప్రాక్టికల్ శిక్షణ అందిస్తారు.

ద్రవ్యలోటు 9.8 లక్షల కోట్లు

జనవరి చివరికి నమోదు

న్యూఢిల్లీ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యలోటు జనవరి చివరికి (10 నెలల్లో) రూ.9.8 లక్షల కోట్లకు చేరుకుంది. పూర్తి ఆర్థిక సంవత్సరం బడ్జెట్ అంచనాలో ఇది 63 శాతానికి సమానం. క్రితం ఆర్థిక సంవత్సరం జనవరి చివరికి ద్రవ్యలోటు బడ్జెట్ అంచనాల్లో 74.5 శాతంగా ఉండడం గమనార్హం. 2025–26 సంవత్సరం జీడీపీలో ద్రవ్యలోటు 4.4 శాతం (రూ.15.58 లక్షల కోట్లు)గా ఉంటుందన్నది బడ్జెట్ అంచనా. ఈ వివరాలను కంట్రోలర్ జనరల్ ఆఫ్ అకౌంట్స్ (సీజీఏ) ప్రకటించింది. జనవరి చివరికి ప్రభుత్వానికి రూ.27.08 లక్షల కోట్ల ఆదాయం వచ్చింది. ఇందులో రూ.20.94 లక్షల కోట్లు పన్ను ఆదాయం కాగా, పన్నేతర రూపంలో రూ.5.57 లక్షల కోట్లు, రుణేతర మార్గాల్లో రూ.57,129 కోట్ల ఆదాయం సమకూరింది.

ఏఐప్లస్ స్మార్ట్‌ఫోన్ నుంచి నోవాపాడ్స్

న్యూఢిల్లీ: ఏఐప్లస్ స్మార్ట్‌ఫోన్ సంస్థ తాజాగా ఏఐఓటీ విభాగంలోకి కార్యకలాపాలు విస్తరించింది. నోవాపాడ్స్, నోవావాచ్‌ని ప్రవేశపెట్టింది. ఇవి ఫిబ్రవరి 27 నుంచి ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంటాయి. నోవాపాడ్స్ ధర రూ. 699 నుంచి, నోవావాచ్ ధర రూ. 2,499 నుంచి ప్రారంభమవుతుంది. అలాగే కొత్త తరం స్మార్ట్‌ఫోన్లయిన పల్స్ 2, నోవా 2 సిరీస్‌ని కూడా కంపెనీ ప్రకటించింది. మార్చి 2న పల్స్ 2ని, ఆ తర్వాత నోవా 2 సిరీస్‌ని ఆవిష్కరించనున్నట్లు తెలిపింది. పల్స్ 2లో 50 ఎంపీ ఏఐ డ్యుయల్ కెమెరా, 8 ఎంపీ ఫ్రంట్ కెమెరా, 6000 ఎంఏహెచ్ బ్యాటరీ, ఆండ్రాయిడ్ 16 తదితర ఫీచర్లు ఉంటాయని పేర్కొంది.

తొలి 9 నెలల్లో ఎఫ్‌డీఐలు జూమ్

ఏప్రిల్–డిసెంబర్‌లో 47.87 బిలియన్ డాలర్లు

న్యూఢిల్లీ: ఈ ఆర్థిక సంవత్సరం(2025–26) తొలి 9 నెలల్లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐలు) 18 శాతం ఎగశాయి. వెరసి ఏప్రిల్–డిసెంబర్‌లో 47.87 బిలియన్ డాలర్లకు చేరాయి. వీటిలో యూఎస్ నుంచి పెట్టుబడులు రెట్టింపై 7.8 బిలియన్ డాలర్లను తాకాయి. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం 2024–25 ఇదే కాలంలో ఇవి 40.67 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక ఈ ఏడాది మూడో త్రైమాసికం(అక్టోబర్–డిసెంబర్)లో ఎఫ్‌డీఐలు 17 శాతం పుంజుకుని 12.69 బిలియన్ డాలర్లకు చేరాయి. కాగా.. తొలి 9 నెలల్లో ఈక్విటీ పెట్టుబడులు, ఇతర మూలధనం, రిటర్నులను తిరిగి ఇన్వెస్ట్‌చేయడం తదితరాలు 17 శాతంపైగా బలపడి 73.31 బిలియన్ డాలర్లను తాకాయి. గతేడాది ఇదే కాలంలో ఇవి 62.48 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఈ కాలంలో యూఎస్ నుంచి పెట్టుబడులు రెట్టింపై 7.8 బిలియన్ డాలర్లను తాకాయి. గతేడాది 9 నెలల్లో ఇవి 3.73 బిలియన్ డాలర్లు మాత్రమే. సింగపూర్ 17.65 బిలియన్ డాలర్ల పెట్టుబడులతో అగ్రస్థానంలో నిలవగా.. తదుపరి ర్యాంకులలో యూఎస్(4.83 బి.డా), మారిషస్(4.83 బి.డా), జపాన్(3.2 బి.డా), యూఏఈ(2.45 బి.డా), నెదర్లాండ్స్(2.29 బి.డా), కేమన్ ఐలాండ్స్(1.97 బి.డా), సైప్రస్(1.4 బి.డా) నిలిచాయి.

తగ్గనున్న ఎయిర్‌లైన్స్ నష్టాలు

- 2026–27లో 12,000 కోట్లకు పరిమితం కావచ్చు
- ఈసారి రూ. 17,000 కోట్లుగా ఉండొచ్చు
- రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా అంచనా
- దేశీ ఏవియేషన్ పరిశ్రమకు సానుకూల ఔట్‌లుక్

ముంబై: వచ్చే ఆర్థిక సంవత్సరం దేశీ విమానయాన సంస్థల నష్టాలు గణనీయంగా తగ్గొచ్చని రేటింగ్స్ ఏజెన్సీ ఇక్రా అంచనా వేసింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రూ. 17,000–18,000 కోట్ల స్థాయిలో నష్టాలు ఉండొచ్చని, ఇవి 2026–27లో రూ. 11,000–12,000 కోట్లకు పరిమితం కావొచ్చని పేర్కొంది. సమీప భవిష్యత్తులో సవాళ్లు ఉన్నప్పటికీ నిర్వహణ పరిస్థితులు క్రమంగా మెరుగుపడుతుండటం, విమాన ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంలాంటి సానుకూల అంశాల కారణంగా ఏవియేషన్ పరిశ్రమకు స్థిరమైన అవుట్‌లుక్ కొనసాగిస్తున్నట్లు ఇక్రా ఒక నివేదికలో పేర్కొంది. 2026–27లో దేశీయంగా విమాన ప్రయాణికుల సంఖ్య 6–8 శాతం పెరిగి 17.5–17.9 కోట్లకు చేరొచ్చని తెలిపింది. ఇటీవలే ఈ ఆర్థిక సంవత్సరం ప్రయాణికుల రద్దీ అంచనాలను 4–6 శాతం స్థాయి నుంచి 0–3 శాతానికి ఇక్రా సవరించింది. ''భారత ఏవియేషన్ పరిశ్రమ 2024–25లో రూ. 5,500 కోట్లు, 2025–26లో అంతకన్నా అధికంగా రూ. 17,000–18,000 కోట్లకు నష్టాలు పెరగనున్నాయి. అయితే, పెరిగే విమాన ప్రయాణికుల సంఖ్య దన్నుతో 2026–27లో ఇవి రూ. 11,000–12,000 కోట్లకు తగ్గొచ్చు. అలాగే 2025–2026లో ఫ్లయిట్ల రద్దు కారణంగా దెబ్బతిన్న కార్యకలాపాలు మళ్లీ సాధారణ స్థాయికి రాగలవు'' అని ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కింజల్ షా తెలిపారు.

నివేదిక ప్రకారం..

➤ సీమాంతర ఉద్రిక్తతలు, విమాన దుర్ఘటన, డిసెంబర్‌లో ఇండిగో కార్యకలాపాల్లో అంతరాయాలు తదితర అంశాల కారణంగా వార్షిక ప్రాతిపదికన 2025–26 ఏప్రిల్–డిసెంబర్ మధ్య కాలంలో పరిశ్రమ రాబడులు క్షీణించాయి. కరెన్సీ హెచ్చుతగ్గుల ప్రతికూల ప్రభావం, ఫ్లయిట్ల రద్దు.. జాప్యాలవల్ల నిర్వహణ వ్యయాలు పెరగడంలాంటి సవాళ్ల మధ్య కూడా కంపెనీలు రాబడి స్థాయిని నిలబెట్టుకునే ప్రయత్నాలు చేయడంతో ఆదాయం తీవ్ర స్థాయిలో క్షీణించలేదు.

➤ తాత్కాలిక అంతరాయాలు నెమ్మదించే కొద్దీ సమీప భవిష్యత్తులో రాబడులు మెరుగుపడొచ్చు. అయితే, విమాన ఇంధనం ధరలు, డాలరు–రూపాయి మారకం రేటును నిశితంగా గమనించాల్సి ఉంటుంది.

➤ 2025 క్యాలెండర్ సంవత్సరంలో కొత్తగా విమానాల సంఖ్య 4 శాతం పెరగడంతో 2025 డిసెంబర్ 31 నాటికి మొత్తం విమానాల సంఖ్య 865కి చేరింది. వివిధ విమానయాన సంస్థలు భారీ ఎయిర్‌క్రాఫ్ట్‌ల కోసం ఆర్డర్లు ఇచ్చాయి. 2026 జనవరి 31 నాటికి అందుబాటులో ఉన్న గణాంకాల ప్రకారం మొత్తం 1,700 పైచిలుకు విమానాలకు ఆర్డర్లు పెండింగ్‌లో ఉన్నాయి. ఇవన్నీ వచ్చే 10 ఏళ్లలో అందుబాటులోకి రానున్నాయి. అయితే, ఇందులో ఎక్కువ శాతం విమానాలు పాతబడిన వాటి స్థానాన్ని భర్తీ చేసేవిగానే ఉండనున్నాయి.

➤ వివిధ కారణాల రీత్యా పలు విమానాలను పక్కన పెట్టాల్సి రావడమనేది గత కొన్నేళ్లుగా పరిశ్రమకు సమస్యాత్మకంగా మారింది. ఇంజిన్ల వైఫల్యం, సరఫరా వ్యవస్థపరమైన సవాళ్లతో 2023 సెప్టెంబర్ నాటికి పక్కన పెట్టిన విమానాల సంఖ్య పరిశ్రమలోని మొత్తం విమానాల్లో 20–22 శాతంగా నమోదైంది. ఇది 2026 ఫిబ్రవరి నాటికి 13–15 శాతానికి (సుమారు 117 ఎయిర్‌క్రాఫ్ట్‌లు) దిగి వచ్చింది. ఇలా పక్కన పెట్టిన ఎయిర్‌క్రాఫ్ట్‌ల సంఖ్య తగ్గుతూ, కొత్త విమానాలు అందుబాటులోకి వచ్చే కొద్దీ పెరిగే విమాన ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా సరఫరా కూడా మరింత మెరుగుపడనుంది.

తెలుగు రాష్ట్రాల్లో 2 వేల కుటుంబాలకు లబ్ధి

ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా

హైదరాబాద్: నాన్–బ్యాంకింగ్ ఫైనాన్స్ కంపెనీ ఎస్ఎంఎఫ్‌జీ ఇండియా క్రెడిట్ తెలుగు రాష్ట్రాల్లో 47 ప్రాంతాల్లో పశు వికాస్ దినోత్సవం (పీవీడీ) నిర్వహించినట్లు వెల్లడించింది. దీనితో సుమారు 8,350 పశువుల సంరక్షణ సేవలు అందించడం ద్వారా 2,300 కుటుంబాలకు ప్రయోజనం చేకూర్చినట్లు సంస్థ ఎండీ రవి నారాయణన్ తెలిపారు. ఉచిత చెకప్‌లు, ఔషధాలు..టీకాల పంపిణీ మొదలైన సేవలు అందించినట్లు పేర్కొన్నారు. ఎనిమిదో ఎడిషన్ కింద దేశవ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో 30,000 కుటుంబాలకు లబ్ధి చేకూర్చినట్లు వివరించారు.

హైదరాబాద్‌లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్: ఒడిస్సే

ముంబై: చార్జింగ్ మౌలిక సదుపాయాలు మెరుగుపడుతుండటం, ఎలక్ట్రిక్ వాహనాలపై అవగాహన పెరుగుతుండటం తదితర అంశాల దన్నుతో హైదరాబాద్‌లో ఈవీలపై డిమాండ్ పెరుగుతోందని ఒడిస్సే ఎలక్ట్రిక్ సీఈవో నెమిన్ వోరా తెలిపారు. ఈ నేపథ్యంలో ఏడాది తొలి రెండు నెలల్లోనే నగరంలో వెయ్యికి పైగా స్నాప్, హై–ఫై ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాలను విక్రయించడం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు.

శనివారం చైనా రాజధాని బీజింగ్‌లో ఒక షాపింగ్ మాల్‌లోని ఔట్‌లెట్‌లో కస్టమర్లకు ఐస్‌క్రీం, కాఫీ అందిస్తున్న హ్యూమనాయిడ్ రోబోలు

బీజింగ్ షాపింగ్ మాల్‌లో ఎర్రని దుస్తులతో అలరిస్తూ బొమ్మలు విక్రయిస్తున్న హ్యూమనాయిడ్ రోబోను ఆసక్తిగా తిలకిస్తున్న కస్టమర్లు

ఇది హరిత విద్యుత్ శకం

- 'పీఎం సూర్య ఘర్'ద్వారా 23.9 లక్షల ఇళ్లకు సౌర వెలుగులు
- ఏడు గిగావాట్ల విద్యుదుత్పత్తి.. రూ.8 లక్షల కోట్ల పెట్టుబడులు
- దేశంలో తొలి పోర్ట్ ఆధారిత గ్రీన్ హైడ్రోజన్ ప్రాజెక్టు ప్రారంభం

సాక్షి, న్యూఢిల్లీ: పర్యావరణ హిత ఇంధన వనరుల (క్లీన్ ఎనర్జీ) వినియోగం దిశగా దేశం శరవేగంగా అడుగులు వేస్తోంది. రాబోయే కాలంలో పూర్తిగా పునరుత్పాదక ఇంధన వనరులపైనే ఆధారపడేలా కేంద్రం ప్రణాళికలను రూపొందించింది. ఇందులో భాగంగా శనివారం 'ఇంధన వనరుల పరిణామ క్రమం'పేరిట విడుదల చేసిన ప్రత్యేక నివేదికలో దేశ ఇంధన రంగ ముఖచిత్రాన్ని సమగ్రంగా వివరించింది.

సౌరవిద్యుత్ వెలుగులు

సౌర విద్యుత్‌ను ప్రోత్సహించే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'పీఎం సూర్య ఘర్'పథకం అద్భుత ఫలితాలు సాధిస్తోంది. దేశవ్యాప్తంగా ఇప్పటివరకు సుమారు 23.9 లక్షల ఇళ్లలో రూఫ్‌టాప్ సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేశారు. దీని ద్వారా ఏకంగా 7 గిగావాట్ల స్వచ్ఛమైన విద్యుత్ సామర్థ్యం అదనంగా సమకూరింది. ఈ పథకం వల్ల సామాన్యులకు కరెంటు బిల్లుల భారం తగ్గడంతో పాటు, పర్యావరణానికి ఎంతో మేలు జరుగుతోంది.

పెట్టుబడుల వెల్లువ

క్లీన్ ఎనర్జీ రంగంలో వస్తున్న మార్పులతో దేశంలోకి పెట్టుబడులు పెరుగుతున్నాయి. విద్యుత్ రంగంలో సరికొత్త సంస్కరణల కారణంగా సుమారు రూ. 8 లక్షల కోట్లకు పైగా భారీ పెట్టుబడులను ఆకర్షించడంలో భారత్ సఫలమైంది. పారిశ్రామిక, వాణిజ్య అవసరాలకు తగినట్లుగా విద్యుత్‌ను ఉత్పత్తి చేస్తూనే, కాలుష్య రహిత ఇంధన రంగం వైపు దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించడంలో ఈ పెట్టుబడులు కీలకంగా మారనున్నాయి.

గ్రీన్ హైడ్రోజన్.. మిషన్ లైఫ్

భవిష్యత్ ఇంధనంగా భావిస్తున్న గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తిపై కూడా కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా దేశంలోనే మొట్టమొదటి పోర్ట్ ఆధారిత (ఓడరేవు) గ్రీన్ హైడ్రోజన్ పైలట్ ప్రాజెక్టును విజయవంతంగా ప్రారంభించింది. దీనితో పాటు నీతి ఆయోగ్, ఆర్థిక శాఖల సమన్వయంతో 'మిషన్ లైఫ్'ద్వారా పర్యావరణ హిత జీవనశైలిని అలవర్చుకునేలా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నారు. విద్యుత్ పొదుపు, ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి చర్యలతో వాతావరణ మార్పులను అడ్డుకోవచ్చని ఆ నివేదిక స్పష్టం చేసింది. మొత్తమ్మీద బొగ్గు వంటి సంప్రదాయ ఇంధన వనరుల నుంచి కాలుష్య రహిత హరిత ఇంధనం వైపు భారత్ చేస్తున్న ప్రయాణం ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఈ నివేదిక తేల్చిచెప్పింది. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించే దిశగా ఇది ఒక చారిత్రక ముందడుగుగా అభివర్ణించింది.

కూటమిలో మహా చిచ్చు

- ఒక్క రాజ్యసభ సీటు కోసం శరద్ పవార్, ఉద్ధవ్ ఠాక్రేల మధ్య పోరు
- ఎటూ తేల్చని కాంగ్రెస్

సాక్షి, న్యూఢిల్లీ: వచ్చే నెలల్లో జరగనున్న రాజ్యసభ ఎన్నికలకు ముందు మహారాష్ట్రలో విపక్ష కూటమైన మహా వికాస్ అఘాడీ (ఎంవీఏ)లో రాజకీయ చిచ్చు రేగుతోంది. విపక్ష కూటమికి దక్కే ఒకే ఒక్క సీటుపై అటు ఎన్సీపీ (శరద్ పవార్), ఇటు శివసేన (ఉద్ధవ్ బాల్‌ఠాక్రే) పార్టీలు పట్టుబడుతుండటంతో వివాదం ముదురుతోంది. అత్యధిక సీట్లున్న తమకే రాజ్యసభ సీటు దక్కాలని పవార్ వర్గం బలంగా డిమాండ్ చేస్తోంది. ఏదో ఒక నిర్ణయం చెప్పాల్సిన కూటమిలోని కాంగ్రెస్ మౌనంగా ఉండిపోవడం ఈ వివాదాన్ని మరింత తీవ్రం చేస్తోంది.

ఎవరికి వారే..: మహారాష్ట్ర అసెంబ్లీలో మొత్తం 288 స్థానాలు ఉండగా, 7 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరుగనున్నాయి. ఒక రాజ్యసభ సీటుకు 37 ఓట్లు అవసరం కాగా, ప్రస్తుతం 235 సీట్లున్న ఎన్డీయేకు 6 స్థానాలు దక్కడం ఖాయం. మిగతా ఒక్క స్థానం మాత్రమే విపక్షాలకు దక్కనుంది. విపక్ష కూటమి అయిన ఎంవీఏలో సేన యుబీటీకి 20, కాంగ్రెస్‌కు 16, శరద్ పవార్ వర్గానికి 10 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ప్రస్తుతం రాజ్యసభ ఎంపీగా ఉన్న పవార్ వర్గానికి చెందిన ప్రియాంక చతుర్వేదిని తిరిగి కొనసాగించాలని ఆ పార్టీ మొదట డిమాండ్ చేసింది. అయితే గతంలో రాజ్యసభ ఎన్నికలకు మళ్లీ పోటీ చేయనని గతంలో ప్రకటించిన శరద్ పవార్, తాజా పరిణామాల నేపథ్యంలో తన నిర్ణయాన్ని మార్చుకున్నారు. ఎన్సీపీ నేత, ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ మరణం తర్వాత మనసు మార్చుకున్న శరద్ పవార్ రాజ్యసభకు వెళ్లేందుకు ఆసక్తి చూపుతున్నారు. ఈ నేపథ్యంలో పవార్ పార్టీ ఈ సీటు కోసం పట్టుబడుతోంది. దీనిపై పవార్ కుమార్తె, ఎంపీ సుప్రియా సూలే సైతం స్పందిస్తూ, 'పవార్ రాజ్యసభకు వెళ్లాలన్నది పార్టీలో అందరి కోరిక'అని వ్యాఖ్యానించారు. ఈ విషయమై ఆమె కాంగ్రెస అగ్రనేతలతో మంతనాలు సైతం ప్రారంభించారు. ఈ సమయంలోనే సేన యూబీటీ నేతలు పవార్ ఆరోగ్యాన్ని చర్చకు పెట్టారు. వృద్ధాప్య సమస్యలతో తరుచూ ఆస్పత్రి పాలవుతున్న పవార్ నుంచి ప్రజా ప్రతినిధిగా ఏం ఆశించగలం అంటూ యూబీటీ నేతలు బహిరంగంగానే పెదవి విరుస్తున్నారు. యూబీటీ నేత ఆదిత్య ఠాక్రే సైతం ఈ సీటుపై తమకే మొదటి హక్కు ఉందంటున్నారు. కూటమిలో విభజన వచ్చేలా మాటల మంటలు రేగుతున్నా కాంగ్రెస్ మాత్రం మౌనంగానే ఉంది. అభ్యర్థిత్వంపై ఇప్పటివరకు స్పష్టమైన వైఖరి ప్రకటించలేదు. రాష్ట్ర అధ్యక్షుడు హర్షవర్ధన్ సప్కాల్ మాట్లాడుతూ, కూటమి భాగస్వాములు కలిసి అభ్యర్థిని నిర్ణయించుకోవాలని వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలతో శివసేన యుబీటీ, శరద్ పవార్ వర్గాల మధ్య సర్దుబాటు ఎలా కుదురుతుందో చూడాల్సి ఉంది. ఈ నిర్ణయం కూటమి భవిష్యత్తుపైనా ప్రభావం చూపే అవకాశం ఉందనే విశ్లేషణలు వస్తున్నాయి.

నోట్ల కట్టలతో కుప్పకూలిన విమానం

బొలీవియాలో ఘటన..20 మంది మృతి

లా పాజ్: బొలీవియా రాజధాని లా పాజ్‌లో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. దేశ వైమానిక దళానికి చెందిన హెర్క్యులస్ సీ-130 రకం రవాణా విమానం తూర్పుప్రాంతంలోని శాంటాక్రుజ్ నగరం నుంచి కొత్తగా ముద్రించిన నోట్ల కట్టలతో రాజధానికి టేకాఫ్ తీసుకుంది. స్థానిక కాలమానం ప్రకారం శుక్రవారం సాయంత్రం 6.15 గంటల సమయంలో ఎల్ ఆల్టో విమానాశ్రయంలో ల్యాండయ్యే క్రమంలో రన్‌వే పైనుంచి జారి సమీపంలోని వాహనాలను ఢీకొట్టుకుంటూ వెళ్లి పొలాల్లో ఆగిపోయింది. వెంటనే విమానాశ్రయం సిబ్బంది రంగంలోకి దిగి విమానంలో చెలరేగిన మంటలను అదుపు చేశారు. ప్రమాద ఘటనలో కనీసం 20 మంది చనిపోయారని, మరో 31మంది గాయపడ్డారని ప్రభుత్వం తెలిపింది. విమానంలో సిబ్బంది సహా మొత్తం 8 మంది చనిపోయారన్నారు. మృతుల్లో మిగతా వారు రన్‌వే సమీపంలో ఆగి ఉన్న వాహనాల్లో ఉన్న వారని చెప్పారు. మొత్తం 15 వాహనాలు మంటల్లో కాలిపోవడం, దెబ్బతినడం జరిగిందన్నారు. అననుకూల వాతావరణమే ప్రమాదానికి కారణమని భావిస్తున్నారు. ఘటనపై దర్యాప్తు జరుపుతున్నామని రక్షణ మంత్రి మార్సెలో సలినాస్ చెప్పారు.

కరెన్సీని తగులబెట్టిన అధికారులు: తీవ్రంగా దెబ్బతిన్న విమానం నుంచి నోట్ల కట్టలు చెల్లాచెదురుగా పడిపోవడంతో ఘటనాస్థలికి జనం వందలాదిగా చేరుకున్నారు. వారిని అదుపు చేసేందుకు 500 మంది సైనికులను, మరో వంద మంది పోలీసులను అధికారులు రంగంలోకి దించాల్సి వచ్చింది. అక్కడికి చేరుకున్న మీడియా సిబ్బంది పైకి రాళ్లు విసురుతూ జనం దాడికి దిగారు. బ్యాంకు నోట్లను ఎత్తుకెళ్తున్న కనీసం డజను మందిని పోలీసులు అరెస్ట్‌చేశారు. అయితే, జనం తీసుకెళ్లిన కరెన్సీకి ఎటువంటి విలువా లేదని సెంట్రల్ బ్యాంకు చీఫ్ డేవిడ్ ఎస్పినోజా స్పష్టం చేశారు. ఆ కరెన్సీని తాము జారీ చేయలేదని, వాటిపై సీరియల్ నంబర్లు కూడా లేవన్నారు. ఆ నోట్లను వాడటం నేరమని కూడా స్పష్టం చేశారు. ఆయన సమక్షంలోనే పోలీసులు, సైనికులు కలిసి ఆ నోట్ల కట్టలను దహనం చేశారు.

యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడికి బెయిల్.. అంతలోనే స్టే ఇచ్చిన కోర్టు

న్యూఢిల్లీ: ఇండియా ఏఐ ఇంపాక్ట్ సమిట్ సమయంలో 'చొక్కాలు విప్పి నిరసన' తెలిపినందుకు నమోదైన కేసులో యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఉదయ్ భాను చిబ్‌కు మేజిస్ట్రేట్ బెయిలివ్వగా.. కొద్ది గంటల్లోనే అదనపు సెషన్స్ జడ్జి స్టే విధించారు. ఫిబ్రవరి 20వ తేదీన జరిగిన నిరసన కార్యక్రమం కేసులో 24వ తేదీన పోలీసులు చిబ్‌ను అరెస్ట్ చేశారు. కోర్టు ఆయన్ను నాలుగు రోజుల కస్టడీకి పంపించింది. ఆ గడువు ముగియడంతో పోలీసులు మేజిస్ట్రేట్ కోర్టు డ్యూటీ జడ్జి వన్షికా మెహతా ఇంటి వద్ద చిబ్‌ను హాజరుపరిచారు. అతడి కస్టడీని మరో మూడు రోజులు పొడిగించాలని కోరారు. అయితే, సరైన ఆధారాలను పోలీసులు చూపలేదంటూ చిబ్‌కు బెయిల్ మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. రూ.50 వేల పూచీకత్తు సమర్పించాలని, పాస్‌పోర్ట్, ఎలక్ట్రానిక్ ఉపకరణాలను పోలీసులకు అందజేయాలని ఆదేశించారు. వీటిని సమకూర్చే వరకు ఆదివారం ఉదయం దాకా జైలులోనే ఉండాలన్నారు. అయితే, పోలీసులు మేజిస్ట్రేట్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వెంటనే అదనపు సెషన్స్ కోర్టుకు వెళ్లారు. అదనపు సెషన్స్ జడ్జి అమిత్ బన్సాల్ వీరి పిటిషన్‌ను పరిశీలించి చిబ్‌కు ఇచ్చిన బెయిల్‌పై స్టే విధిస్తూ ఆదేశాలిచ్చారు. తదుపరి విచారణ మార్చి 6వ తేదీన చేపడతామన్నారు.

అంబులెన్స్ డ్రైవర్ నిర్వాకం.. ప్రభుత్వ దవాఖాన గేటు వద్దే మహిళ ప్రసవం

రాయ్‌సెన్: ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యం మరోసారి బట్టబయలైంది. నిండు చూలాలిని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు తీసుకువచ్చిన జననీ ఎక్స్‌ప్రెస్ యోజన అంబులెన్సు డ్రైవర్ ఆమెను లోపలికి తీసుకువచ్చి, ఆస్పత్రిలో జాయిన్ చేయాల్సింది పోయి..ఏమాత్రం కనికరం లేకుండా ఆస్పత్రి గేటు వద్ద వదిలి వెళ్లిపోయాడు. ఆమె భర్త ఆస్పత్రి లోపలికి వెళ్లి రిజిస్ట్రేషన్ పని చేస్తుండగా, చిమ్మ చీకట్లో ఒంటరిగా ఉన్న గర్భిణీ నొప్పులు తీవ్ర రూపం దాల్చడం, బిడ్డను కనడం జరిగిపోయాయి. మధ్యప్రదేశ్‌లోని రాయ్‌సెన్ జిల్లా ప్రభుత్వ ఆస్పత్రి వద్ద శనివారం తెల్లవారుజామున 3.15 గంటల సమయంలో చోటుచేసుకుంది. విషయం తెలిసిన వైద్య సిబ్బంది అక్కడికి చేరుకుని, తల్లి, శిశువును 3.20 గంటల సమయంలో ఆస్పత్రి వార్డులో చేర్చి, అవసరమైన సాయం అందించారు. తల్లి మున్నీ బాయి, ఆమె బిడ్డ క్షేమంగా ఉన్నారని ఆస్పత్రి సివిల్ సర్జన్ డాక్టర్ యశ్‌పాల్ బల్యాన్ చెప్పారు. మున్నీ బాయికి ఇప్పటికే ఇద్దరు కుమార్తెలున్నారన్నారు. గర్భవతులను సురక్షిత ప్రసవం కోసం ప్రభుత్వ ఆస్పత్రులకు ఉచితంగా తీసుకువచ్చేందుకు కేంద్రం జననీ ఎక్స్‌ప్రెస్ అంబులెన్స్ సేవలను ప్రారంభించింది. ఈ అంబులెన్స్‌లో వచ్చే మహిళలను ఆస్పత్రిలో చేర్పించే వరకు డ్రైవర్లు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుందని డాక్టర్ యశ్‌పాల్ చెప్పారు. తాజాగా జరిగిన ఘటనపై అంబులెన్స్ కాంట్రాక్టు సంస్థకు తెలిపి, బాధ్యుడైన డ్రైవర్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతామన్నారు.

జాత్యహంకార వ్యాఖ్యల వివాదం.. భారతీయ ప్రొఫెసర్ రాజీనామా

జొహన్నెస్‌బర్గ్: దక్షిణాఫ్రికాలోని విట్స్ యూనివర్సిటీలో సోషియాలజీ హెడ్‌గా ఉన్న భారతీయ ప్రొఫెసర్ 'జాతి వివక్షతో కూడిన వ్యాఖ్యలు చేసిన ఆరోపణలపై శుక్రవారం పదవికి రాజీనామా చేశారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా ప్రొఫెసర్ శ్రీలా రాయ్‌ను సస్పెండ్ చేసేందుకు వర్సిటీ అధికారులు ప్రయత్నిస్తున్నట్లు కూడా తెలుస్తోంది. దేశంలోని వర్సిటీల్లో విదేశీయులు ఎక్కువ మంది ఉండటంపై జరుగుతున్న చర్చ సందర్భంగా ఫిబ్రవరి 21వ తేదీన సోషల్ మీడియాలో ప్రొఫెసర్ శ్రీలా రాయ్..'దక్షిణాఫ్రికా వాసులకు పోటీ తత్వం, పనిపై శ్రద్ధ తక్కువ, ఉదాసీనత ఎక్కువ'అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై తీవ్ర దుమారం రేగడంతో ఆమె క్షమాపణ చెప్పడంతోపాటు ఆ పోస్టును తొలగించారు. వివాదం ముదరడంతో శుక్రవారం తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. అయితే, ఇటువంటి వ్యాఖ్యలకు దేశంలో చోటులేదంటూ యూనివర్సిటీ పోర్టుఫోలియో కమిటీ చైర్మన్ టెబొగ లెట్సీ తెలిపారు. ఆమెపై సస్పెన్షన్ సహా తదుపరి చర్యలు తీసుకుంటామన్నారు.

నేటి నుంచి బెంగాల్‌లో బీజేపీ 'పరివర్తన్ యాత్ర'

- కోటిన్నర మంది ఓటర్లను చేరుకునేలా 260 నియోజకవర్గాల్లో సభలు
- తొలి రోజు వేర్వేరు సభల్లో పాల్గొననున్న బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రులు
- 2వ తేదీన అమిత్‌షా, రాజ్‌నాథ్ ర్యాలీలు..ఆపై మోదీ భారీ బహిరంగ సభ

సాక్షి, న్యూఢిల్లీ: మరికొద్ది రోజుల్లో జరగనున్న పశ్చిమ బెంగాల్ ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లో మమతా బెనర్జీ ప్రభుత్వాన్ని గద్దె దించడమే లక్ష్యంగా కాషాయదళం ముందుకు సాగుతోంది. పోలింగ్‌కు ముందు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేసేలా బృహత్ కార్యాచరణతో ముందుకెళుతోంది. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే పూర్తి స్థాయిలో ప్రజల్లోకి వెళ్లేలా ఆదివారం నుంచి వారం పాటు 'పరివర్తన్ యాత్ర'కు శ్రీకారం చుట్టింది.

260 భారీ సభలు..

2021 అసెంబ్లీ ఎన్నికల్లో 294 స్థానాలకు గానూ బీజేపీ 77 సీట్లు గెలుచుకుంది. ఈసారి 160 స్థానాలు లక్ష్యంగా వ్యూహాలు సిద్ధం చేసింది. ఈ నేపథ్యంలో తృణమూల్ వైఫల్యాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేలా యాత్రను మొదలుపెట్టనుంది. రాష్ట్రంలో రాజ్యాంగం అమలుకావడం లేదని, మహిళలపై నేరాలు పెరిగాయని బీజేపీ ఆరోపిస్తోంది. కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు చేయడంలో టీఎంసీ ప్రభుత్వం విఫలమైందని విమర్శిస్తోంది. ముఖ్యంగా రైతులకు లబ్ధి చేకూర్చే పీఎం కిసాన్ వంటి పథకాలు రాష్ట్రంలో పూర్తిస్థాయిలో అమలు కాలేదని చెబుతోంది. అక్రమ ఓటర్లు, చొరబాటుదారుల అంశాన్ని కూడా ప్రస్తావిస్తూ జాతీయ భద్రతపై టీఎంసీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఆరోపిస్తోంది. వీటన్నింటినీ తమ యాత్ర ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాలని భావిస్తోంది. ఇందుకుగాను 260 నియోజకవర్గాల్లో భారీ బహిరంగ సభలు, 250 చిన్నచిన్న సమావేశాలు ఏర్పాటు చేస్తూ మొత్తంగా 5 వేల కిలోమీటర్లు ప్రయాణం చేసేలా యాత్రను డిజైన్ చేశారు. దీనిద్వారా ప్రత్యక్షంగా కోటిన్నర మంది ప్రజలను కలవాలన్నది లక్ష్యంగా ఉంది. ఆదివారం ప్రారంభం కానున్న ఈ యాత్రలో తొలిరోజు కూచ్‌బెహార్ సభకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ హాజరుకానుండగా, నదియా ఉత్తర్‌లో మాజీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, ఝార్‌గ్రామ్‌లో కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, పురులియాలో కేంద్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణా దేవి పాల్గొననున్నారు. 2వ తేదీన దక్షిణ 24 పరగణాలు, మథురాపూర్, రాయదిఘి సభలకు హోం మంత్రి అమిత్ షా, హౌరా, హుగ్లీ జిల్లాల సభలకు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాద్వాన్‌లో మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌లు సభలకు హాజరు కానున్నారు. ఈ యాత్ర చివరి రోజు నిర్వహించే భారీ బహిరంగ సభకు ప్రధాని మోదీ హాజరవుతారు. రాష్ట్రవ్యాప్తంగా బూత్ స్థాయి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపడమే లక్ష్యంగా ఈ యాత్ర ముందుకు సాగనుంది.

ఆంథ్రోపిక్‌తో ట్రంప్ సర్కార్ తెగతెంపులు

ఏఐ టూల్స్ అపరిమిత వినియోగానికి ఒప్పుకోకపోవడంతో ఆగ్రహించిన ట్రంప్

వాషింగ్టన్: కృత్రిమమేథ రంగ దిగ్గజం ఆంథ్రోపిక్‌తో వ్యాపారలావాదేవీలకు మంగళం పాడుతున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ శుక్రవారం ప్రకటించారు. ఆంథ్రోపిక్‌కు చెందిన ఏఐ టూల్స్‌ను అనైతికంగా, అపరిమితంగా అమెరికా నిఘా, సైనిక, ప్రభుత్వ విభాగాలు ఉపయోగించుకునేందుకు సంస్థ అడ్డుచెప్పడంతో దానితో తెగతెంపులు చేసుకున్నట్లు తెలుస్తోంది. భద్రతప్రమాణాలకు తిలోదకాలిస్తూ నియమనిబంధనలను ఉల్లంఘిస్తూ ఒప్పందం కుదుర్చుకోవడంకుదరదని ఆంథ్రోపిక్ సీఈఓ డేరియో అమోడెయి తేల్చిచెప్పడంతో ఆగ్రహించిన ట్రంప్ వెంటనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. "మాకు ఆంథ్రోపిక్‌తో పని లేదు. ఇంకోసారి వాళ్లతో వ్యాపారం చేయబోం. సైనిక పోరాటాలు, యుద్ధాల్లో ఎలా గెలవాలనేది ఇలాంటి విప్లవభావజాల సంస్థ నుంచి నేర్చుకోవాల్సిన అవసరం లేదు"అని ట్రంప్ తన సొంత సామాజిక మాధ్యమం 'ట్రూత్ సోషల్'లో ఒక పోస్ట్‌పెట్టారు. దీనిపై ఆంథ్రోపిక్ స్పందించిది. "మా ఏఐ చాట్‌బాట్ క్లాడ్ సేవలను యావత్ అమెరికా పౌరులపై ఉపయోగించకూడదు. పూర్తి స్వయంచాలితంగా పనిచేసే ఆయుధాల కోసం వినియోగించకూడదు. మాపై సప్లై చైన్ రిస్క్ అనే తప్పుడు అపవాదు మోపారు. దీనిని కోర్టులో తేల్చుకుంటాం"అని ఆంథ్రోపిక్ స్పష్టం చేసింది. ఒప్పందం నుంచి ఆంథ్రోపిక్ వైదొలగిన వెంటనే మరో ఏఐ సంస్థ 'ఓపెన్ ఏఐ'రంగ ప్రవేశంచేసింది.

బెంగాల్‌లో 63.66 లక్షల ఓటర్ల తొలగింపు

తుది ఓటరు జాబితా విడుదల చేసిన ఎన్నికల కమిషన్

కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్(సర్) ప్రక్రియను ఎట్టకేలకు పూర్తి చేసిన ఎన్నికల కమిషన్ శనివారం ఓటరు తుది జాబితాను విడుదల చేసింది. గతేడాది నవంబర్‌లో ప్రారంభించిన ఈ ప్రక్రియ రాష్ట్రంలో 116 రోజుల పాటు కొనసాగింది. ఇందులో మృతులు, ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు తదితర కారణాలతో సుమారు 63.66 లక్షల పేర్లు తొలగింపునకు గురి కాగా మరో 60 లక్షల పేర్లను వివిధ అభ్యంతరాలతో ఈసీ పక్కనబెట్టింది. దీంతో రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 7.66 కోట్ల నుంచి 7.08 కోట్లకు తగ్గిపోయింది.

సరిహద్దు జిల్లాలో అత్యధికం

సర్ ప్రక్రియ అనంతరం జిల్లాల వారీగా తొలగించిన పేర్లను పరిశీలిస్తే.. బంగ్లాదేశ్‌తో సరిహద్దులు కలిగిన నడియా జిల్లాలో ఎక్కువ పేర్లను తొలగించారు. ఇక్కడ ఏకంగా 2.73 లక్షల మందిని తొలగించారు.

సీఎం నియోజకవర్గంలో 47 వేల పేర్ల తొలగింపు

ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రాతినిధ్యం వహిస్తున్న భవానీపూర్ నియోజకవర్గంలో మొత్తం 47, 094 మంది పేర్లను ఓటరు జాబితా నుంచి తొలగించారు. ముసాయిదా జాబితాలో 44,786 పేర్లు, తుది జాబితాలో మరో 2,324 పేర్లను తీసివేశారు.

ఈసారి ఎండల భగభగలు: ఐఎండీ

దేశంలో చాలా చోట్ల సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు

న్యూఢిల్లీ: ఈసారి ఎండలు భగభగ మండిపోనున్నాయి. మార్చి-మే నెలల మధ్య కాలంలో సాధారణానికి మించి ఉష్ణోగ్రతలు, వడగాడ్పులు వీచే అవకాశముందని భారత వాతావరణ విభాగం(ఐఎండీ) తెలిపింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఉత్తర కర్నాటక, ఉత్తర తమిళనాడులతోపాటు రాజస్తాన్‌లోని పశ్చిమప్రాంతం, గుజరాత్, హరియాణా, మహారాష్ట్ర దక్షిణ, తూర్పు ప్రాంతాలు, పశ్చిమ ఉత్తరప్రదేశ్, బిహార్, జార్ఖండ్, పశ్చిమ బెంగాల్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లలో ఈ ఏడాది మార్చి- మే మధ్యలో సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. నీటి వనరులు, విద్యుత్‌తోపాటు ఇతర అత్యవసరాలకు డిమాండ్ పెరగనుందని, అదే సమయంలో చిన్నారులు, వృద్ధులు, ఆరుబయట పనిచేసే వారు తగు ముందు జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉంటుందని చెప్పారు. 1901 తర్వాత ఈ ఫిబ్రవరిలో 10వసారి అత్యధిక గరిష్ట ఉష్ణోగ్రత, మూడోసారి అత్యధిక కనిష్ట ఉష్ణోగ్రత, 5వ సారి అత్యధిక సగటు ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయన్నారు. అదేవిధంగా, ఈ ఫిబ్రవరిలో 2001 తర్వాత దేశంలో అత్యల్పంగా వర్షపాతం నమోదైందని మహాపాత్ర తెలిపారు.

నాలుగేళ్లలో రెట్టింపు వాణిజ్యం

ఆ లక్ష్యంతో భారత్‌తో ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం చేసుకుంటాం: కెనడా ప్రధాని మార్క్ కార్నీ



ముంబై: మరో నాలుగేళ్లలోపు ద్వైపాక్షిక వాణిజ్యాన్ని రెట్టింపు స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యంగా భారత్‌లో సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం కోసం చర్చలు జరుపుతున్నట్లు కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ప్రకటించారు. నాలుగురోజుల భారత పర్యటనలో భాగంగా కార్నీ ముంబై చేరుకున్నారు. కెనడా-ఇండియా ఫోరమ్‌లో పాల్గొని ప్రసంగించారు. "భారత్‌లో వాణిజ్య ఒప్పందంపై ఈ ఏడాది చివరికల్లా అమల్లోకి వచ్చు ఆస్కారముంది. ట్రేడ్ డీల్ అనేది ఇరుదేశాలకు అద్భుతమైన అవకాశాల గని. దీనిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. మరింత ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. ఆ లక్ష్యాల సాధనకు కృషి చేయాలి. ఇందుకోసం వ్యూహాత్మక భాగస్వామ్యంతో ముందడుగు వేయాలి. అందుకోసమే కెనడాలో ఎన్నికలు పూర్తవగానే మా సర్కార్ భారత్‌తో సంబంధాల పునరుద్ధరణకు కంకణం కట్టుకుంది. మా పౌరుల జీవితాలను మరింత మెరుగుపరిచేందుకు గొప్ప అవకాశాలను సృష్టించే అంశాపై దృష్టిసారిస్తా'' అని కార్నీ అన్నారు. '' ఆహారం, ఇంధనం విషయాలకొస్తే ఇప్పటికే కెనడా ఈ రెండు రంగాల్లో గొప్పగా రాణిస్తోంది. భారీ ప్రాజెక్టులు మొదలు చిన్న మాడ్యులర్ రియాక్టర్(ఎస్ఎంఆర్)ల దాకా అణువిద్యుత్ రంగంలో దీర్ఘకాలికంగా యురేనియంను సరఫరాచేస్తాం. భారతీయ తయారీరంగం, శుద్ధ ఇంధన సాంకేతికత, అణు పరిశ్రమలకు కావాల్సిన భూఅయస్కాంతాలు, ఖనిజాల విషయంలో భారత్‌కు మేం వ్యూహాత్మక భాగస్వామిగా ఎదుగుతాం'' అని కార్నీ అన్నారు.

రైతులు, చిరువ్యాపారులకది మరణ శాసనం

అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై రాహుల్ వ్యాఖ్య

బర్నాలా(పంజాబ్): ప్రధాని మోదీ అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్యం ఒప్పందం దేశంలోని రైతులు, చిరువ్యాపారులకు మరణ శాసనం వంటిదని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ప్రధాని మోదీ దేశంలోకి అమెరికా వస్తువులు, వ్యవసాయోత్పత్తులకు తలుపులు బార్లా తెరిచారని ఆరోపించారు. శనివారం పంజాబ్‌లోని బర్నాలాలో జరిగిన కాంగ్రెస్ కిసాన్ మహాచౌపాల్ ర్యాలీలో ఆయన మాట్లాడారు. అమెరికా నుంచి వచ్చే పత్తి, సోయాబీన్, బాదం, చిరు ధాన్యాల దిగుమతులు భారత మార్కెట్‌ను త్వరలో ముంచెత్తనున్నాయని ఆయన హెచ్చరించారు.

పారిశ్రామిక వేత్త అదానీకి వ్యతిరేకంగా ఉన్న ఎప్‌స్టీన్ ఫైళ్లను విడుదల చేస్తారనే భయంతోనే ప్రధాని మోదీ ఈ ఒప్పందం కుదుర్చుకున్నారని పేర్కొన్నారు. ఒప్పందంతో దేశాన్ని మోదీ నాశనం చేస్తున్నారని, అమెరికాకు అమ్మేస్తున్నారని మండిపడ్డారు. ఏటా రూ.9 లక్షల కోట్ల విలువైన అమెరికా ఉత్పత్తులను కొనుగోలు చేయడానికి అంగీకరించిన భారత్‌కు, ప్రతిఫలంగా ఏం లభించిందని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ శ్రేణులు కలిసికట్టుగా పనిచేయాలని హితవు పలికారు. 'మీరు ఎంతటి పెద్ద నాయకుడైనా కావచ్చు, కానీ పార్టీ కంటే ఎవరూ గొప్పవారు కాదు. అందరితో కలిసి పనిచేయండి. అలా చేయలేకపోతే, నేను, ఖర్గే జీ మిమ్మల్ని దారికి తెస్తాం'అంటూ ఆయన హెచ్చరికలు చేశారు.

బొట్స్‌వానా నుంచి మరో 9 చీతాలు

కునో నేషనల్ పార్క్ ఎన్‌క్లోజర్‌లో వదిలిన కేంద్ర మంత్రి

షియోపూర్: ఆఫ్రికా దేశం బొట్స్‌వానా నుంచి మరో 9 చీతాలను అధికారులు శనివారం మధ్యప్రదేశ్‌లోని కునో నేషనల్ పార్కుకు విమానంలో తీసుకువచ్చారు. వాటిని ప్రత్యేక ఎన్‌క్లోజర్‌లో వదిలారు. దీంతో, వీటి రాకతో దేశంలో ప్రస్తుతమున్న చీతాల సంఖ్య 48కి చేరుకుంది. తాజాగా తీసుకువచ్చిన ఆరు ఆడ, మూడు మగ చీతాలను కేంద్ర అటవీ శాఖ మంత్రి భూపేందర్ యాదవ్ క్వారంటైన్ కోసం ఏర్పాటు చేసిన ఎన్‌క్లోజర్‌లోకి వదిలారు. భారత వైమానిక దళం(ఐఏఎఫ్) విమానంలో వీటిని శనివారం ఉదయం గ్వాలియర్‌కు తీసుకువచ్చామని, అక్కడి నుంచి వీటిని ఐఏఎఫ్ హెలికాప్టర్లలో తరలించామని షియోపూర్ జిల్లా ప్రజా సంబంధాల అధికారి అవంతికా శ్రీవాస్తవ చెప్పారు. కేంద్రం సాయంతో సాధ్యమైనంత త్వరగా చీతాల సంఖ్యను 50కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఇక్కడున్న మూడు చీతాలను ఇప్పటికే గాంధీ సాగర్ సంరక్షణ శాలను తరలించామని, ప్రస్తుతం కునోలో 36 చీతాలున్నాయని వివరించారు. 2023లో చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నమీబియా, దక్షిణాఫ్రికాల నుంచి చీతాలను తీసుకురావడం తెల్సిందే.

ఇప్పటిదాకా 331 మంది తాలిబన్లు మృతి

- మరో 500 మంది వరకు గాయపడ్డారు
- తాలిబన్లపై సైనిక ఆపరేషన్ కొనసాగుతోంది
- పాకిస్తాన్ మంత్రి అతౌల్లా తరార్ వెల్లడి

ఇస్లామాబాద్: అఫ్గానిస్తాన్‌లో తాలిబన్లపై సైనిక ఆపరేషన్ కొనసాగుతూనే ఉందని పాకిస్తాన్ సమాచార శాఖ మంత్రి అతౌల్లా తరార్ శనివారం వెల్లడించారు. ఇప్పటిదాకా జరిగి దాడుల్లో 331 మంది తాలిబన్లు, వారి అనుబంధ ఉగ్రవాద గ్రూప్‌ల సభ్యులు మరణించినట్లు తెలిపారు. మరో 500 మంది గాయపడినట్లు స్పష్టం చేశారు. ఆపరేషన్ గజబ్ లిల్ హఖ్‌లో భాగంగా తాలిబన్లకు చెందిన 104 మిలటరీ పోస్టులను పాక్ సైన్యం పూర్తిగా ధ్వంసం చేసిందని అన్నారు. అలాగే మరో 22 సరిహద్దు పోస్టులను స్వాధీనం చేసుకుందని వివరించారు. 163 యుద్ధ ట్యాంక్‌లు, సాయుధ వాహనాలను ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. అఫ్గానిస్తాన్‌లో 37 చోట్ల వైమానిక దాడులు చేశామన్నారు. తమకు వ్యతిరేకంగా తెహ్రాక్-ఈ-తాలిబన్ పాకిస్తాన్(టీటీపీ) అనే ఉగ్రవాద సంస్థను అఫ్గాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నారని పాక్ ప్రభుత్వం ఆరోపిస్తోంది. అయితే, ఈ ఆరోపణలను తాలిబన్లు ఖండిస్తున్నారు. ఉగ్రవాదుల దాడుల నుంచి తనను తాను రక్షించుకొనే హక్కు పాకిస్తాన్‌కు ఉందని అమెరికా రాజకీయ వ్యవహారాల ఉప మంత్రి అలీసన్ హూకర్ స్పష్టంచేశారు. మరోవైపు పాక్, తాలిబన్ల మధ్య ఘర్షణపై సౌదీ అరేబియా, ఖతార్ ఆందోళన వ్యక్తం చేశాయి. ఇరుపక్షాల మధ్య శాంతి కోసం తమ వంతు ప్రయత్నం చేస్తామని చెప్పారు. సంయమనం పాటించాలని పాకిస్తాన్‌ను, తాలిబన్లను కోరాయి.

సర్కారియా కమిషన్ ముఖ్య సిఫార్సులు?

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

పాలిటీ

కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

వివాదాలు - సమీక్షా కమిషన్లు

కేంద్ర , రాష్ట్ర సంబంధాల్లో తలెత్తిన వివాదాలను పరిశీలించి, పరిష్కరించడానికి అనేక కమిటీలను, కమిషన్లను నియమించారు. ఈ కమిటీలు వాటికి నిర్దేశించిన పరిధిలో కొన్ని సిఫార్సులు చేశాయి.
వాటిలో ముఖ్యమైనవి...

పరిపాలనా సంస్కరణల సంఘం (1966)

కేంద్ర ప్రభుత్వం 1966లో ఆరుగురు సభ్యులతో మొరార్జీ దేశాయ్ అధ్యక్షతన పరిపాలనా సంస్కరణల కమిషన్‌ను నియమించింది. (మొరార్జీ దేశాయ్ రాజీనామా చేయడం వల్ల కె.హనుమంతయ్య ఈ కమిషన్‌కు చైర్మన్‌గా వ్యవహరించారు). ఈ కమిటీ కేంద్ర రాష్ట్ర సంబంధాలను సమగ్రంగా పరిశీలించింది.

కేంద్ర, రాష్ట్ర సంబంధాల కోసం ఎం.సి. సెతల్వాడ్ అధ్యక్షతన ఒక అధ్యయన బృందాన్ని కూడా నియమించారు. పరిపాలనా సంస్కరణ సంఘం తుది నివేదికను 1969లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. ఈ నివేదికలో 22 సిఫార్సులు చేసింది.

- ప్రకరణ 263 ప్రకారం, అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలి.
- ప్రజా జీవితంలో, పరిపాలనలో అనుభవం ఉన్న వ్యక్తినే గవర్నర్‌గా నియమించాలి.
- రాష్ట్రాల కోరిక మేరకే కేంద్ర బలగాలను పంపాలి.
- రాష్ట్రాలకు మరిన్ని ఆర్థిక వనరులను బదిలీ చేయాలి.

అయితే ఈ సిఫార్సులపై కేంద్రం ఎలాంటి చర్యలు తీసుకోలేదు.

రాజమన్నార్ కమిటీ (1969)

1969లో తమిళనాడు ప్రభుత్వం జస్టిస్ పి.వి. రాజమన్నార్ అధ్యక్షతన, ఇద్దరు సభ్యులతో కేంద్ర, రాష్ట్ర సంబంధాల పరిశీలనకు ఒక కమిటీని నియమించింది. ఇది 1971లో నివేదికను సమర్పించింది. దీనిలోని ఇతర సభ్యులు లక్ష్మణస్వామి మొదలియార్, పి. చంద్రారెడ్డి.

ఇది దేశంలో ఉన్న ఏక కేంద్ర ధోరణులకు కారణాలను గుర్తించింది. అవి

- రాజ్యాంగం కేంద్రానికి ఇచ్చిన ప్రత్యేక అధికారాలు
- కేంద్రం, రాష్ట్రంలోనూ ఏక రాజకీయ పార్టీ పాలన
- రాష్ట్రాలకు ఆర్థిక వనరులు తగినన్ని లేకపోవడం, కేంద్రం మీద ఆధారపడటం
- కేంద్ర ప్రణాళిక రచన, ప్రణాళికా సంఘం పాలన

సిఫార్సులు

- రాష్ట్ర మంత్రివర్గంతో లేదా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఒక ఉన్నతాధికార సంఘంతో సంప్రదించి రాష్ట్రపతి, గవర్నర్‌ను నియమించాలి.
- రాష్ట్ర ప్రభుత్వాన్ని తొలగించి, రాష్ట్రపతి పాలన ప్రకటించే ప్రకరణ 356ను రద్దు చేయాలి.
- గవర్నర్ సంతృప్తి ఉన్నంత వరకే మంత్రివర్గ పదవుల్లో ఉండాలన్న ప్రకరణను తీసివేయాలి.
- కేంద్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీ అవలంబించే ఏకపక్ష నియంతృత్వ చర్యలను నిరోధించడానికి రాష్ట్ర ప్రయోజనాలను కాపాడటానికి రాష్ట్రాలకు తగినన్ని రక్షణలను కల్పించాలి.
- ప్రధాని అధ్యక్షతన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో ఒక అంతర్రాష్ట్ర మండలిని ఏర్పాటు చేయాలి.
- రాజ్య సభలో రాష్ట్రాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలి.
- కేంద్ర మంత్రివర్గంలో రాష్ట్రాల వారీగా ప్రాతినిధ్యం ఉండాలి.
- ప్రణాళికా సంఘం ఒక శాశ్వత సంస్థగా ఉండాలి. కేంద్ర ప్రభుత్వ నియంత్రణ తగ్గాలి.
- అఖిల భారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్ఎస్‌లను రద్దు చేయాలి.
- అవశిష్ట అధికారాలను రాష్ట్రాలకు బదిలీ చేయాలి.

రాజమన్నార్ కమిటీ సిఫార్సులను కేంద్ర ప్రభుత్వం ఆమోదించలేదు.

రాజమన్నార్ కమిటీ సిఫార్సులను ప్రముఖ న్యాయ శాస్త్రవేత్తలు తీవ్రంగా విమర్శించారు.

దేశంలో ఎన్నో వేర్పాటు శక్తులు తలెత్తుతుండగా జాతి నిర్మాణం, జాతి సమైక్యతా క్రమంలో విద్య, వ్యవసాయ, ఉత్పత్తి రంగాలను విస్తృతం చేసి సామాన్య మానవుని సమస్యలను తీర్చడంలో ప్రయత్నం చేయాల్సి ఉండగా ప్రాంతీయతత్వాన్ని బలోపేతం చేసే విధంగా సిఫార్సులు చేయడం అవాంఛనీయం అని పేర్కొన్నారు.

ఆనంద్‌పూర్ సాహెబ్ తీర్మానం (1973)

1973లో పంజాబ్‌లో అకాలీదళ్ పార్టీ ఆనందపూర్ అనే ప్రాంతంలో ఒక తీర్మానాన్ని చేసింది. రక్షణ, అంతర్జాతీయ సంబంధాలు, కమ్యూనికేషన్లు, కరెన్సీ మొదలైన విషయాలకే కేంద్ర ప్రభుత్వ పరిధి పరిమితం కావాలని,దేశంలో నిజమైన సమాఖ్య స్ఫూర్తి తేవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

పశ్చిమబెంగాల్ ప్రభుత్వ మెమొరెండం (1977)

1977లో పశ్చిమబెంగాల్ ప్రభుత్వం కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై ఒక విజ్ఞాపన సమర్పించింది. అందులోని కొన్ని ముఖ్యాంశాలు.

- రాజ్యాంగంలో యూనియన్ అనే పదాన్ని తొలగించి సమాఖ్య అనే పదాన్ని చేర్చాలి.
- కొత్త రాష్ట్రాల ఏర్పాటులో రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను తప్పనిసరిగా పరిగణనలోనికి తీసుకోవాలి.
- అఖిల భారత సర్వీసులను రద్దు చేయాలి.
- రాష్ట్రపతి పాలన, అలాగే ఆర్థిక అత్యవసర పరిస్థితి అధికారాలను తొలగించాలి.
- కేంద్ర ప్రభుత్వ అధికార పరిధిని కుదించాలి.
- రాజ్యసభకు లోక్‌సభతో సమానంగా అధికారాలు ఇవ్వాలి.
- జోనల్ కౌన్సిల్ వ్యవస్థను పునర్వ్యవస్థీకరించాలి.
- శాశ్వత ప్రాతిపదికపై అంతర్రాష్ట్ర ప్రభుత్వ మండలిని ఏర్పాటు చేయాలి.
- జాతీయాభివృద్ధి మండలి పేరును జాతీయ ఆర్థికాభివృద్ధి మండలిగా మార్చి అస్థిత్వాన్ని పరిరక్షించాలి.
- ఆర్థిక నిపుణులనే ఆర్థిక సంఘ సభ్యులుగా నియమించాలి.
- భారతదేశ సమష్టి సంస్కృతిని సంరక్షించడానికి జాతీయ కార్యక్రమాలను ప్రాంతీయ భాషల్లో ప్రసారం చేయాలి.
- అవశిష్ట అంశాలపై పన్నులు విధించే శాసన నిర్మాణ అధికారాన్ని పార్లమెంటుకు అప్పగించాలి.
- కార్పొరేషన్ పన్నుల్లో కొంత భాగాన్ని రాష్ట్రాలకు ఇవ్వాలి.
- రాష్ట్రాలతో సంప్రదించి ఇండియన్ ఇంజనీరింగ్ సర్వీసు, ఇండియన్ హెల్త్ సర్వీస్, ఇండియన్ ఎడ్యుకేషన్ సర్వీసులను ఏర్పాటు చేయాలి.
- రాష్ట్రాల అనుమతి లేకుండా కేంద్ర బలగాలను పంపొద్దు.
- ఉమ్మడి జాబితాలో చట్టాలను రూపొందించే సమయంలో కేంద్రం రాష్ట్రాలను సంప్రదించాలి.
- గవర్నర్ నియామక సమయంలో ముఖ్యమంత్రిని విధిగా సంప్రదించే విధంగా రాజ్యాంగ సవరణ చేయాలి.
- త్రిభాషా సూత్రాన్ని అమలుపరిచేందుకు గట్టి ప్రయత్నం చేయాలి.
- ఆదాయ పన్నుపై సర్వీసు చార్జీలను ప్రత్యేక సందర్భాల్లో మాత్రమే విధించాలి.
- భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాలవారికి ప్రత్యేక కమిషన్‌ను నియమించి క్రియాత్మకం చేయాలి.
- రేడియో, టెలివిజన్‌లకు స్వయం ప్రతిపత్తి అవసరం లేదు. అయితే వాటి పని తీరును వికేంద్రీకరణ చేయాలి.
- ఆర్థిక సంఘం, ప్రణాళికా సంఘం మధ్య ప్రస్తుత విధుల విభజన హేతుబద్ధంగానే ఉంది. దాన్ని కొనసాగించాలి.
- మంత్రులపై విచారణ కమిషన్ వేసే సందర్భంలో పార్లమెంటు అనుమతి తీసుకోవాలి.
- రాష్ట్ర ఎగువసభ రద్దు లేదా ఏర్పాటు విషయంలో పార్లమెంట్ నిర్ణీత సమయంలోనే తన అభిప్రాయాన్ని తెలపాలి.



గాడ్గిల్ ఫార్ములా

సమాఖ్య విధానంలో కేంద్ర, రాష్ట్రాల మధ్య ఆర్థిక వనరుల పంపిణీ సక్రమంగా జరగాల్సిన ఆవశ్యకత ఉంది. కేంద్ర ప్రణాళికా సహాయాన్ని రాష్ట్రాలకు అందించే ప్రాతిపదికను ప్రణాళిక సంఘం మాజీ డిప్యూటీ చైర్మన్ డి.ఆర్.గాడ్గిల్ పేరుతో 1971లో ఓ ఫార్ములాను రూపొందించారు. దీన్ని 1981లో ఒకసారి, తిరిగి 1992లో మరోసారి సమీక్షించారు. డి.ఆర్.గాడ్గిల్ ఫార్ములా అనుసరించి జనాభా ఆధారంగా 60 శాతం, తలసరి ఆదాయం ఆధారంగా 25 శాతం, ఆదాయ, వ్యయాలను సరిచూసుకుని విత్తలోటు తగ్గించినందుకు 7.5 శాతం, ఇతర సమస్యల (ఎడారి ప్రాంతాలు, కొండ ప్రాంతాలు, శిశు మరణాలు, ఆరోగ్యం మొదలైనవి) ఆధారంగా 7.5 శాతం కేంద్ర ప్రభుత్వం వివిధ రాష్ట్రాలకు సహాయాన్ని అందిస్తుంది. అయితే వెనకబడ్డ, పేద రాష్ట్రాలకు ఈ ఫార్ములా అంత ఉపయోగకరంగా లేదు. విత్త రంగంలో చూపిన క్రమశిక్షణను ఈ ఫార్ములా ప్రోత్సాహపరుస్తున్నట్లుగా లేదని కొందరు విమర్శిస్తున్నారు.

సర్కారియా కమిషన్ సిఫార్సులు (1987)

1983లో కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు మాజీ న్యాయమూర్తి ఆర్.ఎస్. సర్కారియా అధ్యక్షతన బి.శివరామన్, ఎస్.ఆర్.సేన్ సభ్యులుగా, కార్యదర్శిగా ఆర్.ఎం. సుబ్రహ్మణ్యం, రాజ్యాంగ సలహాదారుడుగా ఎల్.ఎన్.సిన్హాతో ఒక కమిషన్‌ను నియమించింది. ఈ కమిషన్ 1987 అక్టోబర్ 27న 247 సిఫార్సులతో కూడిన 1600 పేజీల నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. 1988 జనవరిలో ప్రభుత్వం సర్కారియా కమిషన్ నివేదికను విడుదల చేసింది. అందులో 230 సిఫార్సులపై కేంద్ర ప్రభుత్వం తగిన నిర్ణయాలను తీసుకుంది. మొత్తం సిఫారసుల్లో 170 సిఫార్సులను అమలు చేసింది.

ముఖ్య సిఫార్సులు

- గవర్నర్‌ల నియామకంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రులను సంప్రదించాలి.
- రాజకీయేతర రంగాలను చెందిన, వివాదాస్పదం కాని వ్యక్తులను, ప్రముఖులను మాత్రమే గవర్నర్‌లుగా నియమించాలి. రాష్ట్రేతర వ్యక్తినే గవర్నర్‌గా నియమించాలి.
- ముఖ్యమంత్రి నియామకం, రాష్ట్రమంత్రి మండలి కొనసాగింపు విషయంలో విధాన సభ మెజారిటీ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకోవాలి. అరుదైన సందర్భాల్లో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలి.
- అఖిల భారత సర్వీసులను మరింత బలోపేతం చేసి, మరిన్ని కొత్త సర్వీసులను ఏర్పాటు చేయాలి.
- ఆదాయ పన్నుపై సర్వీసు చార్జీలను ప్రత్యేక సందర్భాల్లోనే విధించాలి.
- భాషాపరమైన అల్పసంఖ్యాక వర్గాలవారికి ప్రత్యేక కమిషన్‌ను నియమించి క్రియాత్మకం చేయాలి.
- రేడియో, టెలివిజన్‌లకు స్వయంప్రతిపత్తి అవసరంలేదు. అయితే వాటి పనితీరును వికేంద్రీకరణ చేయాలి.
- ఆర్థికసంఘం, ప్రణాళికా సంఘం మధ్య ప్రస్తుత విధుల విభజన హేతుబద్ధంగానే ఉంది. దీనిని కొనసాగించాలి.
- మంత్రులపై విచారణ కమిషన్ వేసే సందర్భంలో పార్లమెంటు అనుమతి తీసుకోవాలి.
- రాష్ట్ర ఎగువసభ రద్దు లేదా ఏర్పాటు విషయంలో పార్లమెంటు నిర్ణీత సమయంలోనే తన అభిప్రాయాన్ని తెలపాలి.

తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఎలా ఉండాలి?



టెట్/డీఎస్సీ- ప్రత్యేకం

టీచింగ్ ఆప్టిట్యూడ్

మాదిరి ప్రశ్నలు

1. **మీరు ఉన్న సమూహానికి ఒక పని అప్పగిస్తే..?**
   1) ఎవరు ఏ పని చేయాలో పురమాయిస్తాను
   2) మిగిలిన వారు ఏవిధంగా చేయమంటే ఆవిధంగా చేస్తాను
   3) నా పనేదో నేను సరిగ్గా చేసుకుంటాను, బాధ్యత తీసుకోను
   4) మిగిలిన వారు పని ఏవిధంగా చేస్తున్నారో గమనిస్తాను
2. **ఒక విద్యార్థి వేసిన ప్రశ్నకు సరైన సమాధానం తెలియకపోతే ఉపాధ్యాయుడిగా మీరు ఏం చేస్తారు?**
   1) విద్యార్థిని నిరుత్సాహపరుస్తాను
   2) వెనుకాడకుండా ఏదో ఒక సమాధానం చెబుతాను
   3) విషయం నుంచి విద్యార్థిని పక్కదోవ పట్టిస్తాను
   4)నిస్సంకోచంగా తెలియదని ఒప్పుకుంటాను
3. **మీరు బోధించే ఒక భావన విద్యార్థులకు అర్థం కానప్పుడు ఏం చేస్తారు?**
   1) అభ్యాసం ద్వారా ప్రయత్నిస్తాను
   2) ఆ భావనను మరిన్ని ఉదాహరణలతో బోధిస్తాను
   3) పరిహారాత్మక బోధన ద్వారా ప్రయత్నిస్తాను
   4) ఆ భావనను విద్యార్థుల పూర్వ అనుభవాలతో అన్వయించి బోధిస్తాను
4. **ప్రతిభావంతుడైన ఉపాధ్యాయుడు కావాలంటే ఎలాంటి స్పృహను కలిగి ఉండాలి?**
   1) గ్రంథాలు ఎక్కువ చదవాలి
   2) బోధనా సామర్థ్యాన్ని పెంచుకోవాలి
   3) ప్రధానోపాధ్యాయుడితో సత్సంబంధాలు ఏర్పరచుకోవాలి
   4) తరగతిని అదుపాజ్ఞల్లో ఉంచాలి
5. **విశ్రాంతి సమయాన్ని మీరు ఎలా వినియోగించుకుంటారు?**
   1) చదువురాని వారికి చదువు చెబుతాను
   2)డబ్బు వచ్చే మార్గం కోసం వినియోగిస్తాను
   3) ఆహ్లాదంగా గడుపుతాను
   4) సరదాలతో కాలక్షేపం చేస్తాను
6. **ఆత్మవిశ్వాసాన్ని కోల్పోయిన విద్యార్థులు?**
   1) మందమతులవుతారు
   2) అందరితో కలసి ఉండలేరు
   3) తరగతిలో పాఠాలపై శ్రద్ధ చూపలేరు
   4) తెలివి తేటలతో రాణిస్తారు
7. **రాజీవ్ విద్యా మిషన్ పథకం ఏ తరగతుల వారికి బోధనా వసతులను కల్పిస్తోంది?**
   1) ప్రాథమిక తరగతుల వారికి
   2) ప్రాథమికోన్నత తరగతుల వారికి
   3) మాధ్యమిక తరగతుల వారికి
   4) కళాశాల విద్యార్థులకు
8. **విద్యా లక్ష్యాలను..... ఆధారంగా నిర్ణయిస్తారు.**
   1) ఉపాధ్యాయుడు
   2) రాజకీయాలు
   3) సమాజం 4) విద్యార్థి
9. **పాఠశాల ముఖ్య ఉద్దేశం ఏమిటి?**
   1) విద్యా లక్ష్యాలను సాధించడం
   2) పాఠ్య ప్రణాళికలు తయారు చేయడం
   3) విద్యార్థులను మూల్యాంకనం చేయడం
   4) విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడటం
10. **కిందివాటిలో బోధనకు సంబంధించనిది?**
    1) నల్లబల్ల 2) హాజరు పట్టిక
    3) పాఠ్యపుస్తకం
    4) నోటు పుస్తకం
11. **కొంత మంది విద్యార్థులు తరచూ ప్రశ్నలు వేస్తే ఉపాధ్యాయుడు ఏం చేయాలి?**
    1) ఊరుకొమ్మని చెప్పాలి
    2) బయటకు వెళ్లగొట్టాలి
    3) ప్రశ్నలన్నింటికీ జవాబులు చెప్పాలి
    4) మిగతా విద్యార్థులకు నష్టం కలుగుతుందని చెప్పాలి
12. **కింది ప్రవర్తనల్లో ఉపాధ్యాయుడికి ఏది తక్కువగా ఉండాలి?**
    1) చిరునవ్వులు నవ్వడం
    2) విద్యార్థులను గౌరవించడం
    3) అపహాస్యంగా మాట్లాడటం
    4) నిర్ణీత సమయానికి ముందుగానే తరగతి గదికి రావడం
13. **ఉపాధ్యాయులు విద్యార్థుల నుంచి సరైన సహకారం, గౌరవం పొందాలంటే ఏం చేయాలి?**
    1) సహకరించాలీ, గౌరవించాలని కోరాలి
    2) విద్యార్థులను తరచూ దండించాలి
    3) విద్యార్థులకు మార్గదర్శకులుగా వ్యవహరించాలి
    4) సిలబస్ సకాలంలో పూర్తిచేసి, రివిజన్ చేయాలి
14. **విద్యార్థులకు సాధ్యమైనంత ఎక్కువగా స్వేచ్ఛ ఇవ్వాలి-దీనితో మీరు ఏకీభవిస్తారా?**
    1) ఏకీభవిస్తాను
    2) ఏకీభవించను
    3) కొన్ని సందర్భాల్లో సమర్థిస్తాను
    4) చాలా వరకూ ఏకీభవిస్తాను
15. **అభ్యసనకు అనుకూల వాతావరణాన్ని కలుగజేయడం ప్రధానంగా ఎవరి బాధ్యత?**
    1) ఉపాధ్యాయులు
    2) ప్రధానోపాధ్యాయుడు
    3) జిల్లా విద్యాశాఖాధికారి
    4) పాఠశాల విద్యా సంచాలకులు
16. **గాంధీజీ ఎలాంటి విద్యా విధానాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు?**
    1) ప్రాతిపదిక విద్య
    2) కృత్యాధార విద్య
    3) శిశు కేంద్రీకృత విద్య
    4) ఉపాధ్యాయ కేంద్రీకృత విద్య
17. **ముస్లిం విద్యా విధానంలో ఉన్నత విద్యా కేంద్రాన్ని ఏమని పిలిచేవారు?**
    1) ఆశ్రమాలు
    2) గురుకులాలు
    3) మక్తాబ్
    4) మదర్‌సా
18. **భారతీయులపై అత్యంత ప్రభావం చూపిన బ్రిటిష్ విద్యా విధానం ఏది?**
    1) ఉడ్ తాఖీదు
    2) హార్డింగ్ నివేదిక
    3) మెకాలే ప్రతిపాదనలు
    4) హంటర్ నివేదిక
19. **ఉపాధ్యాయులుగా మీరు తరగతి గదిలో క్రమశిక్షణా రాహిత్యాన్ని ఎలా భావిస్తారు?**
    1) సహనంతో పర్యవేక్షిస్తాను
    2) కఠినంగా వ్యవహరిస్తాను
    3)ప్రధానోపాధ్యాయుని దృష్టికి తీసుకెళతాను
    4) స్వీయ శిక్షణలో శిక్షణ ఇస్తాను
20. **కిందివాటిలో సహపాఠ్య కార్యక్రమాల్లో భాగం కానిది ఏది?**
    1) ఇంటిపని
    2) విజ్ఞానయాత్ర
    3) వక్తృత్వ పోటీ
    4) వ్యాసరచన పోటీ
21. **తరగతి నిర్వహణలో తరచుగా ఆటంకాన్ని కలిగిస్తున్న విద్యార్థిని ఉపాధ్యాయుడు ఏం చేయాలి?**
    1) సమస్యాత్మక విద్యార్థిగా గుర్తించాలి
    2) ప్రవర్తన సమస్యగా గుర్తించి మంత్రణం నిర్వహించాలి
    3) పాఠశాల నుంచి బహిష్కరించాలి
    4) విద్యార్థి తల్లిదండ్రులతో చర్చించాలి
22. **పాఠశాల స్థాయి విద్యార్థులకు ఉత్తమ గుణాత్మక విద్యను అందించడానికి ఎలాంటి ఉపాధ్యాయుడు అవసరం?**
    1) ఉన్నత విద్యార్హతలు ఉండాలి
    2) శిక్షణ పొంది ఉండాలి
    3) అనుభవజ్ఞులై ఉండాలి
    4) అంకితభావం ఉండాలి
23. **సర్వశిక్షా అభియాన్ పథకం ప్రవేశపెట్టినప్పటి నుంచి ఏ విషయంలో బాగా అభివృద్ధి జరిగిందని చెప్పొచ్చు?**
    1) పాఠశాలల్లో విద్యార్థుల నమోదు
    2) ఉపాధ్యాయుల నియామకం
    3) పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన
    4)డ్రాపవుట్ విద్యార్థుల సంఖ్యను తగ్గించడం
24. **ఉపాధ్యాయ విద్యతో పాటు నేర్పించాల్సిన అతి ముఖ్య లక్షణం ఏది?**
    1) ఆటలాడటం
    2) కళలపై అభిరుచి
    3) క్రమ శిక్షణ
    4) జాతీయతాభావం
25. **విద్యారంగంలో 'ఆపరేషన్ బ్లాక్ బోర్డ్' అనేది?**
    1) నల్లబల్లలకు రంగు వేయడం
    2) ఏకోపాధ్యాయ పాఠశాలను తయారు చేయడం
    3) పాఠశాల కనీస అవసరాలను తీర్చడం
    4) ఉపాధ్యాయ నియామక కార్యక్రమం
26. **బోధన లక్ష్యాలను ఎన్నుకునేది ఎవరు?**
    1) ప్రధానోపాధ్యాయుడు
    2) ఉపాధ్యాయుడు
    3) విద్యార్థి
    4) పైవారందరూ
27. **పాఠం చెప్పే ముందు ఉపాధ్యాయుడు ఏం చేయాలి?**
    1) పాఠం ఆవశ్యకతను చెప్పాలి
    2) పాఠం క్లిష్టతను తెలపాలి
    3)విద్యార్థులను నిశ్శబ్దంగా ఉండమని కోరాలి
    4) విద్యార్థులను పాఠం వైపు ఆకర్షించాలి
28. **తరగతి గదిలో ఉపాధ్యాయుడు ఎలా ఉండాలి?**
    1) ఎల్లప్పుడూ గంభీరంగా ఉండాలి
    2) ఎప్పుడూ నవ్వుతూ, నవ్విస్తూ ఉండాలి
    3) విద్యార్థులను ఆకట్టుకోవడానికి హాస్య ప్రియత్వాన్ని వినియోగించాలి
    4) తరగతి గదిలో నవ్వకూడదు
29. **ఒక విషయాన్ని బోధించే ఉపాధ్యాయుడికి..?**
    1) ఆ విషయం పట్ల అవగాహన ఉండాలి
    2) విద్యార్థుల పట్ల అవగాహన ఉండాలి
    3) అన్ని విషయాల్లో అవగాహన ఉండాలి
    4) పైవన్నీ
30. **తెలుగు బోధించే ఉపాధ్యాయుడికి..?**
    1) తెలుగు గురించి తెలిస్తే సరిపోతుంది
    2) మిగతా బోధనా భాషలు గురించి కూడా తెలియాలి
    3) అన్ని పాఠ్య విషయాల గురించి తెలియాలి
    4) మిగతా పాఠ్యాంశాల గురించి తెలియడం అనవసరం
31. **బోధన కంటే అభ్యసనకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చే విధానం ఏది?**
    1) ఉపాధ్యాయ కేంద్రీకృత బోధన
    2) విద్యార్థి కేంద్రీకృత బోధన
    3) పాఠ్యాంశ కేంద్రీకృత బోధన
    4) పాఠశాల కేంద్రీకృత బోధన
32. **విద్యార్థుల్లో సత్ప్రవర్తనను పెంపొందించడానికి ఉపాధ్యాయుడు ఏం చేయాలి?**
    1) గొప్పవాళ్ల జీవిత చరిత్రలు చదవమని కోరాలి
    2) సత్ప్రవర్తన గురించి తరచూ ఉపన్యసించాలి
    3) సందర్భోచితంగా సత్ప్రవర్తన గురించి చర్చించాలి
    4) సత్ప్రవర్తన కలిగి ఉండాలి
33. **ఉపాధ్యాయుడు తన వ్యక్తిగత ఇబ్బందులను..?**
    1) తరగతి గదిలో ప్రదర్శించాలి
    2) తరగతి గదిలో మరచిపోవాలి
    3) పాఠశాలలో వ్యక్తీకరించుకోవాలి
    4) పాఠశాల బయటనే విడిచిపెట్టాలి
34. **ఉపాధ్యాయుడు తోటి ఉపాధ్యాయులతో కలిసి మెలిసి ఉండాలి. ఎందుకంటే..?**
    1)విశ్రాంతి సమయంలో కాలక్షేపం చేయొచ్చు
    2) విద్యార్థుల ప్రయోజనాలు నేరవేరుతాయి
    3) మేనేజ్‌మెంట్‌తో సమైక్యంగా పోరాడవచ్చు
    4) అలాగైతే గొడవలు జరగవు
35. **'పాఠశాలే విద్యార్థి దగ్గరికి వెళ్లడం' ఎందులో సాధ్యమవుతుంది?**
    1) నియత విద్య
    2) అనియత విద్య
    3) వయోజన విద్య
    4) ఏదీకాదు
36. **పాఠం చెప్పేటప్పుడు మీరు కొన్ని విషయాలను నల్లబల్లపై రాశారు. పాఠం పూర్తయిన తర్వాత ఏం చేస్తారు?**
    1) ఆ అంశాలను నల్లబల్లపై అలాగే ఉండనిస్తాను
    2) తుడిచేస్తాను
    3) విద్యార్థుల ఇష్టానికే వదిలేస్తాను
    4) అలాగే ఉండనివ్వమని విద్యార్థులకు చెబుతాను

సమాధానాలు

1) 1; 2) 4; 3) 4; 4) 2; 5) 1;
6) 2; 7) 3; 8) 3; 9) 4; 10) 2;
11) 4; 12) 3; 13) 3; 14) 4; 15) 1;
16) 1; 17) 4; 18) 3; 19) 4; 20) 1;
21) 2; 22) 2; 23) 3; 24) 3; 25) 3;
26) 2; 27) 4; 28) 3; 29) 4; 30) 3;
31) 2; 32) 4; 33) 4; 34) 2; 35) 2;
36) 2.

విద్య, ఉద్యోగ సమాచారం

పీజీఐఎంఈఆర్, చండీగఢ్‌లో ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్ పోస్టులు

చండీగఢ్‌లోని పోస్ట్ గ్రాడ్యుయేట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (పీజీఐఎంఈఆర్) బయోకెమిస్ట్రీ విభాగంలో ఐసీఎంఆర్ నిధులతో నిర్వహించే 'ఫీటల్ ట్రోఫోబ్లాస్ట్ ఐసోలేషన్ అండ్ ఎన్‌రిచ్‌మెంట్ ఫర్ నాన్-ఇన్‌వాసివ్ ప్రినేటల్ డయాగ్నోసిస్' ప్రాజెక్ట్ కోసం ఒప్పంద ప్రాతిపదికన పనిచేయడానికి అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 02.
- **పోస్టుల వివరాలు:** ప్రాజెక్ట్ రీసెర్చ్ సైంటిస్ట్ 1(నాన్ మెడికల్)-01, ప్రాజెక్ట్ టెక్నికల్ స్టాఫ్1-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పదో తరగతి, డిప్లొమా, పీజీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **వయసు:** 30 నుంచి 35 ఏళ్లు మించకూడదు.
- **దరఖాస్తు విధానం:** ఈమెయిల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
- **ఈమెయిల్:** drjyotdeepkaur322@gmail.com
- **దరఖాస్తులకు చివరితేది:** 10.03.2026.
- **వెబ్‌సైట్:** http://pgimer.edu.in

ఏపీసీఆర్‌డీఏ అమరావతిలో వివిధ ఉద్యోగాలు

ఆంధ్రప్రదేశ్ రాజధాని ప్రాంత అభివృద్ధి ప్రాధికార సంస్థ(ఏపీసీఆర్‌డీఏ) అమరావతిలో ఒప్పంద ప్రాతిపదికన వివిధ విభాగాల్లో ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- **మొత్తం పోస్టుల సంఖ్య:** 04.
- **పోస్టుల వివరాలు:** డైరెక్టర్(ఇన్విరాన్‌మెంట్ ఈఎస్ఎం యూనిట్)-01, గ్రూప్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్-01, డీఈఈ ఎలక్ట్రికల్(ఎంఈపీ సర్వీస్)-01, ఎంఐఎస్ ఆపరేటర్-01.
- **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీజీ, బీటెక్, సీఏఐబీలో ఉత్తీర్ణులవ్వాలి. దీనితో పాటు పని అనుభవం ఉండాలి.
- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా.
- **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 24.02.2026.
- **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 02.03.2026.
- **వెబ్‌సైట్:** http://crda.ap.gov.in

కాంటూర్ పట్టీ పంటల ప్రయోజనం?

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

బయాలజీ

నాడీ వ్యవస్థ, సమన్వయం, ప్రత్యుత్పత్తి, సహజ వనరులు

1. శరీరంలో టెలిఫోన్ వైర్లలా పనిచేసేవి?
ఎ) జ్ఞానేంద్రియాలు బి) రక్తనాళాలు
సి) నాడులు డి) కండరాలు
2. నాడీకణంలో మాత్రమే ఉన్న ప్రత్యేక కణికలు?
ఎ) రాంసన్ బి) నిస్సల్స్
సి) రాబర్ట్ డి) ష్వాన్
3. పోలియో వ్యాధిలో నశించే నాడీ కణాలు?
ఎ) జ్ఞాన నాడీ కణాలు
బి) చాలక నాడీ కణాలు
సి) అభివాహి కణాలు డి) ఎ, సి
4. మానవునిలోని వెన్నునాడుల సంఖ్య?
ఎ) 30 జతలు బి) 30
సి) 31 డి) 31 జతలు
5. మానవునిలోని కపాలనాడుల సంఖ్య?
ఎ) 12 జతలు బి) 10 జతలు
సి) 31 జతలు డి) 43 జతలు
6. మానవునిలో పరధీయ నాడుల సంఖ్య?
ఎ) 43 బి) 10 జతలు
సి) 31 జతలు డి) 43 జతలు
7. వెన్నునాడులన్నీ?
ఎ) జ్ఞాన నాడులు
బి) చాలక నాడులు
సి) అపవాహి నాడులు
డి) మిశ్రమ నాడులు
8. మెదడును భద్రపర్చే నిర్మాణం?
ఎ) కపాలం బి) అస్థిపంజరం
సి) కటివలయం డి) శ్రోణివలయం
9. మెదడులో మస్తిష్కంగా పిలిచే భాగం?
ఎ) ముందు మెదడు బి) మధ్య మెదడు
సి) వెనుక మెదడు డి) అనుమస్తిష్కం
10. శ్వాసక్రియ, హృదయ స్పందన, రక్తపీడనం లాంటి చర్యలను నియంత్రించే మెదడు భాగం?
ఎ) ద్వారగోర్థం బి) అనుమస్తిష్కం
సి) మజ్జాముఖం డి) మస్తిష్కం
11. మెదడులోని ద్వారగోర్థానికి సంబంధించింది?
ఎ) భావావేశాలు బి) తెలివితేటలు
సి) శరీర సమతాస్థితి డి) దృష్టి
12. మెదడులోని ఏ భాగం వివిధ రకాల అనుభూతులను తనలో ఇముడ్చుకుంటుంది?
ఎ) మస్తిష్కం బి) ద్వారగోర్థం
సి) మజ్జాముఖం డి) అనుమస్తిష్కం
13. ప్రతీకార చర్యా చాపంలోని భాగాలు?
ఎ) గ్రాహకం, జ్ఞాననాడీ
బి) మధ్యస్థ నాడీకణం, చాలకనాడీ
సి) నిర్వాహకాంగం
డి) పైవన్నీ
14. అసంకల్పిత ప్రతీకార చర్యలు నాడీ మండలంలో దేని ఆధీనంలో ఉంటాయి?
ఎ) మజ్జాముఖం బి) అనుమస్తిష్కం
సి) హైపోథలామస్ డి) వెన్నుపాము
15. మెదడు ఏ భాగం వెన్నుపాముగా మారుతుంది?
ఎ) ద్వారగోర్థం బి) హైపోథలామస్
సి) మజ్జాముఖం డి) మస్తిష్కం
16. శరీరం తీసుకునే మొత్తం ఆక్సిజన్‌లో ఎంత శాతం మెదడు వినియోగించుకుంటుంది?
ఎ) 2 బి) 20 సి) 25 డి) 40
17. అతి ప్రధాన వినాళ గ్రంథి ఏది?
ఎ) పీయూష గ్రంథి బి) అడ్రినల్ గ్రంథి
సి) క్లోమం డి) అవటు గ్రంథి
18. మధుమేహానికి సంబంధించిన గ్రంథి?
ఎ) కాలేయం బి) క్లోమం
సి) అడ్రినల్ గ్రంథి డి) పీయూష గ్రంథి
19. వాయు నాళానికి దగ్గరగా ఉండే వినాళ గ్రంథి?
ఎ) పీయూష గ్రంథి బి) అవటు గ్రంథి
సి) పార్శ్వ అవటు గ్రంథులు డి) క్లోమం
20. ADHగా పిలిచే హార్మోన్?
ఎ) ఇన్సులిన్ బి) గ్లూకగాన్
సి) ఆక్సిటోసిన్ డి) వాసోప్రెసిన్
21. మూత్రంలో గ్లూకోజ్‌కు కారణం?
ఎ) దేహంలో ఇన్సులిన్ లోపం
బి) ఇన్సులిన్ అధికస్రావం
సి) టెస్టోస్టిరాన్ అల్పస్రావం
డి) ఏదీకాదు
22. జీవక్రియా రేటును ప్రభావితం చేసే హార్మోన్?
ఎ) ఇన్సులిన్ బి) థైరాక్సిన్
సి) పారాథార్మోన్ డి) కార్టిసాల్
23. దేహంలో మిశ్రమ గ్రంథి అని దేని అంటారు?
ఎ) క్లోమం బి) అవటు గ్రంథి
సి) ముష్కం డి) స్త్రీ బీజ కోశం
24. కింది వాటిలో స్త్రీ హార్మోన్?
ఎ) ఈస్ట్రోజన్ బి) ప్రొలాక్టిన్
సి) ఆక్సిటోసిన్ డి) పైవన్నీ
25. భావావేశాలను నియంత్రించే వినాళ గ్రంథి ఎక్కడ ఉంటుంది?
ఎ) మెదడు దగ్గర బి) గొంతు ప్రాంతంలో
సి) మూత్ర పిండం మీద డి) జీర్ణాశయం కింద
26. ఫలాల పరిపక్వతకు మొక్కల్లో ఏ ఫైటో హార్మోన్ సహాయ పడుతుంది?
ఎ) ఆక్సిన్ బి) జిబ్బరెల్లిన్
సి) ఇథిలిన్ డి) ABA
27. పత్రాలు, పుష్పాలు ఎక్కువ కాలం తాజాగా ఉండడానికి సాయపడే హార్మోన్?
ఎ) సైటోకైనిన్ బి) ఇథిలిన్
సి) జిబ్బరెల్లిన్ డి) ఆక్సిన్
28. భాష్పోత్సేకాన్ని నిరోధించి పత్ర రంధ్రాలు మూసుకోవడానికి సాయపడే మొక్క హార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) అబ్‌సైసికామ్లం
సి) ఇథిలిన్ డి) సైటోకైనిన్
29. విత్తనాలలో సుప్తావస్థను తొలగించి అవి మొలకెత్తడానికి సాయపడే హార్మోన్?
ఎ) ఆక్సిన్ బి) జిబ్బరెల్లిన్
సి) అబ్‌సైసికామ్లం డి) సైటోకైనిన్
30. డార్విన్ ఏ ఫైటో హార్మోన్ సంబంధిత ప్రయోగం చేశాడు?
ఎ) ABA బి) ఇథిలిన్
సి) ఆక్సిన్ డి) జిబ్బరెల్లిన్
31. పరాగనాళం అండాన్ని చేరటంలో చూపే అనువర్తన చలనాలు ఏ రకానికి చెందినవి?
ఎ) కాంతి బి) రసాయన
సి) గురుత్వ డి) నీటి
32. నులితీగల్లో సాధారణంగా కనిపించే అనువర్తనం?
ఎ) గురుత్వ బి) నీటి
సి) స్పర్శ డి) ఏదీకాదు
33. ఆకలి సూచనలను నియంత్రించే మెదడులోని భాగం ఏది?
ఎ) మజ్జాముఖం బి) మస్తిష్కం
సి) ద్వారగోర్థం డి) అనుమస్తిష్కం
34. కింది వాటిలో ఆకలిని కలిగించే హార్మోన్?
ఎ) గాస్ట్రిన్ బి) గ్రీలిన్
సి) లెప్టిన్ డి) సెక్రెటిన్
35. మానవునిలో 'రెండో మెదడు'గా పరిగణించే నాడీ వ్యవస్థ కింది ఏ వ్యవస్థలో భాగంగా ఉంటుంది?
ఎ) విసర్జక బి) ప్రసరణ
సి) జీర్ణ డి) ఏదీకాదు
36. ఏ సందర్భంలో అతి త్వరగా రుచిని తెలుసుకోగలుగుతాం?
ఎ) నాలుకపై చక్కెర వేసుకున్నప్పుడు
బి) నాలుకపై చక్కెర ద్రావణాన్ని పోసినప్పుడు
సి) చక్కెరను నాలుకతో అంగిలికి నొక్కి పట్టినప్పుడు
డి) చక్కెరను నమలకుండా వెంటనే మింగినప్పుడు
37. మానవుని దంత ఫార్ములా?
ఎ) $\frac{2123}{2123}$ బి) $\frac{2033}{1023}$
సి) $\frac{3143}{3143}$ డి) $\frac{2312}{1231}$
38. మానవుని నోటిలో ఉండే రదనికల సంఖ్య?
ఎ) 8 బి) 16 సి) 32 డి) 4
39. మానవుని పైదవడపై ఉన్న కుంతకాల సంఖ్య?
ఎ) 4 బి) 8 సి) 16 డి) 32
40. దవడలోని అంతర కండరాల కదలికను నియంత్రించే కపాలనాడి?
ఎ) 3వ బి) 5వ సి) 7వ డి) 10వ
41. గడ్డి → మిడత → కప్ప → పాము→గద్ద పై ఆహార గొలుసులో ద్వితీయ వినియోగదారి ఎవరు?
ఎ) మిడత బి) కప్ప
సి) పాము డి) గడ్డి
42. ఎల్లప్పుడూ నిటారుగా ఉండే జీవావరణ పిరమిడ్?
ఎ) సంఖ్యా పిరమిడ్
బి) జీవ ద్రవ్యరాశి పిరమిడ్
సి) శక్తి పిరమిడ్ డి) ఏదీకాదు
43. ఆహార గొలుసులో శాఖాహారులను ఏమని పిలుస్తారు?
ఎ) ఉత్పత్తిదారులు
బి) ప్రాథమిక వినియోగదారులు
సి) విచ్ఛిన్నకారులు
డి) సర్వభక్షకులు
44. ఆవరణ వ్యవస్థలో శక్తికి మూలం?
ఎ) మొక్కలు బి) జంతువులు
సి) సూర్యుడు డి) బ్యాక్టీరియా
45. మొక్కలు వేటికోసం పోటీపడవు?
ఎ) నీరు బి) స్థలం
సి) ఆహారం డి) ఏదీకాదు
46. ఆహార గొలుసు వేటితో ప్రారంభమవతుంది?
ఎ) ఉత్పత్తిదారులు
బి) విచ్ఛిన్నకారులు
సి) వినియోగదారులు
డి) మాంసాహారులు
47. తక్కువ కాలంలో ఎక్కువ మొక్కలను తయారుచేసే పద్ధతి?
ఎ) ఛేదనం బి) అంటుతొక్కడం
సి) అంటుకట్టడం డి) కణజాల వర్ధనం
48. 'అంటుకట్టడం' అనే ప్రక్రియలో వాంఛిత లక్షణాలు ఉండే మొక్క భాగం?
ఎ) స్టాక్ బి) ఎక్స్‌ప్లాంట్
సి) సయోన్ డి) సక్కర్
49. ఈ కింది ఏ మొక్క పత్రాల నుంచి చిన్న మొక్కలు ఏర్పడుతాయి?
ఎ) ఉల్లి బి) పసుపు
సి) రణపాల డి) క్యారట్
50. ఈ కిందివాటిలో అంతర ఫలదీకరణం వేటిలో జరుగుతుంది?
ఎ) కప్ప బి) వానపాము
సి) మానవుడు డి) చేప
51. మానవునిలో శుక్రకణాలు ఎక్కడ ఏర్పడతాయి?
ఎ) శుక్రవాహికలలో
బి) శుక్రనాళికలలో
సి) శుక్రోత్పాదక నాళికలలో
డి) మేహనంలో
52. మానవునిలో గర్భావధికాలం?
ఎ) 600 రోజులు బి) 150 రోజులు
సి) 280 రోజులు డి) 100 రోజులు
53. జరాయువు వేటినుంచి ఏర్పడుతుంది?
ఎ) పిండకణాలు బి) తల్లికణాలు
సి) పరాయువు డి) పైవన్నీ
54. శిశుజననం తర్వాత గర్భాశయ కండరాల సంకోచం, జరాయువును బయటకు నెట్టేంతవరకు జరిగే ప్రక్రియను ఏమంటారు?
ఎ) అండోత్సర్గం బి) రుతుస్రావం
సి) జననాంతరం డి) గర్భావధికాలం
55. మొక్క అండంలోని పిండకోశంలో కణాల సంఖ్య?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
56. ఈ కిందివాటిలో అంకురచ్ఛదరహిత విత్తనం?
ఎ) మొక్కజొన్న బి) ఆముదం
సి) చిక్కుడు డి) వరి
57. ఈ కిందివాటిలో వైరస్ ద్వారా సంక్రమించే లైంగిక వ్యాధి?
ఎ) గనేరియా బి) సిఫిలిస్
సి) ఎయిడ్స్ డి) పైవన్నీ
58. స్త్రీలలో గర్భనిరోధక పద్ధతి?
ఎ) కాపర్ – T బి) ట్యూబెక్టమీ
సి) వాసెక్టమీ డి) ఎ, బి
59. మొక్కల శాఖీయ వ్యాప్తిలో పాల్గొనని భాగం?
ఎ) వేరు బి) కాండం
సి) పుష్పం డి) పత్రం
60. మానవునిలో ఫలదీకరణం జరిగే ప్రాంతం?
ఎ) గర్భాశయం బి) స్త్రీ బీజకోశం
సి) ముష్కం డి) ఫాలోపియన్ నాళం
61. కాంటూర్ పట్టీ పంటల ప్రయోజనం?
ఎ) జల సంరక్షణ బి) నేల సంరక్షణ
సి) వాయు సంరక్షణ డి) ఏదీకాదు
62. ఆహారజాలకం వేటి కలయిక వల్ల ఏర్పడుతుంది?
ఎ) మొక్కలు బి) జంతువులు
సి) ఆహార గొలుసులు డి) బ్యాక్టీరియాలు
63. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా చైనా ప్రభుత్వం ఏ పక్షిని అంతరింపజేసింది?
ఎ) పావురం బి) పిచ్చుక
సి) బాతు డి) కోకిల
64. ఆహార గొలుసులోకి కాలుష్యాలు చేరడం?
ఎ) యుట్రోఫికేషన్ బి) జైవిక వృద్ధీకరణం
సి) జైవిక వ్యవస్థాపనం డి) నైట్రిఫికేషన్
65. మినిమేటా వ్యాధికి కారణం అయిన కాలుష్య కారకం?
ఎ) లెడ్ బి) పాదరసం
సి) ఆర్సెనిక్ డి) కాడ్మియం
66. పర్యావరణ సంరక్షణకు అవసరమయ్యే 3Rలకు సంబంధించింది?
ఎ) Reduce బి) Reuse
సి) Recycle డి) పైవన్నీ
67. కిందివాటిలో పునరుద్ధరించదగిన వనరు?
ఎ) పెట్రోలు బి) బొగ్గు
సి) అడవి డి) సహజ వాయువు
68. సంయోగ బీజాలు ఏర్పడటానికి జరిగే విభజన?
ఎ) సమ విభజన బి) అసమ విభజన
సి) క్షయకరణ విభజన డి) ద్విదావిచ్ఛిత్తి
69. ఈ కింది ఏ కణాలు ఎప్పటికీ విభజన చెందవు?
ఎ) గుండె కణాలు బి) రక్త కణాలు
సి) నాడీ కణాలు డి) ఎ, సి
70. కణచక్రంలోని 'అంతరదశ'లో దశలు?
ఎ) G_1, S, G_2 బి) G_1, S, M
సి) M, G_1, G_2 డి) S, G_1

సమాధానాలు

1) సి; 2) బి; 3) బి; 4) డి; 5) ఎ; 6) డి; 7) డి; 8) ఎ; 9) ఎ; 10) సి; 11) ఎ; 12) ఎ; 13) డి; 14) డి; 15) సి; 16) బి; 17) ఎ; 18) బి; 19) బి; 20) డి; 21) ఎ; 22) బి; 23) ఎ; 24) డి; 25) సి; 26) సి; 27) ఎ; 28) బి; 29) బి; 30) సి; 31) బి; 32) సి; 33) సి; 34) బి; 35) సి; 36) సి; 37) ఎ; 38) డి; 39) ఎ; 40) బి; 41) బి; 42) సి; 43) బి; 44) సి; 45) సి; 46) ఎ; 47) డి; 48) సి; 49) సి; 50) సి; 51) సి; 52) సి; 53) డి; 54) సి; 55) సి; 56) సి; 57) సి; 58) డి; 59) సి; 60) డి; 61) బి; 62) సి; 63) బి; 64) సి; 65) బి; 66) డి; 67) సి; 68) సి; 69) డి; 70) ఎ.

Command that fixes the minor errors...

BANK EXAMS

COMPUTER AWARENESS

1. A technique used by codes to convert an analog signal into a digital bit stream is known as:
a) Pulse code modulation
b) Pulse stretcher
c) Query processing
d) Queue management
e) None of these
2. The most important or powerful computer in a typical network is:
a) desktop
b) network client
c) network server
d) network station
e) my computer
3. In MS word what is the short curt of Ctrl + L?
a) Left Align
b) Left Indent
c) Increase Left Margin
d) Decrease Left Margin
e) None
4. Which of the following can NOT be used to create parallel style column?
a) Format Tabs
b) Table Insert Table
c) Insert Textbox
d) Format Columns
e) None of these
5. An Internet standard for transferring files is known as:
a) IRC b) Telnet c) FTP
d) WAIS e) None of these
6. Another name for electronic cash or e-cash, the Internet equivalent to traditional cash, is:
a) Cybercast and analog cash
b) Digital cash and cybercom
c) Carders and cybercom
d) Cybercast and digital cash
e) None of these
7. This type of e-commerce often takes the form of an electronic version of the classified ads or an auction:
a) B2C b) C2C c) G2C
d) B2B e) None of these
8. The command that fixes the minor errors of the disk:
a) Error.fix b) Scandisk
c) Chkdsk d) Defrag
e) None of these
9. What is a LAN that has one or more dedicated computers and all others act as recipients?
a) Peer-to-peer model
b) Client/server model
c) P-to-p model
d) Ring network e) None
10. If a computer has a(n) ______ port, it does not need a NIC.
a) Internet b) Ethernet
c) Intranet d) Broad band
e) None of these
11. Microprocessors as switching devices are used for which generation computers?
a) First Generation
b) Second Generation
c) Third Generation
d) Fourth Generation
e) None of these
12. ASCII and EBCDIC are the popular character coding systems. What does EBCDIC stand for?
a) Extended Binary Coded Decimal Interchange Code
b) Extended Bit Code Decimal Interchange Code
c) Extended Bit Case Decimal Interchange Code
d) Extended Binary Case Decimal Interchange Code
e) None of these
13. Storage capacity of magnetic disk depends on:
a) Tracks per inch of surface
b) Bits per inch of tracks
c) Disk pack in disk surface
d) All of abovee) None of these
14. A storage area used to store data to a compensate for the difference in speed at which the different units can handle data is:
a) Memory
b) Buffer
c) Accumulator
d) Address
e) None of these
15. A credit card-sized expansion board that is inserted into portable computers that connects the modem to the telephone wall jack is the ________.
a) Internal modem
b) External modem
c) PC Card modem
d) Wireless modem e) None
16. An affordable technology that uses existing telephone lines to provide high-speed connections is called ________.
a) ISDN b) Microwave
c) Cable modem d) DSL
e) None of these
17. The rules for exchanging data between computers are called
a) Interconnections
b) Synchronous packages
c) Protocols
d) Data transmission synchronization
e) None of these
18. ______ is the process of breaking down information sent or transmitted across the Internet into small parts called packets.
a) Protocol
b) Bandwidth
c) Reformatting
d) Identification
e) None of these
19. Relocation bits used by relocating loader are specified (generated) by
a) Relocating loader itself
b) Linker
c) Assembler or translator
d) Macro processor
e) None of these
20. Which of the following scheduling objectives should be applied to the following: the system should admit jobs to create a mix that will keep most devices busy
a) to be fair
b) to balance resource utilization
c) to obey priorities
d) to be predictable e) none
21. A task in a blocked state
a) is executable
b) is running
c) must still be placed in the run queues
d) is waiting for same temporarily unavailable resources
e) none of these
22. The higher versions of the operating systems are so written that programs designed for earlier versions can still be run. What is it called?
a) Upgradability
b) Upward mobility
c) Universality
d) upward compatibility
e) none of these
23. IP address is currently
a) 4 bytes long
b) available in plenty
c) 6 bytes long
d) not assigned as it is all used up
e) none of these
24. Internet data is broken up as
a) Fixed length packets
b) Variable length packets
c) Not packetized
d) 64 bytes packets
e) None of these
25. The packets of an internet message
a) take a predetermined path
b) take a path based on packet priority
c) go along different paths based on path availability
d) take the shortest path from source to destination
e) none of these
26. By an intranet we mean
a) a LAN of an organization
b) a Wide Area Network connecting all branches of an organization
c) a corporate computer network
d) a network connecting all computers of an organization and using the internet protocol
e) none of these
27. The part of machine level instruction, which tells the central processor what has to be done, is
a) Operation code b) Address
c) Locator d) Flip-Flop
e) Register
28. Which of the following systems software does the job of merging the records from two files into one?
a) Security software
b) Utility program
c) Networking software
d) Documentation system
e) None of these
29. Fork is
a) The dispatching of a task
b) The creation of a new job
c) The creation of a new process
d) Increasing the priority of a task
e) None
30. Computer is free from tiresome and boardroom. We call it
a) Accuracy
b) Reliability
c) Diligence
d) Versatility
e) None of these
31. CD-ROM is a
a) Semiconductor memory
b) Memory register
c) Magnetic memory
d) All the above
e) None of these
32. To produce high quality graphics (hardcopy) in colour, you would want to use a/n
a) RGB monitors
b) Plotter
c) Ink-jet printer
d) Laser printer
e) None
33. Which of the following IC was used in third generation of computers?
a) SSI b) MSI c) LSI
d) Both a and b e) None of these
34. On which of the following sites can you set up your email account:
a) www.hotmail.com
b) www.gre.org c) www.linux.org
d) www.syvum.com e) none
35. The acronym NOS refers to the :
a) Operating system on the clients
b) Network order system, or topology
c) Operating system of the network
d) network architecture
e) none of these
36. the most common network strategies are ________
a) star, ring, bus, hierarchical
b) terminal, peer-to-peer, client server
c) topology, protocol, architecture
d) host, client, terminal
e) none of these

Answers

1) a; 2) c; 3) a; 4) d; 5) c; 6) d; 7) b; 8) c; 9) b; 10) b; 11) d; 12) a; 13) d; 14) b; 15) c; 16) d; 17) c; 18) c; 19) b; 20) b; 21) d; 22) d; 23) a; 24) b; 25) c; 26) d; 27) a; 28) b; 29) c; 30) c; 31) d; 32) b; 33) d; 34) a; 35) c; 36) a.